యస్.రామలింగేశ్వరరావు

సమర్పించు



శ్రీ లక్ష్మీ అన్నపూర్ణ క్రియేషన్స్

పుణ్యదంపతులు

నిర్మాతలు

బి.బుల్లి సుబ్బారావు

కె.వెంకటేశ్వరరావు

దర్శకత్వం

అనిల్ కుమార్

Bhaskar

ప్రజలంటే భయం లేని పాలకులు

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

రాష్ట్ర శాసన సభల ఎన్నికలలో రాజీవ్ గాంధీ, ఆయన అనుచర బృందం పొందిన పరాజయానికి గల అన్ని రకాల కారణాలు ఉదహరించ బడుతున్నాయి కాని అవన్నీ తప్పుడు కారణాలే ఇటువంటి విషయాల మీద వ్యాఖ్యానించే మావంటి వాళ్ళు గుర్తించని విషయమేమంటే, దేశంలోని రాజకీయ వాతావరణం అనవాలు పట్టడానికి సాధ్యం కానటువంటి విధంగా మారి పోయిందని– ఈ మార్పు ఏస్థాయిలో ఉన్నదంటే, మాలో చాలా మందికి ఇలా మార్పు జరిగిందని కూడా తెలియదు

మెజారిటీ, మైనారిటీ వర్గాలు, ఫలాని కులమూ వర్గాలు వంటి మామూలు లెక్కల మీద ఆధారపడుతూ, ఒక ప్రత్యేక నియోజక వర్గం ఎందువల్ల అలా వ్యవహరించిందో వివరిస్తూ పత్రికల్లో వచ్చిన సుదీర్ఘమైనటువంటి పండిత వ్యాసాలు మీరు చూసే ఉంటారు కొన్ని నియోజక వర్గాలలో ఇటు వంటి విభేధాలు తమ వంతు పాత్ర నిర్వహించ గలిగినప్పటికీ, ఈ కారణం మాత్రం యధార్థం కానే కాదని అనుకుంటున్నాను దశాబ్దాల పాటు కాదు, శతాబ్దాల పాటుగా తాము పొందిన సుదీర్ఘ అనుభవం నుంచి తమకు మంచి ఏదో భారతీయులు గుర్తించగలరు అట్లాగే, రాజీవ్ గాంధీ ప్రభుత్వం తమకు మేలు చేసేది కాదని వాళ్ళు నిర్ణయించుకున్నారు– ఆ ప్రభుత్వం అభివృద్ధిని గురించి, పేదరికం గురించి, ఈ శతాబ్దాన్ని వదిలెయ్యగానే మన సమస్యలన్నీ మాయమయి పోతాయన్నట్టుగా దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకు పోవడం గురించి ఎంత గొంతు చించుకుని అరిచినప్పటికీ వాళ్ళ లాగే నిర్ణయించుకున్నారు

కలకత్తాలోని ఏ బస్తీకయినా వెళ్ళండి అక్కడ చూపుల్లో శూన్యం నిండిన మనుషులతో ప్రపంచంలోని మిగతాదేశాలతో సమాన మయ్యేందుకు ఈ దేశాన్ని ఆధునికం చేస్తున్నామని, మన కర్మాగారాలను ఇక కంప్యూటర్లు, మరమనుషులు నడుపుతారని, మనం రోదసి లోకి ఉపగ్రహాన్ని పంపుతామని చెప్పండి కాని వీటన్నిటికీ డబ్బు కావాలి కేవలం కేంద్రం దగ్గర మాత్రమే ఇటువంటి డబ్బు ఉన్నది 'నాకు వోటు వెయ్యండి, మీకవసరమైనటు వంటి డబ్బు మీరు పొందవచ్చును' అని మచ్చలేని కుర్తా, పైజామాలు ధరించిన రాజీవ్‌గాంధీ అంటారు

జ్యోతిబసు డబ్బుగురించి మాట్లాడరు మనం చేయ వలసినవి చాలా పనులున్నాయని, కాని మనం పేదవాళ్ళ మయినందువల్ల అవన్నీ చెయ్యలేమని ఆయనంటారు ఆయన కంప్యూటర్ల గురించి మాట్లాడరు ఎందుకంటే ఆయన గానీ, ఆయన బస్తీల్లో ఏ ఒక్కరు గానీ కంప్యూటర్‌ను ఎప్పుడూ చూసే ఉండరు కాని ఆయన నీటి సరఫరా గురించి, మురుగు నీటి పారుదల గురించి, ఉద్యోగాల గురించి, బస్సు ఛార్జీల గురించి, వేతనాల గురించి, పాఠశాలల గురించి మాట్లాడతారు ఇటువంటి వాటిని సమకూర్చడం కమ్యూనిస్టులు కూడా చెయ్యజాలరు, కాని అది వేరే విషయం ఢిల్లీలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం ఉన్నటువంటిదో కలకత్తాలో జ్యోతి బసు ప్రభుత్వం అంతే అసమర్థత ఉన్నటువంటిది కాని మీరు, మిగతా భారతీయు లందరిలాగానే నిస్సహాయంగా, దిక్కుతోచకుండా ఉన్నప్పుడు అసమర్థత కలిగినటువంటిదైనా శ్రద్ధగల ప్రభుత్వాన్నే ఎంచుకుంటారు సమర్థత ఉన్నదని ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ నిర్లక్ష్యంతో నిండిన ప్రభుత్వాన్ని ఎంచుకోరు చివరికి చూస్తే ఇది సాధికారతకు, పరపతికి సంబంధించిన సమస్య రాజీవ్‌గాంధీకి, ఆయన బృందానికి సాధికారత శూన్యం

రాజీవ్‌గాంధీ, ఆయన అనుచర బృందం పార్కివాలా, ఆయన అనుచర బృందం మద్దతుతో ఇప్పుడిప్పుడే తయారవుతున్న పారిశ్రామిక వేత్తలు, అంటే రతన్ టాటా, అనిల్ అంబానీ మొదలైన వాళ్ళు, మాధవరావు సింధియా వంటి యువరాజకీయ వాదులు నడిపే ప్రభుత్వాన్ని తేదలచుకున్నారు ఐతే, ఈ వ్యక్తులు, లేదా ఈ వ్యక్తులు సన్నిహితులు ఈ మధ్య కాలంలో అనేక కథలలో– నేను వాటిని వివాదాలని అనను – పేర్కొన బడ్డారు ఆ సంఘటనలన్నీ అంతిమంగా విశ్వనాథ ప్రతాప్ సింగ్‌ను ఆర్థిక శాఖ నుంచి తొలగించడంగా పరిణమించాయి అమితాబ్ బచ్చన్ ప్రధాన మంత్రికి చాలా సన్నిహితంగా ఉన్నాడని, మొన్నటి ఎన్నికలలో చురుకుగా పాల్గొన్నాడని తెలుస్తున్నది ఫెయిర్ ఫాక్స్ వ్యవహారంలో ప్రతి ఒక్కరి పెదవుల మీదా అమితాబ్ బచ్చన్ పేరే వినిపించింది తన ఎన్నికల ఉపన్యాసాలలో బచ్చన్ శ్రోతలకు ఏవి వాగ్దానాలు చేశారో నాకు తెలియదు గాని ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు, ఇళ్ళు, శుభ్రమైన నీళ్ళు, పరిశుభ్రమైన గాలి, సురక్షిత మైన ప్రయాణ సౌకర్యాలు, చౌకయిన విద్య సమకూరుస్తానని వాగ్దానం చేసే ఉంటారు వీటన్నిటికీ డబ్బు– మన ఆర్థిక శాస్త్ర వేత్తల భాషలో వనరులు – కావాలి కాని ఖచ్చితంగా ఈ వ్యక్తులే డబ్బును భారతదేశం నుంచి బైటికి తరలించుకు పోయి స్విట్జర్లాండ్ లోనూ, ఇంకా అటువంటి మనం చొర రాని ప్రాంతాల లోనూ బ్యాంకులలో దాచుకుంటున్నారు

అభివృద్ధి కోసం వోట్లెయ్యండి అని ఓ పక్క నుంచి అడుగుతూ, అదే చేత్తో దేశం నుంచి డబ్బు బైటికి ఎట్లా తరలించ గలరు మీరు? ఒక వ్యక్తి పూర్వకాలపు ఔరంగ జేబు లాగా తన కార్యదర్శులందరి తోనూ కలిసి కలకత్తా వెళ్ళి అక్కడ జ్యోతి బసుతో ఆయన సక్రమంగా తన విధులు నిర్వర్తించినట్లయితే అవసరమయినంత డబ్బు పొందవచ్చునని అంటే – విపరీతమైన లోటు బడ్జెటును బట్టి కోశాగారంలో చిల్లిగవ్వ కూడ లేదని స్పష్టంగా తెలిశాక – ఆ వ్యక్తి మాటలకు విలువ ఉంటుందా? ఎవరు ఎవరిని మాయ చేస్తున్నారు? మనం, భారతీయులం, పేదవాళ్ళం కావచ్చు గాని, ఎక్కడన్నా మోసం జరుగుతుంటే ఇతరులకన్నా త్వరగానే పట్టుకోగలం ఎందుకంటే ఈ మధ్య కాలపు చరిత్రలో మనం మన పాలకుల చేత ఎన్నో సార్లు మోసం చెయ్య బడ్డాం ఇప్పుడు మన చేతిలో వోటు ఉంది– నిజానికి ఇప్పుడు మనలో కొందరికి ఉన్నది కేవలం అది మాత్రమే – ఈ మాయల మనుషులందరినీ ఎవరెవరు ఎక్కడెక్కడికి పోవాలో మనం చెప్పగలం పశ్చిమ బెంగాల్, కేరళ వోటర్లు చేసింది ఖచ్చితంగా అదే రేపు హర్యానా, ఢిల్లీ వోటర్లు చెయ్యబోతున్న పని అదే

ఇంకొక విషయం కూడా ఉన్నది మీరు ఒకరోజేమో వోట్ల కోసం ప్రాధేయపడి మర్నాడు పార్లమెంటు అంటే లక్ష్యం లేకుండా ప్రవర్తించడానికి వీలు లేదు జాతికి చెందినటువంటి వోట్లన్నీ చివరికి చేరుకునే గమ్యస్థానమైన పవిత్రస్థలం పార్లమెంటు– 'ఎందుకంటే దాని పేరే సూచిస్తున్నట్లు, అది లోకుల సభ ఆ సభను విశ్వసించ డానికి సమయం చాలని వ్యక్తికి, దాన్ని అవరోధంగా కాకపోయినా ఇబ్బందిగా పరిగణించే వ్యక్తికి వోట్లు అడిగే అర్హతలేదు పాలకులను, పాలితులను కలిపే ఏకైక సంబంధం పార్లమెంటు మాత్రమే మీరు, కాంగ్రెసు ప్రభుత్వం చేసినట్లు, ఆ సంబంధాన్ని తెంచి వేయడానికి ప్రయత్నిస్తే, ప్రజాస్వామ్యంలోని

అసెంబ్లీ ఎన్నికలలో అక్రమాలు: బెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీపై ఆరోపణ

ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం పక్షపాతంతో వ్యవహరించిందని కొత్తగా ఏర్పాటైన పశ్చిమబెంగాల్ కాంగ్రెసు (ఐ) శాసనసభా పార్టీ ఆరోపించింది ఏప్రిల్ 5వ తేదీ హిందూస్తాన్ టైమ్స్ పత్రిక ఈ విషయాన్ని ప్రచురించింది

భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెసు కార్యకర్తలని, వోటర్లని బెదిరించటం వల్ల ఎన్నికలు సక్రమంగా స్వేచ్ఛగా జరగలేదని కాంగ్రెసు శాసనసభా పార్టీ మార్క్సిస్టు పార్టీని దుయ్యబట్టింది

పశ్చిమ బెంగాల్ సంక్షేమం పట్ల ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రదర్శించిన శ్రద్ధాసక్తులకి అభినందిస్తూ ఆయన ప్రచారం వల్ల ప్రజలు ఉత్తేజితులైనారని పార్టీకి వోట్లు పెరిగాయని కానీ మార్క్సిస్టు పార్టీ వారి బెదరింపు వల్ల ప్రజాభిమానం వోట్ల రూపంలో కనిపించలేదని కాం శా స పార్టీ అన్నది ఎన్నికల ముందు, ఆ తర్వాత మరణించిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ సంతాపాన్ని ప్రకటించింది కాంగ్రెసు (ఐ) నాయకులపై కార్యకర్తలపై కొనసాగుతున్న అణచివేతకి, వారి యిళ్ళు తగులబెట్టటాన్ని పార్టీ తీవ్రంగా నిరసించింది ఈ అణచివేతని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని లేకపోతే రాష్ట్రంలో అరాచకం తాండవిస్తుందని కాంగ్రెసు శాసన సభా పక్షం అభిప్రాయపడింది

శాసన సభా భవనంలో ఏప్రిల్ 4న దాదాపు గంటసేపు జరిపిన సమావేశంలో కాంగ్రెసు (ఐ) శాసనసభా పార్టీ పదవ శాసనసభలో పార్టీ నాయకుడిగా శ్రీ అబ్దుస్ సత్తార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది 9వ శాసనసభలో కూడా ఆయనే నాయకుడిగా ఉన్నారు ఎన్నిక తర్వాత శ్రీ సత్తార్ మాట్లాడుతూ శాసనసభా పార్టీ గతంలోలాగే వ్యవహరిస్తుందనీ, బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులని బహిర్గతం చెయ్యటానికి సాధ్యమయినంతగా ప్రయత్నిస్తామని అన్నారు పశ్చిమ బెంగాల్ వ్యవహారాలు చూసె అ బా కాం సం కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్ ఎల్ బాటియా సమావేశానికి హాజరైనారు నలభైమంది కాంగ్రెసు శాసన సభ్యులలో డా కిరణ్‌చౌదురి ఒక్కరు మాత్రమే అనారోగ్యం వల్ల హాజరుకాలేదు కొత్తగా ఎన్నికైన కాంగ్రెసు శాసన సభ్యులు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ వైఫల్యానికి ప బెం కాం సం అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ రాజీనామా చెయ్యాలని కోరుతారనే ఊహతో జరిగిన ఈ కాంగ్రెసు శాసన సభా పార్టీ సమావేశం అసాధారణమైన ఆసక్తిని రేకెత్తించింది అధికారికంగా ఏమీ చెప్పనప్పటికీ ఈ విషయాన్ని కొందరు శాసన సభ్యులు లేవనెత్తారని కానీ శ్రీ దాస్‌మున్షీ అధ్యక్ష స్థానంలో ఉండటంచేత శ్రీ బాటియా వారిని అనుమతించనందువల్ల అది అంతటితో సమసిపోయిందని పార్టీ వర్గాలు తెలిపాయి

పార్టీ పరాజయానికి కారణాలని పరిశోధించటానికి శ్రీ రాజీవ్‌గాంధీ ఏర్పాటు చేసిన అ బా కాం సం బృందంలో శ్రీ బాటియా ఉన్నారు ఎన్నికల తర్వాత శ్రీ దాస్ మున్షీ వ్యతిరేక వర్గం పెరిగిందని, శ్రీ బాటియా తమ కలకత్తా పర్యటనలో వారు చెప్పేది వింటారని తెలుస్తున్నది

ఎన్నికలలో గెలిచిన శ్రీ దాస్ మున్షీ వ్యతిరేకులు శ్రీ సోమెన్ మిత్రా సుబ్రతా ముఖర్జీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడిని మార్చాలని బహిరంగంగానే అడిగారు అది సాధ్యమైనంత త్వరగా జరగాలన్న అభిప్రాయం పార్టీలో బలంగా ఉన్నది గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న, ప్రస్తుతం ప్రతిష్ఠాత్మకమైన చౌరంగీ నియోజకవర్గం నించి శాసనసభకి ఎన్నికైన శ్రీ డి పి చటోపాధ్యాయని ఆ పదవి వరించ వచ్చునుకొంటున్నారు శ్రీ దాస్ మున్షీతోపాటు ఆయన నియమించిన యువజన కాంగ్రెసు చాత్ర పరిషత్ అధ్యక్షులకి కూడా ఉద్వాసన తప్పదనుకుంటున్నారు □

పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి -

పార్టీ	గెలిచిన స్థానాలు	పోలైన వోట్లు	శాతం
౧ పి ఐ-ఎం	187	1 03,22 781	39 28
ఫార్వర్డ్ బ్లాక్	26	14 95 879	5 73
ఆర్ ఎస్ పి	18	10,36 129	3 97
సి పి ఐ	11	5 03,854	1 93
కాంగ్రెసు (ఐ)	40	1 08 81 265	41 41
ముస్లింలీగ్	1	1 62 594	0 62
ఎస్ యు పి ఐ	2	2,33 679	0 90
ఇండిపెండెంట్‌లు, ఇతర స్థానిక పార్టీలు	9	12,70,979	4 84

మొత్తం స్థానాలు	294
మొత్తం వోటర్లు	3 57,65,854
పోలైన శాతం	73 47
చెల్లిన వోట్లు	2,62 77,639
చెల్లని వోట్లు	4,57 579

మౌలిక పునాదినే కూల్చి వేస్తారు కమ్యూనిస్టులకు కూడా ప్రజాస్వామ్యంలో నమ్మకం లేదుగాని, జ్యోతిబసు, ఆయన అనుచర బృందం ఇప్పటి వరకు రాజ్యాంగ చట్రంలోనే నియమబద్ధంగా వ్యవహరించారు భవిష్యత్తులో వాళ్ళు ఏం చేస్తారనేది ఎవరైనా ఊహించ వచ్చును

ఎన్నికలలో అధికార పార్టీ పరాజయాన్ని చవి చూసిన ఒకటి రెండు రోజులలోనే ఢిల్లీలో కొందరు పెద్ద మనుషులు ఆ పాత కాలపు నినాదాన్ని - అధ్యక్ష తరహా పాలనను - లేవ నెత్తారు వాళ్ళ ప్రధాన లక్ష్యం ప్రధాన కార్యనిర్వాహకుడిని పార్లమెంటు కంటే, అంటే ప్రజల ఎన్నికైన ప్రతినిధుల కంటే స్వతంత్రుడిగా మార్చడం శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ప్రజాసేవ ఏమీ చెయ్యరని , తమకు, తమ కుటుంబాలకు, తమ వర్గాలకు ప్రయోజనాలు నెరవేరేట్లు చూసుకుంటారని బి కె నెహ్రూ అంటున్నారు. ఆయన లాంటి అధికారులు ఇటు వంటి పని కాక మరేదో చేసినట్లు రాజీవ్ గాంధీ వంటి వ్యక్తి పార్లమెంటు శృంఖలాల నుంచి - మరొక మాట వాడడానికి లేదు- విముక్తుడయితే, ఆయనెవరికీ జవాబు చెప్పుకోనక్కరలేదు ఆయన అంతే స్వతంత్రంగా తన స్వంత మంత్రులను ఎంచుకోవచ్చు అప్పుడు మనకు మన దేశాన్ని సినిమా నటులు, వ్యాపార ప్రకటనల ఏజెంట్లు, వ్యాపారస్తులు వంటి వాళ్ళు పాలిస్తుంటారు వాళ్ళెవరికీ జవాబు దారీకాదు 'ఉత్తమ ప్రతిభ' అనే ఈ వాదన శుద్ధ అబద్ధం ఈ 'ఉత్తమ ప్రతిభ' బైటి నుంచే ఎందుకు సేవ చేయగూడదు? ఈ ఉత్తమ ప్రతిభ గురించి అంత గొప్పగా చెప్పుకోవలసినది ఏమున్నది? మొన్నటి బడ్జెట్‌ని తయారు చేసినది ఎల్ కె ఝా అని చెప్పుకుంటున్నారు అది ఒక దారుణమైన బడ్జెట్ ఏరకంగా ఎల్ కె ఝా విశ్వనాథ ప్రతాప్ సింగ్ కన్న మెరుగు? ఎవరి తరపున తాము పాలిస్తున్నారో ఆ ప్రజల గురించి పాలకులు భయభక్తులతో ఒళ్ళు దగ్గర పెట్టుకుని ఉండాలి ఆ భయమే లేక పోయినట్లయితే నియంతృత్వానికి తలుపులు తెరిచినట్లే □


మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం
250 గ్రాముల
బిళ్ళ కూడా దొరుకుతోంది
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

1-7 మే '87

శ్రీ ప్రభవ నామ సం వైశాఖ శు తదియ

సంపుటము 79 : సంచిక 35

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు


మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 2 75
పోస్టులో 6నెలల చందా	రు 80 60
పోస్టులో 12నెలల చందా	రు 161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



ఉగాది ప్రత్యేక సంచిక
సుహాసిని సిరినవ్వులు
ఎంచక్కా ఎనిమిది కథలు
నాణ్యమైన నాలుగు సీరియల్సు
సినిమా బాలట్ ఫలితాలు
వేలుకు నచ్చిన జోకులు
కమ్మని కబీరు భావాలు
భానుప్రియ' సమాధానాలు
జి వి జి సినిమా విశేషాలు
'పెన్‌ఫ్రెండ్' పూర్తి నవలతో
వచ్చిన ఉగాది ప్రత్యేక సంచిక
అందించింది ఎనలేని ఆనందాలు!

–వక్కలంక రామారావు, మానేపల్లి

★ ★ ★

ప్రభవ ఉగాది ప్రత్యేక సంచిక మాకు ఎంతగానో నచ్చింది పెన్‌ఫ్రెండ్ నవల సు పర్బ్ ఉగాది కవితలు చాలా బావున్నాయి క్రికెట్ వీరుల జాతకాలు వేసినందుకు నా కృతజ్ఞతలు

–వుట్ల శ్రీనివాసరావు, చేబ్రోలు

★ ★ ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక సూపర్ పూర్తి నవల పెన్‌ఫ్రెండ్ చాల బాగుంది

–ప్రియాంక పి, మహబూబాబాద్

★ ★ ★

ఉగాది ప్రత్యేక సంచిక చాలాబాగా తీర్చి దిద్దారు 'ప్రత్యూష పవనాలు, రాగలత సీరియల్స్ చాలా బాగుంటున్నాయి

గర్భస్థ శిశువు చెప్పిన కథలు ఇంకా ఎక్కువగా ప్రచురించండి –రావెళ్ళ ప్రసూనాంబ, బలిజేపల్లి

★ ★ ★

ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురించిన 'పెన్‌ఫ్రెండ్' పూర్తి నవల ప్రారంభం నుంచి చివరిదాకా ఉత్కంఠతను రేపింది ముగింపు చాలా బావుంది జానకీదేవిగారి జవరాలు కథ వాస్తవానికి దగ్గరగా ఉంది

–మజ్జి రమేష్‌బాబు, రావాడ ఇందిర, బొబ్బిలి

★ ★ ★

ఉగాది సంచిక ఎన్నో విశేషములతో చాల ముచ్చటగా యున్నది 'పెన్‌ఫ్రెండ్' పూర్తి నవల సు పర్బ్ జోక్సు చాల బాగున్నవి ఈ సంచికలో రాతిలో సీరు, దొడ్డ మనసు, తొలిచూపు కథలు ఆణిముత్యాలు –రావేటి వెంకటఅప్పారావు, తుని

★ ★ ★

'ఉగాది' ప్రత్యేక సంచిక రమణీయంగా ఉంది పూర్తి నవల 'పెన్‌ఫ్రెండ్' చాలా బాగుంది కీర్తి, రాధికలు ఒకటవడం ఆనందాన్నిచ్చింది కలంస్నేహం అపూర్వమయినది, పవిత్రమయినది అని రచయిత్రిగారు చెప్పక చెప్పారు కపిల్ డెవిల్స్ జాతకాలు ప్రచురించినందులకు కృతజ్ఞతలు

–టి శశిధరకుమార్, తిరువూరు

★ ★ ★

3–9 ఏప్రియల్ ఉగాది ప్రత్యేక సంచిక ముఖచిత్రం సుహాసిని అందంగా, ముద్దుగుమ్మలా ఉంది పెన్‌ఫ్రెండ్ పూర్తి నవల మేం ఊహించిన రీతిలో లేదు కథలన్నీ బావున్నాయి ఆధునిక అధికార స్వరూపం శ్రీరామచంద్ర గారి వ్యాసం ఆలోచింప జేసేదిగా ఉంది ఆరోహణ సీరియల్ ముగింపు చక్కగా ఉంది

–కొండమూరి శ్యామ, గుత్తెనదీవి

★ ★ ★

ఉగాది ప్రత్యేక సంచిక ఎంతో అందంగా ముస్తాబయి మా ముందుకు వచ్చింది పూర్తి నవల పెన్‌ఫ్రెండ్ చాలా బాగుంది కబీరు బావాలు – ఆరుద్ర బట్వాడా ఒక ప్రత్యేకత

–మున్నీ ఆరీఫా ఖమ్మం

★ ★ ★

ఉగాది ప్రత్యేక సంచికలోని వలివేటి నాగచంద్రావతిగారి 'పెన్‌ఫ్రెండ్' పూర్తి నవల మాకు చాలా నచ్చింది పెన్‌ఫ్రెండ్‌గా రాధికకు పరిచయమైన కీర్తి ఆడపిల్ల కాకుండా, మగవానిగా దర్శనమిచ్చి, తుదకు రాధికకు జీవిత భాగస్వామిగా మారటం, నవల సుఖాంతంగా ముగిసింది చక్కని ఫామిలీ సెంటిమెంట్‌లతో రచయిత నవలను చక్కగా మలచారు

–గొర్తిల్ల రమణారావు లక్ష్మీబాయి, ఖర్గపూర్

★ ★ ★

ఆంధ్ర సచిత్రవార పత్రిక ఉగాది ప్రత్యేక సంచిక ఆనందంతో అందుకొని అన్ని రకాల శీర్షికలను చదివాము ఈసారి కూడా గతంలో వలె ఏలాంటి లోటు లేకుండా సంతృప్తి కరంగా ఉంది అని సంతోషించాము

పెన్‌ఫ్రెండ్ పూర్తి నవల చదివాము వాటిలోని పాత్రలు సహజంగా వాస్తవికతకు దగ్గరగా యున్నవి

కబీరు భావాలు– ఆరుద్ర బట్వాడా మాకు ఎంతో బాగా నచ్చినవి

వీడియో! ఛీరియో వద్దమన్నాడి కుటుంబరావు గారి కథ బాగుంది పచ్చని సంసారంలో చిచ్చుపెట్టే మహాలక్ష్మిలాంటి వాళ్ళు ఎందరో ఉంటారు ప్రతీ కుటుంబంలోని వారు ఇలాంటి వారిని గుర్తించి వీరి మాటలకు బలం చేకూర్చకుండా చూచుకోవాలి

–నిర్మలాదయానంద్ ఎల్ బాలసముద్రం

★ ★ ★

సుహాసిని ముఖచిత్రంతో వెలువడిన ఉగాది ప్రత్యేక సంచిక అత్యంతాకర్షణీయంగా వుంది వసంతాగమనం త్యాగరాజ పంచరత్నములు వ్యాసాలు చాలా చాలా బాగున్నవి వేలుగారి నాకు నచ్చిన జోకలు పేజీ వెరైటీగా వుంది వలివేటి నాగచంద్రావతి గారి పూర్తి నవల పెన్‌ఫ్రెండ్ రియల్లీ సు పర్బ్

–మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం □

నిత్య నూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)


నాయ దూరి కరణమును ఎలిపించి శాస్త్రిగారి యాస్తి వయినమంతయు గనుగొని ఋణదాతల కందరకు నాస్తిని విభాగించి మూడు దినములలో వ్యవహార మంతయు గుదిర్చెను బాకీ క్రింద ఆస్తియంతయు సరిపోయెను కాని జమీందారు గారికి దర్మారావునకిల్లు మిగల్పవలెనని యున్నది అందులో నొక ఋణదాత దానికి నొప్పుకొన్నాడు కాదు జమీందారు దానికో యొప్పుకొనక తప్పనది కాదు కాగితములు వ్రాస మరునాడు రిజిస్టరు చేయవలెననదిగా నిర్ణయించు వరకును ధర్మారావునకీ సంగతి తెలియదు నాయదతనికి మరునాడు రిజిస్టరు చేయవలెననియు గచేరీకి ధర్మారావు వెళ్ళవలయు ననియు గబురంపెను

ధర్మారావుకీ వార్త యెడారిలో దృషితు డైనవానికి నారికేళాంబువులు లభించినట్లయ్యెను ఆ రాత్రి తల్లియు కొడుకును కృష్ణమనాయని బొగడుట తోడనే సరిపోయినది రాత్రి నిదురించు వేళకు దర్మారావునకు నిదుర పట్టలేదు మాటిమాటికి మనస్సు జమీందారుగారి యౌదార్యము మీదికో పోవును పోగాబోగా నూహ సోపానములు కట్టగా గట్టగా నొక సోపానముమీద గోపన్న గోచరించెను అతనిని జూచిన వెంటనే రాజుమీద గల గౌరవ మంతయు బోయి యతని మీద వ్రాలెను దర్మారావు గోపన్న చుట్టునుగదయంతయు జక్కగా నతికెను అది సరిపోయినది గోపన్న యెడల నతని మనస్సు కృతజ్ఞతా మయమైపోయెను నాలు నెలల కానాడు దర్మారావు సుఖముగా నిద్రించెను మరునాడు తెల్లవారినది తెల్లవారక ముందే దర్మారావు గోపన్న యింటికిబోయి యరుగు మీద కూర్చుండెను గోపన్న నిద్ర లేచి వచ్చి యతని జూచి యేమి బాబు! ఇంత పెందలకడ వచ్చితి వని యడిగెను

దర్మారావు గోపా! నీ ఋణము నేను తీర్చుకొన లేను నిజముగా నీవు చేసినంత పని నా యుత్తరము చేయలేదు నీకు నా కృతజ్ఞత తెలుపుటకు వచ్చినా ననెను గోపన్న అయ్యా! మీరు గొప్ప యింటి బిడ్డలు నన్ను గురించి యట్లనరాదు నేను మీకేమైనను జేసినను మీ నాయనగారు నాకు జేసిన దానిలో నిది యేమూల నని చెప్పెను

తరువాత నదియిది మాట్లాడి ధర్మారావు గృహాభిముఖుడయ్యెను ఆ వేళకు సూర్యోదయ మయ్యెను

దినలక్ష్మి మొగమున మందహాస మంకురించి నట్లు లేత యెండలు జ్యోతిర్రేఖాలవాభిరామముగ నలికిన యింట ముగ్గులు పెట్టినట్లు కలంకారి యద్దకము చీర కెక్కించిన కరక్కాయ రంగు విరిచినట్లు హృదయమున తోచిన యానందము విచిత్రముగా ముఖ రేఖలావరించినట్లు సుబ్బన్న పేట వీధులందు రోదో భాగమున విస్తరిల్లెను దేవిడీ ముందర నగారా మ్రోతలు చెవులకు మనోహరముగా వినవచ్చెను కోట లోపలి పెంపుడు నెమలి పురివిప్పి – ఎచ్చిది నగారా మ్రోతలు మొయిళ్ళ లేతయురుము లనుకొన్నది కాబోలు తాండవించుచున్నది ద్వారబంధమున కాపుండు పెద్ద కాపు నీరుకావి దోవతులు కట్టుకొని మొగమున దిరుమణి తిరుచూర్ణము పెట్టుకొని రాజు



ప్రసన్నతవలి దోచెను నాటి రాత్రి కృష్ణమనాయనికి కల వచ్చెను కలలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ప్రసన్న దృక్కులతో దన్ను జూచుచు తన మంచమువద్ద తోకమీద నిలబడి యుండెను రాజు మెలకువ వచ్చిన తరువాత కలనుగూర్చి విచారించెను

భగవంతునకు ప్రియమైన పని చేసినప్పుడు ప్రసన్నాకృతితో దను అతని కప్రియమైన పని చేసినచో బుస లు కొట్టుచు పరవళ్ళు త్రొక్కుచును సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కలలో కనబడుట వారికి వంశపారంపర్యమున వచ్చుచున్నదే కృష్ణమనాయని కీ రీతి ప్రసన్నాకృతితో స్వామి కనిపించుటకిది రెండవసారి మొదటిసారి ఆరేండ్లు రామేశ్వరశాస్త్రియు తానును మాటాడకుండ చివరకు కలసిన రోజున నాయుడును మనస్సులో సంతసించెను

మరునాడు సాయంకాలమున కృష్ణమనాయుడు దేవాలయమునకు స్వామి దర్శనమునకు వెళ్లెను అచ్చట ధర్మారావు కనబడెను ఇద్దరును కలసి స్వామి దర్శనము చేసిరి నాగేశ్వరస్వామి

ఆలయములోనికి మొదట పోయిరి ఆలయ ప్రదక్షిణము చేసి గుడిలోనికి పోయి గంట వాయించి నిలబడిరి లింగమూర్తి బంగారపు పానవట్టములో నర్చన చేసిన మారేడు దళములు పచ్చని మరకతకాంతులు వెదజల్లగా తనంత ధనవంతుడు లేనట్లు కలకలలాడెను అబ్బో! యీ స్వామి కథ యెవరికి తెలియదు? నిన్నటి దాక గర్భ దరిద్రుడు నేడు సుబ్బన్నపేట జమీందారుల యాశ్రయమున రామేశ్వరశాస్త్రి యిచ్చిన అలంకారములతో మురియుచున్నాడు గాని! దేవీ దర్శనముకూడ చేసిన తరువాత నర్చకుడు రుద్ర పాదములు తెచ్చెను తెచ్చి మొదట ప్రభువున కీయబోయెను ప్రభువు పుచ్చుకొనక తొలగి అర్చకుని వంక కొంచెము తీక్ష్ణముగా చూచెను అర్చకుడు వినయముతో ధర్మారావునకు రుద్రపాదము లిచ్చెను తరువాత ప్రభువు స్వీకరించెను శుక్రవారపు కుంకుమపూజ కొద్దిగా జారి అమ్మవారు మందహాసము చేసినట్లు కనిపించెను విభూతియు మారేడు దళమును

వేయిపడగలు

నందీశ్వరుని శిరస్సున ఉంచి ముఖమంటపమున కొంత విశ్రమించి ధ్వజ స్తంభము కడకు వచ్చిరి

శుక్లాష్టమి వెన్నెల శివ జటాటవీనటన్మందాకినీ నవస్మేరవీచీ రామణీయకము వలె అంబికా ప్రసన్నాపాంగరేఖా ప్రసారమువోలె విఘ్ననాయకుని యేకదంత సిత నతచ్ఛటా స్వచ్ఛతం బోలె శైవమాహాత్మ్యమయమై విరిసెను

ఆ వెన్నెలలో ధ్వజ స్తంభమున కున్న బంగారపు తొడుగు ధగ ధగ లాడి శివసన్నిధానమున ప్రజ్వలించుచున్న రామేశ్వరశాస్త్రి భక్తి వలె కృష్ణమ నాయనికి మనస్సులో నాడి పులకరింపజేసెను

తరువాత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయమునకు పోయిరి రాజునకు స్వామి రాత్రి కలలో కన్పించినట్లుగానే తోచెను ఒక ధర్మముమీద వేయి సంస్థలు వెలసినట్లు స్వామి యొక శరీరముపై సహస్ర శిరస్సులు ప్రకాశించెను నిర్వీచియైన క్షీరసాగరమున శయనించిన ఆదినారాయణుని మోయుచున్నట్లు స్వామి శిరస్సులు నిశ్చలములయ్యును, కించిచ్చలితములట్లుగా తన్మయత్వములోని సుఖచాలనము సూచించుచుండెను

ధర్మము తదాచరణ ప్రచారము మూడును నొకటిగానై అభేద తాదాత్మ్యము పొందునటులు స్వామియు ప్రభువును ధర్మారావును ఏకదేశగతులై ప్రకాశించిరి అది యేమో తరములనాటి త్రెంచరాని సంబంధము ముగ్గురును మనసా అనుభవించిరి ఆ నాటితో వారి ఆ సంబంధము క్రొత్త ముళ్ళు వేసికొన్నట్లయినది

ప్రతి నిమేషము ప్రభువున కీ అనుభూతి కలుగుచునే యున్నది ఆయన ఆత్మలో ఒక అనిర్వచనీయమైన విజ్ఞాన తరంగ మూగులాడుచు నాటి సాయంకాలమున అతనికేదో ఒక క్రొత్త జన్మమెత్తినట్లు తోచినది ఆ అనుభూతి ఆయన హృదయాంత రాళములఁ జొచ్చి అందు తనకు స్వామికి ధర్మారావుకు ఎడము లేని ఒక కలయిక భాసించి నిమీలిత నేత్రుడై ఆయన అట్లే నిలబడెను

అప్పట నుండి వేణుగోపాలస్వామి వారి ఆలయమునకు చనిరి తొలుత పాద ప్రక్షాళనమునకై ఆలయ సరః ప్రదేశమునకు పోయిరి చలువరాతి మెట్లు దిగుచున్ననాయనికి రామేశ్వరశాస్త్రి యశః ప్రత్యగ్రత మనసులోనికి తళుకుకొనివచ్చెను ప్రదక్షిణీకరించి ఆలయము లోనికి పోయి గంట వాయించిరి ఆ ఊరి జమీందారులకు వేణుగోపాలస్వామియిలవేల్పు స్వామి మీద కొన్ని ప్రత్యేక ప్రార్థనా శ్లోకములు వారందరకును వచ్చును రాజవి అన్నియు ఏకరువు పెట్టెను స్వామి సన్నిధి నదివరకు మినుకు మినుకుమనుచున్న దీపమును అర్చకుడు వత్తి యెగసన త్రోసి ప్రజ్వలింప చేసెను స్వామి బంగారపు మైమఱువు ధగధగలాడి పోయెను ఆహా! రామేశ్వరశాస్త్రి బంగారపు మైమరువు ఆకృతి దాల్చి స్వామి శరీరమునంటియే ఉండెను తానే బగవంతునినుండి వేరై ఉన్నది ధర్మారావు మందం మందం పఠించెను

స్వామి విగ్రహము మనిషియంత ఎత్తు కలది నిత్యము అర్చకుడు రాయుచున్న నూనెచేత తడిసి మైమఱు విడలిచ్చిన తావుల స్వామి శరీరము ప్రావృషేణ్యనీల జలదస్నిగ్ధచ్ఛాయా ముగ్ధమై క్రొత్త కాటుక కాంతులు విరియజల్లుచుండెను స్వామి ముఖ కమలమున అంటించిన రజత మాణిక్యమయమైన ఊర్ధ్వపుండ్రములు గోలోకద్వారము వలె స్వామి వంక బొమలు ముడిచిపరిహాసముగా చూచుచున్న రాధికాదేవి ద్విభ్రూమధ్య గతత్రిరేఖాకృతి భక్తలోకమున అహ్లాదిని అయ్యెను వ్యత్యస్త పాదారవిందుడైవేణువు వాయించుచున్నట్లు చేయించినదా మూర్తి ప్రక్కను సత్యభామాదేవి శృంగారమయమూర్తి కుడిచేత విలాస కమలముధరించి పొందికగా స్వామి నత్తుకొని ఉండెను

ధర్మారావు గొంతుక వీణానిక్వణము వంటిది నిశ అరజాము గడచి వేళశాంతమై ఉండెను

మందం మందం మధురనినదైః వేణు మాపూరయంతం

అతని గొంతుకలోని మధురనినాదముల చేతనే స్వామి వేణువు పూరించుచున్నట్లుండెను ధర్మారావు నుండి వినిర్గతములైన ఆ మధుర స్వనములు స్వామి వేణువు నుండి వినిర్గమించినట్లు నిస్తబ్ధ వాయు వీచి నిశ్చలదోలాగ్ర గతుడై సుఖనిద్ర చెందు పసిపాప నిశ్వాస పవనము వలె అననుమేయమాన చలనములై ఉండెను స్వామి వేణువు పూరించుచుండెను

బృందం బృందావన భువి గవాం చారయంతం చరంతం

వేణుగాన ప్రవాహ మధ్యమున తంద్రి భక్తలోకము నూగించుటయే కాదు తాను కూడ ఊగిపోవుచుండెను

ఛందోభాగే శతముఖమఖ ధ్వంసినాం దానవానాం హంతారం


ఓహో! ఏమి నిస్వానములు వేదరేఖ లూదుచున్నవి వేదమయమైన ఆ ధ్వని బృందాచతురాశా పరివ్యాప్తిచే గోపికా సతీచతురాశాపరివ్యాప్తి హేతువయ్యెను

తం కథయ రసనే గోపకన్యా భుజంగం

ఏమి లీలామానుష విగ్రహుడు! వేదముల సాక్ష్య మిప్పుడే కదా శతముఖమఖ ధ్వంసులైన దానవ వధ చేయుచున్నది అప్పుడే ఎప్పుడు వచ్చెను? ఎప్పుడు గోపకన్యావిటమూర్తి అయ్యెను? అవునవును, భుజం గుడే! అందుకనియె వేణునిస్వనము లన్న మిషచేత బుస్సలు కొట్టుచున్నాడు రామేశ్వరశాస్త్రి చేయించిన ఆ యద్మజాస చాటు నుండి స్వామి చాపల్యమునకు సత్యభామాదేవి మందహాసము చేయుచున్నది

ధ్యాన శ్లోకము పూర్తి అయినంతనే ధర్మారావున కొడలు తెలిసెను ప్రభువు తన్ను రెండు చేతులతో పట్టుకొని కన్నులయందు అభౌమమైన ఒకానొక దీధితి వెలుగుచుండగా స్వామి వంక అట్లే చూచుచుండెను ధర్మారావు బాబుగారు! అనెను అతడు జమీందారు నట్లిపుడును పిలువలేదు జమీందారు కుఱ్ఱవానిని దగ్గరకు తీసుకొని బాబూ! యనెను అర్చకుడు శఠగోపము నిచ్చెను బగవంతుని నాసికాగ్ర నిశ్వాసముల నుండి అపహరించిన సువాసనలతో ఆలయ మంతయు గుప్పుమని పించుచున్న రెండు సంపెంగపూవు లర్చకుడు వారి యిర్వురకుచెరి యొకటియిచ్చెను అది తమ భక్తికి మెచ్చి స్వామి యిచ్చిన ప్రసాదము వలె ఇర్వురు చూడాలంకారములుగా చేసి బహిరంగణమునకు విచ్చేసిరి ప్రభువు తన చేతులు ధర్మారావు మీది నుండి తీయనే లేదు ఇర్వురు విశ్రమించిరి అర్చకుడు పటికబెల్లము ముక్కలు ఎండు కొబ్బరి ముక్కలు కలిపి ప్రసాద మిచ్చెను ఇర్వురు నారగించిరి నాగన్న శెట్టి యింట వివాహము చాల వైభవముతో జరిగెను పెండ్లి నాలుగవ దినమున పెద్ద సంగీత సభ జరిగెను

జరిగిన కథ –3 సుబ్బన్నపేటలో ఒక యువతి వేయి పడగల పాము విప్పారుకొని వచ్చి కాటందుకొన్నది కలలోన రాజును అని పాడుకుంటూ వీధిలో తిరుగుతూ ఉంటుంది ఆమె గణాచారి సుమారు మూడు వందల ఏళ్ళ క్రిందట అడవిలో ఒక పాముకి ఆవు పాలిచ్చిన చోట ఒక గుడిని కట్టిస్తారు అక్కడే ఒక బ్రాహ్మణుడు వీరన్న కలిసి గ్రామాన్ని నిర్మిస్తారు దానికే సుబ్బన్నపేట అని పేరు వస్తుంది కాపు కూతురు గణాచారి అవుతుంది తరాలు మారినా ఆచారం మారలేదు ఇప్పటి గణాచారి వికృతంగా నవ్వుతూ పాట పాడుతూ దర్మారావుకు ఎదురుగా పరుగెడుతుంది ఐదవతరం వాడయిన రామేశ్వరశాస్త్రికి ఏకైక కుమారుడు దర్మారావు ఇప్పటి జమీందార్ కృష్ణమనాయని కుమారుడు రంగారావు రామేశ్వరశాస్త్రి దానదర్మాలతో దరిద్రుడయి ఇల్లు గడవక నానాబాదలూ పడుతూ ఓ నాటి రాత్రి నాగేశ్వరాలయంలో ప్రాణాలు విడుస్తాడు జమీందారు కృష్ణమనాయడు కృంగిపోతాడు కర్మ జరగడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేయిస్తాడు కృష్ణమనాయడు తన దుఃస్థితిని వివరిస్తూ జమీందారుకి ఉత్తరం రాసి మళ్ళీ చింపివేస్తాడు ధర్మారావు కానా గోఎన్న ఈ విషయం జమీందారుతో చెబుతాడు కృష్ణమనాయడు ధర్మారావు వ్యవహారం అప్పులు తేల్చి వెయ్యడానికి నిర్ణయించుకుని శెట్టితో అందరినీ కూడగట్టుకు రమ్మంటాడు



ప్రముఖుల సందేశాలు



గాఢ ప్రతిభుడు, మహాద్రష్ట అయిన విశ్వనాథ సృష్టించిన "వేయి పడగలు" ఒక సజీవ- మానవేతిహాసం. అది అక్షయ వటంలా ఆంధ్ర హృదయ క్షేత్రాలలో వ్యాపించి అనేక ప్రచురణలు పొంది తన సత్తా నిరూపించుకుంది ఎవరెంత మూలిగినా వేల మందిని తన వైపు తిప్పుకుంది.

నాటి సమస్యలు మారినా– నేటికీ దాని జీవశక్తి ఉడుగ లేదు.

దానిని తొట్ట తొలిగా ప్రజల మధ్యకు తెచ్చిన ఖ్యాతి ఆంధ్ర సచిత్ర వార పత్రికది.

ఇంత కాలానికి మళ్లా ధారావాహిగా అదే పత్రిక ప్రచురించ దలచడం దానికి నిజంగా గర్వకారణమైతే కొందరికైనా అది పర్వ సన్నిభం అవడం అసంభావ్యం కాదు. తప్పక రానివ్వండి!

– ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి
కావలి

చాలా సముచిత నిర్ణయం చేసెరు.

"వేయి పడగలు" ఒక చిన్న విజ్ఞాన సర్వస్వం. విస్తృతమైన కేన్వాసు. దాని పైన అతిరమణీయ వర్ణ చిత్రాలు. అందులో స్పృశింపబడని జ్ఞాన భాగం లేదంటే అతిశయం కాదు. సందర్భోచితంగా ఏ విషయమైనా సమగ్రంగా చర్చించి విశదీకరించడంలో కవి సామ్రాట్‌ను పోలిన వారు ఇప్పుడు లేరు.

భవిష్యత్తులో ఇట్టి నవల వస్తుందనే ఆశ లేదు. ఆ నాటి అధ్యయన విధానం ఈ నాడు లేదు. సంస్కృత కళాశాలలో కూడా ఇంగ్లీషుకు ప్రాధాన్యం హెచ్చింది భారతీయ సంస్కృతి స్థానం నీరసించింది.

ఇట్టి పరిస్థితులలో "వేయి పడగలు" ధారావాహికంగా ప్రచురించడం ఎంతో ఆనందదాయకం.

వసంతరావు వెంకటరావు
విశాఖపట్నం

దానికి జమీందారుగారి నాహ్వానించిరి కృష్ణమనాయడు ధర్మారావును గలసి పోయిరి ఇప్పుడు వారిద్దఱు విడిగానుండుటయేలేదు

సభాంతమున శెట్టి గంధ తాంబూలములు తెచ్చి ధర్మారావునకిచ్చి తరువాత జమీందారున కీయబోయెను రాజు ఛలోక్తిగా నాకు వట్టి తాంబూల మెందుకయ్యా! అనెను శెట్టి తమకేది కావలసినఅది యిత్తు ననెను రాజు "మాట మీద నిలిచెదవా? అని బిగియలాగెను ఉత్సాహములో నున్న శెట్టి ముందుకు తూగెను నాయుడు రామేశ్వరశాస్త్రిగారి యిల్లు వదలిపెట్టు మనెను శెట్టి నివ్వెరపోయెను నాయుడు శెట్టి తటపటాయించుటం చూచి ఎట్లయినను కోమటి బిడ్డ వనెను శెట్టికి మఱల పౌరుషము తలచూపి వెనుకకు తీయుటలే దనెను నాయుడు ఊరకే యీవలదులే! న్యాయమైన ధర యిచ్చెద ననెను

బాకీ తీర్చుటలో శాస్త్రిగారి గృహము శెట్టికి వచ్చెను ధర్మారావును అతని తల్లియు ఇంకను ఆ యింటనే నివసించుచున్నను కొలది దినములలో వదలిపోవలసియున్నది ధర్మారావునకిప్పటి యీ జమీందారుని మాట లచ్చెరువు తెచ్చెను

ధర్మారావు పేర జమీందారు శెట్టిచేత ఇల్లు వ్రాయించి పుచ్చుకొని ఐదువేల రూపాయలిచ్చెను

ధర్మారావు స్కూలు ఫైనలు పరీక్షకు వెళ్లి ఒకసారి తప్పెను కుఱ్ఱవాడు చాల తెలివిగల వాడగుటచే పదునేనేండ్లకే ఆఱవ ఫారమునకు వచ్చెను వయసు చాలకపోయినను ఉపాధ్యాయు లనుమతి తెప్పించి అతనిని పరీక్షకు పంపించిరి ఇంతలో శాస్త్రిగారి వ్యవహారములు చెడెను ఇంటి వద్దనుండి డబ్బు దనకము సరిగా అందకపోవుట చేతను శరీరములో కొంచెము జబ్బు చేయుట చేతను ధర్మారావు పరీక్షలో గెలుపొందలేదు ఈ సంవత్సరము చదువుటకే వీలులేకపోయెను

మఱల పాఠశాలలు తెఱచిన వెంటనేధర్మారావు చదువబోయెను సుబ్బన్నపేటలో వారు వారి యింటనే కాపురము చేయుచుండిరి నెలకు కావలసినదంతయు కృష్ణమనాయడు పంపించుచుండెను రోజును నుదయముననే లేచి నాయడు ధర్మారావు గారింటికి వచ్చును ఇద్దఱును కలసి తోటకు పోదురు తిరిగి భోజన వేళకు వత్తురు ధర్మారావు భోజనము చేసి కోటకు పోవును

భారతముగాని భాగవతము గాని ధర్మారావు చదువును నాయడు శ్రద్ధతో వినును నల్లనివాడు పద్మనయనంబులవాడు ఈ పద్యముతో ప్రతి రోజు ప్రార్థన జరుగును ప్రతి దినము నాయడు ఆ పద్యములోని వర్ణనవలె నుండును గాదా మన వేణుగోపాలస్వామి అనును అవును అవునవును అచ్చముగా నట్లే ఉండును అని ధర్మారావనును

గోపన్న పగులబడి నవ్వును నాయడు ఎందుకు నవ్వెదవు? అనును గోపన్న మఱి నవ్వును

ఇది ప్రతి రోజును జరుగును రంగారావుగారికిది తలనొప్పిగా నుండును ఒక్కొక్కప్పుడు గోపన్న నవ్వునకు రంగారావు కోపించును కాసా ముండకొడుకుకు పొగరెక్కువయినదే! అనును గోపన్న నవ్వు మానును ధర్మారావు నాయని వంక చూచును నాయుడు గోపన్న వంక చూచును గోపన్న ధర్మారావు వంక చూచును ధర్మారావు చదువుట ప్రారంభించును

రంగారావు పేరి నందఱిని ముసలివారి క్రింద లెక్కకట్టును పదునాఱేండ్ల ధర్మారావును ముసలివాడే

పాఠశాలలు తెఱచువఱకు నిట్లు జరిగినది తెఱచినంతనే నాయడు ధర్మారావునుబడికి పంపించెను

సుబ్బన్నపేటకు బెజవాడ దగ్గఱయినను ధర్మారావును బందరులో చదివించెను ఇదివఱకు ధర్మారావు చదివినది బందరులో ననే

ధర్మారావు సెలవులకు ఇంటికి వచ్చును మఱల పూర్వము వలెనే ప్రొద్దున తోటలకు పోవుట మధ్యాహ్నమున పురాణము సాయంకాలమున దేవాలయములందు స్వామి దర్శనము

మఱల పాఠశాలలు పెట్టుదురు ధర్మారావు బందరు పోవును కృష్ణమనాయడు తోటలకు వెళ్లడు ఎవరిచేతను పురాణములు వినడు సాయం వేళ దేవాలయమునకు తరలడు

ఈ రీతిగా నాలుగేండ్లు గడిచినవి ధర్మారావు స్కూలు ఫైనలు పరీక్ష యిచ్చి యఫ్ ఏ పరీక్ష యిచ్చి బి ఏ మొదటి సంవత్సరము చదువుచుండెను ఇంక పాఠశాలలు రెండు నెలలకు మూయుదురనగా పత్రికలలో సుబ్బన్నపేట జమీందారు కృష్ణమనాయడుగారు పరలోకగతులైనారని వార్త వచ్చెను ధర్మారావు నిశ్చేష్టుడయ్యెను చదువుతున్న పత్రిక వదలిపెట్టి ధర్మారావేడ్వ నారంభించెను అతని సహాధ్యాయులందఱికిని ధర్మారావునకు జమీందారునకు గల సంబంధము తెలియును అందఱు నోదార్చిరి దొంగారును వచ్చి ఉదరించెను

దానితో ధర్మారావు సుబ్బన్నపేటకు పోవవలసి వచ్చెను దుఃఖ దీనమైన ముఖముతో ధర్మారావు కోటలోనికి పోయెను అతని నచట ఎవరును పలుకరించలేదు గోపన్న కోసమతడు వెదకెను గోపన్న రాజు చనిపోయినంతనే పిచ్చియెత్తి లేచిపోయెను శూన్యమైన కోట ధర్మారావు దుఃఖమును ద్విగుణీకరించెను ధర్మారావు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయమునకు పోయెను స్వామి విగ్రహము బాదచేత దిరుగుళ్లు పడుచున్నట్లుండెను ఓయీ! సర్పరాజా! నీ స్థితి యెంతకు వచ్చినది

వేణుగోపాలుని చూచెను పులికాపు పెట్టుట కర్పకుడు విగ్రహములను నిరలంకారములుగా నుంచెను ధర్మారావు స్వామిని చూచి అవురుమనెను

చివరికి ఇంటికి పోయెను

తల్లి గొల్లుమనెను

ధర్మారావు చదువంతటితో ఆగిపోయెను

నాయడు పరలోకగతుడై మూడు నెలలు గడచెను

వేసగి సర్వథా విజృంభించెను

ఈమూడు నెలలు ధర్మారావింటి వద్దనే యుండెను

మఖల పూర్వపు రోజులు వచ్చెను కాని ఋణ బాధ లేదు తలదాచుకో నిల్లయిన నున్నది

ఈ ధర్మారావునకు గణాచారి ఎదురు వచ్చినది

ధర్మారావు నిలిచి గణాచారి కనులలో చూచెను గణాచారి నిలబడి ఏమట్లు చూచెదవు? రాజు చెడిపోయినాడు వేయి శిరసుల నాగు రాజును కలలో స్పృశించినది అనెను

ధర్మారావు మాట్లాడకుండ ఆలయాభిముఖుడై చనెను గణాచారి అతని ననుసరించెను గణాచారి వచ్చినప్పుడెల్ల నర్చకుడు సుబ్రహ్మణ్యాలయపు తలుపు తీయవలెను కనుక తీసెను అర్చకుడు విభూతి తెచ్చుటకు ముక్కాలిపీట వద్దకు చనెను ఆ ముక్కాలి పీట మీద స్వామి యంత్రమున్నది ఆ యంత్రమునకు పూజ చేయుదురు అర్చకుడు విభూతి తీయుచుండగా ముక్కాలిపీట ఒరిగెను ధర్మారావదేల నని అడిగెను అర్చకుడు రాత్రి ఒక కాలు విఱిగెను అంటు పెట్టితి ననెను విభూతి పుచ్చుకొని యిద్దరును వెలికి వచ్చిరి ధర్మారావు తన



వేయిపడగలు

యింటికి పోవుచు గణాచారి వంక చూచెను సరిపోయినదా! ఒక కోడూడినది నీవును నేను మిగిలియున్నాము అనెను ధర్మారావునకు కృష్ణమనాయడు కనులలో ఆడెను నాయడమృతమూర్తి అగుటచేత ధర్మారాయని కన్నులు నీళ్లతో నిండెను

ధర్మారావు గణాచారిని వదలి ఆ వీధి వెంట పోయెను తల వంచుకొని అతడు పోవుచుండగా నాయనా! యిట్లు రమ్ము అన్న ఎలుపు వినబడెను అతడు తలయెత్తి చూచెను పిలిచినది రంగాజమ్మగారు ఆమెయే రామేశ్వరశాస్త్రిగారు పెండ్లాడిన క్షత్రియ స్త్రీ ధర్మారావు లోనికి పోయెను ఆమె చాపవేసి కుమారుని కూర్చుండమనెను రంగాజమ్మకు అఱువది యేండ్లుండును ఎసుపు పచ్చని మనిషి ఆకర్ణాంతములైన నేత్రములు కాని ఆమెకు వైధవ్యము ప్రాప్తించిన తరువాత నామె సౌందర్యమే పోయెను రాజు పోయి శిథిలమైన రాజధాని వలె నామె యందు పూర్వశ్రీ చిహ్నములు మాత్రమే ఉండెను

రంగాజమ్మ కొక కుమారుడుండెను ఆయన పేరు రామచంద్రరాజు అతనికిప్పుడు ముప్పది యేండ్ల వయసుండును రామచంద్రరాజు పదియేండ్ల క్రింద నెచటికో లేచిపోయెను అప్పుడప్పుడు తల్లికి మాత్రముత్తరములు వ్రాయుచుండును రామేశ్వరశాస్త్రి వివాహమాడినపుడే పది ఎకరములు రంగాజమ్మ పేర వ్రాసెను ఆమెకుగాని ఆమె సంతానమునకుగాని మిగిలిన ఆస్తితో పనిలేదను నియామకము మీదనే యీ వివాహము జరిగెను మిగిలిన వైశ్య శూద్ర స్త్రీలనిట్లే వివాహమాడెను రంగాజమ్మగారు తన పది ఎకరముల మీద వచ్చు పంటతో సుఖముగా జీవించుచుండెను రామేశ్వరశాస్త్రిగారు కష్ట కాలములో నున్నప్పుడు రంగాజమ్మగారు తన ఆస్తి కూడ శాస్త్రిగారిదే వాడుకొమ్మని ఎంత చెప్పినను శాస్త్రిగారు వినలేదు అప్పుడప్పుడు చాటుగా ఆమె ఉప్పు పప్పు మొదలయిన వస్తువులు సావిత్రమ్మగారికి పంపించుచునేఉండెను అది శాస్త్రిగారికిగాని ధర్మారావుకు గాని తెలియదు తెలిసినచో వారూరకుండరని సావిత్రమ్మగారికిని తెలియును (ఇంకా ఉంది)





everest/86/WIL/309 tl

బిందగిరి మోసాబ్బి!

కొండపల్లి కోటేశ్వరమ్మ

రావిచెట్టుక్రింద రిక్సా పెట్టుంది రావిచెట్టు మీద కోయల పాడుతుంది రావిచెట్టు ప్రక్కనున్న గుడిసెలో నుండి సత్తెమ్మ బైటకొస్తూ అగ్గికార్తె వచ్చినాదేటో? ఆకాశాన మబ్బు తునకగుపడనేదు రోయినీ కార్తె ఎండ కాత్తె రోళ్లగులుతాయని తాత సెప్పేవోడని, మా అమ్మ సెప్పింది ఎండకాసి నెత్తిమాడ్నా గాదీ తొక్కక నీకు తప్పదు రోడ్డు కాలి కాళ్ళుగలే బొబ్బ లెక్కేసినా పాసి పని సేయక నాకు తప్పదు గాడీలో తొంగుండిపోనావేటి? మావ! ఈ పొద్దుబాడు కెళ్లవేటి? అంటూ బర్త ను లేపింది సత్తెమ్మ

ఏటేటో అంతున్నావు నాను బాడు కెళ్ల కుంటేనే బతికేదుత్తున్నావేటి? నీ యవ్వ సూరీడ్ని సూడంది నానోడ్ని సూడననీ ఏ ఒక్కడ్నీ గాడీ ఎక్కనీననీ నీ కెన్ని సుట్లో సొప్పాను ఇనుకున్నట్టు నేవు కోడి కూతకు నెగిసిపోతావ్ నన్ను లెమ్మంతావు పో పాసి పని సేయనుపో? అంటు కండ్లిప్పకనే కసురుకున్నాడు సింహాద్రి

'పేదోళ్ల కోపం పెదవికి సేటంతారు పొద్దుటే సివాలేత్తావేటి? నా నెల్తున్నా' నంటూ బర్త కు చెప్పిన సత్తెమ్మ సుగుణమ్మింటి కొచ్చి బైట వాకిలూడ్చి నీళ్ళు చల్లి బారెడు పెద్దెక్కిపోనాది బైటగుపడనేదు అమ్మగో రంటూ ముగ్గెట్టిన సత్తెమ్మ తలుపు కొట్టింది

వణకుతూ వచ్చిన సుగుణమ్మ తలుపు తీస్తూనే ప్రక్కనున్న పాల ప్యాకెట్లను చూసి అయ్యో! పాలు గెడపలోనె పడేరుస్తున్నాయి కుక్కలు గిట్రా నోట కరుసుకుపోలేదు నయమే నంటూ వాటిని తీసికెళ్లి ఫ్రిజ్‌లో పెట్టి సత్తులూ! గిన్నెలు నేనొచ్చి వెయ్యలేను అంట్లగిన్నెలతో వంటిల్లు ఆగమయ్యుంటుంది అన్ని కడిగి సర్ధమని చెప్పి కూర్చుంది

అంట్ల గిన్నెలు తీస్తున్న సత్తెమ్మ ఒక గిన్నెలో నున్న పాల ప్యాకెట్లనుచూసి- అమ్మగోరూ! పాల సంచులు గిన్నెలొ ఎట్టేసినా రంది

నిన్న'నీవు రాలేదు నేను లేవలేదు కోడలు టి వి చూస్తూ కూర్చుండిపోయింది కూతురింత వండిపెట్టి ఊసులాడుతూ వుండిపోయింది పాలు కాయాలనే మాట మర్చిపోయారు ఫ్రిజ్‌లో నైనా పెట్టాలనే యోచన ఇద్దరికి వచ్చుంద దంటూ సుగుణమ్మ లేచెళ్లి పాలు గిన్నెలో కొంపి గ్యాస్ స్టౌవ్‌మీద పెట్టింది పాలు విరిగిపోయాయి వాటిని చూస్తూ బాద ఎడుతూ ఈ ఇంట్లో వున్నది ఉలవకట్టు పోయింది పెసరపొట్టు పెరుగు లేకుంటే అన్నం తినేది యెలాగని అందరూ అడిగేవారేను ఈ పూటపాలైనా లేచి కాచి తోడు పెట్టండర్రా' అని సుగుణమ్మ బిగ్గరగా అంది

చిన్న కొడుకు కండ్లిప్పి చూస్తూ ఎదవ సనుగుడు ఆదివారమైనా మమ్మల్ని హాయిగా నిద్రపోనివ్వదు అంటూ కండ్లు మూసుకున్నాడు

పాలు కాస్తుంటే కండ్లు తిరిగిన సుగుణమ్మ కాళ్లీడ్చుకుంటూ హాల్లో కొచ్చింది హాల్లోని పంఖాలు తిరుగుతూనే వున్నవి లైట్లు వెలుగుతూనే వున్నవి తాగి పెట్టిన టీ కప్పులతో నీళ్ళులేని కాళీ సీసాలతో హాలంతా అశుభ్రంగ వుంది

హాలు చూస్తే వెర్రి కోపమొచ్చిన సుగుణమ్మ బాధ్యతలేని బ్రతుకులక రాజకీయాలే సమస్తం ప్రెస్ క్లబ్ మీటింగులంటూ పచ్చజండాలు, పార్టీలంటూ ప్రక్క వాళ్ల నిద్ర పాడవుతుందనేది లేకుండా రెండింటివరకు ఉత్సాహంగా ఊసులాడారు నిద్రొస్తే ఎవరికి వారు లేచి వెళ్లి వారి వారి గదుల్లో పడుకున్నారు అయ్యయ్యో! తెల్లవార్లు ఎంత కరంటు వృధాగ కాలిపోయిందో? అంటూ సుగుణమ్మ వాటిని తీస్తుంటే కరంటు పోయింది

కోడలు రుసరుసలాడుతూ లేచి మ్మెను తీశార ఏమిటి? ఫ్యాను ఆగిపోయింది కొంపలంటు కున్నట్టు ప్రొద్దున్నే లేచి అంగామ చేస్తారు తాను సుఖపడదు సరిగదా? మమ్మల్ని సుఖంగ బ్రతకనివ్వదంటూ మరల పడుకుంది

సత్తెమ్మ సగం గిన్నెలు కడిగి కులాయిలో నీళ్ళు రావడం లేదని చెప్పింది సుగుణమ్మకు బి పి పెరిగింది రేపాదివారం కరంటు పోతుందేమోను నీళ్ల కిబ్బంది వస్తుంది మోటారు వేయమని ఒకసారికి నాలుగుసార్లు చెప్పాను నలుగుర్లో ఏ ఒక్కరు మోటరు సంగతి చూడలేదు విమర్శలు పొగడ్తల చర్చల్లోబడితే ముడ్డికి, చదలు పట్టింది కూడా తెలియకుండా కూర్చుంటారు నీళ్ళు లేకుంటే నిముసం జరగదు మున్సిపాలిటీ పంపు కూడా పోతూంది త్వరగా నాలుగు బకెట్లు నీళ్ళు పట్టవే తల్లీ! అంది సుగుణమ్మ

రెండు బకెట్లు నీళ్ళు పట్టింది సత్తెమ్మ ఆ పంపు కూడా ఆగిపోయింది ఆ నీళ్లతోనే అంట్లు కడిగి ఇంటిని శుభ్రపరచిన సత్తెమ్మ ఒక్కరూ లేవనేదు కాఫీ గిట్రా ఎట్టుకుంటారో? ఏటో? బేగిలిపోయి రమ్మన్నాడు మావ అనుకుంటూ అమ్మా! నా పనైపోనా దంటూ సుగుణమ్మ దగ్గర కొచ్చింది

ఇల్లు నిశబ్దంగవుంది ఎవ్వరూ లేవనట్టుంది అనుకుంటూ సూర్యం హాల్లో కొచ్చి అలంకారు టాకీసులో మార్నింగుషో మంచిది వుంది మనమంతా వెడదామని రాత్రి అన్నారు నన్ను రమ్మన్నారు! అని స్పీకర్లో మాటలు వినిపించినట్టు మాట్లాడి అందర్నీ లేపేశాడు

గాలిలేక నిద్ర పట్టని సుగుణమ్మ సంతానం సూర్యం మాటలు వింటూ హాల్లో కొచ్చారు కోడలు వాష్‌బేసిన్ దగ్గరకెళ్లి అత్తయ్యగారూ! ఒళ్ళు ముక్క నీళ్ళు రావడం లే దంది

నీళ్ల కోసం కోడలు పడే ఆతురతను చూసిన కూతురు సత్తెమ్ముందిగా అమ్మ ప్రక్కింట్లో తెప్పిస్తుంది బెంగళ్ళెర్లే దంది

ప్రక్కింట్లో వారు కూడా మీలాగె పట్టుకునుండ రనుకో ఎన్ని నీళ్లివ్వగలరూ కరంటొచ్చిన తరువాత స్నానాలు చేయొచ్చు బక్కెట్టి నీళ్ళు తెస్తుంది అవసరాలు తీర్చుకుని కాఫీ తాగి వెళ్లండంది సుగుణమ్మ

కొడుకు లిద్దరూ కాఫీ పెట్టమ్మా! అన్నట్టు ఆమె వైపు చూశారు లేని ఓపిక తెచ్చుకున్న ఆమె వణుకుతున్న చేతులతో కాఫీ కలిపిచ్చింది

కాఫీ తాగుతున్న కూతురు చెమట బాగా పట్టేసింది స్నానం చేయకుండా ఎలాగమ్మా! అంది అవునుగదా? స్నానం చేయకుండా సినిమా కెలా వెళ్లాలీ! అంది కోడలు మామ్మ అడగాలే గాని నీళ్లకేం కరువన్నాడు సూర్యం అరబకెట్టి కాడికి చేస్తాం నీళ్లు తెప్పించమన్నారు కొడుకులు

సత్తులూ! చస్తున్నా మనకు పని తప్పదే వోవరు ట్యాంకున్న సీతమ్మింటికెళ్లి నే నిమ్మన్నానని చెప్పి నీళ్లు తేవే అంది సుగుణమ్మ

* * * * * * * *

బిందెతొ నీళ్ళు మోస్తున్న సత్తెమ్మను కిళ్లీ బడ్డీలో కూర్చుని సిగిరెట్ తాగుతున్న రాములు చూస్తూ కడవెత్తు కొచ్చింది కన్నెపిల్లా అది కనబడితే చాలునా గుండె గుల్లా! పాట మొదలెట్టాడు పండ్లికిలించాడు

సత్తెమ్మకు బుజంమీద బిందె బరువెక్కింది

పంటలు పోనాయి పత్తుండలేం ఇజీనగర మెల్లి ఇంత పని చేసుకు బతుకుదామని నానంటే ఆడు నా మాటిన్లేదు సరిగదా? ఇజియవాడెలి పోదాం అక్కడగలె రిక్సా బాడుగ బాగుంత దన్నాడు ఆడోళ్లని అంట్లు తొమే పనికి అందరూ ఎట్టుకుంటారన్నాడు నన్నెంటెట్టుకొచ్చాడు

చీ చీ ఎదవసంతా! ఎరగని మనిసిని సూత్తే ఇక్కడోళ్ళు ఏటేటో వాగుతారు ఎదవ పాటలు పాడేత్తారంటూ రోడ్డు దాటి సుగుణమ్మింట్లో కొచ్చి బిందిలో నీళ్ళు బక్కెట్లో వొంపేసి కాళీ బిందె పట్టుకుని బయం బయంగ రోడెక్కిన సత్తెమ్మ సీతమ్మింట్లో నీళ్ళు పడుతుంటే సీతమ్మ కూతురు సత్తెమ్మని చూస్తూ మీది తూర్పా? కొత్తగ ఈ వూరొచ్చి నట్టున్నావు ఎన్ని బిందెలు నీళ్ళు పట్టుకెడతావు? అంది ఈ బిందే, మరెండొట్టు కెడతా నన్న సత్తెమ్మ బిందె నిండగానే బుజానెత్తుకుని రోడ్డెక్కింది

నిండు బిందెత్తుకు నడుస్తున్న సత్తెమ్మను

సైకిల్‌మీదొస్తున్న కుర్రాడు చూస్తూ కన్ను కొడుతూ రోడ్డుకు ఒక ప్రక్క నడువు సైకిల్‌ను ఆపమన్నట్టు ఏమిటా నడక? వంకరి టింకరి నడకలు నీ వయ్యారానికి మెరుగులు! ఏపిల్లో! గిజర బాజరగున్నావు? పాట మొదలెట్టాడు


సత్తెమ్మ కాళ్ళు తడబడ్డాయి భుజంపై బిందె మోయలేనంత బరువుగ తోచింది ఎదవ సచ్చినోళ్ళు ఆడదాయి కనిపిస్తే శాన ఆలిసిప్పలంత లేసి కళ్ళు సేసుకు సూత్తారు ఎరక్కపోయి బత్తీ కొచ్చేసినాను! అనుకుంటూ ఇంట్లో కొచ్చి బిందెను బాత్‌రూములో దింపి హాల్లో కొచ్చి నీళ్ళు తేదం సరిపుచ్చుతానంది

రెండు బిందెలకే అలసినట్టు మాట్లాడు తున్నావు అది చిన్న బిందె ఆ నీళ్ళు నలుగురికెలా సరిపోతాయి? అంది కూతురు

ఓవరు ట్యాంకులు పంపు సెట్టు డ్రైనేజీ వచ్చిన తరువాత పనివాళ్ళకు బద్ధకా లేర్పడినాయి అవి రాకముందు ఇంటికి సరిపోను నీళ్ళు ఎంత ప్రొద్దెక్కినా బావినుండి తోడిపోసేవారట సుఖం మరిగిన ప్రాణం కష్టాని కొప్పుకోదు ఇంట్లో ఇబ్బంది సచ్చింది కూడా చూడదు పైగ ఫస్టు తారీకు రాగానే పనివాళ్ళంతా జీతాలిమ్మని దేవిరిస్తూ అడుగు తారంది! కోడలు

సత్తులూ! రెండెలాగు తెచ్చావు మరి రెండు తెచ్చి వెళ్ళమ్మా చెప్పలేక చెప్పింది సుగుణమ్మ తప్పదా? అన్నట్టు చూస్తూ బిందెలో నీళ్ళు బకెట్లో పోసి కాళీ బిందెతో కదిలింది సత్తెమ్మ

రోడ్డుపై కార్లు బస్సులూ పరుగులు తీస్తున్నాయి



రిక్షాలు, పాల సైకిళ్ళు, పండ్ల గంపలు మోసేవాళ్ళు బస్సు కోసం నడిచే ప్రయాణీకులు నడుస్తుంటే రద్దీ పెరుగుతున్నట్టుంది ఒక వైపు నుండి రెండవ వైపుకు రోడ్డు దాటాలంటే ప్రమాదంగ కనుపిస్తుంది

ట్రాఫిక్ పోలీసు బక్కచిక్కిన రిక్షావాళ్ళ నాపి, బలిసున్నవార్ని కళ్ళతో పోనిస్తున్నాడు నిండు బిందెతో వస్తున్న సత్తెమ్మను పోలీసు చూసి ఎండాకాలం నీళ్ళకు గిరాకి పెరిగింది బిందెకు ఏమాత్రం సంపాదిస్తున్నావేమిటి? బిందెలు బిందెలు నీళ్ళు మోస్తున్నావు గోసెట్టావు మట్టిగుడిసిలాగున్నావు మాకు మామూలిచ్చి నీళ్ళు జారబొయ్యాల్సి వుంటుంది తెలుసా? అంటూ విజిలేశాడు సత్తెమ్మ బిందెను మోస్తున్నట్టుగాక ఏనుగును మోస్తున్నట్టు బాదపడుతుంది రిక్షాల క్యూలో సింహాద్రి కనుపిస్తే బాగుండునని చూస్తుంది

క్యూ ముందున్న రిక్షాలో గోడకు నిలబెట్టిన మినుమలబస్తాలాగ బొరువుగ కూర్చున్నాడు ఒక వ్యాపారస్తుడు రిక్షా కూలీ కాళ్ళు తేలిపోతుంటే రిక్షాని లాక్కుపోతున్నాడు ఆ రిక్షా వెనుక రిక్షావాళ్ళు తొక్కమని తొందర చేస్తూ బెల్ మోగిస్తున్నారు అంతా చూస్తున్న సత్తెమ్మ తన భర్త కూడా ఇలాంటి బరువును లాగు తున్నాడా ?'

ఆడోళ్ళను వేధించుకు తినే రగిడీసును బండెక్కించుకొని బాధ పడుతున్నాడ? పరుల, కష్టంతో బ్రతుకీడ్చే బద్ధకస్తులెక్కినా రిక్షాను బుద్ధిగానే తొక్కుతున్నాడ? బండెక్కి బాడుగీయని పోలీసోళ్ళకు భయంపడి రిక్షాతో సమంగ బ్రతుకీడుస్తున్నాడ? ఇందుకేనా ఇక్కడ కొచ్చింది? అనుకుంటూ పోలీసును, రిక్షాను మార్చి, మార్చి చూస్తూ రోడ్డు దాటను నడుస్తుంది

చెమటలు పట్టిన రిక్షావాడు తప్పుకోమని బెల్ మ్రోగించబోయి చేతులు పట్టు తప్పి హాండిల్సు వదిలేసి తూలి నేలపై బడ్డాడు బండి తల్లక్రిందు లౌతూ సత్తెమ్మను గుద్దింది సత్తెమ్మ కూలబడింది బిందె రోడ్డుపైబడి పగిలిపోయింది

రిక్షావాడు తెలివి తప్పాడు రిక్షా దెబ్బ తింది రిక్షాలోని మినుముల బస్తాలాంటి మనిషికి కారే రక్తాన్ని చూసిన పోలీసు మరొక రిక్షాను పిలచి ఆ మనిషి నెక్కించి రిక్షాను హాస్పటల్‌కు పోని మ్మన్నాడు

పోలీసు స్పృహ తప్పిన రిక్షావాణ్ని చూస్తూ ఎదవనాయాల సుక్కేసుకొచ్చుంటాడు చూస్తూనే బాలెన్సు తప్పాడు బొక్కలో తోస్తామని తెలివి తప్పినట్టు నాటకమాడుతున్నాడు అన్నాడు

సత్తెమ్మ తనకు తగిలిన దెబ్బను చూసుకొన కుండా పడిపోయిన బిందెను చూస్తూ ఓలమ్మో! బిందె పగిలిపోనాదంటూ గుండెను బాదుకుంటూ అమ్మగోరి కోడలు వళ్ళు తెలియని వొయ్యారంగ నడిషి బిందె పగలేసి నావని తిట్టేస్తది అమ్మగోరి కూతురుగలే కొత్త బిందె కొనియ్యమంతది లేకుంటే బిందె బాకీ తీరుమాన మయ్యేంతవరకు జీతం అడక్క, నాగాలు ఎట్టక, పని సేయమంతది అమ్మగారి కొడుకులుగలే నా మావతొ సెప్పి నన్ను కొట్టమంతారంటూ ఎక్కెక్కి సడుతూ నా నేటి సేతును దేవుడా? అంటూ పగిలిన బిందెను పట్టుకున్న సత్తెమ్మ

రోయినీ కార్తె ఎంద కాసి రోళ్ళగిలినా అగలకున్నా రోడ్డుమీద అన్యాయం చూసి సూరీడు అగ్గైపోనాడు భూవి బుగ్గైపోనాది నాబింది పగిలిపోనాదంటూ ఏడస్తూ రోడ్డు దాటి నడుస్తుంది □

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

తల్లిదండ్రులూ! పిల్లల పాలిట కాకండి పులులు!

పసిపిల్లల పట్ల తల్లిదండ్రులైనా, ఎవరైనా దయతో ప్రవర్తించి, వారికి దయ, కరుణ కలిగించాలి. చిన్నప్పుడే నెత్తి మీద మొట్టి మాటలతో కసురుకుంటే పిల్లాడు తల్లిదండ్రుల మీదే కాక, లోకం మీదే అసహ్యం పెంచుకునే అవకాశం ఉంది. పెద్దలతో కాదు, జాగ్రత్తగా వ్యవహరించవలసింది పిల్లలతోనే

* * * * *

ఒక పిల్లవాడు స్కూలులో ఆడుకుంటూ పడ్డాడు చేతికి దెబ్బ తగిలింది. టీచర్ చూసే సరికి ఆ పిల్లవాడు దెబ్బతగిలిన చెయ్యి పట్టుకొని ఏడుస్తూ ఓ మూల కూర్చున్నాడు. దగ్గరలో ఉన్న క్లినిక్‌కు తీసుకు వెళ్ళిందామె. పరిశీలించిన డాక్టర్ చెయ్యి విరిగినట్లు నిర్ధారించడంతో ఆ పిల్లవాని ఇంటికి ఫోన్ చేసింది టీచర్. "అయ్యగారు ఎక్కడకు వెళ్ళారో తెలీదనీ, అమ్మగారు క్లబ్బుకు వెళ్ళారనీ" పనిమనిషి చెప్పింది ఇంతలో ఒక అరగంట గడిచాక ఉస్సూరుమంటూ వచ్చింది తల్లి. అంతవరకు ఏడుస్తున్న పిల్లవాడు ఒక్కసారిగా ఏడుపు మానేసి తల్లికి అల్లుకు పోలేదు. టీచర్ చాటుకి ఒదిగి పోయాడు. రాగానే ఆ తల్లి "ఏం నానా! ఏం జరిగింది" అంటూ ఆ పిల్లవాని చెయ్యి తన చేతిలోకి తీసుకొని ఓదార్చలేదు సరికదా - "క్లబ్బులో ఆ అనసూయ కొత్త పట్టుచీర గూర్చిన రేటు సస్పెన్స్ తెలుస్తున్న సమయంలో ఆదరా బాదరా ఇక్కడికి తగలడ్డాను" అంటూ నర్సును పిలిచింది. "బాబు చేతికి సిమెంట్ బాండేజి వేస్తారటండి" అంటూ ఏదో చెప్పబోతున్న నర్సును వారించి కాఫీ అర్జంటుగా దొరికే వగైరా సమాచారాలు సేకరించ సాగిందా తల్లి. అప్పుడు అర్థం అయ్యిందా టీచర్‌కు ఆ పిల్లవానికి, తల్లి ప్రేమకు ఆమడ దూరమని . అందుకే కాబోలు దెబ్బతగిలినపుడు ఆ పిల్లవాడు ఓ మూల ఒంటరిగా కూర్చొని తన బాధనంతా తానే అనుభవిస్తూ, తనను తనే ఓదార్చుకుంటూ మిగిలాడు అనుకుంది టీచర్ తర్వాత ఆ పిల్లవాడు నర్సు వెంట వెళ్ళి పోయాడు, తల్లి కోసం చూడకుండా. ఇది ఆ తల్లి చూపిన నిర్లక్ష్యం ఆ పిల్లవాని మనసుపై పడ్డ ప్రభావం యొక్క ఫలితమే. ఏ బాధ కలిగినా దరిచేర్చి ఓదార్చేవారు లేకపోవటం వలన తనకు తానే ఆ బాధను విగ్రమింగుకుంటూ బ్రతికే మొండి తనం అలవాటుగా పరిణమించింది ఆ పిల్లవానికి తరచుగా మనం ఎరిగిన కుటుంబాల్లోనే, మనం చదివిన కథల్లోనే ఇలాంటి పోలిక కలిగిన సంఘటనలు తరచుగా కనబడు తుంటాయి

* * * * *

పిల్లల మనసులు అతి సున్నితమైనవి. అద్దం లాంటి వారి హృదయాలపై పసితనంలోనే పడిన ప్రతిబింబాల తాలూకు ఛాయలే వయసుతో పాటు పెంగి, వారి మనస్తత్వాన్ని మలవడంలోను వ్యక్తిత్వానికి రూపు రేఖలు దిద్దడం లోను దోహదపడతాయి. అందుకే జాగ్రత్తగా వ్యవహరించ వలసింది పెద్దలతో కాదు, పిల్లలతోనే. ఇద్దరూ ఉద్యోగస్తులైన తల్లిదండ్రులు తమ పిల్లల ఆలనా, పాలనా ఇంట్లోని పనిమనుషులకో, 'బేబీ కేర్ సెంటర్స్'కో వదిలేస్తుంటారు. కృత్రిమమైన ముద్దు మురిపాలకు మోహం మొత్తిన పసి హృదయాలు మాతృప్రేమకై వెంపర్లాడి పోతాయి ఉద్యోగం నుండి వచ్చిన తల్లి ఇంట్లో గడిపే కొద్ది గంటలు కూడా పని వత్తిడి వల్ల చిరాకుకో, ఇంట్లో పనికో కేటాయించి తన పిల్లవాడికి కనబడే కొద్ది నిమిషాలు కూడా సద్వినియోగం చేసుకోలేదు. తత్ఫలితంగా పిల్లవానికి మాతృప్రేమ కరువవుతుంది. మాతృప్రేమకు స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ మాటల్లో అయితే చక్కని నిర్వచనం దొరుకుతుంది "పిల్లలకు మాతృప్రేమ మొక్కలకు సూర్యరశ్మి వంటిది సూర్యరశ్మి లేనిదే మొక్కలెలా జీవించలేవో తల్లి ప్రేమ కరువైన పిల్లలు అంతే"... "అందుకే తల్లిగా రాజకీయంగా ఎంతటి కార్యభారం మీద ఉన్నా రాజీవ్, సంజయ్ లిద్దరూ బాల్యదశలో ఉన్నంత వరకు వాళ్ళ ఆలనా పాలనా కే ప్రాముఖ్యమిచ్చే దాన్ని. ఇతరులెవరిని వారి పనులు చేయ నిచ్చే దాన్ని కాదు. పిల్లల సేవ తర్వాతే ప్రజా కార్యక్రమాలలో పాల్గొనేదాన్ని పిల్లలు తల్లి మీద ఒక ప్రత్యేక పద్ధతిలో ఆధారపడి ఉంటారు తల్లి లాలన సరిగా లభించకపోతే, అది ఒక్కోసారి దుష్పరిణామాలకు దారి తీస్తుంది" అన్న "భారత రత్న" శ్రీమతి ఇందిరాగాంధీ మాటలు నిత్య సత్యాలు. మన తల్లి దండ్రులందరికీ ఆచరణీయాలు కావాలి.

పిల్లల గురించి వ్రాస్తూ ప్రముఖ కవి, తాత్వికుడు అయిన ఖలీల్ జీబ్రాన్ అన్న మాటలు ఇక్కడ గుర్తుకు వస్తున్నాయి.


"పిల్లలకి మీ ప్రేమ పంచండి.
కానీ - మీ ఆలోచనలో ముంచకండి.
ఇంట్లో ఉంచి మీరు కట్టడి చేయవచ్చు.
కానీ- వారి మనసుల్ని మీ గుప్పిటలో మూయగలరా!
వారి ఆలోచనలు వారి సొంతం
వారి మనసులు రేపటి చైతన్యంలో విహరిస్తుంటాయి
వాటిని మీరు దరిచేర లేరు - సరికదా
కలనైనా ఊహించలేరు."

-కె. ఆంజనేయకుమార్,
భోగాపురం,
(విజయనగరం)




ఆలోచిస్తే సాధించవచ్చు

నేటి బాలలే రేపటి పౌరులని మనందరికీ తెలిసిన విషయమే! లేచింది మొదలు సాయంత్రమయ్యే వరకూ, పది పధ్నాలుగు సంవత్సరాల పిల్లల్ని మనం సైకిల్ షాపుల్లోనూ, సోడాలమ్మే దగ్గరా, ఇళ్ళు, ప్రహరీగోడలు, సినిమా హాళ్ళు కట్టడం పనుల దగ్గర పని చేయడం చూస్తుంటాం. పగలంతా కష్టపడినా, సాయంత్రానికి వారికిచ్చే కూలి, కడుపు నింపుకోవడానికి సరిపోతుందన్న నమ్మకం లేదు. ఎన్నాళ్ళ పాటు ఆ షాపుల్లో పని చేసినా పనితో పాటు జీతం పెంచరు. అదేమని ఎవరయినా అడిగితే "నీ కిచ్చే జీతానికి మంచి పనివాడే దొరుకుతాడు. దేశమేమయినా గొడ్డు పోయిందను కున్నావా! ఇష్టం లేకుంటే మానెయ్యవయ్యా! నువ్వు కాకపోతే మరొకరు" అంటూ కొంత మంది యజమానులు ఆ బాలల్ని బెదిరిస్తుంటారు. ఆలోచనా శక్తి లేకపోవడం వలన పగలంతా కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నింపుకోలేక అవస్థ పడే అభాగ్యులెందరో ఉన్నారీ దేశంలో!



కట్టడాల్లో ఎంతో ఎత్తుకు ఎక్కి రాళ్ళు, ఇనుప ఊచలు మొయ్యవలసి వచ్చినపుడు పొరపాటున కాలు జారి క్రిందపడి చెయ్యో కాలో పోయి అంగవికలు లయితే ఆ చిన్నారుల భవిష్యత్తు దెబ్బ తింటుంది. అలాంటి సందర్భాల్లో ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంది. అపుడా తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం.


చిన్నారుల కష్టాన్ని దోచుకోవాలని చూసే వ్యాపారస్తులే ఎక్కువగా ఉన్నారు. అలాంటి వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి. చిన్నారి బాలల సమస్యలు ఇలానే కొనసాగితే దేశ పరిస్థితి దెబ్బతింటుంది. పధ్నాలుగు సంవత్సరముల లోపు బాలబాలికలను పనుల్లోకి తీసికోకూడదు వారి చేత నిర్బంధంగా చదివించాలన్న ప్రభుత్వ చట్టాలు కాగితాల వరకే పరిమితం కాక ఆచరణలో చూపాలి బాలల నిర్బంధ విద్యలో తల్లిదండ్రులు కూడా ఆసక్తిని చూపాలి ప్రభుత్వం క్రొత్త విధానాలను అవలంబిస్తూ చిన్నారుల మనసును చదువుపై మళ్ళించితే వారి జీవితం



నందనవనమవుతుంది. ఇటు దేశమెంతో సుసంపన్నమౌతుంది.

-చుక్కపల్లి తనూజకుమారి,
కంచర్లపాలెం (తెనాలి)

* * *



కళ్ళు తెరవండి

రాఘవయ్యకు ఎనిమిది మంది సంతానం. చేసేది చిన్న ఫ్యాక్టరీలో కూలి పని. భార్య సీతాలు అనుకూలవతి రాఘవయ్యకు. అధిక సంతానంతో పాటు అంత కన్నా అధికమైన ఖర్చులు కూడా ఉన్నాయి. వచ్చే సంపాదన ఎనిమిది వందలు. తాగటానికి పేకాటకు పోగా మిగిలిన సగం మాత్రమే భార్య చేతికి ఇస్తాడు. ఆ డబ్బుతో నే ఒకపూట అయినా పిల్లలకు తిండి పెట్టాలని తాపత్రయ పడుతుంది సీతాలు.

సీతాలు పెద్దకొడుకు, రెండో కొడుకు కూలి పనికి పోతారు. రెండో వాడు పదో ఇరవైయ్యో ఇంట్లో ఇచ్చినా పెద్ద కొడుకు మాత్రం అయిదు పైసలు కూడా ఇంట్లో ఇవ్వడు. దాదాపుగా తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తు ఉంటాడు. మూడో వాడు, నాలుగో వాడు వీధులన్నీ తిరిగి తిండి వేళకు మాత్రం ఇంటికి చేరుకుంటారు. ఇంట్లో తిండి కరువైన రోజు ఎక్కడైనా దొంగతనం చేయటానికి కూడా వెనుకాడరు. ఇక మిగిలిన నలుగురిలో వరుసగా ముగ్గురు ఆడపిల్లలు. ఆఖరు వాడు నెలల పిల్లాడు. పాలు లేకపోయినా తల్లి రొమ్మునే అంటి పెట్టుకుని ఉంటాడు.

సీతాలు ప్రొద్దుట నుండీ ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది. పెద్దకొడుకు పది రోజులుగా ఇంటికే రావటం లేదు. అస్సలు ఆ వూర్లోనే ఎవరికీ కనిపించ లేదట. ఎవరి జేబో కొడుతుంటే చూసిన పెద్దమనుషులు మూడోవాడ్ని జైల్లో తోయించారు. నాలుగో వాడు ఎలాగో పారిపోయి, ఇంటికొచ్చి విషయం తల్లికి చెప్పాడు.

ఎప్పటికో తప్పతాగి ఇంటికి వచ్చిన రాఘవయ్యకు ఏ సమస్యా పట్టదు. ఆపరేషన్ చేయించుకోవయ్యా, ఇప్పటికే ఎనిమిది మంది పిల్లలు అంటే సీతాలునో పిచ్చిదాన్ని చూసినట్టు చూసి "నారు పోసినోడు నీరు పొయ్యడా" అంటూ వేదాంతం మాట్లాడి మీద కొస్తాడు కోరిక తీర్చు కోవటానికి. ఎదురు చెప్పిన సీతాలు



ఒళ్ళు హూనం కావాల్సిందే.

అధిక సంతానం వల్ల ఇన్ని ఇబ్బందులు. పసితనంలో నే సరైన ఆలనా పాలనా లేక చెడు సావాసాలు. అదే ఇద్దరే సంతానమైతే ఆ ఎనిమిది వందలతో కొంతలో కొంత ఆనందంగా ఉండే వారు కదా. ఈ రాఘవయ్య లాంటి వారు మన దేశంలో చాలా మంది ఉన్నారు. వీరందరూ కళ్ళు తెరిచేది ఎప్పుడో!?

-అందె పద్మా వెంకటేష్,
సరూర్‌నగర్, హైదరాబాద్ □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు :..

పూర్తి చిరునామా :..

....

....

పిన్‌కోడ్ :



పి ఎల్. కోటబొమ్మాళి

★ అధిక స్నేహం ప్రాణహాని అంటారు ఎంతవరకు నిజం?

● అతికిపోతే – బెడిసి కొట్టడం తథ్యం ఒకసారి స్నేహం బెడిసి కొట్టాక ఎన్నిముళ్ళు వేసినా– అంతే – అతుకే అవుతుంది – అందుకే- ఒకరిని ఒకరు గౌరవించుకునే చోట స్నేహం నిలుస్తుంది

వి. ఎన్. ఎస్. హైదరాబాదు

★ విప్లవం ఎలా పుట్టుకొస్తుంది?

● ఒక్కపూటలో కాదు. ఒక్క తరంలో కాదు విప్లవ బీజాలు – ఎన్నడో భూమిలో పాతుకు పోయిన విత్తనాలు – అవి వాటంతట అవే- బయల్పడి మొలకలెత్తి విస్తరిస్తాయి అందుకే విప్లవం తేవడం జరగదు వస్తుంది. అంతే విప్లవ పునాదులు గతంలో వేసినవే – అంచున విరుగుతోందని సముద్రపు కెరటం అంచున పుట్టదు

జి. ఎస్. పి. మొగలవల్లి

★ ప్రేమించి పెళ్ళి చేసుకోవడం గొప్పా? పెద్దలు చేసిన పెళ్ళి గొప్పా?

● రెండూ వకటే – ఒకరిపై ఒకరికి విశ్వాసం, గౌరవం వుంటే రాణిస్తాయి లేకుంటే– "సాగి" పోతాయి!

జి. వి.సికింద్రాబాదు

★ తిరుగుబాట్లు అణచడానికి పోలీసులు కావాలా? కార్యకర్తలు కావాలా?

● ఎవరూ అక్కరలేదు. అడపా తడపా అలగడం – భార్యభర్తల మధ్య అందం రాజకీయాల్లో తిరుగుబాట్లు అందం- అవి ప్రకృతి సిద్ధమైన తుఫానుల వంటివే – ఎవరూ చెయ్యి అడ్డుపెట్టి ఆపలేరు

ఎం. ఎస్. ఎన్. అన్నవరం

★ ఒకొక్కసారి ఈ సమాజంలో జరిగే అన్యాయాలు అక్రమాలూ చూస్తుంటే సాటి మనిషి మీదే అసహ్యం కలుగుతోంది

● తనపై జరిగిన అన్యాయాన్ని ద్వేషించడం సహజం సాటి వారిపై జరిగే దానికి స్పందించడమే సామాజిక స్పృహ అని నేను అనుకుంటాను కనీసం 'ఇదేమిటి!' అని నిలదీసే సాటి మనుషులు వుంటే ఆడదాని జీవితం యీ సమాజంలో యింత నీచ స్థితికి దిగజారదు

జి. ఎన్. ఆర్. రామకృష్ణాపురం

★ రామలక్ష్మిగారూ మీ ఫోటో పంపరూ?

● ఏదో సామెత చెప్పినట్టుందయ్యా! ఫోటో లు తీయించుకుని ఆటో గ్రాఫులు చేసి అట్టే పెట్టుకుని అభిమాన సంఘాలకీ, అగిగిన వారికీ అడగని వారికీ పంపిస్తూండడానికి – నేనేం పిల్లతారనా?!

★ కమ్యూనిస్టు సిద్ధాంతం తెల్పరా?

● చంపావు పో ఒక్క మాటలో యిదీ కమ్యూనిజం అని చెప్పగల కమ్యూనిస్టులే లేరే – నన్నడుగుతారేమిటి స్వామీ, మనిషిని మనిషిగా చూడడం, శ్రమకు తగిన ఫలం (ప్రతి) కోరడం, శ్రమకు తగిన ప్రతిఫలం యివ్వడం – యివన్నీ కమ్యూనిజం కిందే వస్తాయనుకునే దాన్ని కాని వాళ్ళింకేదో అంటారు – వారి 'బాస' వేరు

★ పిచ్చివాడికి రాజ్యం యిస్తే?

● రాజ్యం లేదు గాని . యిచ్చి చూస్తున్నాంగా అదికారం?! మన రాజకీయ వేత్తలు ఏమిటి? పిచ్చివాడు ఎదుటి వాడిని పిచ్చివాడనుకుంటాడట. మన వాళ్ళు ఎప్పుడూ . ఓటేసే వాడి నేగా 'పిచ్చాడి' కింద జమ కట్టేది?!

ఎస్. టి. ఆర్. కోటబొమ్మాళి

★ అక్కా ప్రతివారం నేను నా రాశిఫలం చూసుకుంటాను అందులో రాసినవి కరెక్టు అంటావా?

● నాకు తెలియదు త్రినాధా? నేనెప్పుడూ నా పక్కవాళ్ళ ఫలితం చూస్తాను!

వి. వి. ఆర్. పెద్దాపురం

★ సుఖదుఃఖాలు అనంతమా?

● ఆఁ చచ్చే వరకు విషాదం – వెంట సంతోషం సంతోషం వెంట విషాదం రావడం – మామూలే

పి. వి. ఎస్. కె. హనుమాన్‌జంక్షన్

★ రోజు రోజుకు దిగజారిపోతున్న సినీ వ్యవస్థపై మీ అభిప్రాయం?

● పెరుగుట విరుగట కొరకె – అంటారు కదా – అలాగే యీ దిగజారుడు – మళ్ళీ పెంపు కొరకేనని ఆశగా ఎదురు చూద్దాం

★ మీరో మంచి సినిమాకు దర్శకత్వం వహించకూడదూ?

● ఏం ఆదొక్కటే అంత సులభమనుకుంటున్నారా? ఖాసా ఎప్పుడూ ఓ జోక్ చెప్పేవారు – ఏం రానివాడు ఎడిటరయ్యే అర్హత కలవాడని! అలా వుంది మీ గోల

కె. కె. లక్ష్మీదేవిపల్లి

★ మరో పెళ్ళి గురించి మీ అభిప్రాయం?

● అదే – ఎవరితో నన్నది ముఖ్యం కదా? పెళ్ళాం వున్న వాడితోనా? భర్త వున్న స్త్రీతోనా?! రెండో భార్యలుగా వుంటే సేఫ్ అనుకుని మోసపోయే వాళ్ళు కొందరైతే – రెండో యిల్లుంటే సుఖం అనుకునే మగవాళ్ళు ఎక్కువ

★ కట్నాల జ్వాలలో ఆడపడుచులు – కామెంట్?

● శుద్ధ చేతకానితనానికి – నిదర్శనాలు అసలు – కట్నం పెళ్ళికి ఒప్పుకోవడం అవమానకరమైన విషయంగా – అబ్బాయిలూ అమ్మాయిలూ భావించాలి ద్దానికి – ఆర్థికంగా ఒకరిపై ఆధారపడని స్థితిలో ఉండకల్గాలి చదువు – సంపాదన – నిలదొక్కుకోడం – పెళ్ళి – కొన్నాళ్ళు – కొన్నేళ్ళు – తరవాతే పిల్లలు అన్న పద్ధతిలో ఆలోచించాలి.

ఐ. ఎస్. జి. రామాయంపేట

★ ప్రేమను కోరుకొనే మగాడికి ధైర్యమే అసలైన అర్హతా? మంచి మనసూ. ప్రేమించే హృదయం వుండి ధైర్యం చేయలేనివాడు ప్రేమకి పనికిరాడా?

● పని కొస్తాడు – అమ్మాయికి ధైర్యం వుంటే! మీరు చెప్పే హృదయం, ప్రేమా వయసూ వలపూ – బువ్వ పెట్టవు! ధైర్యం – అదే 'ఎలాగేనా పోషించకలను' అన్న ధైర్యం వుండడం చాలా అవసరం. నిత్యావసరాల అన్వేషణలో ప్రేమ కిటికీ లోంచి ఎగిరి పోయే ప్రమాదమే ఎక్కువ సినిమాల్లోలాగా కళ్ళజోడమ్మి పెళ్ళానికి పెద్దాపరేషను చేయిద్దామనుకోడం – వెర్రి బాగుల వాడు కూడా చేయడు వాస్తవంలో – అది జరిగే పని కాదని తెలుస్తుంది అతగానికి □

గురుదక్షిణ

కోరుకొండ సత్యానంద్

బంధువులందరూ విశాఖపట్నంలో, ఆ చుట్టు ప్రక్కల ఊళ్ళలో ఉన్నారని జాబ్‌లో జాయినైన వెంటనే విశాఖపట్నానికి రిక్వెస్టు ట్రాన్స్‌ఫరు పెట్టుకున్నాను. అప్లై చేసిన సంవత్సరానికి నాకు హైదరాబాదు నుండి వైజాగ్‌కి ట్రాన్స్‌ఫరిచ్చారు.

అక్కడ రీజనల్ ఆఫీస్‌లో వర్క్‌కీ, ఇక్కడ బ్రాంచిలో వర్క్‌కీ చాలా తేడా కన్పించింది. అక్కడంతా కన్సాలిడేట్ వర్క్ ఉండేది నాకు.....ఆ విషయం మా మేనేజరుతో చెప్తే నన్ను బాల సుబ్రహ్మణ్యంగారి దగ్గర వేసారు... అయన సెక్షన్ ఆఫీసర్, చాలా తెలివైనవారు. అతనికి అన్ని సెక్షన్ల వర్కు బాగా తెలుసు... నాకు అర్థమయ్యేలా అన్నీ వివరంగా, ఓపిగ్గా చెప్పేవారు... అతని మాటలు సరదాగా, ప్రవర్తన చలాకీగా వుంటాయి...

రెండు నెలలయ్యాక... "వెల్, వర్క్ బాగా ఇంప్రూవ్ చేసారు, రీజనల్ ఆఫీసులో వర్క్ చేసేవారు బ్రాంచికి వస్తే ఎంత ఎక్స్‌పీరియన్స్ ఉన్న వాళ్ళయినా క్రొత్తగా జాయినైనవాళ్ళ లాగ తడబడక తప్పదు. ముఖ్యంగా ఈ సెక్షన్‌లో వర్కు ఆర్నెల్లు క్రిందా మీదా పడితేగానీ పూర్తిగా రాదు. తెలివైనవారు గాబట్టి, అందులోనూ ఈ బాలూ దగ్గర శిష్యరికం చేసారు కాబట్టి రెండు నెలల్లో ఈ స్థాయికి వచ్చేసారు... ఈ గురువు గారికి దక్షిణ ఏమిచ్చుకుంటారో మరి!" అన్నాడు ఒకసారి.

"ఏం ఇమ్మంటారు?" అని అడగాను.

"... ..."బాలూగారు నా వైపే కన్నార్పకుండా చూడ్డంతో నేను కొంచెం తడబడ్డాను.

"చెప్పండి. ఏమివ్వమంటారు?" అని అడిగాను నెమ్మదిగా.

"చెప్తాను...బాగా ఆలోచించి చెప్తాను మీరేమివ్వాలో, అయితే అడిగాక కాదనగూడదు... అలా ప్రామిస్ చేస్తారా?"

"సారీ! ప్రామిస్ చెయ్యను... మీరడిగాక మీరడిగిందాన్ని బట్టి చెప్తాను." అన్నాను.

"ఓకే!" అని పనిలో పడిపోయారు....

బాలూగారు ఆరోజు మాట్లాడిన మాటలు అదోలా ఉన్నాయి. అంతకు ముందెప్పుడూ కన్పించని భావం స్పష్టంగా కన్పించింది అతని కళ్ళలో, కంఠంలో. అందుకే కాస్త తడబాటు కలిగింది నాకు. "ప్రామిస్ చేస్తారా" అని అన్నప్పుడు ఎందుకో నా మనస్సు రెపరెపలాడింది. చెయ్యనని మొండిగా చెప్పేసాను. అందుకుఆయన ఏమనుకుంటారో అని అనుకున్నాను గానీ ఆ తర్వాత మామూలుగానే మాట్లాడేరు...కానీ నేనే మామూలుగా వుండలేక పోయాను.

బాలూగారి స్టయిల్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఆయన మాటలు, పదాల్ని విరిచి పలికే తీరు, మాట్లాడుతున్నప్పుడు ఫేసియల్ ఎక్స్‌ప్రెషన్స్....చేతుల్ని అటూ ఇటూ త్రిప్పే విధానం చూడముచ్చటగా ఉంటాయి... మనిషి కాస్త గంభీరంగా కనిపించినా, మాట్లాడేతీరు చాలా సౌమ్యంగా, ఆకర్షణీయంగా ఉంటుంది... తెల్లగా, పొడవుగా ఉంటారు... ఎప్పుడూ టక్ చేస్తారు. వయసు ముప్పైరెండేళ్ళు ఉండొచ్చు... ఆఫీసులో చాలా కొద్దిమందితోనే క్లోజ్‌గా మూవ్ అవుతాడు. అదీకాక ఈ బ్రాంచి చాలా పెద్దది కావడం వలన ఏ సెక్షన్లోవాళ్ళు ఆ సెక్షను వాళ్ళతోనే తప్ప మిగతా సెక్షన్ వాళ్ళతో మాట్లాడేందుకు పెద్దగా తీరిక దొరకదు ఎవరికీ!

రోజులు గడుస్తున్నకొద్దీ ఎందుకో నా ఆలోచనలు బాలూగారి చుట్టూనే తిరగడం మొదలు పెట్టాయి... అనవసరంగా అలా ఆలోచిస్తున్నానేమో అన్పించేది నాకు... అలా ఆలోచించకుండా ఉందామని ప్రయత్నం చేసినా ఎందుకో ఉండలేకపోయేదాన్ని.

ఆ రోజు...

లంచవర్లో అందరూ కేంటీన్‌కు వెళ్లారు ... బాలూగారూ కూడా వెళ్ళడానికి సిద్ధమవుతున్నారు ...

మా సెక్షన్‌లో నేను తప్ప లేడీస్ ఇంకెవ్వరూ లేరు ... బాలూగారు తప్ప మిగిలిన మగవాళ్ళందరూ నలభైవపడిలో పడినవాళ్ళే! వాళ్లెప్పుడూ క్యారేజీల్ని కాంటీన్‌కు పట్టుకొని వెళ్తారు... బాలూగారు కాంటీన్‌లో ఏదో టిఫిన్ తినేస్తారు మధ్యాహ్నం పూట... సెక్షన్లో నేనొక్కర్తినే కూర్చుని లంచ్ చేస్తాను.

కేంటీన్‌కు వెళ్తున్న బాలూగార్ని .. "కాంటీన్ కా?" అని అడిగాను.

"అవునండి, మామూలే కదా??" అని అన్నారు నవ్వుతూ.

ఆయన అలా అనడంతో నేనడిగింది అసందర్భంగా ఉందనిపించింది.. ఈ రోజు అతన్ని ఆపాలని నా ప్రయత్నం, ఎందుకో మరి నాకలా అన్పించింది అలా అన్నాను.

"ఈ రోజు నేను కూడా టిఫినే పట్టుకొచ్చాను, రండి షేర్ చేసుకుందాం!" అన్నాను...

"ఓ యస్!! అంతకంటే ఇంకేం కావాలి. థాంక్యూ!" అని నా ఎదురు సీట్లోని కుర్చీని లాక్కొని నా ఎదురుగా కూర్చున్నారు.

"ఏం తెచ్చారు?"

"పూరీ ..."

"అచ్చా ... నాకిష్టమయిందే తీసుకొచ్చారు. మరి పూరీ కర్రీ ఉందా??"

"ఉంది ..." అని చెప్పాను నవ్వుతూ ...

"పూరీకి పొటాటో కర్రీ కాంబినేషన్, అది లేకపోతే ఇంక వేస్ట్!"

పూరీ తింటూ "చాలా బాగుంది మిస్ శిల్పా! కర్రీలో ఆనియన్ ఎక్కువగా వేసారు. సరిగ్గా నా టేస్ట్‌కు సరిపోయేలా చేసారు ... ఈ కర్రీ ఎక్కువసేపు ఉంటే పాడైపోతుంది కదా మరి పాడవలేదేమిటి, మీ అమృత హస్తంతో చేసారా?" అని అన్నారు ....

"లేదు ... నేను చేస్తే నాకే తినాలనిపించదు, మా అమ్మ చేస్తుంది." అని చెప్పాను ...

టిఫిను చేయడం పూర్తి అయింది ...

"మీరు ఎంతమంది?" అని అడిగారు బాలూ ...

బాలూ స్వవిషయాన్ని అడుగుదామని ఇందాకటి నుండీ ప్రయత్నించాను కానీ ఎలా మొదలుపెట్టాలో తెలియతేదు... ఆయనే అడగడం మొదలు పెట్టారు ... ఎవరితోనైనా ఏదైనా మాట్లాడాలంటే నేను చాలా ప్రిపేర్ అవుతాను ... చివరికి ఏమీ మాట్లాడలేను ... కానీ ఇన్నాళ్ళుగా నా పరిశీలనలో బాలూ గురించి నాకనిపించింది ఏమిటంటే అతను దేనికైనా చాలా ఫ్రీనెస్ ఫీలవుతారు... దేన్నైనా చాలా ఈజీగా మాట్లాడతారు. తడబాటన్నది అసలుండదు...

"అమ్మ తప్ప ... నాకింకెవ్వరూ లేరు ." అని చెప్పాను.

ఆ తర్వాత ఇంకా ... అంటే నా తండ్రి గురించి, మిగిలిన ఫేమిలీ గురించి అడుగుతారేమో అనుకున్నాను గానీ బాలూ ఇంకేమి అడగలేదు... సాధారణంగా ఎవరైనా ఆ తర్వాత కనీసం రెండు మూడు ప్రశ్నలేస్తారు ఆ విషయం గురించి ... కానీ బాలూ ...

అదే బాలూలోని ప్రత్యేకత ... అతనిది దేన్నీ పెద్దగా పట్టించుకోని మనస్తత్వమేమో అని అన్పించింది ... నేను కూడా అడిగాను అతని గురించి ..

"అక్క ఉంది ... వాళ్ళు రాజమండ్రిలో ఉంటున్నారు ... ఇకపోతే అమ్మ నాతో ఉంటుంది ..."

"మీరింత వరకూ మేరేజ్ చేసుకోలేదెందుకని?" అని అడగాలన్పించింది గానీ ఆ ప్రశ్న అడగడం అంత బాగుండదేమోనని అడగలేదు ...

రాను రాను నా మనసు బాలూ గురించే ఆలోచించడం మొదలుపెట్టింది ... అతనెప్పుడైనా ఆఫీసుకి రాకపోతే నాకేమీ తోచడంలేదు. పైగా ఏదో దిగులుగా ఉంటుంది. అతను ఎవరితో ఏం మాట్లాడినా వాటిని వినాలనే ప్రయత్నం నాకు తెలియకుండానే జరిగిపోతుంది ... అదేమిటో నా మనసు, నా ఆలోచనలు నా కంట్రోలు తప్పిపోతున్నాయి ...

ఈ మధ్య నా లోపల్నుంచి నన్నెవరో ప్రశ్నిస్తున్నట్టు అన్పిస్తుంది.

"శిల్పా ... నువ్వు బాలూగారిని ప్రేమిస్తున్నావు కదూ?"

"...ప్రే...మా ...?"

"అవును!"

"లే ... లేదు. నేనెప్పుడూ అలా అనుకోలేదు . ."

'అనుకుంటే జరిగేది, కలిగేది ప్రేమకాదు .. అనుకోకుండా దానంతట అదే పుట్టేది, పెరిగి గుండెలో నిండిపోయేది ప్రేమ.. అది ఒక మధురమయిన భావన. ఎంత ప్రయత్నించినా ఆపలేని ఉప్పెన!"

"నాకు అలాంటి అభిప్రాయం .. లేదు "

"అవును . నీకు లేదు... నా కంట్రోల్‌లో ఉండే నీ మనసుకు ఉంది... అది నాకు చెప్పింది . . ప్రేమ అన్నది మనస్సుకు సంబంధించినది, దాన్ని అర్థం చేసుకోవడం కాస్త కష్టమవుతుంది ... నీకు తెలియకుండానే నీలో బాలూ మీద ప్రేమ పెరుగుతుంది ... అది ప్రేమ అని నీకు అర్థం కావడంలేదు గానీ నీ మనసు ఎప్పుడో ఆ ప్రేమ భావనా తరంగాలతో ఊయలలూగడం మొదలు పెట్టింది ..."

అలా నా లోపల్నుంచి ఏవో మాటలు, ఎన్నో మాటలు . .

అంటే ... నేను .. బాలూని ... ప్రే . .

నా పెదవులు వణికాయి. నాగుండె బరువుగా తయారయ్యింది. లోపల ఏదో తియ్యని బాధ శరీరంలోని అణువణువూ పులకించిపోతున్నట్లు, నా హృదయ స్పందనకు మరేదో ప్రతిస్పందన కలుగుతున్నట్లు ... ఇలాంటి పరిస్థితి, అనుభూతి నాకెప్పుడూ కలగలేదు ..

అవును .. నీకెప్పుడూ కలగలేదు. ఎందుకంటే నువ్వెప్పుడూ ఎవ్వరినీ ప్రేమించలేదు .. ఇప్పటికైనా అర్థమయ్యిందా నీవు నీకు తెలియకుండానే బాలూని ప్రేమిస్తున్నావని ...? ఇంక బాలూని తెలుసుకో, నిన్ను బాలూని తెలియపరుచుకో!

ఏదో సందేశం ఉపదేశంలా ... నాకంతా అయోమయం అన్పించింది ...

ఒక రోజు అమ్మతో అన్నాను ...

"అమ్మా! ఇంటర్ కాస్ట్ మేరేజ్ మీద నీ అభిప్రాయం ఏమిటి?"

"ఇప్పుడు చాలామంది చేసుకుంటున్నారు కదా, ఎవరిష్టం వాళ్లది . ." అంది ...

"అమ్మా! ఒకవేళ నేను చేసుకుంటానంటే నువ్వు ఒప్పుకుంటావా అమ్మా!" అని అడిగాను నేను ...

"ఏం, ఎవరయినా పరిచయం అయ్యారా?"

అమ్మ అడిగిన ఆ ప్రశ్నకు నేను కాస్త తడబడ్డాను

"అబ్బే .. లేదు, నీవేమంటావో అని!"

"నేననేది ఏముంది? మంచివాడని నమ్మకం కుదిరితే చేసుకోవచ్చు ... ఈ కులాలు, మతాలు మనం పెట్టుకున్నవేగాని మనుష్యులందరూ ఒక్కటే కదమ్మా? అయితే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.. ఎందుకంటే మంచి ముసుగు కప్పుకొని మోసం మంచివాళ్లను ప్రేమించినట్లు నటించి వంచిస్తుంది .. అందుకే పెళ్లయ్యే వరకూ ఆడది అదుపులో ఉండాలి!" అంది అమ్మ ..

అలా అడిగానే గానీ, అడిగిన తర్వాత అమ్మను అలా ఎందుకు అడిగానా అని అన్పించింది .. ఆఖర్న అమ్మ మాటల్లో నిజం వుంది. .. ప్రేమ పేరు చెప్పి ఎంతమంది మోసపోవడంలేదు?

మరి బాలూ .?

ఛ ఛ! బాలూ అలాంటివారు కాదు . వెన్నెల్లా, మంచులా స్వచ్ఛమైన వారాయన .. అతని మాటల్లో, చేతుల్లో నాకెప్పుడూ నకిలీతనం, నిష్కల్మషం కన్పించలేదు ...

"అవును... లేదు! ఆయన అలాంటి వారు కాదు... నువ్విప్పుడే బాబూ మంచి చెడ్డల గురించి ఆలోచించేస్తున్నావు... మంచిదే. కానీ బాలూ దగ్గర నీ ప్రేమను బయట పెట్టేవా? అతని మనసు తెలుసుకున్నావా?"

". . . . ."

"ముందా పని చెయ్యి.. నీ ప్రేమను బాలూకి తెలియజెయ్యి, బాలూ మనసును అభిప్రాయాన్ని తెలుసుకో. . ప్రేమ అన్నది చాలా విచిత్రమైంది అది మనసుతో ముడిపడి ఉంటుంది . మనసు పూర్తిగా ప్రేమతో తడిసిపోయిన తర్వాత అనుకోనిది ఏది జరిగినా అది ముక్కలైపోతుంది . నువ్వు అంతవరకూ ఆగకు, ఆశలు పెంచుకొని అవి తీరకపోతే కుమిలిపోయే పరిస్థితికి నువ్వు ఎక్కకోకు! అతనితో చెప్పి అతని నిర్ణయాన్ని తెలుసుకొని దాని ప్రకారం నీ మనసును మలచుకో. "

అలా ఎక్కడ్నుంచో నా గుండెలోకి ఏవో మాటలు ప్రసారమవుతున్నాయి . నన్నో నిర్ణయానికి తీసుకెళ్తున్నాయి.

మర్నాడు ఉదయం బస్టాపులో నిల్చున్న నాకు ఆతృతగా ఉంది... ఆ ఆతృతకు కారణం నేను తీసుకున్న నిర్ణయం! ఈ రోజు ఎలాగైనా బాలూతో చెప్పేయాలి, నేను చెప్పింది విని ఆయన ఏమంటారో ..? అందుకే నాలో ఈ ఆతృత ..


ఎలాగైతేనేం లంచవర్‌లో వీలు చూసుకొని బాలూతో నా మనసు విప్పి మాట్లాడగలిగేను నా మాటలు విని ఆయన తమాషాగా నవ్వేరు

"మిస్ శిల్పా, మీకు గుర్తుందా ఒక రోజు గురు దక్షిణగా మీరు నా కివ్వాల్సింది బాగా ఆలోచించి నేనే చెప్తానన్నాను ఇంకా నేను చెప్తామని అనుకుంటుండగానే, నేనేం చెప్తామను కుంటున్నానో మీరిప్పుడు అదే చెప్పారు. రియల్లీ బాలూ ఈజ్ వెరిలక్కీ. మనసులో అనుకున్నది కళ్ళముందు జరిగిపోతుంది. ఐయామ్ వెరీ హేపీ శిల్పా!"

బాలూ ముఖంలో చోటుచేసుకున్న ప్రశాంతత, ఆనందం నాకు స్పష్టంగా కన్పిస్తున్నాయి నాలో కూడా ఏదో వింత పులకరింత....నా మనసు గాల్లో తేలిపోతున్నట్లు అదో అందమైన అనుభూతి!

"హల్లో మిస్ శిల్పా!"

ఉలిక్కిపడి చూసాను... ఎదురుగా బాలూ "హోండా" మీద... చుట్టూ చూసాను... నేనింకా బస్టాపులో నే ఉన్నాను.



మోటార్‌సైకిల్ దిగకుండానే. ఇంజను ఆపకుండానే "చిన్న హెల్ప్ చేస్తారా?" అని అడిగాడు బాలూ....ఏమిటన్నట్టు చూసాను.

"వన్‌వీక్ లీవ్ పెడుతున్నాను. లీవ్ లెటర్ బాస్‌కి ఇచ్చేయండి. నిన్న సాయంత్రం నా టేబుల్ కీస్ అక్కడే వదిలేసాను. కాస్త వాటిని మీదగ్గరే ఉంచుకోండి, స్పెసిమెన్ సిగ్నేచర్స్ ఫైల్స్ ఉన్నాయి, జాగ్రత్త" అన్నారు నాకు లీవ్ లెటర్ అందిస్తూ.

"ఊరెళుతున్నారా?"

"అవునండి. రాజమండ్రి వెళుతున్నాను. మా బావగారికి బావుండలేదని ఇప్పుడే టెలిగ్రాం వచ్చింది. మీ రీ స్టాప్ దగ్గరే ఎక్కుతారని, మీకిచ్చి వెళ్దాం అని వచ్చాను. బాస్‌కి చెప్పండి మేటర్. వీలైతే ముందే వచ్చేస్తానని చెప్పండి. ఇంక ఇప్పుడు ఆఫీసుకు వచ్చి చెప్పాలన్నా ఆయన పదిన్నర వరకూ రారుగా....మరి వస్తానండీ!" అని ఎక్స్‌లేటర్ రైజ్‌చేసి సత్వరున వెళ్ళిపోయారు...

నాలో ఆతృత ఉస్సురంది ఆ విషయం విని.. ఆ తర్వాత మళ్ళీ నేనే అనుకున్నాను. వాళ్ళ బావగారికి ఒంట్లో బాగుండలేదన్న కంగారులో ఆయనుంటే నేనీ విషయం గురించి బాధపడుతున్నానేమిటని...

ఆఫీస్‌కి వెళ్ళాను. బాస్‌కి లీవ్‌లెటర్ ఇచ్చేసి, బాలూ చెప్పినవి చెప్పేసి నా సీటుకి వచ్చేశాను. ఖాళీగా ఉన్న బాలూ సీటును చూస్తుంటే నాకెందుకో దిగులుగా ఉంది. అందరూ వాళ్ళవాళ్ళ సీట్లలో కూర్చుని పని చేసుకుంటున్నారు. చేయడానికి బోలెడంత పని ఉన్నా నాకేమీ మొదలు పెట్టబుద్ధి కాలేదు...

ఏదో ఫైలు ముందువేసుకొని అలాగే కూర్చుండిపోయాను–చాలాసేపు...

అంతలో రంగన్న వచ్చి "అయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నా రమ్మా" అని చెప్పాడు. నెమ్మదిగా లేచి ఛాంబర్‌లోకి వెళ్ళాను.

"మీ గురువుగారు సెలవు కదా, కీస్ మీకు ఇచ్చారా?"

"ఇచ్చారండీ" ఆఫీస్‌లో నే వదిలేసారని చెప్పకుండా ఇచ్చారని చెప్పాను.

"అయితే స్పెసిమన్ సిగ్నేచర్ ఫైల్ నంబర్ టూ తీసుకొస్తారా?"

నే నా ఫైల్‌ను తీసుకొని మరలా ఛాంబ ర్లోకి వెళ్ళాను. ఏదో పార్టీ సిగ్నేచర్ని టేలీ చేసుకొని ఆ ఫైలును తిరిగి నా కిచ్చేసి "ఈఫైల్సుబాలూ పర్సనల్ కస్టడీలో ఉంటాయి. కీస్ వేసేసి మీ దగ్గర జాగ్రత్త పెట్టండి" అని అన్నారు మా ఎస్సేఎమ్ గారు.

నేను సెక్షన్‌కి వచ్చేసి బాలూ టేబుల్ సొరుగులో ఆ ఫైలుని పెట్టి తాళం వేస్తుంటే నా కెందుకో ఆ సొరుగుల్లో ఇంకా ఏమున్నాయో చూడాలనిపించి చూసాను... పై సొరుగులో, మధ్య సొరుగులో ఫైల్సు ఉన్నాయి అడుగు సొరుగు తీసి చూసాను.

అందులో ఏదో పుస్తకం ఉంది.

పైకి తీసాను. అంతలో అందులోంచి ఏదో జారిపడింది. ఏమిటా అని చూసాను.

అది ఫోటో ... ఎవరిదో అని తీసి చూసాను ... ఆ ఫోటో లో బాలూ ఉన్నాడు. అందంగా నవ్వుతూ ఉన్నాడు ... కానీ అతని ప్రక్కన 'ఆమె' ...

... సుశీల ...

నా ప్రక్కలో బాంబు పడ్డట్టయ్యింది. అంతలో నే మెదడు మొద్దుబారిపోయినట్లయ్యింది! కాళ్ళ క్రింద భూమి పగిలిపోయి నేను కూరుకు పోతున్నట్లనిపించింది!

కారణం ... ఒక్కసారిగా రెండు విషయాలు!

ఒకటి ... బాలూకి పెళ్ళయ్యింది! ఆ ఫోటో లో బాలూకి, సుశీలకి మెడలో దండలు, పెళ్ళిబొట్లు ఉన్నాయి ... వాటిని చూసి ఒక్కసారిగా నా ఆశల హర్మ్యాలు కూలిపోయాయి!

కానీ రెండో విషయం ... గుర్తొచ్చి నా మతిపోయింది!

ఇంక నేను ఆఫీసులో ఉండలేకపోయాను ... అప్పటికే లంచ్ టైము అవుతుండడం వల్ల మా సూపరింటెండెంటుకి హాఫ్ డేకి లీవ్ లెటర్ ఇచ్చి ఆ ఫోటో ను ఆ పుస్తకంలో పెట్టేసి సొరుగులు తాళం వేసేసి ఆఫీస్‌లోంచి బయటపడ్డాను .. ఆటో ను పిలిచి 'సిరిపురం' అని చెప్పి ఎక్కాను ...

ఆటో నడుస్తుంటే చల్లని గాలి రివ్వున వీస్తుంది ... అయినా ఆలోచనల్లో రగులుతున్న నా మెదడు వేడి తగ్గలేదు .. ఒక్కసారిగా నన్నావహించిన బాధ నా గుండెను క్రిందకు లాగేస్తున్నట్టు అన్పిస్తుంది

సుశీల ...

నేను హైదరాబాదులో చేస్తున్నప్పుడు నా ప్రక్క సీటే సుశీలది ... మా ఇద్దరికీ మంచి పరిచయం ఏర్పడింది ... మనసులు విప్పుకొని మాట్లాడుకొనే వాళ్ళం ఇద్దరమూ!

ఒకసారి వాళ్ళింటికి వెళ్ళినప్పుడు ... ఎన్నాళ్ళ గానో అడగాలని ఉన్నా, అడిగితే సుశీల ఏమను కుంటుందో అని అడగకుండా ఉన్న ఆ విషయాన్ని అడగడం జరిగింది...

"ఆయన ఉన్నారు .. కానీ నా దగ్గర ఉండరు ..."

"ఎక్కడ ఉంటారు? ..."

"నేను విజయవాడలో చేసేటప్పుడు అక్కడ ఉండేవారు, మరిప్పుడు ఎక్కడున్నారో తెలీదు .."

"అదేమిటి?"

"ఏంత కథేమీ కాదు కానీ, అది నా తలరాత ... అయిదు సంవత్సరాల క్రితం నేను విజయవాడ బ్రాంచీలో చేసేదాన్ని ... మనకి రా మెటీరియల్ సప్లై చేసే జె అండ్ జెడ్ ఫర్మ్ లేదూ, అందులో చేసేవారాయన ... మా ఇద్దరికీ పెళ్ళయ్యింది అక్కడే! పెళ్ళయిన రెండు సంవత్సరాల్లో విడిపోయాం!"

సుశీల చెప్పడం ఆపి నా వైపు చూసింది ...

"ఎందుకు విడిపోయారు?" అని అడగాలన్న నా ఆతృత పసిగట్టిందేమో మళ్ళీ సుశీలే చెప్పడం మొదలుపెట్టింది ...


"... ఆయన పైకి కన్పించేటంత మంచివారు కాదు ... చెప్పినా ఆయన అలాంటివారని ఎవరూ నమ్మరు ... నన్ను ఎన్ని విధాలో బాధపెట్టేవారు ... దాన్ని బాధ అని అనడం కంటె నరకయాతన అనడం సమంజసంగా ఉంటుంది ... కొట్టడం, తిట్టడం అయితే అదో రకమయిన బాధ, కానీ అతను రాక్షసుడ్లా ప్రవర్తించేవారు ... పెళ్ళికాని పిల్లవు నీకెలా చెప్పడమో తెలియడంలేదు ... అతను నన్ను హింసించడంలో సిగరెట్లు కూడా వాడేవారు ... కానీ ఎప్పుడూ అలా ఉండేవారు కాదు, వారానికి రెండు మూడు రోజులు ..."

"అదేమిటి, శాడిజమా?" నాకు తెలియకుండానే నా పెదవులు కదిలాయి ...

"నేను అలాగే అనుకున్నాను. తర్వాత తెలిసింది అతను 'డ్రగ్ అడిక్ట్'అని!".

ఆ మాట విని నా గుండె జారిపోయింది ...

"... ఓపియమ్ రెగ్యులర్‌గా వాడేవారు. ఇంక హెరాయిన్ మార్ఫిన్ ఇవి కూడా వాడేవారు ... అవి దొరకనప్పుడు అతను రాక్షసుడ్ని మించిపోయేవారు ... జీతం అంతా వాటికే పోసేవారు... ఒకసారి బాబుని విసిరికొట్టేసారు ... క్రమ క్రమంగా అతనిపట్ల నాకు అసహ్యం పేరుకుపోయింది ... ప్రతిఘటించేను



"పోస్ట్‌మేన్"

ఉత్తరాలే కాదు
హృదయాలు మోసుకొస్తాడు
సంతోషమే కాదు
సంతాపాన్నీ చేరవేస్తాడు
కాగితాలలో
ఇంకిన కన్నీళ్ళూ తీసుకొస్తాడు
అదృష్ట
దురదృష్టాల
అదృశ్య రేఖ
పోస్ట్ మేన్
ఆనంద విషాదాల
పాలికేక పోస్ట్‌మేన్
(మా వీధి 'పోస్ట్‌మేన్'కి ప్రేమతో)

–ఎండ్లూరి సుధాకర్

గురుదక్షిణ

కొన్నాళ్ళు. కానీ లాభం లేకపోయింది ... చివరికి నేనే అతనితో తెగతెంపులు చేసేసుకొని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను ..."

సుశీల చెప్పిన ఆ మాటలే నా చెవుల్లో గింగుర్లు పెట్టసాగాయి...

"దిగండమ్మా!" అని ఆటోడ్రైవరు అనడంతో ఈ లోకంలోకి వచ్చేను...

* * *

వారం రోజులు గడిచాక బాలూ వచ్చారు....

"మీ బావగారికి ఎలా ఉంది" అని అడిగాను.

"హి ఈజ్ ఆల్‌రైట్! స్టమక్ పెయిన్ వచ్చిందట. ఆపరేషన్ చేసారు...." అని చెప్పి ఆ తర్వాత అతని మామూలు ధోరణిలోనే హుందాగా మాట్లాడేరు.. . కానీ అతనిని చూస్తుంటే నాకు అదోలా ఉంది. గుండె సన్నగా వణుకుతుంది కూడా! పైకి ఇలా కన్పించే బాలూలో అంతటి రాక్షసు డున్నాడా? ఎంతో మంచివాడిలా కన్పించే ఇతను అంతటి భయంకరమైన వ్యసనానికి బానిసా?

బాలూ కన్పిస్తున్న ప్రతీసారీ నాకు సుశీలే గుర్తుకు వస్తుంది... ఆమె మాటలే మదిలో మెదులు తున్నాయి. నాలో ఏదో మార్పు కలిగి బాలూ మీది నా ప్రేమస్థానే అదోరకమైన భయంకరమైన భావం చోటు చేసుకుంది ..

అప్పుడప్పుడూ బాలూని దూరం నుండి పరిశీలిస్తున్నపుడు నాలో మళ్ళీ ఆలోచనలు మారేవి. నిజంగా బాలూ డ్రగ్ అడిక్టేనా? ఆ ఫోటో చూసాకనే బాలూని అలా అనుకో గలుగు తున్నాను. గానీ నిజానికి బాలూ ప్రవర్తనని ఎంత నిశితంగా పరిశీలించినా అటువంటి జాడలు ఏమీ కన్పించడం లేదు. ఏమో? రెగ్యులర్‌గా డ్రగ్ తీసుకుంటున్నా రేమో, అందుకే మామూలుగా ఉండ గలుగు తున్నారేమో!?

.... అలా నాలో ఎన్ని ఆలోచనలో!? ఒక్కోసారి ఆఫీసు నుండి ఇంటికి వెళ్ళాక కూడా నా ఆలోచనలు బాలూ చుట్టూనే తిరిగేవి....

నిజానికిప్పుడు నాలో ఉన్నది.... గుండెలో నిండిన ప్రేమను హఠాత్తుగా తెలిసిన నిజం కలిగించిన భయం ఆవహించిన భావన.... గుండెలోంచి అది వరదై, వెల్లువై, ఉప్పెనై పొంగి పొరలడానికి పడే యాతన!

★ ★ ★ ★

ఆ రోజు పోస్టులో సెక్షన్ ఆఫీసర్ల ప్రొమోషన్ లిస్ట్ వచ్చింది. రంగన్న సర్క్యులేట్ చేస్తూ నా దగ్గరికి కూడా తీసుకొచ్చాడు.

ఆ లిస్ట్‌లో సుశీల పేరు కూడా ఉంది. ఆమె పేరు చూసి నా కళ్ళు మెరిశాయి. ఆతృతగా ఆమెను ప్రొమోషన్ మీద ఎక్కడ వేసారో చూసాను.

ఆమెను ఇక్కడికే వేసారు...! వెంటనే బాలూ సీటు వైపు చూసాను. ఆయన సీట్లో లేరు, ఏ సెక్షనుకో వెళ్ళుంటారు...

"అయ్యగారు లేరు, సంతకం...."

రంగన్న మాట పూర్తి కాకుండానే "ప్రమోషన్ లిస్టే కదా, ఫర్వాలేదులే తీసుకెళ్ళు..." అన్నాను... రంగన్న మిగతా వారిచేత సంతకాలు పెట్టించుకొని వెళ్ళిపోయాడు....

ఆ క్షణం నుండీ నేను సుశీల రాక కోసమే ఎదురు చూస్తున్నాను... కంగ్రాట్యులేషన్ చెప్తూ వైజాగ్ వచ్చేముందు ఉత్తరం వ్రాస్తే ఆ రోజు సెలవు పెట్టి స్టేషన్‌కి వస్తానని, ఇల్లు దొరికేవరకూ నా దగ్గరే ఉండాలని ఉత్తరం వ్రాసాను. అందులో బాలూ సంగతి మాత్రం ఏమీ వ్రాయలేదు.

సుశీలకు బాలూ ఈ బ్రాంచిలో చేస్తున్నాడని తెలియక పోవచ్చు. అసలు మా కంపెనీలో చేస్తున్నట్టు కూడా తెలియక పోవచ్చు. నా కిక్కడికి ట్రాన్స్‌ఫరయ్యాక సుశీలకు ఉత్తరాలు వ్రాసేదాన్ని.... సుశీల కూడా రిప్లై ఇచ్చేది కొన్నాళ్ళు, కానీ తర్వాత తర్వాత ఆమె నుండి ఉత్తరాలు బాగా తగ్గిపోయి కొన్నాళ్ళుగా ఆమె నుండి అసలు ఉత్తరాలు రాలేదు.... నేను కూడా నా పనిలో పడిపోయి ఆమెకు ఉత్తరాలు వ్రాయడం మానేసాను... బాలూని ఆమె భర్తగా గుర్తించిన తర్వాత ఆమెకు ఆ విషయం తెలియజేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది గానీ ఎన్నో ఆలోచనలు నన్నా పనిని చేయనివ్వలేదు....

★ ★ ★ ★ ★

మర్నాడు పోస్టులో నాకో కవరు వచ్చింది. విప్పి చదివాను... అది "మాధవి" వ్రాసిన ఉత్తరం.... ఎవరో దగ్గర వాళ్ళబ్బాయి పెళ్ళికని ఇక్కడికి వస్తుందట....

మాధవికి నేనంటే ప్రాణం.... ఇద్దరం డిగ్రీవరకూ కలిసే చదువుకున్నాం, ఉద్యోగాల్లో పడి శారీరకంగా దూరం అయినా తరచుగా ఉత్తరాలు వ్రాసు కుంటుంటాం ఇప్పటికీ!

మాధవి వచ్చింది. లైఫ్ బోరుగా ఉంది, రిలీఫ్‌కోసం నాలుగురోజులు ఉంటాను అంది... చిన్ననాటి ముచ్చట్లు, అప్పటి తన ఉద్యోగ విశేషాలు, అందులో ఎన్నో అనుభవాలు చెప్పింది.

మాధవి చెప్పిన ఓ అనుభవం విన్న నాలో అంతులేని ఆనందం వెల్లివిరిసింది!

జీవితాలు అంటే ఇంతేనేమో!? అవి ఒకదానితో ఒకటి కలిసిపోయి, ఒకదానితో ఒకటి విడిపోయి అలా విడిపోతూ రకరకాల కథల్ని సృష్టిస్తాయేమో!

లేకపోతే ఏమిటి? నా జీవితంలో ప్రేమ పుట్టి దాన్ని వ్యక్తపరచబోయే సమయంలో రెండు ఘోరమైన విషయాలు తెలిసి అవి నా ప్రేమను చంపేసి, వాటిస్థానే కాస్త భయాన్ని, మరికాస్త ఆందోళనను కలిగించాయి. మళ్ళీ ఇప్పుడు మరో విషయం తెలిసి ఇన్నాళ్ళ నా భయాన్ని, ఆందోళనను దూరం చేసేసి నాకోసం కాకపోయినా నేనేదో చెయ్యాలని, అడుగు కాస్త ముందుకు వెయ్యాలని, మనిషిగా అది నా కర్తవ్యం అని అన్పిస్తుంది!

నాకంతా గజిబిజిగా ఉంది. చేతులు ముడుచుకు కూర్చోకుండా ఏదో చేయాలని, అడుగు ముందుకు వేయాలని అనిపిస్తున్నా ఏం చేయాలో, ఎలా చేయాలో మాత్రం తెలియడంలేదు.

అయినా నా దగ్గర అన్ని విషయాలూ ఉన్నాయి... ఎలా చేసినా, ఏం చేసినా అనుకున్నది చేయడానికి అవకాశం మాత్రం చాలా కన్పిస్తుంది!

రెండు రోజుల్లో సుశీల దగ్గర్నుండి కూడా ఉత్తరం వచ్చింది. తన ట్రాన్స్‌ఫర్ గురించి తెలియజేస్తూ తనకో ఇంటిని చూసిపెట్టమని తనే ఉత్తరం వ్రాద్దామని అనుకునేంతలో నేను వ్రాసిన ఉత్తరం అందిందట. తను రేపు వస్తుందట! అంటే రేపు శనివారం, ఎల్లుండి ఆదివారం. మర్నాడు అంటే సోమవారం. ఆ రోజే సుశీల ఆఫీస్‌లో జాయినవుతుంది.

అంటే ఆదివారం రోజే అందరికీ అన్ని విషయాలూ తెలియాలి! అన్ని విధాలా ఆలోచించి అలాగే చేయాలని నిర్ణయించుకున్నాను.

మర్నాడు స్టేషనుకు వెళ్ళి సుశీలను, బాబుని రిసీవ్ చేసుకుని ఇంటికి తీసుకువెళ్ళాను. బాబువి **అన్నీ బాలూ పోలికలే! సుశీలకు అమ్మను మాధవిని** పరిచయం చేసాను. కానెవ్వరికీ ఆ విషయాన్ని మాత్రం చెప్పలేదు. అందరికీ అన్నీ ఒక్కసారిగా తెలియజేయాలని అన్పిస్తుంది.

నా మనసు అందుకు ఎంతో తొందరపడుతుంది.

మర్నాడు ఉదయమే అర్జంటు పనుందని చెప్పి నేను ఒక్కర్తినే ఇంటిదగ్గర్నుండి బయల్దేరాను. ఇప్పుడు నేను వెళ్తున్నది బాలూగారి ఇంటికి!

బస్సు దిగి ఇంటినంబరు వెతుక్కొని వెళ్ళాను. తలుపు వేసేసి వుంది. బజర్ నొక్కాను. మరుక్షణంలో తలుపు తెరచుకుంది.

నా వైపు చాలా ఆశ్చర్యంగా చూసి ఎంతో ఆనందంగా, ఆదరంగా ఆహ్వానించారు బాలూ. ఆయనిచ్చిన కాఫీ త్రాగేసి అతనిని కూడా కూర్చోమన్నాను.

"మీ అమ్మగారు......"

"అక్క దగ్గరే ఉంది. మీకు మా ఇల్లెలా తెలిసింది?"

"స్టాఫ్ అడ్రెస్ రిజిష్టర్లో చూశాను"

"నిన్న ఆఫీస్‌లో చెప్తే ప్లాన్ వేసిచ్చేవాడిని.

లొ కేట్ చెయ్యడం ఈజీ అయ్యేదిగా?"

"లొ కేట్ చెయ్యడానికి నేనేమీ కష్టపడలేదు."

"ఇంతకీ సడన్‌గా ఇలా వచ్చారేమిటి?"

"కారణం ఉంది."

"కారణమా? ఏమిటది?" 'కుతూహలంగా ముందుకువంగి అడిగారాయన...

నాలో ఎన్నో మాటలున్నాయి మాట్లాడడానికి... అవి బయట పడడానికి పోటీ పడుతుంటే వాటిని కంట్రోల్ చేయడం నాకు కాస్త కష్టంగానే ఉంది... ఇక్కడకు రావాలన్న ఆలోచన వచ్చిన మొదటి క్షణం నుండీ ఎలా మాట్లాడాలో నని చాలారకాలుగా ప్రిపేర్ అయినా, తీరా ఇక్కడికి వచ్చాక నాకెలా మొదలుపెట్టాలో తెలియడంలేదు...

అయినా పెదవులు కదపడానికి ప్రయత్నించేను.

"గురుదక్షిణ ఇవ్వడానికి వచ్చాను."

"ఏమిస్తారు?" నవ్వుతూ అన్నారు.

"మీరు అడిగింది."

బాలూ ఏమీ మాట్లాడలేదు. టైమ్ వేస్టై పోతుందేమోనని అన్పిస్తుంది నాకు, అందుకే నేనే మళ్ళీ మాట్లాడడం మొదలుపెట్టేను.

"చాలా రోజులక్రితం గురుదక్షిణగా నేను మీకు ఏమివ్వాలో చెప్తానని అన్నారు. కానీ ఇంతవరకూ ఏమీ అడగలేదు. మరచిపోయారా?"

"లేదు గుర్తుంది."

"మరి ఇంత ఆలస్యం చేసారే? ఏమడగాలో ఇంకా తేల్చుకోలేదా?"

"అలా అన్నప్పుడే ఏమడగాలో నిర్ణయించుకున్నాను."

"మరి ఇంతవరకూ అడగలేదేం?"

"........"బాలూ ఏం మాట్లాడలేదు.

నా కెందుకో మా మధ్య సంభాషణ నేచురల్‌గా లేదనిపిస్తుంది. నేను మాట్లాడడం మొదలుపెట్టడమే బాగుండలేదనిపిస్తుంది.

ఒక్కక్షణం తర్వాత.... "ఆ విషయాన్ని వదిలేసి, మరింకేదయినా మాట్లాడండి" అన్నారు బాలూ...

"నేను వచ్చింది ఆ విషయం మాట్లాడ్డానికే"

"వై యూ ఆర్ వెరీ పర్టిక్యులర్ ఎబౌట్ దట్ మిస్ శిల్పా?"

"మీరేం అడగ దలచుకున్నారో తెలుసుకోవాలి!"

"ఎందుకు?"

"ముందు చెప్పండి, ఆ తర్వాత ఎందుకో చెప్తాను...."

".... అది ఒక్కమాటే చెప్పడానికి.... కానీ దాని తర్వాత ఎన్నో చెప్పుకోవాలి నేను.... అవి చెప్పుకోవడం ఇష్టం లేకే నేను డ్రాప్ అయిపోయాను...."

"ఏమిటవి?"

"చెప్పేనుగా, ఇష్టం లేదని...."

"పోనీ మీరు అడగాలని అనుకున్నదేమిటో చెప్పండి...."

బాలూ నా వైపు ఒక్క క్షణం చూసి.... భారంగా నిట్టూర్చి.... "....శిల్పా! మీరు మరీ ఇంత ఇదిగా అడుగుతున్నారు కాబట్టి చెప్తాను. కానీ మీరు ఏమీ అనుకోగూడదు.... ఇప్పుడు నాకా అభిప్రాయం లేదు కాబట్టి, ఇంక ఆ తర్వాత ఎటువంటి ప్రశ్నలూ వేయనని మాటిస్తేనే చెప్తాను...."

"అలాగే.... నేనేమీ అనుకోను, ఇంకేమీ అడగను ... చెప్పండి...."

"నన్ను పెళ్ళిచేసుకుంటారా అని అడగాలనుకున్నాను... "

నేను ఆశ్చర్యపోయాను ఆ మాట విని. ..

".... సారీ, ఏమీ అనుకోకండి. . అదేమిటో మిమ్మల్ని చూసి అప్పుడలా అన్పించేది, నాకు తెలియకుండానే నా మనసు మిమ్మల్ని కోరుకొనేది...."

"అది గురుదక్షిణ అవుతుందా?"

"అప్పుడు నేనవేమీ ఆలోచించలేదు... "

"మరెందుకు ఆ విషయం నాకు చెప్పలేదు.. ?"

"...చెప్పానుగా, ఇంకే ప్రశ్నలూ వేయొద్దని!"

ఓ రెండు నిముషాలు నేనేమీ మాట్లాడలేదు...

"మీరెందుకు ఆ విషయం చెప్పలేదో నాకు తెలుసు..."

నేనన్న ఆ మాట విని నా కళ్ళల్లోకి చూసారు 'బాలూ ..

"మీకు ముందే పెళ్ళయ్యింది కాబట్టి నాతో ఆ విషయం చెప్పలేకపోయారు ..."

ఆ మాట విని బాలూ కళ్ళు ఆశ్చర్యంతో నిండిపోయాయి.... నా వైపు అలా చూస్తూ ఉండిపోయారు, కాసేపు....

".. ఈ విషయం ఎవ్వరికీ తెలీదు మన ఆఫీస్‌లో.... మీ కెలా తెలిసింది?" నెమ్మదిగా అడిగారు ఆ తర్వాత. . అతని కంఠంలో వచ్చిన మార్పు చాలా విచిత్రంగా ఉంది...

"మీరు రాజమండ్రి వెళ్ళినప్పుడు మీ టేబుల్ సొరుగులో చూసాను మీ పెళ్ళి ఫోటో. కీస్ నా దగ్గరే ఉన్నాయి కదా?"

".... నాదో పిచ్చి జీవితం! కాలంలో నా కథ కలిసిపోయింది.... నేను కూడా దాన్ని పట్టించుకోవడం మరచిపోయాను.... ఆ ఫోటో అక్కడుందని కూడా నాకు తెలీదు.... జాబ్‌లో జాయినైన క్రొత్తలో ఆ ఫోటో అక్కడపెట్టి దాన్ని చూసుకుంటూ బాధపడేవాడ్ని.... ఇంక ఆ విషయం గురించి ఏమీ అడక్కండి...."

"వెళ్ళిపోయిన ఆమెను కలుసుకోడానికి మీరు ప్రయత్నిస్తే బాగుండేది...."

".... అనుకునేవాడ్ని... కానీ ఎందుకో వెళ్ళలేకపోయాను, అయినా ఆమె మనస్సు విరిగిపోయి ఉంటుంది, ఇంక అది అతుక్కోవడం కష్టం...."

చెప్తున్నవారల్లా మధ్యలో ఆపేసి నా వైపు అనుమానంగా చూస్తూ.. "మేం విడిపోయామని మీకెలా తెలుసు?" అని అడిగారు బాలూ. ..

"తెలుసు ... నాకు సుశీల తెలుసు .. హైదరాబాదు బ్రాంచిలో ఆమెది నా ప్రక్క సీటే'

"అంటే.. ."

"మీ కథంతా నాకు తెలుసు.... సుశీల అన్నీ చెప్పింది ..."

"నా గురించి కూడా.. .?"

"ఆఁ!"

"కానీ.... ఈ విషయం ఆమెకు ఇప్పటికీ తెలీదు... మీక్కూడా!"


"ఏమిటది?"

"నేను పూర్తిగా మారిపోయాను ... ఇప్పుడు నాలో ఆ బలహీనత లేదు... ఒక దేవత..." మధ్యలో నేనందుకొని అన్నాను..." అది కూడా నాకు తెలుసు ."


"ఎలా?" ఆత్రుతగా అడిగారు బాలూ ...

"మాధవి.... అది నా స్నేహితురాలు... మీ ఇంటి ప్రక్క ఉన్న మాధవి మీ పరిస్థితి తెలుసుకొని తను స్టాఫ్ నర్స్‌గా చేస్తున్న హాస్పటల్లో "డి- అడిక్షన్" వార్డులో చేర్పించి ట్రీట్‌మెంట్ ఇప్పించింది.... మిమ్మల్ని మనిషిని చేసింది. . మీ విషయం తెలిసిన తర్వాత మీ గురించి ఇంకా నాలో అదే భావన ఉన్న సమయంలో వాళ్ళ కజిన్ పెళ్ళికని ఇక్కడికి వచ్చిన మాధవి తమ హాస్పటల్లో తన అనుభవాన్ని చెప్తూ మీ విషయం కూడా చెప్పింది.. . నాకు అనుమానం కలిగి మీ పేరు, పోలికలు అడిగాను... "

"అవును .. ఆ దేవత నాకు మళ్ళీ జీవితాన్ని



ఇ·వేమన·పద్యాలు



స్పర్శగాలి తగిలి సద్రూపకర్మంబు
దెలియు జేయునపుడు దేహమునకు
దేహ వాంచలకును తెగి తేరలేడయా
విశ్వదాభిరామ వినురవేమ

గరుదక్షిణ

ప్రసాదించింది జె అండ్ జెడ్ కంపెనీలో చేఎ ండగానే మన కంపెనీక అప్లై చేసాను నేను మామూలు మనిషయ్యే సరికి ఈ ఉద్యోగం వచ్చింది నాకక్కడ పోస్టింగ్ ఇచ్చారు తోడులేని నా జీవితం నిస్సారమే అయినా మాదవి గారిక ఇచ్చిన మాట మేరకు ఆమె ప్రసాదించిన బ్రతుకును ఇలా గడుపుతున్నాను

బాలూ అలసిపోయినట్లుగా ఆగి మళ్ళీ మాట్లాడడం మొదలు పెట్టారు

ఆమె అర్ధం చేసుకున్నంత కూడా సుశీల నన్ను అర్ధం చేసుకోలేదు నా వ్యసనానిక విరుగుడు కలిగే మార్గాన్ని ఆలోచించ లేదు

ఉదరించుకుంది నన్ను వదిలి వెళ్ళి పోయింది అపకోర్సి నా రాక్షసత్వాన్ని తట్టుకోలేక వాళ్ళ ఎందువుల మాటల్ని విని నాకు దూరం అయిపోయుండొచ్చు కానీ కాస్త ఆలోచించి, చదువుకున్న చదువిచ్చిన తెలివి తేటల్ని ఉపయోగించి ప్రయత్నించి నన్ను మనిషిని చేయలేక పోయింది ఇంతకీ మాదవిగారింకా ఉన్నారా మీతో పాటే తీసుకురాలేక పోయారా?

నా దగరే ఉంది ఇంకా ఉంటుంది లెండి గానీ అసలు మీకు ఈ అలవాటు ఎలా అయ్యింది?

స్నేహితులు సిగరెట్టు కూడా కాల్చని నా చేత గంజాయితో మొదలు పెట్టించారు నేను కూడా ఎమాత్రం ఆలోచించకుండా ఆ మత్తులో పడిపోయాను దిగజారి పోయాను పతనమై పోయాను అవిచ్చే అనుభూతిని వదులుకోలేని బలహీను డైపోయాను ఆ దేవత వల్ల తిరిగి మామూలు మనిషి నయ్యాను

మరి మీ అమ్మగారు

మాదవి గారు కాబట్టి నన్ను గమనించి నా వ్యసనాన్ని గుర్తు పట్టారు' కానీ అమ్మ అమాయకురాలు ఇలాంటి వేమీ తెలియవు అయినా అక్క చదువు కోసం పెళ్ళి కోసం ఎక్కువగా మా స్వంత ఊరు విజయనగరంలోనే ఉండేది ఒంటరివాడిని బాధ్యత లేమీ లేక అందరితో తిరిగి అలా పతనమై పోయాను ఇంక ఏముంది నాకు ఎవరున్నారు నాకు?

బాలూ బారంగా నిట్టూర్చారు

ప్రయత్నిస్తే మీకు భార్య కొడుకు కూడా దగ్గరవుతారు

ఆ నమ్మకం నాకు లేదు

కానీ అందుకు అవకాశం ఉంది ప్రయత్నించండి

లేదు శిల్పా' సుశీల ఇంక నా దగరకు రాగ వస్తుంది మీరిప్పుడు మామూలు మనిషి కలుసుకొని అన్నీ ఆమెకు తెలియ జేస్తే ఆమె కాదనదు ఆమెకూ తోడు కావాలి మీ బాబు భవిష్యత్తు కోసమే ఆమె బ్రతుకుతున్నా ఆమె ఎందుకైతే మిమ్మల్ని విడనాడిందో ఆ లోపం మీకిప్పుడు లేదని తెలిస్తే ఆమె మిమ్మల్నెందుకు కాదంటుంది అసలు మీరెందుకు అలా ఆలోచించ లేదు?

ఒకసారి ఆ ఆలోచన వచ్చింది కానీ సుశీల ఇంక నా ముఖం చూడదన్న ఆలోచన ఆ ఆలోచనను చంపేసింది ఇప్పటికీ నాకు అనుమానమే శిల్పా సుశీల నాకు దగ రవ్వదని'

మీకా అనుమానం అక్కర లేదు ఈ రోజు సాయంత్రం మా ఇంటికి రండి గుండె నిండా ఆమె మీద ప్రేమను నింపుకొని రండి మాట్లాడండి అన్నీ చెప్పి దగ్గరకు తీసుకోండి ఆడదాని మనసు భర్త ప్రేమకు మార్పుకు కరిగిపోతుంది ఆ గుణమే ఆడదానికి లేకపోతే అసలు మానవజాతికి మనుగడే ఉండేది కాదు

శిల్పా' సుశీల

మీరు ఎన్జీవో ప్రమోషన్ లిస్టుని చూడలేదు సుశీలకు ప్రొమోషన్ వచ్చింది మన ఆఫీస్‌లోనే పోస్టు చేసారు నిన్ననే వచ్చింది మా ఇంటికి అని చెప్పాను

విషయం విన్న బాలూ ఆనందానికి అవదులు లేవు'

బస్సెక్కి ఇంటికి వెళ్తుంటే నా మనసెంతో తృప్తితో నిండిపోయింది నా కళ్ళకు సాయంత్రం మా ఇంట్లో సుశీల బాలూ ఏకమయ్యే దృశ్యం కన్పిస్తుంది' □

కోరిక తీర్చని భార్యని హత్య!

కోలారు మిట్కూరాద గ్రామానికి చెందిన జోడారెడ్డి తన భార్యను అస్తమానం కామ వేదనతో కాల్చుకు తినేవాడట త్రాగి వచ్చి అతి బండగా తన కోర్కెలను ప్రదర్శించేవాడట పిల్లలు పెద్దవాళ్ళయినా మరుగు కూడా లేకుండా యీ లీలా వినోదానికి మీద పడుతున్న మొగుణ్ణి భరించలేక ఆమె పుట్టింటికి పారిపోయిందట అక్కడకూ వచ్చి ఆమెను వేధించి తన కోర్కె తీర్చలేదన్న కోపంతో చేతికందిన ఇనప గూటంతో ఆమెను కొట్టి చంపేసి పారిపోయాడట

దుద్దులతో సహా చెవులూ మాయం!

బెంగుళూరుకు చెందిన బేరూరు అనే వో గ్రామ సంతకు వెళ్ళి తిరిగి వస్తున్న లక్ష్మమ్మ అనే వోకామెనో దొంగ పట్టుకుని ఆమె దుద్దులు పీకడం కుదరక చెవులే కోసి ఆ దుద్దులతో సహా చెవులనూ పట్టుకు పారిపోయాడట!

కోర్టుకు వెళ్ళిన ప్రేయసి!

ఏడేళ్ళుగా తనను ప్రేమించి వివాహం చేసుకుంటానని మాట యిచ్చి మంతనాలు జరిపి రక్కున వున్నట్టుండి కట్నంమీది ఆశతో తనను వదిలి మరో సంబంధం చూస్తున్న కరుణాకర్ అనే ఒకతని మీద శ్యామల అనే ఆమె కోర్టుకు వెళ్ళిందట కుందాపుర అనే వూరుకు చెందిన షెట్టి అనే వో వరం ధనిక కులానికి చెందిన కరుణాకర్ తమ షెట్టి కులానికి చెందిన శ్యామలను ప్రేమించి ప్రేమింప చేసుకుని మాట యిచ్చి మంతనాలు జరిపి వివాహం చేసుకుంటానని లిఖితపూర్వకంగా కూడా హామీ యిచ్చాడని శ్యామల అంటున్నదట ఈమె అదే వూళ్ళో వో బీద వుపాధ్యాయుని కూతురట కట్నం



రెండు లక్షలిస్తే తనను పెళ్ళి చేసుకోడానికి అతగాడు తనసుసిద్ధతను వెలిబుచ్చాడని అంత డబ్బు తాను యివ్వలేక పోవడంతో మమత అనే వో డాక్టరును 5 లక్షలు తీసుకుని తాళికట్ట సిద్ధపడ్డాడని ఆమె కోర్టులో ఫిర్యాదు చేసి ఆ పెళ్ళిని తాత్కాలికంగా నిలిపి అతని చర్యను సవాలు చేసిందట– భళి!

ఫాల్గుణి డైరీ

కోయంబత్తూరులో గాడిదల ఊరేగింపు!

కోయంబత్తూరులో ప్రపంచ శాంతి కోసం సనాతన ఆచార ధర్మ ప్రకారం శాస్త్రం ప్రకారం వో 108 ఏనుగులతో చేసే వో పెద్ద సైజు పూజలను కేవలం బూటకమని దైవ నిందలనే పూర్తి కాల వ్యాపారంగా (ఫుల్ టైమ్ బిజినెస్) పెట్టుకున్న ద్రవిడ కజగం పార్టీ ఆ రోజు తాము వో 108 గాడిదలకు హారాలు వేసి వూరేగింపు జరుపుతామన్నారట వీరే లోగడ విఘ్నేశ్వరునకు చెప్పులహారం వేసి వూరేగించిన ఘనులు-ఆ విఘ్నేశ్వరునకు పూలహారమయినా చెప్పుల హారమయినా ఒకటే అది భక్తుల కొన్ని అనిపిస్తే మూర్ఖత్వమే కదా!

కుక్క కోసం హత్య!

కర్నాటక తారిగుప్పకు చెందిన ఓ కుక్క తనదనీ అది తన ప్రాణమనీ ఆ వూరుకు చెందిన గంగయ్య అంటే ఆ కుక్క తన పెంపుడు కుక్క అనీ అది తన ప్రాణం కన్నా ఎక్కువనీ పక్కింటి శాంత అనే ఆమె అన్నదట దాంతో నాదంటే నాదని వారిద్దరు మాటా మాటా కేశాకేశీ ముష్టాముష్టి పోట్లాడుకున్నారట ఆడదాన్ని నన్ను కొడ్తావురా అని కన్నడంలో రెచ్చిపోతూ శాంత ఆ గంగయ్యను కత్తితో పొడిచి చంపేసిందట

ఫలించని వశీకరణ మంత్రం!

మద్రాసు అన్నామలైపురానికి చెందిన శారదాంబ అనే ఆమె ప్రేమలో కొన్నాళ్ళు తన భార్యా పిల్లల్ని మరచిపోయిన వో కాముంధుడు మైకం వదలి పోయాక యీమెను వదలిపోయాడట తిరిగి తన ప్రియుణ్ణి పొందడానికామె వో మాంత్రికుని ఉపదేశం మేరకు అమ్మవారికి చిన్న పిల్లల రక్త తర్పణ యివ్వడానికి వొప్పుకుని పెంచుకోడానికని వో మగ పిల్లాణ్ణి ఆడపిల్లనీ కొనుక్కున్నదట వారి శరీరం మీద రోజూ బ్లేడుతో గాయం చేసి ఆ రక్తంతో దేవికి పూజ చేసేదట ఆ రకం పూజ అయ్యాక యిహ చివరికి వారిద్దర్నీ బలికి సిద్ధం చేసిందట ఈమె చర్యలను అనుమానించిన పక్క యింటి వారి ఫిర్యాదుతో పోలీసులామెను అరెస్టు చేశారట

అసంతృప్తితో పులుల ఆత్మహత్య!

ఉత్తర ప్రదేశకు చెందిన పిలిభిట్ ఖేరి జిల్లాల దివాయు అడవులలోని పులులు ఇటీవల ఆత్మహత్య చేసుకుంటున్నాయట పులులు నీటిలో చక్కగా యీదగలవుట ఎంత ప్రవాహాన్నయినా అవలీలగా అవి దాటగలవుట అయినా యిటీవల వో ఎనిమిది పులులు నీటిలో పడి చనిపోయాయట ఒక పులి రైలు క్రింద తల పెట్టి చనిపోయిందట వో పులి ప్రాయోపవేశం చేసినట్టు చనిపోయిందట దీనినిబట్టి చూస్తే యీ పులులన్నీ ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానమని ఆ ప్రభుత్వ అటవీ శాఖ అనుమానపడుతున్నదట మనుషుల వలె యీ పులులు కూడా ఏదో అసంతృప్తితో ఆత్మహత్య చేసుకుని వుండుండాలని వీరి అనుమానమట

కాసులు చేసే గారడీలో పసిపిల్లలు బలి!

అమెరికా దేశంలోని ధనికులలో అంగవైకల్యాలు కలిగిన వారికోసంగాను హాండోరస్ అనే వో బీద దేశానికి చెందిన పిల్లలను కొనుక్కుని వారి శరీరం నుంచి కావాల్సిన అవయవాలను తీసుకుని వాడుకుంటున్నారట ఈ పని చాలా బయంకరంగా జరుగుతోందట పిల్లల కళ్ళు మూత్రపిండాలు గుండె వంటివి చాలా ఎక్కువగా వాడుతున్నారని ప్రావ్దా పత్రిక రాసిందట

కట్న పిశాచాలకు కఠిన శిక్ష!

మద్రాసు పెరంబూరుకు చెందిన పద్మలోచని అనే వివాహిత తన భర్త అత్త మామలూ ఆడపడుచులూ కలసి తనను తన తండ్రి వద్ద నుంచి కట్నం బాకీగా వో 25 వేలూ వో స్కూటరు తెమ్మని



రోజూ హింసించేవారనీ వో నాడు చావగొట్టి తననూ తన మూడేళ్ళ కూతుర్నీ వీదిలోకి తోసేశారనీ ఫిర్యాదు చేసిందట తత్ఫలితంగా న్యాయస్థానం ఆ ఆరుగురికీ ఏడాది కఠిన శిక్ష ప్రసాదించిందట □

సీరియల్

ప్రత్యూష పవనాలు

డా. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

"అన్నయ్యా! ఒరే అన్నయ్యా! ఎలుపు విని నిద్ర లేచాడు ప్రహ్లాద్ లోపలికి పరుగెత్తుకుంటూ వచ్చింది ప్రఫుల్ల

చూడన్నయ్యా సండే కదా! ప్రొద్దుటి నుంచీ ఇంట్లో కూర్చుని కూర్చుని బోరుగా ఉంది ఏదైనా సినిమాకి వెడదాం అంటే అక్క వదినా రామంటున్నారు స్వాతి సినిమా చాలా బాగుందిట వెడదాం అన్నయ్యా అంది బుంగమూతి పెట్టి గారంగా

లేచి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ నాకు కాస్త పని ఉందమ్మా మీరు ముగురూ వెళ్ళండి అన్నాడు

వాళ్ళు మేము రాము మొర్రో అంటూంటే

నేను చెప్పి పంపిస్తానుగా చెల్లెలి భుజాల చుట్టూ చెయ్యి వేసి మేడ మెట్లు దిగి హాల్లోకి వచ్చాడు

మొత్తానికి అన్నయ్యని నిద్ర లేపేసింది రాక్షసి అంది ప్రత్యూష

నీకేం? మా అన్నయ్య నా ఇష్టం కదురా అన్నయ్యా

ఛీ! ఎగు లేకపోతే సరి! ఏమిటా భుజాలు పట్టుకుని వేలాడడం? సరిగా కూర్చో కోపంగా అంది

వెవ్వెవ్వె వెక్కిరించింది ప్రఫుల్ల

మున్నీ! నువ్వూ వదిన దానితో వెళ్ళండమ్మా గోల చేస్తోంది అన్నాడు

నాకేం అభ్యంతరం లేదు కానీ అంత సేపు కుదురుగా కదలకుండా కూర్చోవడం కష్టం అందుకే రానన్నాను అంది వత్సల

కూర్చోగలిగినంత సేపు కూర్చో లేకపోతే బయటికి వచ్చేసి మన కారులో పడుకో హాయిగా

సరే! అయితే కరీంని పంపించి టికెట్లు తెప్పించండి

జాగ్రత్తమ్మా ఏదైనా బాధగా అనిపిస్తే వెధవ సినిమా మళ్ళీ ఇంకోసారి చూడచ్చు ఇంటికి వచ్చెయ్యండి హెచ్చరించింది మాలతీదేవి

ఇదిగో! వినిపించిందా?

వినిపించింది నాకేమి చెముడు లేదు గానీ నువ్వెళ్ళి త్వరగా తయారవు వదినా! నువ్వు కూడా లే వత్సలని బలవంతంగా చెయ్యి పట్టి లేవదీస ఒరే అన్నయ్యా! నువ్వు కూడా రారాదుట్రా? అంది ప్రఫుల్ల

లేదమ్మా నాకు వేరే అర్జంటు పని ఉంది మరోసారి అందరం కలసి వెడదాము ఇప్పుడు మీరు వెళ్ళిరండి చెల్లెల్ని బుజ్జగించి పంపించాడు

కార్లో ముగురూ సినిమాకి వెళ్ళిపోయాక ఇంకా అలాగే కూర్చుని ఉన్న కొడుకుని చూసి పని ఉంది అన్నావ్ ఇంకా ఇలాగే కూర్చున్నావేరా నాన్నా వెడితే తొందరగా వెళ్ళి వచ్చేయి పొద్దుగూకేక ఎందుకు? అంది మాలతీదేవి

పని ఉన్న మాట నిజమేనమ్మా కానీ బద్ధకంగా ఉంది ఎక్కడికీ వెళ్ళ బుద్ధి కావటం లేదు హాయిగా నీతో కబుర్లు చెప్తూ ఇంట్లో కూర్చోవాలని ఉంది టేప్ రికార్డరులో కేసెట్ అయిపోతే అది తీసేసి మరో కేసెట్ పెట్టాడు

ఎచ్చితండ్రి! కూర్చోరా అంది నవ్వుతూ

కాసేపు ఆ కబుర్లు ఈ కబుర్లు అయ్యాయి

ప్రహ్లాద్ ఉన్నట్టుండి ముందుకి తల్లి దగ్గరగా జరిగి అమ్మా! నువ్వేమీ అనుకోనంటే ఒక విషయం అడుగుతాను అన్నాడు

నా దగ్గర నీకీ సంశయం మొహమాటం ఏమిట్రా నాన్నా! అడుగు

అమ్మా! మొన్న మనూతో ఎందుకు అలా కఠినంగా మాట్లాడావు? వాడు చాలా బాధ పడ్డాడమ్మా మనతో సంబంధం కలుపుకోవాలని వాడు చాలా ఇంట్రస్ట్గా ఉన్నాడు వాడిని పెళ్ళి చేసుకున్న అమ్మాయి నిజంగా చాలా సుఖపడుతుంది వాడి తల్లిదండ్రులు ఏం చేశారు? వాళ్ళు నీకెలా తెలుసు? చెప్పమ్మా

కొడుకు నోటి నుంచి వచ్చే ప్రశ్నల పరంపర విని ఉక్కిరిబిక్కిరి అయింది మాలతీదేవి

ఆమె మనసు కల్లోలిత కడలిలా ఎగసిపడ సాగింది మూసిన రెప్పల కింది నుంచి నీళ్ళు జలజలా జారాయి

అమ్మా! నీ మనసు నొప్పిస్తే నన్ను క్షమించమ్మా అసలు జరిగినదేమిటో తెలుసుకోవాలనే ఆరాటమే కానీ నీ మనసు గాయపరుస్తున్నాననే ఆలోచన నాకు రాలేదు పోనీలే బాధపడకమ్మా తల్లి కళ్ళు తుడిచాడు

అదేం లేదు కన్నా అలాగే చెప్తాను కూర్చో ఇంకా నేను దాచి పెడితే నీ మిత్రుడి పట్ల నేను అనుచితంగా ప్రవర్తించాననే భావం నీ మనసులో బలంగా నాటుకుని శాఖోపశాఖలై విస్తరించి మన మధ్య దూరాన్ని పెంచుతుంది అది నేను భరించలేనురా మీ నాన్న ఏ నాడో దూరమైనా నేను బ్రతుకుతున్నది మీ కోసమేరా

అమ్మా! ప్లీజ్ ఊరుకోమ్మా నువ్వు ఎప్పుడూ ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించవని నాకు బాగా తెలుసు నిన్ను నేనెప్పుడూ ఏ విషయంలోనూ అపార్థం చేసుకోనమ్మా కేవలం జరిగిన దేమిటో తెలుసుకోవాలని మాత్రమే అడిగానంతే

నాకు తెలుసు నాన్నా ఇంతవరకూ వచ్చాక ఇంక దాచడం మంచిది కాదు ఎప్పటికైనా నీకు చెప్పక తప్పదు విను అంటూ కళ్ళు మూసుకుని జ్ఞాపకాల పుటల్ని తిరగవేయసాగింది మాలతీదేవి

జరిగిన కథ – 5 ప్రహ్లాద్ స్నేహితుడు మనోజ్ మాలతీదేవి కుటుంబంతో నెల రోజులు గడుపుతాడు ప్రత్యూషను వివాహం చేసుకుని ఆ కుటుంబంలోకి రావాలని ఆకాంక్షిస్తాడు ప్రహ్లాద్ భార్య వత్సల చెల్లెళ్ళు ప్రఫుల్ల ప్రత్యూష మాలతీదేవిల మధ్య ఆ ఇంట్లోని ఆప్యాయతానురాగాలు అతణ్ణి ముగ్ధుణ్ణి చేస్తాయి అతని ప్రస్తావనకు అంగీకరించబోయిన మాలతీ దేవి అతను సావిత్రి కొడుకని తెలియగానే మళ్ళీ ముఖం చూపవద్దని శాసిస్తుంది

తన ఒడిలో ఉన్న టేప్ రికార్డరులోని రికార్డు అని రాసి ఉన్న బటను నొక్కింది ప్రహ్లాద్ వేలు అప్రయత్నంగా

* * * *

అమ్మా!

ప్రహ్లాద్ ఎలుపుతో స్వప్నావిహరాలిలా మెల్లగా కళ్ళు తెరిచింది మాలతీదేవి

తల్లి చేతులతో అపురూపంగా తన చెంపలు నిమురుకుంటూ అమ్మా! ఇన్ని విషయాలు నీ కడుపులో దాచుకుని నీ ప్రేమానురాగాలను మాత్రం మాకు అందించి ఏ కష్టం కలుగకుండా మమ్మల్ని పెంచి పెద చేశావు ఏ జన్మలో ఏ పుణ్యం చేసుకున్నామో ఈ జన్మలో నీ కడుపున పుట్టి నీ చేతుల్లో పెరిగే భాగ్యం కలిగింది జన్మజన్మలకీ నువ్వే మాకు తల్లివి కావాలమ్మా అంటూంటే ప్రహ్లాద్ గొంతు అనురాగంతో ప్రేమతో నిండి గాదదికమైంది కళ్ళు అశ్రుపూరితాలు అయ్యాయి



ప్రత్యూష పవనాలు

ఆప్యాయంగా కొడుకుని అక్కున చేర్చుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుని ఎచ్చికన్నా! ఏ తల్లి అయినా బిడ్డల్ని తన ప్రేమానురాగాల్ని రంగరించి పెంచుకుంటుంది ఇందులో నా గొప్పతనం ప్రత్యేకత ఏమీ లేవు తన పైట చెంగుతో కొడుకు కళ్ళు ఒత్తింది

లేచి సరిగా కూర్చుని అమ్మా! ఈ కథకీ మనోజ్‌కీ సంబంధం ఏమిటి? సందేహంగా తల్లి కళ్ళల్లోకి చూశాడు

ఆ సావిత్రి రామకృష్ణల కొడుకు ఈ మనోజ్

మైగాడ్! తోడబుట్టిన చెల్లెల్ని ఏ రోడ్డువారనో పారెయ్యమని సలహా ఇచ్చిన ఆ కసాయిదాని కొడుకా వాడు నివ్వెరపోయాడు ప్రహ్లాద్

అవును నాన్నా అందుకే అతనితో అలా మాట్లాడవలసి వచ్చింది నీ స్నేహితుని పట్ల నేను అలా ప్రవర్తించడం నీ కెంతో బాధ కలిగిస్తుందని నాకు తెలుసు కానీ అతనెవరో తెలిసిన తరువాత నిగ్రహించుకోలేక పోయానురా

ఫరవా లేదు లేమ్మా నువ్వు వాడి పట్ల అలా ప్రవర్తించావని బాధ పడలేదు నువ్వు అలా ప్రవర్తించడానికి కారణం ఏమిటో తెలుసుకోవాలని ఆరాటపడ్డాను అంతే అన్నాడు ప్రహ్లాద్ తేలిక పడ్డ మనసుతో


కన్నా! నీ ఆరాటాన్ని గ్రహించి ఎప్పటికైనా చెప్పక తప్పదని ఈ విషయాలన్నీ చెప్పాను చిన్ని నీకు చెల్లెలు కాదనే భావం పొరపాటున కూడా నీలో చోటు చేసుకోనివ్వకు అది ఉత్తి అమాయకురాలురా నీ ప్రవర్తనలో ఏ మాత్రం తేడా కనిపించినా అది భరించలేదు అది మనసు కష్టపెట్టుకుంటే నా కళ్ళల్లో నుంచి నీళ్ళు కారుతాయిరా అంది మాలతీదేవి ఆవేదనా పూర్వకంగా

అమ్మా! చిన్ని మున్ని ఇదరూ నాకు రెండు కళ్ళమ్మా ఏ కన్నుకి బాధ కలిగినా రెండు కళ్ళల్లో నుంచీ నీళ్ళు కారుతాయి నా కళ్ళల్లో నుంచి నీళ్ళు కారుతూంటే నా మనసు తట్టుకోగలదా? వాళ్ళిదరి విషయంలో నువ్వు నిశ్చింతగా ఉండమ్మా వాళ్ళు కోరుకున్న వాళ్ళతో వాళ్ళ పెళ్ళిళ్ళు అతివైభవంగా జరిపిద్దాము అంటూ ఉండగానే ఎక్స్‌లెంట్! మార్వలెస్! అంటూ హైహీల్స్ టకటక లాడించుకుంటూ హడావిడిగా లోపలికి వచ్చింది ప్రఫుల్ల

ఏమిటమ్మా అంత ఎక్స్‌లెంటు మార్వలెస్సును తల్లి చేతిని వదిలి లేచి ప్రఫుల్ల దగ్గరకు వచ్చాడు ప్రహ్లాద్

స్వాతి ఎక్సరుకి వెళ్ళాంగా అందులో సుహాసిని యాక్షన్ అద్భుతంగా ఉంది బ్రహ్మాండమైన డైలాగులతో అదరగొట్టేసిందనుకో సరదాగా రారా నాయనా అంటే ఇంట్లో కూర్చున్నావ్ ప్చ్! నీ బేడ్‌లక్ అంటూ పెదవి విరిచింది ప్రత్యూష వత్సల మెల్లగా లోపలికి వచ్చారు కబుర్లు చెప్పుకుంటూ

నీకు అంత నచ్చితే అమ్మని తీసుకుని మనందరం మరోసారి వెళదాంలేమ్మా అన్నాడు ప్రఫుల్ల తల నిమురుతూ



అతనికి ప్రఫుల్ల పట్ల అంతకు ముందు కంటే అబిమానం మరింత ఎక్కువైంది

ఆ సరస్వతి అదేలే హీరోయిన్ తల్లి నువ్వు అతిగా వాగద్దని నన్ను తిడుతూంటావు చూడు – అలాగే కూతుర్ని కోప్పడుతూంటుంది కానీ

నీలాగే ఆ హీరోయినూ తల్లి మాటల్ని ఏమాత్రం ఖాతరు చెయ్యకుండా అందరితో పోట్లాడుతూంటుంది ప్రఫుల్ల మాటల్ని పూర్తి చేసింది ప్రత్యూష

నేనెప్పుడెవరితో పోట్లాడానమ్మా బుంగమూతి పెట్టింది ప్రఫుల్ల

అక్క ఏదో సరదాకి అందమ్మా అని భార్య వైపు తిరిగి వత్సా! మన చిన్ని ఎప్పుడైనా ఎవరితోనైనా పోట్లాడడం నువ్వు చూశావా? అడిగాడు ప్రహ్లాద్

భలేవారే మన చిన్ని అజాతశత్రువు శత్రువు లెవరైనా ఉంటే కదా అసలు పోట్లాడడానికి అంది వత్సల ప్రఫుల్ల వైపు చూసి నవ్వుతూ

ఏమ్మా మున్నీ నువ్వు చెప్పు అమ్మ మాటని ఖాతరు చెయ్యకుండా మన చిన్ని ఎప్పుడు ఎవరితో పోట్లాడిందని అలా అన్నావు? నీ అసత్య వాక్కుని ఉపసంహరించుకుంటావా లేక నీ మీద పరువు నష్టం దావా వెయ్యమంటావా? అన్నాడు బెదిరిస్తున్నట్టు ఫోజు పెట్టి

ఒరేయ్ ఒరేయ్ అన్యాయంరా అగ్రజా! దావాలు కేసులు అంటూ నా చెల్లెల్ని నన్ను వేరు చెయ్యాలని చూస్తున్నావేమో? నీ పప్పులేం ఉడకవు అది నా చెల్లి సరదాకి ఏదో అంటాను గానీ దాని మనసు వెన్న కంటే సున్నితం అని నాకు తెలియదూ? కాస్తంత వేడి తగలగానే ఆ వెన్న కరిగిపోయినట్టు ఎవరికే చిన్ని కష్టం వచ్చినా దీని మనసు మంచుగడ్డలా కరిగి నీరైపోతుంది అట్లాంటిది అనవసరంగా పోట్లాడి ఎదుటి వారి మనసు నొప్పిస్తుందని నేనెలా అంటాను ప్రఫుల్ల భుజాల చుట్టూ చెయ్యి వేసి సారీ చిన్నీ! సరదాకి అన్నాను ఒక్కసారి నవ్వేయమ్మా గడ్డం పట్టుకుని బ్రతిమాలింది ప్రత్యూష

ఊ! మూతి బిగించి కళ్ళు చికిలించి ప్రత్యూషని వెక్కిరించి మరీ నవ్వింది ప్రఫుల్ల

మనసు పొరలలోని క్షిప్తమై ఉన్న గత స్మృతులను చాలా కాలం తరువాత వెలికి తీయడం వల్ల మనసు భారమైన మాలతీదేవి వారి కబుర్లు వింటూ అన్యమనస్కంగా అలాగే కూర్చుండిపోయింది

అమ్మా! అలా ఉన్నావేమిటి? చెల్లెలి అలుక తీర్చిన ప్రత్యూష తల్లి పక్కన కూర్చుని భుజమ్మీద చెయ్యి వేసింది

కూతురి చేతిని తన చేతిలోకి తీసుకుంటూ ఏమీ లేదమ్మా నువ్వు కూడా వెళ్ళి బట్టలు మార్చుకో పొద్దు పోయింది అన్నాలు తిందురు గాని అంది మామూలుగా ఉండడానికి ప్రయత్నిస్తూ

మున్నీ! నువ్వెళ్ళి డ్రెస్ మార్చుకుని పాలు వేడి చేసి తీసుకొచ్చి అమ్మకి ఇవ్వమ్మా చెల్లెలికి చెప్పు అమ్మా! పాలు తాగేసి వెళ్ళి రెస్టు తీసుకో మేము పెట్టుకుని తింటాములే అన్నాడు ప్రహ్లాద్

డ్రెస్సు మార్చుకుని మేడ దిగి వస్తున్న వత్సలతో వత్సా! హాయిగా నిద్ర పట్టడానికి అమ్మకి ఓ టాబ్‌లెట్ తీసుకొచ్చి ఇవ్వు అన్నాడు

ఏమైంది? రెండేసి మెట్లు ఒక్కొక్కసారి దిగేసి మాలతీదేవి దగ్గరకు పరుగెత్తుకొచ్చింది వత్సల


నాకేం కాలేదు గానీ ఆ పరుగేమిటమ్మా? అసలే ఉట్టి మనిషివి కూడా కాదు కంగారు పడింది మాలతీదేవి

ఏం లేదు వత్సా! అమ్మకి రాత్రి పూట సరిగా నిద్ర పట్టడం లేదట రోజూ నిద్ర లేకపోతే ఆరోగ్యం పాడవుతుందని అన్నాను నువ్వెళ్ళి టాబ్‌లెట్ తీసుకుని రా అన్నాడు ప్రహ్లాద్

ప్రత్యూష పాలు తీసుకొచ్చేసరికి వత్సల టాబ్‌లెట్ తీసుకొచ్చింది

తల్లి చేత టాబ్‌లెట్ మింగించి పాలు తాగించి ఆమె గదిలోకి తీసికెళ్ళి బెడ్ మీద పడుకోబెట్టి అమ్మా! మానుతున్న గాయాన్ని మళ్ళీ రేపి నీ మనసుకి కష్టం కలిగించాను జరిగిన విషయాలన్నీ తలుచుకుంటూ కూర్చుని ఆరోగ్యం పాడు చేసుకోకమ్మా అన్నీ సవ్యంగానే జరుగుతాయి నువ్వు నిశ్చింతగా నిద్రపో మెడ వరకూ దుప్పటి కప్పి మరీ డైనింగ్ టేబులు దగ్గరకి వచ్చాడు

ఏమైంది రా అన్నయ్యా అమ్మ అలా ఉంది? రెట్టించి అడిగిన ప్రత్యూషకి ఏమి లేదమ్మా ఇప్పటి దాకా మీ పెళ్ళి విషయాలు మాట్లాడుకున్నాం మీరు


హలో! మీరంతా వారం, వారం "సినిమారంజని"
చదువుతున్నారా?
చలనచిత్ర
రంగానికి సంబంధించిన
ఎన్నో కొత్త, కొత్త
విషయాలు
తెలుస్తాయి!!
చదవండి!!
నవ చలనచిత్ర వారపత్రిక
silpa
సినిమారంజని
ఆంధ్రపత్రిక
సంస్థ నుంచి మరో ఆణిముత్యం!!

ప్రత్యూష పవనాలు

అత్తగారింటికి వెళ్ళిపోతే మిమ్మల్ని విడిచి ఎలా ఉండాలా అని ఇప్పటి నుంచీ బెంగ పెట్టుకుంటోంది అమ్మ అని చెప్పి మాట మార్చేసి నవ్వాడు ప్రహ్లాద్ చెల్లెళ్ళిద్దరినీ చిలిపిగా చూస్తూ

* * * *

అమ్మా! మా ఫ్రెండింటికి వెళ్ళొస్తానమ్మా గారంగా అడిగింది ప్రఫుల్ల

శెలవు రోజున కూడా ఇంటి దగ్గర ఉండకుండా ఏమిటమ్మా ఈ తిరుగుళ్ళు? అంది మాలతీదేవి మందలింపుగా

కాదమ్మా తప్పనిసరిగా వస్తానని చెప్పాను ఎదురు చూస్తూంటుంది మళ్ళీ తొందరగా వచ్చేస్తానమ్మా

కారు వదిన తీసుకెళ్ళింది వదిన ఎప్పుడొస్తుందో?

నేను ఆటోలో వెడతాలే అమ్మా ప్లీజ్ అమ్మా బ్రతిమాలింది అలా బ్రతిమాలితే కాదనలేదు మాలతీదేవి ఆ సంగతి ప్రఫుల్లకి తెలుసు

సరే వెళ్ళి త్వరగా వచ్చెయ్యి అంది మాలతీదేవి

అమ్మా! చిన్నితో నేను కూడా వెడుతున్నాను అంది అంతవరకూ మేగ్జైనులో తల దూర్చుకుని కూర్చుని ఉన్న ప్రత్యూష

ఉలిక్కి పడింది ప్రఫుల్ల ఆ విషయం ప్రత్యూష గమనించినా గమనించనట్లే ఉండిపోయింది

నేను మా ఫ్రెండు ఇంటికి వెడుతున్నాను నువ్వెందుకట ఇష్టం లేనట్లు ముఖం పెట్టింది ప్రఫుల్ల

ఏం? మీ ఫ్రెండు ఇంటికి నేను రాకూడదా? సూటిగా అడిగేసరికి తడబడింది ప్రఫుల్ల

రాకూడదని కాదు ఇంతకు ముందు ఎప్పుడైనా రమ్మంటే అమ్మని వదిలి పెట్టి రాననే దానివి ఇప్పుడు ఎందుకట సిగ్గు లేకుండా వెంట పడుతున్నావు? ఉక్రోషంగా అంది ప్రఫుల్ల

బాగుంది అప్పుడు నాకు రావాలనిపించలేదు రానన్నాను ఇప్పుడు రావాలనిపిస్తోంది వస్తానన్నాను ఇందులో సిగ్గు లేనితనం ఏముందట

నీ ముసలి పెద్దమ్మ కబుర్లు వింటే మా ఫ్రెండ్సందరూ నవ్వుతారు నాకెంత ఇన్సల్టింగ్‌గా ఉంటుందో తెల్సా?

నవ్వుకుంటే నవ్వుకోనీ నాకు లేని బాధ నీకు ఎందుకట?

అమ్మా! చూడు అక్క ఎలా అంటోందో? సపోర్టు కోసం తల్లి నాశ్రయించింది ప్రఫుల్ల

అమ్మా! నేను కూడా రావడానికి ఇష్టపడితేనే అది ఈ రోజు బయటికి వెడుతుంది లేకపోతే వెళ్ళడానికి వీల్లేదు

నీ ఇష్టమేమిటట పెద్ద! ఇదిగో అక్కా! పెద్ద దానివి కదాని ఊరుకుంటూ ఉంటే ఇలా అన్నింటిలో మధ్యలో వస్తున్నావు నేనిక సహించను

సహించకపోతే అఘోరించు అంతే తప్ప నువ్వు వెళ్ళడానికి మాత్రం వీల్లేదు ఖచ్చితంగా అంది ప్రత్యూష

నీ పెత్తనం ఏమిటే బోడి పెత్తనం? అమ్మ వెళ్ళమంది వెడతాను నా యిష్టం విసురుగా వెళ్ళబోతూ ఉంటే రెక్క పట్టి ఆపింది ప్రత్యూష

అబ్బబ్బ! ఏమిటమ్మా అది! చిన్నీ! పోనీ అక్కని కూడా తీసుకెళ్ళమ్మా నీ కంటే పెద దనే గౌరవం లేకుండా ఏమిటమ్మా ఆ మాటలు? తప్పు కదూ? మందలింపుగా అంది మాలతీదేవి

పెద్దదాన్నని పెద ఫోజులు కొడుతోంది! నేనంత చేతకాని దాన్ననుకుంటోంది

పోనీ! నువ్వూరుకోరాదమ్మా మున్నీ! దాన్ని వెళ్ళనివ్వు నువ్వు మరోసారి వెడుదువు గానిలే ప్రత్యూషకి నచ్చచెప్ప చూసింది మాలతీదేవి

నీకు తెలియదమ్మా నువ్వాగు అది ఏడిచినా సరే మొత్తుకున్నా సరే దాన్ని ఈ రోజు ఒంటరిగా బయటికి వెళ్ళనివ్వను గాక వెళ్ళనివ్వను స్పష్టంగా అంది ప్రత్యూష

వెళ్ళ నివ్వదట వెళ్ళనివ్వదు కొరకొరా ప్రత్యూష వైపు చూసి అమ్మా! నేను వెడుతున్నాను విస విసా బయటికి నడిచింది ప్రఫుల్ల

అమ్మా! నేను కూడా వెడుతున్నాను అంటూనే చెప్పులు తొడుక్కుని ప్రఫుల్ల వెనుకే బయటికి నడిచింది ప్రత్యూష

ఎప్పుడూ వెళ్ళమని అన్నా సాదారణంగా బయటికి వెళ్ళని ప్రత్యూష తన మాట కూడా లెక్క చెయ్యకుండా అలా పట్టుదలగా బయటికి వెళ్ళడం వింతగా అనుమానాస్పదంగా తోచింది మాలతీదేవికి

బగవంతుడా! ఇంతవరకూ నా బాధ్యతని సక్రమంగానే నిర్వర్తించాను వీళ్ళిద్దరికీ కూడా పెళ్ళిళ్ళు చేస్తేనే నా బాధ్యత తీరిపోతుంది ఇక ఉపేక్ష చెయ్యకుండా ఆ ప్రయత్నాల్లోనే ఉంటాను అంత వరకూ వాళ్ళు ఎటువంటి అనాచారపు పనులు చెయ్యకుండా కాపాడు స్వామి నా బిడ్డల మీద నమ్మకం లేక కాదు వారి వయసు మీద నమ్మకం లేక నిన్నిలా అర్థిస్తున్నాను హాల్లో సోఫాలో కూలబడి ఎదురుగా గోడకి ఉన్న వేంకటేశ్వరస్వామి ఫోటో కేసి చూస్తూ కళ్ళు మూసుకుంది మాలతీదేవి ఏదో తెలియని వేదనతో ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి

వత్సలని వెంట బెట్టుకుని లోపలికి వచ్చిన ప్రహ్లాద్ తల్లిని ఆ స్థితిలో చూసి కలవర పడ్డాడు

గబగబా వచ్చి పక్కన కూర్చుని అమ్మా! అలా ఉన్నావేమిటి? ఏమైంది? అడిగాడు ఆదుర్దాగా

చిన్ని మున్ని ఎక్కడి కెళ్ళారత్తయ్యా అంటూ మరో పక్క కూర్చుంది వత్సల

ఏమీ లేదు నాన్నా ఊరికే కూర్చున్నాను చిన్ని మున్ని అలా ఎవరో ఫ్రెండు ఇంటికి వెడతామని వెళ్ళారు అంది బారంగా నిట్టూరుస్తూ

మున్నీ కూడా వెళ్ళిందా? ఆశ్చర్యంగా చూసింది వత్సల

చిన్ని ఏమైనా గొడవ చేసిందామ్మా అడిగాడు ప్రహ్లాద్

సాధారణంగా చిన్ని ఏదైనా గొడవ చేస్తేనే తల్లి అలా మూడీగా కూర్చుండి పోతుందన్న విషయం ప్రహ్లాద్‌కి తెలుసు

అది ఎప్పుడూ ఉన్నదేగా ఏమ్మా వత్సలా! కరుణని కలిశావా? మాట మార్చేసింది మాలతీదేవి

తల్లి మనసు తెలిసిన ప్రహ్లాద్ ఇంక ఆ విషయం తలపెట్టలేదు

కలిసాను అత్తయ్యా! ఇంకో వారం పది రోజుల్లో డెలివరీ కావచ్చుని చెప్పింది ఎప్పుడు ఫోను చేస్తే అప్పుడు వెంటనే వస్తానని కూడా చెప్పింది

భగవంతుని దయ వల్ల అంతా సవ్యంగా జరిగితే నాకంతే చాలమ్మా అంది మళ్ళీ గోడకి ఉన్న ఫోటో వైపుకి దృష్టిని సారిస్తూ

అంతా సవ్యంగానే జరుగుతుందమ్మా నువ్వు అనవసరంగా గాభరా పడి మనసు పాడు చేసుకోకు అన్నాడు ప్రహ్లాద్

ఒరే బాబూ! వాళ్ళిద్దరికీ కూడా ఏవైనా సంబందాలు చూడరా వాళ్ళ పెళ్ళిళ్ళు కూడా అయిపోతే నాకు నిశ్చింత మీ నీడలో హాయిగా కాలం గడిపేస్తాను అంది బారంగా

అలాగేనమ్మా నేనూ ఆ ప్రయత్నాలలో నే ఉన్నాను

నేను కూడా ఇద్దరి ముగు రి గురించి వాకబు చేస్తున్నానత్తయ్యా వాళ్ళకీ మనకీ అనుకూలంగా ఉన్న వేవో చూసి సెటిల్ చేసేసుకుందాము వాళ్ళిద రి గురించీ మీరు అనవసరంగా వర్రీ అవకండి అంది వత్సల

అలాగేనమ్మా తిరిగి తిరిగి వచ్చారు మీరు వెళ్ళి కాసేపు రెస్టు తీసుకోండి అంది వెనక్కి జార్లబడి కూర్చుంటూ

తల్లిని కాసేపు ఒంటరిగానే వదిలేసి మంచిదనిఎంచి బార్యని తీసుకుని వెళ్ళిపోయాడు ప్రహ్లాద్

బట్టలు మార్చుకుంటూ వత్సా! నిజంగానే కాస్త సిరియస్‌గా ఎంక్వైర్ చెయ్యి చిన్నీ పెంకితనం రోజు రోజుకీ మితిమీరి పోతోంది అమ్మని మరీ విసిగించేస్తోంది అన్నాడు

బాగుందండీ పుట్టింటి దగ్గర కాకపోతే ఆడపిల్లలు అత్తారింటికి వెళ్ళాక అల్లరి చేస్తారేమిటి?

అవుననుకో

ఈలోగా ఏదో ఒకటి సెటిల్ చేసుకుంటే ఈ ఏటితో చదువు అయిపోతుంది కనుక పరీక్షలు అవగానే పెళ్ళి చేసేయవచ్చు

సర్లే! నువ్వు కాసేపు నడుము వాల్చుకో చిన్ని మున్ని వచ్చాక పిలుస్తాను నేను వెళ్ళి కాసేపు అమ్మ దగ్గర కూర్చుంటాను

సరే వెళ్ళండి అంది పడుకుంటూ

ప్రహ్లాద్ తల్లి దగ్గరకు వచ్చేసరికి చిన్ని మున్నీ ఇద్దరూ వచ్చేశారు ఇద్దరూ కోపంగా ఎడమొహం పెడమొహంగా ఉండడం చూసి ఆదుర్దాగా ఏం జరిగిందమ్మా అలా ఉన్నారు? అడిగాడు

ఏం లేదన్నయ్యా అది రావద్దని మొత్తుకుంటున్నా వినకుండా బలవంతంగా నేను కూడా వెళ్ళాను దాని ఫ్రెండు ఇంటికి అందుకే అలా ఉంది అంది ప్రత్యూష బలవంతంగా నవ్వుతూ

ఈమాత్రానికే కోపమా? టేకిట్ ఈజీ చిన్నీ అక్కమీద అలా కోపం తెచ్చుకోకూడదమ్మా మా బంగారుతల్లి కదూ! నవ్వమ్మా అంటూ బుజ్జగించి గిలిగింతలు పెట్టి నవ్వించాడు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

తలుపులన్నీ సరిగా వేసున్నాయో లేదో చూసి తనగదిలోకి వెళ్ళబోతూ

గడుసులోకం —బాబు



ప్రత్యూష పవనాలు

ప్రత్యూష గదిలో లైటు ఉండడం చూసి అటు నడిచింది మాలతీదేవి

ప్రత్యూష సీరియస్‌గా చదువుకుంటోంది

ప్రఫుల్ల మంచం మీద పడుకుని ఉంది గాఢనిద్రలో ఉన్నట్టు ఉచ్ఛ్వాస నిశ్వాసాల బట్టి తెలుస్తో [illegible] చూసింది

ఇద్దరి స్వభావాల్లో ఆ తేడా ఎందువల్ల వచ్చింది? తన పెంపకంలో తేడా ఉందా? లేక లేక ఆ నెత్తురులో తేడా ఉందా? అనుకుంది బాధగా

అంతలోనే చ! బాబు చెప్పినట్టు తను అనవసరంగా ఏవేవో ఆలోచిస్తోంది ఇంకా చిన్నతనం కాబట్టి అందరూ గారంగా చూస్తూండబట్టి అలా పెంకితనం చేస్తోంది పెళ్ళి అయితే అదే మారుతుంది మనసుకి నచ్చచెప్పుకుంది

అవలిస్తూ తలెత్తి చూసిన ప్రత్యూష తలుపు దగ్గర నిలబడి ఉన్న తల్లిని చూసి ఏంటమ్మా అక్కడే నిలబడి పోయావ్? ఇంకా పడుకోలేదా? పుస్తకం మూసి లేచి దగ్గరకు వచ్చింది

పడుకోబోతూ ఈ గదిలో లైటు వెలుగుతోందని ఇలా వచ్చాను పొద్దు పోయింది ఇంకా చదువు అవలేదా తల్లీ?

అయిపోయిందమ్మా పడుకుంటాను నువ్వెళ్ళి పడుకోమ్మా

లైటార్పేసి ఇలారా నాకు నిద్రరావడం లేదు కాసేపు కబుర్లు చెబుదువుగాని

పదమ్మా తల్లి వెనుకే ఆమె గదిలోకి నడిచింది ప్రత్యూష

కూతుర్ని పక్కన కూర్చోబెట్టుకుని మున్నీ! ఇందాకా చిన్నితో అంత మొండిగా వాదించి అది అంత గొడవ చేస్తున్నా వెంట బడి వెళ్ళావు

ఎమైందమ్మా మృదువుగా అడిగింది మాలతీదేవి

ఏంలేదమ్మా ఈ మధ్య చిన్నికి చదువు మీద శ్రద్ధ తగ్గింది నువ్వు సరిగా గమనించావో లేదో గానీ ఎప్పుడూ అదోలా ఉంటోంది ప్రతీ దానికీ చిన్న చిన్న విషయాలకి కూడా చిన్న ఎల్లకంటే కూడా అధ్వాన్నంగా పెంకితనం చేస్తూ మనందరినీ చిరాకు పరుస్తోంది

అవునమ్మా దాని గురించే నాకు బెంగగా ఉంది బాధగా అంది మాలతీదేవి

అందుకేనమ్మా కొన్నాళ్ళు దాని కూడా ఉండి అది ఏం చేస్తోందో ఎక్కడికి వెడుతోందో ఎవరితో ఎలా ప్రవర్తిస్తోందో జాగ్రత్తగా గమనిస్తే అది ఎందుకిలా చేస్తోందో తెలుస్తుందని ఇందాకా మొండిగా అది ఏడుస్తున్నా దాని వెంట వెళ్ళాను

ఎక్కడెక్కడ తిరిగారు?

ఎక్కడికీ వెళ్ళ లేదమ్మా నా మీద కోపంతో ఫ్రెండు ఇంటికి కూడా వెళ్ళకుండా ఇష్టం వచ్చిన పేరు చెప్పి ఆటో వాడిని కూడా చికాకు పెట్టింది ఆఖరికి అతనికి విసుగొచ్చి దీనితో పోట్లాటకి దిగాడు దాని వెనకే మరో ఆటోలో ఉన్న నేను అది చూసి ఆ ఆటో అతనికి సర్దిచెప్పి బిల్లు ఇచ్చేసి బలవంతంగా నా ఆటోలో ఎక్కించి ఇంటికి తీసుకొచ్చేశాను అందుకే అలా మూతి ముడిచి పెట్టుకుని కోపంగా ఉంది

ఏమోనమ్మా సాయంకాలం నుంచీ నా మనసు మనసులో లేదు రాను రాను అది మరీ మొండిగా తయారవుతోందేమిటా అని బెంగగా ఉంది

నువ్వేం బాధపడకమ్మా దాని గురించి నేను చూసుకుంటానుగా పొద్దు పోయింది ఎక్కువ సేపు మేలుకుని ఉంటే నీ ఆరోగ్యం పాడవుతుంది నువ్వు పడుకోమ్మా తల్లిని బలవంతంగా పడుకో బెట్టి లైటార్పి తలుపు దగ్గరకు వేసి వచ్చి తన బెడ్ మీద పడుకుంది ప్రత్యూష

పడుకుందన్న మాటే గానీ ఎంతకీ నిద్ర రాలేదు ఆమెకి

మూసిన కళ్ళలో సాయంకాలం జరిగిన సంఘటన సినిమారీలులా తిరగ సాగింది

(ఇంకా ఉంది)

ఆంధ్రపత్రిక ప్రచురణ

బాలరంజని

చిన్నపిల్లల మాసపత్రిక

(పెద్దవారు కూడా చదవవచ్చు!)



ప్రయోగవాద వైతాళికుడు "అజ్ఞేయ"



ఆధునిక హిందీ సాహిత్య క్షేత్రంలో అజ్ఞేయ గా లబ్ధ ప్రతిష్ఠుడు ప్రయోగవాద వైతాళికుడు శ్రీ సచ్చిదానంద హీరానంద వాత్సాయన్ హిందీ సాహిత్యం లోని వివిద రంగాలలో తన ప్రతిభను వ్యక్తం చేసిన అజ్ఞేయ తన కితనీ నావోంయే కితనీ బార్ కవితా సంకలనానికి సర్వ శ్రేష్ఠ సాహిత్య పురస్కార మైన జ్ఞానపీఠ్ బహుమతిని 1978 వ సంవత్సరములో పొందాడు 1987 ఏప్రిల్ 4వ తేదీన డిల్లీలో హృద్రోగంతో కన్ను మూసిన అజ్ఞేయ 1911 మార్చి 7వ తేదీన ఉత్తర ప్రదేశ్‌లోని దేవరియా జిల్లాలోని కసయా గ్రామంలో జన్మించారు తండ్రి డా హీరానంద్ శాస్త్రి బారత ప్రభుత్వ పురాతత్వ శాఖలో ఉన్నతోద్యోగి అయిన కారణంగా దేశంలోని నలుమూలల్లో నివసించుట చేత అజ్ఞేయకు ఇంగ్లీషు ఉర్దు బంగ్లా తమిళ బాషలలో పరిచయమేర్పడింది విద్యార్థి దశలోనే సాహిత్య వ్యాసంగానికి అలవాటు పడిన శ్రీ అజ్ఞేయ బ్రిటీషు పాలనను కూలద్రోయడానికి జరుగుతున్న విప్లవాలను వాటి సిద్ధాంతాలను ఆకళింపు చేసుకున్నారు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా విప్లవ ఉద్యమంలో పాల్గొని 1929 నుండి 1936 వరకు విప్లవ జీవితాన్ని గడిపాడు లాహోరు అమృతసర్ డిల్లీలో జైలు జీవితాన్ని చవి చూచాడు

1936లో సైనిక పత్రిక సంపాదకమండలిలో ప్రవేశించి నాటి నుండి దిన్ మాన్ ప్రతీక్ వాక్ ఎవ్వీర్ మాన్స్ నవ భారత్ టైమ్స్ పత్రికా సంపాదకుడుగా పని చేసిన అజ్ఞేయ తన 45 సంవత్సరాల సాహిత్య సాధనా ఫలితంగా 14 కవితా సంకలనాలు 11 కథా సంకలనాలు 3 నవలలు 10 వ్యాసాలు 2 యాత్రా వర్ణణ గ్రంధాలు ఇంగ్లీషులో 3 అనువాదాలు వెలువరించారు షుమారు 12 గ్రండాలకు ఈయన సంపాదకత్వం కూడ వహించారు

అయన మొదటి రచనలలో రహస్య వాద బావాలు వున్నా 1942 తర్వాత రచనలలో జాతీయత దేశ ప్రేమ, మానవతా వాదం మొదలైనవి ప్రధానంగా చోటు చేసుకున్నాయి

చింతా మరియు ఇత్సలం లలో ప్రచురించ బడిన కవితలలో అయన యొక్క రహస్య వాద బావాలు వ్యక్త మయ్యాయి చింతా లో నేను నిన్ను ప్రియతమా! అని సంభోదించే సమయంలోనే నాకు తెలుసు నాకూ ధర్మం వుందని అయీ అజ్ఞేయతనలోని రహస్య వాద భావనలను తన ధర్మంగా బావించారు ఆయన రహస్య వాద భావాలు ఒక విశిష్ట రూపంలో వెలువడ్డాయి

నేను కూడా ఒక ప్రవాహంలో ఉన్నాను–
కాని నారహస్య వాదం ఈశ్వరుని వైపు లేదు
నాలో ఉన్న ఆ అనంత శక్తితో సంబంధాన్ని కోరుతున్నాను అంటాడు ఇత్సలమ్ లో అజ్ఞేయ

ఘనీబూతమై వున్న కోరికల వేగాన్ని ప్రేమ అన్నాడు అజ్ఞేయ చింతా లో ప్రేమబంధనం కాదని మనకు ప్రియమయిన వస్తువులను చేజిక్కించుకోవాలనే తపన ఆకర్షణే కాని ప్రేమ కాదని ఇది ప్రస్తుత సమాజం యొక్క అధోగతే నన్నాడు వ్యథాభరితమయిన జీవితంలో ఒకింత స్వాంతనకు ప్రేమ తప్ప మరో సాధనం లేదంటాడు అదీ ఓ కరుణ ప్రబామయ లో అజ్ఞేయ

ఇంత వేదనను భరించేది
ప్రేమ తప్ప ఇంకేముంది?
ప్రేమ పొందిన నాకు
ఇంకా వేదన ఏది?

తరతరాలుగా చీకటిలో వున్న స్త్రీ పట్ల సానుబూతితో చేయూతనివ్వటానికి ఆధునిక కవులు చాలావరకు ప్రయత్నం చేసారు స్త్రీని తన కవిత్వానికి మూల ప్రేరణగా తీసుకున్నాడు కీ. శే. అజ్ఞేయ స్త్రీలు అత్యంత బావపూరితులు. అందుచేతనే వారు మిక్కిలి ఉదార సంపన్ను లంటాడు

ఆమె చిర బంధిత
అయినా ఆత్మ దానానికి చిర తత్పర

స్వాతంత్ర్య బావనను తన కవితలలోనే కాక అజ్ఞేయ తన జీవితంలో కూడా పండించాడు తన కావ్యాలలో ఆంగ్లేయ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించుటే కాక స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని జైలు జీవితాన్ని కూడ చవి చూచాడు జనవరి 26వ తేదీన ఆయన వ్రాసిన కవిత - బావారా అహేరీ లో సంకలనం చెయ్యబడింది

వినండి జనులారా
మేము ప్రకాశ మంజూషాన్ని సమర్పిస్తున్నాము
ఆ మంజూష మిదే!
ఆ ప్రకాశం మొక్కవోని
మీ విశ్వాసాల ప్రకాశమే!

పీడిత తాడిత నిరతాందోళిత మానవులపై కన్నబ్య స్థితిని వర్ణిస్తూ మానవసేవే మాధవ సేవ అన్న భావనను తన కవితలలో పండించిన మానవతా వాది అజ్ఞేయ

గుంపులలో
ఎప్పుడు ఎవరితో కనులు కలిసినా
అంగారంలా బగవంతునిలా
ఒంటరిగా
ఒక్కడే
ఒక్కడే మానవుడు
కనిపించాడు

మానవలోకం పట్ల అజ్ఞేయ హృదయంలో అంతులేని గౌరవం వుంది నరకం కన్నా నరలోకమే మేలంటూ

నీవు స్వర్గలోక ద్వారాలు నిత్యం తెరచి వుంచు
మార్గంపై నందన వన కుసుమాలు వెదజల్లు
నేను మాత్రం
అనన్యమైన ఈ నరలోకాన్నే వరిస్తాను
అంటాడు అజ్ఞేయ

దేశ విదేశాలలోని అనేక నగరాలలో శ్రీ అజ్ఞేయ నివసించాడు ఆధునిక నగర జీవితాలను సభ్యతను ఆయన చాలా సన్నిహితంగా పరిశీలించాడు పాము కంటే విషపూరితమైన నగర జీవితం పట్ల గ్రామీణుల వ్యామోహాన్ని అయన తీవ్రంగా విమర్శిస్తూ -

సర్పమా!
ఒక మాట అడగనా! సమాధానం చెపుతావా?
నీకు నాగరికత తెలియదు
నగరంలో కూడ నీవు వసించలేదు
మరి కాటు వేయడం ఎక్కడ నేర్చావు
విషం ఎక్కడ సంపాదించావు
అంటాడు

హిందీ ప్రపంచంలో అజ్ఞేయ లేని లోటు పూరించలేనిది


-డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

నేనే కేక వేశాను

(శ్రీ సచ్చిదానంద వాత్స్యాయన్ 'అజ్ఞేయ' హిందీ కవితకు తెలుగు)

మంచిది–
నేనే నినుపేరు పెట్టి పిల్చాను
కానీ – నే చెప్పలేదే?
ఇటొచ్చి
నా గుండెల్లో
మందమని
నా ప్రతి కార్యంలో
పెకలించు
నా మోసం
నా ప్రతి సమాధానంలో
క్షణ క్షణం
శతాదిక ప్రశ్నల్ని కురిపించు
పేరు పేరు కొక విధమైన
ఆధారం
బాగా అలిసి పోయాను
కానీ ఎవరికీ బానిసను కాను
నీ విక్కడికి రావటం తోటే
ఇంటిల్లిపాదినీ ఊపేశావ్
గుండెలో
కొత్త హాహాకారాన్ని
మేల్కొల్పావా?
ఓ రామా!

–విద్యారణ్య



అత్యంత శుద్ధమైన గ్లూకోస్-డి
తక్షణ శక్తి కొరకు.
వర్ధక ఉత్పాదన కొనేటప్పుడు
శుద్ధమైనదని ఖరారు చేసుకొని మరీ కొనాలి.
గ్లూకోసిల్-డి
Glucosil-D
FREE GIFT
గ్లూకోసిల్ డి పేరు చెప్పి దీనినే కొనండి
nila
ది నీలా ప్రొడక్ట్స్ లిమిటెడ్
ఏజెన్సీ: RK డైనమిక్ సేల్స్ కార్పొరేషన్, పాలిశెట్టివారి వీధి, విజయవాడ-520 001. ఫోన్: 74003



ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తున్న పరుచూరి బ్రదర్స్ "నల్లపూసలు" సీరియల్ ఆధారంగా తప్పక చూడండి!
శ్రీ కామాక్షి కమర్షియల్స్
కార్తీకపౌర్ణమి
స్క్రీన్‌ప్లే దర్శకత్వం ఎ. కోదండరామిరెడ్డి నిర్మాత డి. శివప్రసాదరెడ్డి
పరుచూరి బ్రదర్స్ వేటూరి చక్రవర్తి సుధాకరరెడ్డి
శ్రీనివాసరాజు డి. వెంకటరత్నం వి. మోహన్
BHASKAR • AJAYADS
నైజాం శ్రీవెంకటకృష్ణాఫిలింస్ సీడెడ్ వియంసి నెల్లూరు ఆర్ ఆర్ ఫిలింస్ గుంటూరు శ్రీచిత్ర, విజయవాడ
వెస్ట్ ఉషాపిక్చర్స్ ఈస్ట్ శ్రీసుజాతఫిలింస్ వైజాగ్-శ్రీకాకుళం విజయలక్ష్మీఫిలింస్ మైసూర్ సంతోషపిక్చర్స్



ఇటీవల విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం టాలెంట్స్ అకాడెమీ నిర్వహించిన అందాల పోటీలో మిస్ ఆంధ్రప్రదేశ్ 1987గా ఎన్నికైన కుమారి నీలం శర్మ
(ఫొటో : ఎం. ఎ. మోహనరావు.)



ది 6-4-1987న మద్రాసులో యార్లగడ్డ వెంకన్న చౌద
స్వీకరించినప్పటి ఫొటో. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ



ఎ. ఎస్. ఆర్. స్వామి దర్శకత్వంలో "మరో భారత దేశం"

"మన దేశంలో ఇప్పుడున్న పరిస్థితులు ఇలాగే కొనసాగితే, ఏమవుతుందనే సామాజిక ఇతివృత్తంతో రూపొందిస్తున్నాం. ఏప్రిల్ నెలాఖరు నుంచి రాజమండ్రి దగ్గరున్న కోటిపల్లిలో షూటింగ్ జరుగుతుంది. మధు ఫిలిమ్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన పన్నెండు మంది కళాకారులతో పాటు ప్రముఖ తారలు కూడా పాల్గొంటారు", అన్నారు ఎ. ఎస్. ఆర్. స్వామి. ఈయన ఛాయ, దర్శకత్వంలో ద్వాదశి క్రియేషన్స్ సంస్థ నిర్మించే ఈ చిత్రానికి శాతవాహన రచయిత.

జర్నలిస్టు "జమదగ్ని"గా కృష్ణ

"ఇది రాజకీయ చిత్రం కాదు, కాని, రాజకీయ వాతావరణమే ముఖ్య కథాంశంగా గల చిత్రం. షూటింగ్ పూర్తయింది." అన్నారు భారతీరాజా. ఈయన దర్శకత్వంలో పవన్ ప్రొడక్షన్స్ అధినేతలు చుక్కపల్లి వేణుబాబు, జి. నీలకంఠా రెడ్డి నిర్మించిన "జమదగ్ని" చిత్రంలో కృష్ణ సరసన రాధ నాయిక. సుమలత, సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, త్యాగరాజు, భీమేశ్వరరావు, హేమసుందర్, కాకినాడ శ్యామల తతిమా నటవర్గం.



రి అవార్డును ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు
రామ కృష్ణ హెగ్డేని కూడా చిత్రంలో చూడవచ్చు.

(ఫొటో : ప్రసాద్)






ఆంధ్ర పత్రిక ప్రచురణ బాల రంజని పిల్లల మాసపత్రిక సహకారంతో లయనెస్ క్లబ్ ఆఫ్ బెజవాడ వారు ఇటీవల విజయవాడ రోటరీ ఆడిటోరియమ్‌లో నిర్వహించిన అందాల బాల/బాలికల పోటీలో మిస్ లిటిల్ బాలరంజనిగా ఎన్నికైన చి. శెట్టిపల్లి చైతన్య.

సెల్వరాజ్ కథకు సత్యానంద్ సంభాషణలకర్త. ఇళయరాజా సంగీత దర్శకుడు. కణ్ణన్ ఛాయాగ్రాహకుడు.

కృష్ణ, పి. సి. రెడ్డి కాంబినేషన్‌లో "ముద్దుబిడ్డ"

"కృష్ణ సరసన రజని తొలిసారిగా నటిస్తోంది. కృష్ణ జన్మదినోత్సవ సందర్భంగా మే 31న ప్రారంభోత్సవం ఆ తర్వాత జూలై 11–20 ఆగస్ట్ 14–31, సెప్టెంబర్ 11–20 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు పి. చంద్రశేఖర రెడ్డి ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి సత్యనారాయణ, సి. హెచ్. పాపారావు నిర్మించే బాలాజీ ఫిలిమ్స్ వారి "ముద్దు బిడ్డ" చిత్రంలో రంగనాథ్, నూతన్‌ప్రసాద్, కోట శ్రీనివాసరావు గుమ్మడి, గిరిబాబు, వేలు, అన్నపూర్ణ, వై. విజయ ఇతర పాత్రధారులు. కొమ్మనాపల్లి గణపతిరావు కథ, మాటలు సమకూర్చారు. కె. వి. మహదేవన్ సంగీత దర్శకుడు






అందరికిలాగే నేనూ నవరసాలు పోషిస్తానని రాయకండి! ఒకటి ఎక్కువ చేసి దశరసాలు పోషిస్తానని రాయండి

మే మొదటి వారంలో వస్తున్న "సర్దార్ కృష్ణమ నాయుడు"గా కృష్ణ

మా హీరో డైరెక్టర్ ఎ కోదండరామి రెడ్డి రచయితలు పరుచూరి సోదరుల కాంబినేషన్‌లో మరో సూపర్ హిట్ చిత్రమిదని ఘంటాపథంగా చెప్పొచ్చు దాదాపు 3 లక్షల వ్యయంతో వారం రోజులపాటు చిత్రీకరించిన పతాక సన్నివేశాలు ఈ చిత్రంలో హైలైట్ మే మొదటి వారంలో విడుదల అన్నారు బి హెచ్ అజయకుమార్ ఈయన భారీ ఎత్తున నిర్మించిన బాలబాలాజీ కంబైన్స్ వారి చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం అదనపు ఆకర్షణ విజయశాంతి శారద రావు గోపాలరావు సత్యనారాయణ రంగనాధ్ ఎం వి ఎస్ హరనాధరావు స్వాతి అన్నపూర్ణ తాతినేని రాజేశ్వరి, సుమిత్ర రాళ్ళపల్లి చలపతిరావు పరుచూరి గోపాలకృష్ణ ప్రభృత నటవర్గం

పరుచూరి సోదరులు కథ, మాటలు సమకూర్చారు చక్రవర్తి సంగీతం ఎన్ సుధాకరరెడ్డి ఛాయ శ్రీనివాసరాజు శిల్పం సలీమ్ – శీను నృత్యాలు రాజు సాహసాలు చలసాని రామారావు సంయుక్త దర్శకత్వం, చంద్రశేఖర్ ప్రొడక్షన్ కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో బి హెచ్ వరహాలరాజు సమర్పణ



ఇతర్లు గుర్తించేలాంటి మెరుగైన వంటి ఛాయను షీలాకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్‌లీ... అదెలాగో చదవండి.

పెళ్లి కూతురయ్యేది ఒక్క రోజే, కాని భార్యగా వుండేది జీవితాంతం! ఇది అర్థం చేసుకునే, షీలా, పెళ్లయ్యాక కూడా ఫెయిర్ అండ్ లవ్‌లీ ప్రతి ఉదయం, రాత్రీ ఉపయోగిస్తూనే వుంది. ఎందుకంటే, వికసించిన వంటి ఛాయ అనే ఓ అమూల్య కానుకని షీలాకి ఇచ్చింది ఫెయిర్ అండ్ లవ్‌లీ—దాన్ని జీవితాంతం సొంతంగా ఉంచుకోవాలని ఆమె కోరిక. పెళ్లయి ఎన్నో పౌర్ణమి రోజులు గడిచినా, మీ ఆయన ఇప్పటికీ హనీమూన్ మోహంలోనే మునిగి వుంటే, మీరు మాత్రం ఆ సౌందర్య నిధిని వదులుకుంటారా?


షీలా లాగే మీరు కూడా 'తెల్లని వంటి ఛాయ' అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్‌లీతో

ఓ ముఖ్యమైన వైజ్ఞానిక విజయం

ఫెయిర్ అండ్ లవ్‌లీ మీ వంటికి సహజమైన రీతిలో మెరుగైన ఛాయ నివ్వడానికి దీనిలో వుంది ఓ సాటిలేని ఫార్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల పనిచేస్తుంది. ఒకటి ఇది చర్మం అడుగున పనిచేసి శరీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని



ఫెయిర్ అండ్ లవ్‌లీ వాడక ముందు



ఫెయిర్ అండ్ లవ్‌లీ వాడిన తర్వాత

అరికడుతుంది— ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో.



రెండు, దీని డబల్ సన్‌స్క్రీన్ చర్య, లోనికి చొచ్చుకుపోయి నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్తచర్మ పొరలు మరింత మెరుగైన ఛాయ కలిగి వుంటాయి. మీరు ఫెయిర్ అండ్ లవ్‌లీని నియమానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే, మీ వంటి ఛాయ ఎంతో అందంగా మృదువుగా, తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం

ఉపయోగించే పద్ధతి

ముఖం, మెడ, చేతులు కడుక్కున్నాక, వాటి మీద ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి. ఇప్పుడు వేళ్లను ఎగువకు రుద్దుతూ నెమ్మదిగా మాలిష్ చేయండి. ఫెయిర్ అండ్ లవ్‌లీ పనిచేయడం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు. భయపడకండి, అది తొందరగా తగ్గిపోతుంది

సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్‌లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా నేవళంగా ఉంటుంది. అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని, మరింత సులభంగా లోనికి ఇంకుతుంది. త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు...కంటితో చూస్తారు కూడా!

మీరు ఫెయిర్ అండ్ లవ్‌లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే, ఈ చిరునామాకు వ్రాయండి: శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్‌లీ అడ్వయిజర్, పి.ఓ. బాక్స్ 758, బొంబాయి-400 021.

కొత్తది! మరింత మృదువైన
ఫెయిర్ అండ్ లవ్‌లీ
వంటి ఛాయ మెరుగుపరిచే క్రీమ్




వంటి ఛాయను మెరుగుపరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS FAL 50 2720 TL

సినిమా



"పుణ్యదంపతులు"లో సుహాసిని, శోభన్‌బాబు

"పుణ్యదంపతులు"

"అబాలగోపాలాన్ని పదే పదే ఆకర్షించే రీతిలో ఆరు మాసాల పాటు కృషి చేసి రసవత్తరమైన కథను తయారు చేశాం. పాత్రలు కూడా మరుపురానివిగా మలచడం జరిగింది. మిక్సింగ్ పూర్తయింది. మే 8న విడుదల," అన్నారు మహిళా సమస్యాత్మక చిత్రాలను, సామాజిక స్పృహ కలిగించే చిత్రాలను అందించడంలో తనకు తానే సాటి అనిపించుకున్న ఎన్. రామలింగేశ్వరరావు. ఈయన సమర్పణలో అనిల్‌కుమార్ ప్రతిభావంతంగా దర్శకత్వం నెరపిన శ్రీ లక్ష్మీ అన్నపూర్ణ క్రియేషన్స్ వారి ఫై చిత్రంలో శోభన్‌బాబు, సుహాసిని, శ్రీధర్, నూతన్‌ప్రసాద్, వీరభద్రరావు, కృష్ణవేణి, రమాప్రభ ముఖ్య భూమికలు నిర్వహించారు. శ్రీనివాస చక్రవర్తి, వియత్నాంవీడు సుందరం, పూసల, వేటూరి, చక్రవర్తి, [illegible]మచంద్రసింగ్, నాగేశ్వరరావు, సత్యం, విజయకుమార్, రాధాకృష్ణ, ఎన్. ప్రసాద్, బి. ఎం. రాము, గోవిందు, జి. సాయి, సతీష్‌బాబు, శ్రీనివాస్ తెర వెనుక కృషి చేశారు. బి. బుర్రి సుబ్బారావు, కె. వెంకటేశ్వరరావు నిర్మాతలు.



"మనవడొస్తున్నాడు"లో అర్జున్, శోభన

"మన్మథలీల – కామరాజు గోల"

"మన్మథుడికి, మానవుడికి మధ్య చెలరేగిన వివాదాన్ని వినోదంగా చూపించడమే ఈ చిత్రం ప్రధానాంశం. మానవుడుగా రాజేంద్రప్రసాద్, మన్మథుడిగా గెస్ట్ పాత్రలో చంద్రమోహన్ నటిస్తున్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 15 వరకు మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం. తదిమా షూటింగ్ మే 21 నుంచి జూన్ 7 వరకు," అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన దర్శకత్వంలో ఎం. సత్యనారాయణప్రసాద్, వై. రామకోటేశ్వరరావు నిర్మించే రాంగోపాల్ ఆర్ట్ మూవీస్ వారి ఫై చిత్రంలో కల్పన, శుభలేఖ సుధాకర్, వేలు, వీరభద్రరావు, వై. విజయ, నిర్మల, నూతన్‌ప్రసాద్ ఇతర నటవర్గం. రేలంగి, దివాకర్ కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చారు. దివాకర్ బాబు మాటలు, ఆత్రేయ పాటలు. ఎం. వాసూరావు సంగీతం, బి. కోటేశ్వరరావు ఛాయ, యాదు శిల్పం, ఆంథోని నృత్యాలు, రాజేష్ సహకార దర్శకత్వం, రమణబాబు ప్రొడక్షన్‌తో వై. రామచంద్రరావు సమర్పణ.



"లాయర్ భారతీదేవి"లో శారద

అభిమాన తారలపై అభిప్రాయం

"సిరిమల్లే పూవా సిరిమల్లే పూవా
చిన్నారి చిలకమ్మా ...' పాట (పదహారేళ్ల వయసు) లో ఆమె కళ్లలో మెరిసిన స్వచ్ఛమైన అమాయకత ఈనాటికీ నా హృదయంలో దోబూచులాడుతోంది. చిలిపితనాన్ని చలాకీగా అభినయిస్తున్నప్పుడు ఆమెలో కనపడే పర్ఫెక్ట్‌నెస్ చూడముచ్చటేస్తుంది.




ఆమె ఏడవకూడదు, ఎందుకంటే అది చూసి మనకీ ఏడుపొస్తుంది కాబట్టి. అంతెందుకు, ఆమె చింకిబట్టలు ధరిస్తేనే భరించలేం. చిత్రమేమిటంటే ఈ సంగతి స్వయంగా ఆమెకి కూడా తెలుసు. ప్రేమికుడితో ఆమె ఆడి పాడే డ్యూయెట్లు ప్రేక్షకుడికి ఇహలోక స్వర్గానికి మెట్లు. ఆమె నర్తనలో అడుగడుగున లాస్యం నెమళ్లతో పోటీ పడుతుంది. ఇక వదనమా, ఏ హావభావ ప్రకటనకైనా నిలయమే. కామెడీ ఆమెకిష్టం. విలన్లని ఏడిపించడానికి రంగంలోకి దిగిందంటే ఆ సన్నివేశం సిన్మాకి హైలైటవుతుంది. సుత్తి సిన్మాయే అని తెలిసుంది కూడా ప్రేక్షకులు థియేటర్లని చుట్టుముడుతోంది కేవలం శ్రీదేవిని తెరపైచూసి ఆమె కళ్లతో కళ్లు కలిపి పలకరించి రావడానికే. గోపికా లోలుడు, అష్టపత్నుల పెనిమిటి ఐన (నందమూరి) శ్రీకృష్ణునితో జగడమాడే సత్యభామ పాత్రలో శ్రీదేవి సరస సల్లాపాలు చూసి తరించాలని నా అభిలాష.

-కె. హెచ్. రావ్, షక్కర్ నగర్, (నిజామాబాద్)

★ ★ ★

అందాల నటి, బ్యూటీ క్వీన్ జయప్రదగారు నా అభిమాన నటి. నేను "అంతులేని కథ" చూచి వారి





అభిమానిని అయినాను. "సిరి సిరి మువ్వ"లో మూగ పాత్రలో జీవించారనవచ్చును. ఆమె చేసే భరతనాట్యం ఎవరినైనా ఆకట్టుకుంటుంది.

"సూర్యచంద్ర"లో అమాయికమైన ముగ్ధగా, "సాగర సంగమము"లో ప్రేమికురాలిగా, "సీతా రాములు"లో యజమానురాలుగా, "మహామనిషి"లో భర్తకు తగ్గ భార్యగా గల ఈ పాత్రలు నాకు ఎంతో బాగా నచ్చాయి. ఆమె ఎక్కువగా భరతనాట్యం ప్రాముఖ్యత గల పాత్రలలో నటించాలని అభిమానిగా నా కోరిక.

-కె. లక్ష్మి, ఆత్మకూరు (నెల్లూరు)

★ ★ ★

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో చిరు జ్యోతిలా ప్రవేశించిన మన యంగ్ డైనమిక్ సుప్రీంస్టార్ చిరంజీవి. పసి హృదయాలను కూడా ఆకట్టుకున్న ఘనత మా చిరంజీవికే దక్కుతుంది. అనతికాలంలో చిన్న పాత్రల ద్వారా చిత్ర సీమలోకి ప్రవేశించి స్వయంకృషితో ఎంతో ఎత్తు ఎదిగిన మా చిరు నటన చూస్తే వృద్ధులకు కూడా ఉత్తేజం కలుగుతుంది. ఆయన స్టెప్స్, ఫైట్స్‌లలో ఏదో ఒక వెరైటీ ఉంటుంది. ఆయన అభిమానిగా నా సలహా




ఏమిటంటే మాస్ చిత్రాలకే అంకితము కాకుండా మంచి కథాబలముగల చిత్రాలలో నటించాలని.

పి. ఆరోగ్యరాజా, జొన్నల కొత్తపల్లి (అనంతపురం)

★ ★ ★

నా అభిమాన నటుడు మాదాలరంగారావు. ఆయన కార్యదీక్ష ఎనలేనిది. ఆయన ఎంతో కృషితో ప్రజలలో "విప్లవ చైతన్యం" తీసుకు రావాలని ఎన్నో




సినిమాలు తీసారు. ఆయన తీసిన ప్రతి సినిమాలో ఆయన కార్యదీక్ష ప్రస్ఫుటం అవుతుంది. ఆయన నిర్మించిన "విప్లవ శంఖం, యువతరం కదిలింది, ఎర్ర మల్లెలు, నవోదయం, స్వరాజ్యం," చిత్రాలు ఎంతో ప్రఖ్యాతిని గడించాయి. "రూపాన్ని చూడరాదు, గుణమును చూడవలెను". అన్నసూక్తి ఆయన ద్వారా ఋజువు అవుతుంది. ఆయన తీసిన సినిమా "ఎర్రమట్టి" ఇంకా విడుదల కాకుండా కొన్ని రాజకీయ శక్తులు ప్రయత్నించడం ఎంతయినా విచారకరము. ఆయన మున్ముందు కూడా ఇటువంటి సినిమాలు తీయాలని నేను కోరు కొంటున్నాను. ఆయన అభిమానిగా ఉండటం నా అదృష్టంగా నేను భావిస్తున్నాను.

-యం. వి. యస్. సరోజినిదేవి, నర్సీపట్నం


పదహారేళ్ళ పడుచు ప్రాయంతో సినీ వినీలాకాశంలో ఓ నూతన తార తళుక్కుమంది. ఆమె ఆంధ్రుల అందాల తార, సూపర్ హీరోయిన్ విజయశాంతి. నా అభిమాన నాయకురాలు. విజయశాంతి నటిగా పరిశ్రమలో పేరు ప్రఖ్యాతులు పొందిన చిత్రము 'ప్రతిఘటన'. ఆ చిత్రంలో విజయశాంతి నటన




ఎంతో ప్రశంసనీయంగా ఉంది. ఆ తరువాత విజయశాంతి నటించిన చిత్రాలు వరుసగా "వందేమాతరం, అరుణకిరణం, రేపటి పౌరులు, దేవాలయం" మంచి కథా బలంతో విజయవంత మయ్యాయి. విజయశాంతిని అమితంగా అభిమానించే అభిమానిగా నా సూచన ఏమంటే విజయశాంతి అర్ధనగ్నంగా నటించవద్దు అని. ఇకపై మంచి క్యారెక్టర్లు, ప్రతిభను నిరూపించుకొనే అవకాశాలు గల చిత్రాలలోనే నటించ వలసిందిగా నా అభిలాష. -పి. రామమూర్తి, చిత్తూరు

★ ★ ★


"కొత్త జీవితాలు"తో కొత్తగా తెలుగు తెరకు పరిచయమైన సుహాసిని అనతి కాలంలోనే ఎన్నో మరువలేని పాత్రలలో నటించి ప్రేక్షకలోకంలో చెరగని ముద్ర వేసుకొన్నారు. "సింధు భైరవి, సిరివెన్నెల, స్వాతి" చిత్రాలలో ఆమెనటనకి, సాటిరాలేరు ఎవరూ. ఇప్పటికీ మరువలేని పాత్ర పోషించారు 'సింధు భైరవి'లో. అందుకే ఆమెకి ఆచిత్రం ద్వారా జాతీయ ఉత్తమ నటి అవార్డు కూడా ఇచ్చారు. మొన్నటి 'సంసారం ఓ చదరంగం' సినిమాలో కూడా కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆదరణ, అభినందనలు అందుకో గలిగేలా




నటించారు.

ముఖ్యంగా ఆమెలో నచ్చింది, మెచ్చుకోతగింది అందరిలా అసభ్యకరంగా కాకుండ ఒక ఉన్నత స్త్రీగా అలంకరణ, దానితో పాటు అద్భుత నటన. ఇక ముందు కూడా ఆమె అదే డిగ్నిటీ మైన్‌టైన్ చేయాలని కోరుకొంటున్నాను.

-పాకల శివకుమార్, విజయనగరం □



మనుషులు

అక్కినేని కుటుంబరావు

మా రమణ లేడూ? వాడంత తలతిక్క మనిషిని నేనెక్కడా చూడలా అందుక్కారణం వాడంత తలతిక్కగా వుండడానికి కాదు నేనెక్కడా చూడకపోవడానికి - బహుశా వాడంత తల తిక్క మనిషి మరొకడు వుండి వుండడనినా వుద్దేశ్యం

అసలు ఈ తల తిక్క అనే మాట వాడి విషయంలో సరిపోతుందా లేకపోతే వాడంత పనికిమాలిన వాడు మరొకడు లేడు అంటే సరిపోతుందా అనే విషయం నాకు చాలా యేళ్ళుగా అపరిష్కృతంగా వుంది అందువల్ల వాడి గురించి మీకు చెప్పాలంటే వాడొక పనికిమాలినవాడూ అదే విధంగా తలతిక్కవాడూ కూడా అని చెప్పాలి

అసలు ఖచ్చితంగా మాట్లాడుకోవాలంటే వాడంత తల తిక్కవాడు కాబట్టే పనికిమాలిన వాడయ్యాడనీ లేదా అంత పనికిమాలినతనం వల్లే వాడంత తలతిక్కగా తయారయ్యాడనీ అర్థం చేసుకోవచ్చు

లేకపోతే ఎంత పనికిమాలినవాడు గాకపోతే అందాని కందం గుణానికి గుణం అన్నిటికన్నా మిన్నగా బోల్డంత ఆస్తీ ఉన్న స్నేహలత నిన్ను ప్రేమిస్తున్నా రమణా అంటే నాలో ఏం చూసి ప్రేమిస్తున్నావ ని అడుగుతాడా?

సరే అడిగాడు ఆ పిల్ల కోపం తెచ్చుకోకుండా ఎలాగో తమాయించుకొని ఏదో చెప్పింది నాకవన్నీ గుర్తుండవు అసలా విషయం తల్చుకుంటేనే నా కడుపు మండుతుంది

నన్నంటే నా అందాన్ని చూశా? అన్నాడట! వీడి అందమూ వీడూ పాడుగాను

నా ఆస్తిని చూశా అన్నాడట ఆ అమ్మాయి ఆస్తితో పోలిస్తే వీడికి ఆస్తి వున్నట్టేగాదు ఇరవై అయిదువేల ఆస్తీ పాతికవేల అప్పులూను!

నా బావల్ని ఇష్టపడుతున్నావా? అని అడిగాడట

నేనంటున్నానని కాదు మీకు మాత్రం వళ్ళు మండటంలా!

బంగారంలాంటి పిల్ల ఎందుకులెండి! చెప్పుకుంటే సిగ్గు

ఆ పిల్ల నీ తలతిక్కను చూసి అని చెప్పుండ వలసింది అని నేనన్నప్పుడు వాడు ఎగిరి గంతేసి ఆ మాటే అనుంటే వెంటనే మా పెళ్ళి అయుండే దన్నాడు

వాడు సరదాకి ఆ మాటా ఈ మాటా మాట్లాడే రకంకాదు వాడేదన్నా అది వాడు సీరియస్‌గా అంటున్నాడనే అనుకోవాలి

అలా వాడు ఆ పిల్లని బెదరగొట్టి మరో పిల్లను పెళ్ళి చేసుకున్నాడు ఈ పిల్ల అన్ని రకాలుగా ఆ పిల్ల ముందు దిగదుడుపే

ఏమిటిరా? ఆ పిల్లనొద్దన్నావంటే సరే యింతకన్నా మంచి పిల్లని పెళ్ళాడ్తాడేమో అనుకున్నాం మేమంతా ఈ పిల్లనా పెళ్ళాడతావు? అని నిష్కర్షగా మొఖం మీదే అడిగేశాను

మరొకడ్ని మరొకడ్ని అయితే అలా అడగలేంగా! కాని వీడి ముందు మనం మొగమాటంగా వుండక్కర్లేదు లెండి

చెట్టంత మనిషి నిలేసి అంత మాటడిగితే వాడి మొఖం మీద చిన్నమెత్తు బాధన్నాలేదు పైగా కిలకిలా నవ్వు అసలు వాడి నవ్వు ఎలా వుంటుందో మీకు తెలియదు మీ మొఖం మీద వాడు నవ్వితే తప్ప తెలుసుకోలేరు

మనం వాడిని తెలివి తక్కువ వాడంటామా? వాడానవ్వు నవ్వుతాడు మనకి సందేహం వస్తూంది తెలివి తక్కువవాడు వాడా? మనమా? అని అలా నవ్వుతాడన్న మాట!

సరే పెళ్ళి విషయం చెప్తున్నా గదూ! చివరికి ఆ పిల్లనే ఏ పిల్లనీ నాస రకంగా వుంటుందన్నానో ఆ పిల్లని పెళ్ళి చేసుకున్నాడు

నీకు జీవితంలో సుఖపడాల నుండదేమిటిరా అన్నానోసారి

అందుకేగా మీ సలహాలేమీ వినకుండా పెళ్ళాడింది అని నవ్వుతాడు

ఇప్పుడు సుఖంగా వున్నావా అన్నాను

నిస్సందేహంగా అన్నాడు

సుఖం ఎక్కడ్నుంచొస్తుంది -

పెళ్ళాం విషయమే తీసుకుందాం పెళ్ళాం అందంగా వుండి చెప్పినమాట విని వేళకింత పెట్టే కష్టమూ సుఖమూ తెలుసుకునేదయితే సుఖమే గదా!

వాడికి చాలదు

ఏం కావాలి యింకా? అని నేను నరాలు తెంపుకుని అడుగుతాను

వాడు ఏకబిగిని లక్ష చెపుతాడు ఆ లక్షలో ఒక్కటీ పనికొచ్చేదుండదు ముఖ్యంగా వాడు భార్యతో సుఖపడుతున్నానంటున్నాడు కాబట్టి దానిలో సందేహంలేదు వాడు సుఖపడుతున్నదీ వాడికి నచ్చిందీ ఏమిటాఅనీ నేను ఆర్నెల్లు వాడింట్లో తిష్ట వేసి మరీ కనిపెట్టిందేమిటంటే వాడన్న ప్రతి దానికీ ఆవిడా ఆవిడన్న దానికి వాడూ - వాదనలేసుకుంటారు

ఉదాహరణకి వాడు తెలుగులో చలాన్ని మించిన రచయిత లేడు అంటాడనుకోండి అదీ వాడు ఎవరితోనో అంటూ వుంటాడు ఈవిడ వెంటనే కొడవటిగంటిని మరిచిపోతున్నావు అంటుంది

ఇక మన పని సరి!

వాళ్ళిద్దరూ మనల్ని మరిచిపోతారు మనకిక మూడు కర్తవ్యాలుంటాయి

ఒకటి వాళ్ళతోపాటు ఆ చర్చా స్రవంతిలో మునగడం

రెండు నిర్లిప్తంగా వాళ్ళని చూస్తూ కూర్చోవడం

మూడు వెంటనే లేచి వెళ్ళిపోయి రెండు రోజుల్తర్వాత రావడం

ఏమాట కామాటే చెప్పుకోవాలంటే ఆవిడలో ఈ చర్చించే గుణాన్ని మినహాయిస్తే మంచిదే నీ వాళ్ళు నావాళ్ళు అనే తేడా లేకుండా అందర్నీ ఆప్తులుగా చూస్తూంది పూర్తిగా మా పనికి మాలినవాడి వరసే!

నాకు వాళ్ళని తలుచుకుంటే కంపరం కల్గే దెక్కడంటే యిద్దరికీ సంపాదన సయించదు ఎప్పుడూ ఏదోఓ ఇబ్బంది పడుతూనే ఉంటారు యిద్దరూ వుద్యోగస్తులే గదా! అయినా ఇబ్బందే ఓ బరువు బాధ్యతలేంలేవు నన్నడిగితే వాళ్ళీపాటికి మూడిళ్ళు ఆరు స్థలాలు కొనవచ్చు వుహూ - ఒక్క చోటు కూడా ఒక్క స్థలమూ కొనలా హిడిల్లో సత్రవ ఏ రోజూ ఆ యింట్లో యిద్దరికి తగ్గకుండా కొత్తవాళ్ళుంటారు వాళ్ళు పోనీ ఆయన తమ్ముడో ఆవిడ తమ్ముడో కాకపోయినా బంధువులు కూడా అయుండకపోవచ్చు! అంత లెక్కలేకుండా వున్నవాళ్ళకి జీతాలేం చాల్తాయ్! అదేమంటే స్నేహం అంటారు ఎంతయినా బంధువులకయితే ఓక లిమిటుంటుంది స్నేహాలకేముంది! నువ్వు తెలివి తక్కువ్వాడివైతే ప్రతివాడూ స్నేహం పేరు చెప్పి నిన్ను వాడుకొనేవాడే!

అదే అయింది వీళ్ళ విషయంలో

ఆ మధ్య ఓ అర్ధరాత్రి వచ్చి నిద్ర లేపాడు

వాడి దగ్గర డబ్బుల్లేవు

అర్జంటుగా రెండు వేలు కావాలి

ఎందుకు అన్నాను మెత్తగా

నా మెత్తంతా దిగేలా చెప్పాడు

చిన్ననాటి స్నేహితు డొకడు యిల్లు కట్టుకుంటున్నాడు చాలా కష్టాల్లో వున్నాడట వీడికి వుత్తరం రాశాడట! ఎలాగైనా ఓ రెండు వేలు సర్దితే ఓ ఆర్నెల్లో పండగలు రాగానే పంపిస్తాడట!

నేనన్నాను యిక యింట్లో ఖర్చుగాక వూళ్ళంట కూడా డబ్బులు పంపి కష్టాలు తీరుస్తావన్న మాట అని!

తన దగ్గర సమయానికి లేకగాని లేకపోతే ఈసరికే పంపేవాడట యింతకుముందు అప్పుడప్పుడు ఎవరన్నా అడిగితే పంపేవాడట!

సరి

అప్పుందింది యిక వూళ్ళనించి ఉత్తరా

లొస్త్రయ్ డబ్బు పంపమని పోస్టాఫీసుకి దగ్గరగా వుండు ఆ వుత్తరాలు అందుకోడం కోసం డబ్బు మనియార్డరు చెయ్యడం యిదే సరిపోతుంది అని నోటికి వచ్చిందంతా వాగాను ఎంత వాగినా ప్రయోజనంలేదు 'రాత్రికి రాత్రి డబ్బిస్తావా చస్తావా అని పీకలమీద కూచున్నాడు యివ్వడానికి నాకేం యిబ్బంది నా దగ్గర డబ్బా వుంది. ఫస్టుకెలాగూ వాడివ్వనే యిస్తాడు. అయినా 'అది గాదురా' అన్నాను.

"వంద మాటలనవసరం. నువ్వు డబ్బిస్తావు. నేను వెళ్తాను" అన్నాడు.

ఆ మాట నిజమే నేనసలు మొత్తుకునేదదేగా' వాడికేది తోస్తే అది చేస్తాడు ఒకడు చెప్పేది వినడు

సరే వాడు డబ్బు తిరిగిస్తాడనే మాట నమ్మొచ్చా' అన్నాను డబ్బిస్తూ

వాడు తిరిగిస్తాడని నేను పంపడంలా చిన్ననాటి స్నేహితుడు. ఇద్దరం కలసి ఎన్ని ఆటలు ఆడుకున్నాం. స్కూలుకెళ్తూ వస్తూ ఎన్ని కబుర్లు చెప్పుకొనే వాళ్లం. ఎన్ని కలలు కనేవాళ్లం. వాడు యిబ్బందిలో ఉన్నానని వ్రాశాడు. నేను పంపుతాను" అన్నాడు.


సరే మరి నువ్వు యిబ్బందిలో వున్నావుగా' అన్నాను

నేనేం యిబ్బందిలో వున్నాను? అంటాడు

వాడి యిబ్బందిలో వున్నాడని మనం తెలుసుకోవాల్సిందే గాని వాడనుకోడు

అదేమంటే మీరంతా వున్నారుగా నాకేం యిబ్బంది' అంటాడు.


నాకు బుర్రలో మెరుపు మెరిసింది.



"గర్భిణీలు! చిగుళ్ల జాగ్రత్త!"

సత్యవతి సన్నగా ఉంటుంది ఈ మధ్య మరీ నీరసంగా కనిపిస్తుంది పెండ్లి అయి సంవత్సరం అయింది మొదటిసారి దాంపత్యపు పంట పండబోతోంది ఆమె మూడవనెల గర్భిణి! తొలిసారి తల్లి కాబోతున్నందులకు ఎంతో ఆనందంగా ఉండవలసిన ఆమె దిగులుగానూ భయంగాను ఉంటుంది అది గమనించిన భర్త లాలనగా కారణం అడిగాడు ఆమెకు చిగుళ్ల నుండి రక్తం వస్తున్నట్లు నోటిలో ఒక వైపు చిగురు క్యాన్సర్ కండలా పెరుగుతున్నట్లు తెలిసింది దానివల్ల పుట్టబోయే శిశువుకు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉన్నట్లు బాధపడింది

సత్యవతి లా అందరిలో కాకున్నా కొందరి స్త్రీలలో గర్భం దాల్చిన మూడవనెల నుండి పంటి చుట్టూ ఉండే చిగుళ్లలో మార్పు మొదలవుతుంది



మొదట చిగుళ్లు ఎర్రబడతాయి ఈ ఎర్రదనం ముఖ్యంగా పంటికి – పంటికి మధ్యన ఉండే చిగుళ్ల భాగంలో జరుగుతుంది తరువాత చిగుళ్లు మెత్తబడతాయి బ్రష్ చేసుకొనేటప్పుడు జామ – యాపిల్ లాంటి పండ్లు తినేటప్పుడు రక్తం స్రవించడం మొదలవుతుంది నెమ్మదిగా విశ్రాంతి తీసుకొనే సమయంలో కూడా రక్తస్రావం కనిపిస్తుంది

కాని సత్యవతి లా పుట్టబోయే శిశువుకు ఏదో జరుగుతుందని ఏదో ఏదో ఊహించుకోవడం కంగారు పడటం అనవసరం ఎందుకంటే స్త్రీ గర్భానంతరం ఆమె శరీరంలో హార్మోనులు మార్పుకు లోనవుతాయి ఆ మార్పుల ఫలితంగానే చిగుళ్లు ఎర్రబడి రక్తం స్రవిస్తుంది స్త్రీ ప్రసవానంతరం ఈ చిగుళ్ల వాపు నెమ్మదిగా తగ్గిపోతుంది కాని గర్భం ధరించగానే సకాలంలో దంత వైద్యుని సంప్రదించినా చిగుళ్లలో వచ్చే మార్పులను పూర్తిగా అరికట్ట లేకపోయినా కొంతవరకు వాటి తీవ్రత ను తగ్గించవచ్చు!

గర్భిణీలలో హార్మోనుల ఫలితంగానే చిగుళ్లు వ్యాధిగ్రస్తమయినా దానికి ఎక్కువగా దోహదం చేసేది నోరు – దంతాల పరిశుభ్రతయే! గర్భిణీగా ఉన్నపుడు మిగతా శరీరం గురించి ఎంత జాగ్రత్త వహిస్తామో నోటి గురించి అంతే శ్రద్ధ వహించాలి ముఖ్యంగా పళ్లకు చిగుళ్లకు మధ్య ఏర్పడే గార ను దంత వైద్యుల ద్వారా తొలగించుకోవాలి

గర్భిణీలలో చిగుళ్లు రక్తం చిందడమే గాక భయం కొలిపేలా కండ లాగా పెరుగుతుంది ఈ కండ నెమ్మదిగా పెరుగుతుంది కాని ఎటువంటి నొప్పి ఉండదు ఒక గడ్డ కంటే ఎక్కువగా రావడం అరుదు చాలామంది వీటిని క్యాన్సర్ గడ్డలు గా భ్రమపడతారు ఎందుకంటే సర్జరీ ద్వారా వీటిని తొలగించినా తిరిగి నెమ్మదిగా పెరుగుతాయి కాని ప్రసవానంతరం ఆశ్చర్యం కొలిపేలా అవే కరిగిపోతాయి

గర్భిణీలలో చిగుళ్లు ఎప్పుడైనా రక్తం చిందుతున్నా డెంటల్ సర్జన్ ను సంప్రదించి స్కేలింగ్ చేయించుకోవాలి దంత వైద్యులు లేని చోట స్త్రీలు జి –32 బిళ్లలను పొడుం చేసి ఆ పొడుంతో పై చిగుళ్లను క్రిందికి; క్రింది చిగుళ్లను పైకి మర్దన చెయ్యాలి అలా రోజుకు రెండు – మూడు సార్లు చెయ్యవచ్చు ప్రతిరోజు 500 మి గ్రా ల విటమిన్ సి ని పది రోజులపాటు సేవించాలి రాత్రి పడుకొనే ముందు ఉప్పు నీటితో నోటిని బాగా పుక్కిలించి ఉమ్మెయ్యాలి

– డా డి ఎ సత్యనారాయణ

మనుషులు

వాడు యిల్లు కట్టుకుంటూ యిబ్బందిలో వున్నానంటున్నాడు నీకిల్లు కాదు కదా స్థలం కూడా లేదు అయినా అప్పు చేసి పంపుతానంటావేమిటి? అన్నాను

మనం పంపే వెధవ రెండు వేల రూపాయల కోసం వాడి జీవితాన్ని లెక్కలడుగుతామా! యివ్వు వెళ్తాను అన్నాడు

నాకు ముందే తెలుసు ఎన్ని మాట్లాడినా వాడితో వాదనలో నెగ్గలేం మహానుభావులు అననే అన్నారు గదా మొండివాడు రాజుకన్నా బలవంతుడని!

నేను రెండు వేలిస్తూ పంటలు రాగానే పంపమని గట్టిగా రాసి పంపు అన్నాను

వాడు నవ్వాడు అదే నవ్వు

నాకు చిరాకేసి వాడెళ్లాక కూడా అరగంట నిద్రపట్టలా

యిది జరిగి సంవత్సరం దాటింది

ఏరా నీ చిన్ననాటి స్నేహితుడు డబ్బు వాపసు చేశాడా? అనడిగా మొన్నో రోజు

నవ్వాడు

అంటే వాడు పంపలేదన్నమాట

వాడి అడ్రసిటివ్వు? అన్నాను

ఎందుకు? అన్నాడు

ఒక ఉత్తరం రాసి పడేస్తా అన్నాను

ఏమని

నాకు చిరాకుగా వుంది అయినా ఓపిగ్గా డబ్బు పంపమని అన్నాను

వద్దు అన్నాడు

ఎందుకనీ? అంతెక్కువగా ఉన్నాయా డబ్బులు అన్నాను నాకు తెలుసు ఈ మధ్య వాడు చాలా యిబ్బందులకు దగ్గరవుతున్నాడు ఆవిడ పత్తి మనిషి కూడా కాదు అసలందుకేగా ఆ ప్రైవేటు కంపెనీ వాళ్లు ఆవిడ వుద్యోగం తీసేసింది

తర్వాత వాడికీ నాకూ జరిగిన ముప్పావు గంట చర్చ మీకనవసరం విషయం ఏమిటంటే ఆ చిన్ననాటి మిత్రుడు డబ్బు అడిగేటప్పుడే నోటు కూడా రాసి పంపాడట వాడెవ్వడో ఘనుడే మనవాడి సంగతి బాగా ఎరిగిన వాడే! వీడూ వీడికి తగినట్టే ఆ నోటు వాపసు పంపుతూ నీ దగ్గరున్నప్పుడు పంపు యిబ్బందిపడకు అని రాశాడట!

ఇక వాడు పంపడు

వీడు అడగడు

మధ్యలో మీరూ నేనూ బుర్ర పగలగొట్టుకోవడం ఎందుకూ దండగమారి వ్యవహారం! అయినా నాకు బుద్ధిలేక

ఒరే! వాడు నీకు డబ్బు పంపమని రాయడమైనా అంతకుముందు వుత్తరాలేమన్నా రాసేవాడా? అన్నాను

నెలకీ రెండ్నెల్లకీ రాస్తూనే వుండేవాడు అన్నాడు

మరిప్పుడేమని రాస్తున్నాడు ఫలానాప్పుడు పంపుతాననేమన్నా రాస్తున్నాడా? అన్నాను

వాడు నవ్వి అన్నాడు గదా

నేను డబ్బు పంపిన దగ్గర్నుంచి యిక వుత్తరాలు రాయడం మానేశాడు □



పూర్తి వివరాలకై మీకు దగ్గరలోని న్యూ ఇండియా కార్యాలయానికి విచ్చేయండి, లేదా ఏజెంటును కలవండి


నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం — భీమా!

న్యూ ఇండియా ఎష్యురెన్స్
(జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)

సీరియల్

రాగలత

ఘండికోట బ్రహ్మాజీరావు



(గత సంచిక తరువాయి)

మా అమ్మ మరో వారం రోజుల తర్వాత మాటల సందర్భంలో నాగభూషణం గురించి చాల హెచ్చుగా మాట్లాడింది అటుఎమ్మట చాలసార్లు మాట్లాడింది

ఒక సాయంకాలం నేను కాలేజీ నుండి వచ్చేసరికి మా అమ్మ నాకోసం ఎదురు చూస్తోంది

ఇవాళ మధ్యాహ్నం నాగభూషణంగారు వచ్చారు అతను కొవ్వూరులో ఒక యిల్లు కొనుక్కున్నారట ఈ సాయంకాలం పాలు పొంగించి గృహప్రవేశం చేయాలని మనలనిద్దరిని తప్పకుండా రమ్మని ఎలిచి వెళ్లారు టాక్సీ చేయించుకొని రమ్మన్నారు వేగంగా స్నానంచేసి బట్టలు వేసుకొని రా!

ఏదో ఆలోచిస్తున్నాను నాగభూషణంకి కొవ్వూరులో యిల్లెందుకు?? విజయనగరంలో యిల్లేం చేశాడు? అతడికి ఆ ప్రాంతాలలో నే భూములు కూడా ఉన్నాయని చెప్పాడు అవేం చేశాడు? అన్నీ ప్రశ్నలే – అతడేవో తొందరపాటు పనులు చేస్తున్నాడా? ఎవరి కోసం చేస్తున్నాడు?

నాగభూషణమంటే నాకేమి కోపంలేదు

అతడు చాల గొప్పవాడు ఆంధ్రదేశంలో చాల పేరున్న కళాకారుడు మంచి అనుభవమున్నవాడు మంచి వక్త అపారమయిన నాట్యశాస్త్ర జ్ఞానమున్నవాడు అతడు అంత కొండ మించి దిగి నావంటి దాని కోసం వస్తున్నాడంటే ఎగిరి గెంతేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మనసునెంత సముదాయించుకొన్నా ఎక్కడో వీణ తీగలలో అపశృతి వినిపిస్తోంది

జరిగిన కథ – 6 నాగభూషణం రాజశేఖరం ఒక నాటకం సందర్భంగా మిత్రులవుతారు నాగభూషణానికి వాక్శుద్ధి నేర్పి మంచి నటుడిగా రాణింప జేస్తాడు రాజశేఖరం నాగరత్నం ప్రోత్సాహం మీద రాజశేఖరం కూడ నటుడవుతాడు అనారోగ్యానికి గురయి ఆస్పత్రిలో చేరిన నాగభూషణానికి రాజశేఖరం రాగలత వంతుల వారీగా సేవ చేస్తుంటారు రాగలత అనుభవాల కథనంలో నాగభూషణంతో పరిచయం శాకుంతలం నాటకప్రదర్శన నాగభూషణం పెళ్ళి ప్రస్తావన పట్టాలు చదువుతుంటాడు రాజశేఖరం

నేను తయారయి మేడ దిగి వచ్చేసరికి వీదిలో టాక్సీ ** కోసం సిద్ధంగా ఉంది నాగభూషణమే దానిని పంపించాడు

కొవ్వూరు నాకు బాగా పరిచయమున్న ఊరే మేము నాగభూషణం యిల్లు చేరేసరికి బాగా చీకటిపడలేదు లాంచి రేవుకి కొంచెం మీదకు పోతే రోడ్డు పక్కనే ఉన్న యిల్లు తనిది యింటి చుట్టూ ప్రహరీ గోడ ఉంది ఇటు అటు వెనక్కు చాల కాళీస్థలం ఉంది

నాగభూషణం ఇల్లల్లా చూపించాడు

క్రిందను వెళ్ళగానే పెద్ద హాలు రెండు పడక గదులు వంట గది భోజనాల గది సామాన్ల గది ఉన్నాయి మేడ మీద రెండు పెద్ద గదులున్నాయి లోపలి నుంచే మేడ మెట్లున్నాయి క్రిందను మీదను గదుల గోడలకు తేలిక రంగుల్లో డిస్టెంపర్లు వేయించాడు మేడ మీద నున్న గదులు రెండూ చాల బాగా అలంకరించాడు రెండింటిలో పెద్ద డబల్ కాట్లున్నాయి వాటి మీద ఫోమ్ పరుపులు మల్లెపూల వంటి దుప్పట్లు – తలగడాలకు అటువంటివే గలీబులు – గోడలకు అక్కడక్కడ పటాలు – ఒక సరస్వతీ విగ్రహం చిన్న బల్లమీద ఉంది అన్నిటికన్నా నేను మెచ్చినది కిటికీలు తెరిచితే కనిపించే దృశ్యం – గలగలా గోదావరి కదిలి ఆడుతూ దర్శనమిస్తుంది అప్పుడే ఆకాశం మీదికి లేస్తున్న చంద్రుడి కిరణాలు నదీజలాలలో ఒక వెండి బాట వేశాయి ఎంత మనోహరంగా ఉంది

తరువాత పురోహితుడు వచ్చాడు మా అమ్మ చాల నిండైన మనిషి దగ్గిరుండి పనులన్నీ చేయించింది తానే పాలు పొంగించింది పురోహితుడికి భూరి దక్షిణలిప్పించింది ఆ రాత్రికి మేము ముగ్గురం అక్కడే భోజనం చేశాము హోటలు నుంచి కారియర్లు తెప్పించాడు నాగభూషణం–

ఆ విధంగా ఈ నాగభూషణం నా జీవితంలో స్థిరపడడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు

అతను వారానికోసారైనా మా యింటికొచ్చేవాడు కొత్తలో నేను మా అమ్మ అతని యింటికి వెళ్ళేవాళ్ళమి నేనొక్కర్తినే చాలసార్లు వెళ్లాను– ఏవో మాట్లాడుతూ ఎదురుగా పారే నదిని చూస్తూ చాల హాయిగా కాలం గడిపేవాళ్లం

నాగభూషణం నాతో చాల మర్యాదగా ప్రవర్తించేవాడు

కార్తీకమాసం పరీక్షలకు ఇప్పటి నుంచీ శ్రద్ధపడితేనే కాని మంచి మార్కులు రావు ఒక ఆదివారం ఉదయం ఏడు గంటలకే నాగభూషణం

దిగబడ్డాడు. మా అమ్మకూడా యింట్లోనే ఉంది. ఆమెతో ముందు మాట్లాడి తరువాత మేడ మీదికి వచ్చాడు.

"రాగలతా! వేగంగా తయారవ్వు. తొమ్మిది గంటలకు మనం లాంచిలో భద్రాచలం బయలుదేరుతున్నాము. అమ్మగారు కూడా వస్తున్నారు."

"భద్రాచలమా?"

"అవును. చాలమంది నర్తకులు ఒక లాంచి మాట్లాడారు. దాంట్లో మనకి మూడు బెర్తులుంచారు. భోజన సదుపాయాలు అన్నీ వాళ్లే చూసుకొంటాము. ప్రయాణం చాల సరదాగా ఉంటుంది"

"పరీక్షలకని ఈ రోజే శ్రద్ధగా చదవటం ప్రారంభించాను. ఆదిలోనే హంసపాదా?

రాగలత పరీక్షల కోసం చదువుతోందా? నేను నమ్మను నీకుంటే తెలివితేటలతో చదవకుండానే రాంకులో రావచ్చు. రాముడిని చూసి వస్తే నీకింకా మంచి మార్కులొస్తాయి."

అతనెప్పుడు తన మాటలు నెగ్గించుకుంటాడు. కష్టపెట్టకుండా పని సాగిస్తాడు. నాకు వెళ్లక తప్పలేదు.

కాని, నా అనుభవం ఎప్పటికీ మరచిపోలేను.

మేము ముగ్గురం సరిగ్గా పావు తక్కువ తొమ్మిదికి రేవు చేరుకున్నాము. సరిగ్గా తొమ్మిది గంటలకు లాంచి రాజమహేంద్రవరం విడిచిపెట్టింది.

గోదావరి నీళ్ళు స్వచ్ఛంగా ఉండి చేతులకందుతున్నట్లున్నాయి. చేపలు నిర్భయంగా ఈదుతున్నాయి. గాలిలో చల్లదనం, నునువెచ్చని ఎండ కష్టసుఖాల మిశ్రమానికి మల్లే ఉన్నవి.

లాంచిలో వాళ్లందరూ చాల సంపన్నులు. ఆడవాళ్లు పట్టు చీరలు కట్టుకున్నారు. మగవాళ్ళు పట్టు పంచలు, పట్టు చొక్కాలు ధరించారు. పిల్లల సంగతి సరేసరి.

అందరూ ఒక గంట భజన చేశారు.

తరువాత ఫలహారాలు – తేలికగా అరిగే ఫలాలు – తొనలు వొల్చిన బత్తాయిలు, చక్కెరకేళి అరటిపండ్లు, బొప్పాసి పండు ముక్కలు, ఇంకా యింకా ఎన్నో రకాలు–

తరువాత ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు.

చాలమందికి భాగవతారిణి చంద్రిక తెలుసు.

పదిన్నర నుండి ఒంటి గంటవరకు మా అమ్మ రుక్మిణీ కల్యాణం హరికథ



చెప్పింది వాళ్ళందరూ చాల సంతోషించారు ఆమెకు రెండు నూర్లు కవరులో పెట్టి యిచ్చారు ఆమె తీసుకోలేదు బద్రాద్రి రాముడి కవి సమర్పించమంది దానితో మా అమ్మ మీద వాళ్ళకు గౌరవం మరింతగా పెరిగింది

లాంచి నడుస్తూనే ఉంది మద్యాహ్నం బోజనాలు చాల చక్కగా ఏర్పాటు చేశారు కొంచెంసేపు విశ్రమించాము మధ్యాహ్నం నాలుగు గంటల నుండి తిరిగి బజన మొదలయింది రాత్రి అల్పాహారమేదో తొమ్మిదికిచ్చారు

అందరూ అరగిస్తున్నారు

క్రమంగా చంద్రోదయమయింది

నాగభూషణం చంద్రుడిని చూస్తూ ఒళ్ళు మరిచిపోయాడు కాబోలు 'కవి బిల్హణ నాటకంలో పద్యాలు చదవడం మొదలుపెట్టాడు

అతను రాగం ఎత్తుకున్నాడు – తింటున్నవాళ్ళు తింటున్నట్టే ఉండిపోయారు బోజనం ముగించినవాళ్ళు అక్కడే కూర్చున్నారు – ఇంజను కూడా ఆపేశారేమో–

ఎంత రమ్యమయిన ప్రకృతి – ఏరు పారుతున్న శబ్దం చిన్న మువ్వల రవళికి మల్లే వినిపిస్తోంది అతను ఎత్తుకున్న రాగం అందరినీ సమ్మోహనాస్త్రం వేసి కట్టిపడేసింది తరువాత తాపీగా, ఉదాత్తంగా రమ్యంగా శ్రావణసుబాగంగా అతడు పద్యం తరువాత పద్యం చదువుతున్నాడు నీళ్ళలో చేపలు తలఎత్తి వింటున్నట్లనిపించింది తాను కదిలితే చప్పుడవుతుందని గాలి వీచడం మానింది ఒక్కో పద్యంతో ఒక్కో మెట్టెక్కుతూ చంద్రుడు మీదకొస్తున్నాడు

జడ ప్రకృతి ఆ గాన సుధలో చైతన్యం పొందింది

దేనినేనా ఇంత అంత గొప్పది అని వర్ణిస్తాము కాని నాగభూషణం చదివిన పద్యాలు ఈ వర్ణనకు అతీతాలు

క్రమ క్రమంగా అతని వంక ఆకర్షింపబడుతున్నానా?


అందరూ మళ్లా ఒక గంట తరువాత ఈ లోకంలోకి వచ్చారు అతనిని వేయినోళ్ల పొగడారు అతను అంత గొప్పవాడని వారికి తెలియదు

లాంచి ప్రయాణంలో అతను మరొక్కసారి పాడాడు

ఆబాలగోపాలం చలించిపోయారు మా అమ్మ మాట సరేసరి నేను కూడా ఆలోచిస్తున్నాను అతనంతటివాడు అతనే

అక్కడి నుంచి మా ప్రయాణం రాజపూజితంగా జరిగింది

బద్రాచలంలో లాంచి దిగడమేమిటి, కొంతమంది దేవస్థానం ఆఫీసరుగారికి నాగభూషణం గురించి మా అమ్మ చంద్రిక గురించి చెప్పారు ఆయన స్వయంగా వచ్చి మమ్మల్ని కలిసి దేవస్థానం సత్రవులలో ఉత్తమమయిన దానిలో గది ఇచ్చారు బోజన బాజనాదులకు అన్ని యేర్పాటులు దేవస్థానం వారే చేశారు ఒక రాత్రి మా అమ్మ 'రామదాసు చరిత్రం హరికథ చెప్పింది మరునాడు



నాగభూషణం రామదాసుగా ఏకపాత్రాబినయం చేశాడు వేలకువేలు ప్రజలు తన్మయత్వం చెందిపోయారు బక్తి కరుణ – ఇవి అతనికి పుట్టుకతో వచ్చినట్లనిపించింది

మూడో రోజు బద్రాది రాముల దివ్య సమక్షంలో మా తల్లిగారికి హరికథా కోవిద' బిరుదం నాగభూషణానికి నటసార్వబౌమ బిరుదం ఇచ్చారు – శాలువలు కప్పారు

ప్రజలలో ఎంత కలకలం?

ఎన్ని వేలమందో జయజయద్వానాలు చేసి నాగభూషణాన్ని ఆకాశానికెత్తేశారు బహుశా అది కోరుకున్నాడా? అతనేమి ఆసక్తి కనపరచలేదు – యాదృచ్ఛికంగా వచ్చిన కీర్తికి వినయంగా అంజలి పట్టినట్లు కనిపించాడు ఒకవేళ అది కూడా నటన అయితే అది అద్భుతంగా ఉంది

అతనితో పాటు మా అమ్మకు నాకు మంచి గౌరవం లబించింది

ఆ విధంగా బద్రాచలంలో మూడు రోజులు రాజబోగాలనుబవించాము నాకన్న మా అమ్మ చాల ఆనందించింది ఆమెకు నాగభూషణం మీద చెప్పరాని అబిమానం ముంచుకొచ్చింది

నాగభూషణం ప్రవర్తన చాల ప్రశస్తంగా ఉంది మా అమ్మకివ్వవలసిన గౌరవంలో అతను లోపం చేయలేదు నాతో తిరిగినప్పుడు వెర్రి వెర్రి వేషాలు వెయ్యలేదు అనవసరంగా వాగడంగాని తన గొప్పలు చెప్పుకోడంగాని మచ్చుకు కూడా కనిపించలేదు

బద్రాచలం నుండి తిరిగి వచ్చేటప్పుడు మేము బస్సు మీద వచ్చాము ప్రయాణం చాల బాగా జరిగింది

నాగభూషణం నా దృష్టిలో క్రమంగా పెరగడం ప్రారంబించాడు

అతని శిష్యుడి గురించి ఏ విషయం తెలియలేదు ఆ నటసార్వబౌముడికి ఎందరో శిష్యులు – ఊరు, పేరు లేనివారు అందరినీ జ్ఞాపకం పెట్టుకోవాలంటే సాధ్యమా?

కాని ఆ శిష్యుడిని మరచిపోడానికి సాధ్యమవడంలేదు

కాలం చాల వేగంగా పరుగెత్తుతుంది ఋతువు తరువాత ఋతువు పంతాలు వేసుకుని ముందుకి సాగుతుంది క్రమంగా నాగభూషణంతో పరిచయం వృద్ధి పొందింది ఆయన చాల విషయాలు అన్నీ నాటకాలకి సంబందించినవే, మాట్లాడేవాడు అతని యింట్లో పెద్ద నాటకాల లైబ్రరీ ఉంది రెండు బీరువాలలో నాటకాలు, రూపకాల మీదశాస్త్రగ్రంథాలు ఉన్నాయి కొన్ని యింగ్లీషు పుస్తకాలు కూడా అందులో చోటు చేసుకున్నాయి సంస్కృత నాటకాల గురించి అతనిని అడిగితే చాల విపులంగా చెప్పుకుపోతాడు ఆ పుస్తకాలకు బైండింగ్ చేయించి పేర్లు కూడా రాయకుండా జాగ్రత్తగా ఉంచాడు చాలమందికి అనుమానం కలగవచ్చు, అవన్నీ కేవలం అలంకారాలే అని కాని, అతనితో ఒక్కసారి మాట్లాడితే ఆ సందేహాలన్నీ తీరిపోతాయి

నేను బియ్యేడి పరీక్ష పాసయాను

నాకు కొవ్వూరు హైస్కూలులో ఉద్యోగం దొరికింది

నాకన్న, మా అమ్మకన్న నాగభూషణం చాల సంతోషించాడు రాజమహేంద్రవరంలో కాపురం ఎత్తేసి మమ్మల్నితన యింట్లో ఉండమన్నాడు అది జరగకపోయినా, నేను మాత్రం క్లాసులు లేని వేళల్లో అతనితోనే ఉంటున్నాను

చాలమందికి సందేహాలు కలుగవచ్చు నేను మంచి వయసులోనున్న ఆడపిల్లను అతను చాల గొప్ప పేరున్న నటుడు చాలమంది స్త్రీలతో సన్నిహితంగా నటించాడు మంచి రసికుడని సాటి నటకులలో అతనికి పేరుంది అతనితో నేను ఉంటున్నానంటే, ముఖ్యంగా మా అమ్మ పుట్టుపూర్వోత్తరాలు తెలిసిన వాళ్ళు తప్పకుండా మా యిద్దరి మధ్య సంబందముండక పోదని ఉంటారు బహుశా అంటున్నారేమో మన ముఖం ముందు అనరు కదా

ఇది లోక వంచనకాదు ఒక పెద్దమనిషిని ఆ విదంగా యిబ్బందిపెట్టటం నాకు నచ్చలేదు నా అంత నేను ఆ ప్రస్తావన తీసుకు రావడం బాగుండదు ఈ విదంగా వారాల తరబడి పేరుకుని గడ్డ కట్టిన మంచును నాగభూషణమే ఒక రోజు బద్దలుకొట్టాడు

రాగలతా! చాల కాలమయి నీతో ఈ విషయం విపులంగా చర్చించాలని

అనుకుంటున్నాను నువ్వేవో కొన్ని షరతులు పెట్టావు నేను వాటిని గౌరవించాను ఇప్పుడు అడ్డంకులన్నీ తీరిపోయాయి సావకాశంగా మనం మాట్లాడుకుంటే బాగుంటుంది

ఆ రోజు ఆదివారం ఉదయం నుండి మేఘాలు కమ్ముకుంటున్నాయి వేగంగా లేచి స్నానాదులు ముగించి కొవ్వూరు చేరుకొనేసరికి తొమ్మిది దాటింది ఉదయం ఫలహారం కాఫీలు నాగభూషణం తెప్పించి ఉంచాడు వర్షానికి దొరక్కుండా కొవ్వూరు చేరినందుకు అదృష్టవంతురాలనని అనుకున్నాను

నాగభూషణం గదిలో కూర్చుని కిటికీలు తెరచి చూస్తే గోదావరి మీద వాలుతున్న వానతెరలు కనిపించాయి ఆ వైపు నుంచే గాలి కూడా జోరుగా వస్తున్నది తలుపులు తెరచి ఉంచాలని ఎంత ప్రయత్నం చేసినా వీలుకాలేదు

తలుపులు వేసి యిద్దరం కూర్చున్నాము ఫలహారాలు సేవించి కాఫీలు తాగుతుంటే నాగభూషణం మంచు బద్దలు కొట్టాడు తాను వేసే నాటకాలకు రిహార్సల్సు చేసేడో లేదో చెప్పలేను కాని ఈ మాటలనడానికి అతను చాల రోజులుగా రిహార్సల్సు చేస్తున్నాడనిపించింది

ఇటువంటి ప్రసంగం వస్తుందని నాకు తెలుసు

ఈ మధ్య మేమిద్దరం ఇంకా దగ్గిరికి వచ్చాము నేను కాదు – అతనే – బలవంతం పెట్టాడు – తనను గౌరవంగా పిలవవద్దన్నాడు దగ్గిర స్నేహితులకు మల్లే చూడమన్నాడు అందుచేత అతనిని మామూలుగా సంబోధిస్తున్నాను

నాగభూషణం! ఈ విషయం మనం చర్చించడం అంత ముఖ్యమా?

గది చీకటిగా ఉంది పైన వర్షం మొదలయింది దూరంగా ఎక్కడో పిడుగు

అవును – ఈ విషయం నీతో చర్చించడం చాల ముఖ్యం ఈ మధ్య అంటే కొవ్వూరు రాక ముందు జరిగిన సంఘటనల గురించి నీతో నేను ఇంతవరకు ప్రస్తావించలేదు

మా అమ్మతో చెప్పావా?

చెప్పడం చెప్పాను కాని వివరంగా చెప్పలేదు

ఆవిడ ఏమన్నది?

విని ఊరుకున్నారు

అయితే చెప్పు

కొన్ని విషయాలు నీకు తెలుసు లోకంలో నాకెవరూ లేరు నాకొక్క మేనత్త ఉండేది ఆమె చనిపోయినప్పుడు నాకు విజయనగరంలో ఒక పెద్ద యిల్లు పదిహేను ఎకరాల పల్లపు భూమి విడిచిపెట్టింది జీవితంలో స్థిరపడక ముందే దానిని పాడు చేయకుండా ఆమె చాల కట్టుదిట్టాలు చేసింది నేను వాటి గురించి ఏ విధంగాను ఆలోచించలేదు నా నాటకాలకు నా ఖర్చులకు ఇబ్బంది లేకుండా వెళ్ళిపోయింది"

బాగుంది

నిన్ను మొదటిసారి రాజమహేంద్రవరంలో చూచిన దగ్గిరి నుంచి నాలో చాల మార్పు వచ్చింది అంతవరకు గాలి బట్టిన వాడిని జీవితంలో స్థిరపడాలని నిశ్చయానికి వచ్చాను రోజు రోజుకి ఈ కోరిక పెరిగింది నీ సౌందర్యం నీ గుణగణాలు నీది అన్నదంతా నాకు చాలా పవిత్రంగా తోచింది నీవంటి దానిని జీవితాన్ని పంచుకునే భాగస్తురాలిగా చేసుకోవాలని కృతనిశ్చయుడ్నయ్యాను నీకు కూడా ఈ విషయం తెలుసు నీ చదువు పూర్తి చేసి ఉద్యోగంలో చేరి ఆర్థికంగా స్వతంత్రురాలవైన తరువాతే వివాహం విషయం ఆలోచిస్తానన్నావు ఇప్పుడు అన్ని సమస్యలు తీరినవి కాబట్టి మనం ఒక నిర్ణయానికి రావడం మంచిది

నేను ఆలోచిస్తున్నాను ఇది చాల మంచి అవకాశం జీవితంలో ఇటువంటిది లభించడం కష్టం

నాగభూషణం! అవును నీ అభిప్రాయాలు నావి ఒకరికొకరం తెలియజేసుకోడం మంచిది

రాగలతా! నువ్వు నా జీవితాన్ని పూర్తిగా మార్చేశావు రోజు రోజుకి నీ మీద అనురాగం పెరిగింది విజయనగరంలో నేనుండలేకపోయాను నీకు దగ్గరలో ఉంటే – ఏదో సాకు చెప్పి నిన్ను కలియవచ్చు నీ మాటలు వింటుంటే నీ రూపం చూస్తుంటే నేను అన్నీ మరచిపోతాను

నేను నవ్వాను నాకు ఏ విధమయిన మోహమో కామమో అతనిమీద కలగనందుకు విచారించాను


అవును నాగభూషణం!

విజయనగరంలో మరొక్క రోజు కూడా ఉండలేకపోయాను– నా యింటిని ఏభైవేల రూపాయలకమ్మాను నా భూములు చాల మంచి ధరకు అమ్ముడు పోయాయి కృష్ణా జిల్లావారే మోతుబర్లు మరేం ఆలోచించకుండా ఎకరం ముప్పై అయిదు వేలు చొప్పున కొన్నారు రాగలతా! నేనింత గొప్పవాడినని అనుకోలేదు నీ మూలాన్న నా విలువ నాకు తెలిసింది

అయిదు లక్షలకు పైగా వచ్చింది చాల బాగా అమ్మకమయాయి

నాకు అప్పులు లేవు ఈ ఊరిలో ఇల్లు కొనాలని ముందునించే అనుకున్నాను ఈ యింటి యజమాని సుబ్బారాయుడుగారు లక్ష రూపాయలకి దీనిని మరే ఆలోచన లేకుండా ఇచ్చివేశారు దీనిని బాగు చేయించి ఇంట్లో ఫర్నిచరు మొదలైనవి కొనడానికి యిల్లు అన్నివిధాల వాసయోగ్యంగా చేయడానికి మరో నలభైవేల వరకు ఖర్చుబెట్టాను చేతిలో మిగిలిన మూడు లక్షల యాభైవేలు బాంకులో వడ్డీకి పడేశాను నెలకు రెండు వేల రూపాయలు వడ్డీ వస్తుంది బహుశా భార్యాభర్తలకిది సుఖంగా జీవించడానికి చాలు

ఈ నాగభూషణం ఎంత ముందాలోచన కలవాడు? తాను లక్షాధికారినని చెప్పడం కూడా లేదు నా కోసమని చాల గొప్ప త్యాగం చేశాడు ఇతని చేతుల్లో జీవితం సుఖంగా వెళ్ళిపోతుంది ఏమాత్రం సందేహంలేదు



నాగభూషణం! నీ చేతిలో ఉన్న ముక్కలు చూపించావు అన్నీ ఆసులు రాజులు – గెలుపు నీదే నేను కూడా నా ముక్కలు బలమైనవనుకుంటున్నాను ఏదో ఒక చిన్న ముక్క చాలు గెలిపించడానికి

అతనికా మాటలు అర్థమైనట్లు లేవు

రాగలతా! చెప్పవలసిందేదో సూటిగా చెప్పు

మరేంలేదు పెళ్ళంటే నూరేళ్ల పంట మా అమ్మని సలహా అడిగితే పెళ్లీ వద్దంటుంది

బహుశా నా విషయంలో ఆమె అలా అనరేమో!

కాదు నాగభూషణం! నీతో మొదలయి క్రమంగా జీవితంలో ముందుకు పోవడానికి ఎంతమందినో చేరాలంటుంది

నాకా విషయం తెలియదు


కాని నేను మాత్రం ఇటువంటి మోసానికి అంగీకరించను నిన్ను పెళ్లి చేసుకోకపోతే పోయేదేమీ లేదు చేసుకున్న తరువాత వంచించడంకన్న ఆత్మద్రోహం మరొకటి లేదు

అతను నావంక చూస్తున్నాడు సరిగా బోదపడడంలేదు

నాగభూషణం విను అందరు ఆడవాళ్లకుమల్లే ఆస్తి అంతస్తు ఉన్న భర్తను నేను కూడా కోరుకుంటున్నాను ఆస్తి విషయంలో నాకు ఏ విధమైన సందేహంలేదు ఇక అంతస్తు విషయంలో నువ్వు ఏ విధమైన ఉద్యోగ



ఇటీవల ఖరగ్‌పూర్‌లోని సాహితీ స్రవంతి జరిపిన కీ శే ఎమ్వియల్ ప్రదమ వర్ధంతి సభలో ఆయనకి అంకితంగా వెలువరించిన మావి – (మాధవీ సనారా విజయసారథి) మినీ కవితలు సంకలనం ఆవిష్కరణ దృశ్యం



ఇటీవల ఖర్గపూర్‌లో
జరిగిన "ఆల్ ఇండియన్ ఇంటర్ ఇన్స్టిట్యూట్ టోర్నమెంట్"
ప్రారంభోత్సవం సందర్భముగా విచ్చేసిన శ్రీ అనూప్‌సింగ్ ఎస్
ఇ రైల్వే జనరల్ మేనేజర్ స్పోర్ట్స్ సెక్రటరీ బి మోహన్‌రావును
స్పోర్ట్స్ ఘనంగా జరిపినందుకు అభినందించారు

రాగలత

గౌరవమున్న వాడివి కావు అదికారం చలాయించవలసిన స్థితిలో లేవు కాని వీటన్నిటినీ మించిన విఖ్యాతమైన నట జీవితం కలవాడివి అధికారులు చాలా మంది దొరుకుతారు కాని నీవంటి ఉత్తమ కళాకారులు లబించడం దుర్లబమే

అంటే?

నీకుండే గౌరవం మరి దేనితోను తీసిపోదు ఇన్ని మంచి గుణాలున్న నిన్ను పెళ్లి చేసుకోడానికి నా వంటి మామూలు ఆడవాళ్ళు ఎగిరి గంతేసి మెడలో దండలు వేసి అంగీకరిస్తారు

మరి నీ అభ్యంతరమేమిటి?

విను నాకు పదహారేళ్ల ప్రాయమప్పుడే నాటకాల మీద మనసు మళ్లింది ఆనాటి నుంచీ ఓ గొప్ప నటుడిని పెళ్లాడాలని నిశ్చయించుకున్నాను

అది నా అదృష్టమే

నాకో మేనత్త ఉంది ఆమె నాటకాల్లో వేసేది

ఎవరామె?

ఆమె ఎవరో చెప్పడం బాగుండదు నీకు వాళ్లందరూ తెలిసే ఉంటారు

అవును నాకందరూ తెలుసు ఇంతకీ ఆమె ఏమి చెప్పింది?

నేను అప్పటికే రెండు మూడు స్కూలు నాటకాల్లో నటించాను ఆమె ఓ సలహా యిచ్చింది

నువ్వు ఎవరి సలహాలు అంటే మీ అమ్మగారి సలహా కూడా పాటించని దానివి ఆమె సలహా ఎలా జ్ఞాపకముంచుకున్నావు?

కొన్ని సలహాలు మంచివీ వుంటాయి అనుభవం మీద ఆమె చెప్పింది

ఈరొచ్చులో కిదిగి చాలామంది పురుషుల సేవ చేయవద్దంది పెళ్లి చేసుకోమంది ఆ వరుడు కూడా నా అబిమతానికి సరిపోయిన కళకు చెందినవాడయితే చాల అదృష్టవంతురాలవంది

అయితే అన్నివిదాల నేను తగినవాడిని

పెళ్లి చేసుకునేప్పుడు ఆ కళలో అత్యదిక స్థాయిని చేరినవాడినే చేసుకోమంది

ఆ విదంగా నేను నీకు యోగ్యుడినే - నాకు పది బిరుదులున్నాయి ఆఖరిది బద్రాచలం దేవస్థానంవారు అనుగ్రహించిన నట సార్వబౌమ నేను మొదటినుంచీ కథా నాయకుడి వేషాలే వేశాను ఆ విదంగా కూడా గొప్పవాడినే ఆంధ్రదేశం అన్ని మూలల్లో నిర్వివాదంగా ప్రముఖ రంగస్థల నటుడనని పేరు పొందాను రాగలతా! ఇంతకన్న గొప్పవాడు నీకెవడు దొరుకుతా (* ?

నీ దృష్టిలో నువ్వు అద్వితీయమైన సామర్ధ్యం కలవాడివి దీనిని నేను కూడా కాదనలేదు కాని చిన్న పునర్విమర్శ నువ్వు మరో విదంగా అనుకోనంటే చెప్తాను

నేనేమీ అనుకోను తప్పకుండా చెప్పు

నీకు వచ్చిన మొదటి బిరుదు నటరత్న దీనిని వెంకాయపాలెం ఎమెచూర్ నాట్య మండలివారు ప్రసాదించారు రెండవది నటభూషణ దీనిని చిలకపాలెం కల్చరల్ సొసైటీవారు యిచ్చినది

రాగలతా! రాజమహేంద్రవరంలోనూ బద్రాచలంలోను వచ్చిన బిరుదుల గురించి ఏం చెప్తావు?

వాటి గురించి కూడా ఆక్షేపణలు నాకున్నాయి

ఆక్షేపణలా?

అవును రాజమహేంద్రవరంలో వాళ్లందరూ నీ అబిమానులు బద్రాచలం వారందరూ యాత్రికులు వాళ్లెవరూ పండితులు కారు శాస్త్ర జ్ఞానం లేనివాళ్ళు వారిచ్చిన బిరుదులు కూడా అటువంటివే

నాగభూషణంలో ఏదో సంచలనం గోచరిస్తోంది

మరి నీ దృష్టిలో ఏ బిరుదులు ఆమోదించదగినవి?

నాగభూషణం! ప్రభుత్వమిచ్చే పద్మభూషణ విశ్వవిద్యాలయాలిచ్చే కళాప్రపూర్ణ వంటి బిరుదులు నేను ఆశించడంలేదు అవి నీకూ బాగా వయసు మళ్లిన తరువాత రావలసినవి నేను కోరేది సమకాలీన రంగస్థల నటులలో నువ్వు మొదటివాడుగారావాలని ప్రతి సంవత్సరం విజయవాడలో నాటకాల పోటీలు జరుగుతాయి అందులో వ్యవహరించిన జడ్జీలు మూడు విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన ప్రొఫెసర్లు వాళ్ళు థియేటర్ ఆర్ట్స్ శాఖలకు అదిపతులు వారు ఉత్తమ నటుడికి మహానట బిరుదం యిస్తారు అదీ నేను కోరేది

ఉన్నట్టుండి దగ్గరలోనే చాలా పెద్ద పిడుగు పడింది గుండెలు బయంతో కొట్టుకున్నాయి లోపల నున్న దీపాలు ఒక్కసారి ఆరిపోయాయి


చీకటి మిట్ట మద్యాహ్నం గదిలో కారు చీకటి

చాల ప్రయత్నం చేశాను కిటికీ తలుపులు తీయాలని

జోరుగా గాలి కడవలతో వాన

(ఇంకా ఉంది)


నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి. కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే


మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క నమ్మకమైన ఫార్ములా చేసేదిది-చూడండెలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి




కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన కలిగించే ఆహారపు తునకల్నీ, దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన, తాజా శ్వాస, దాంతోటే దృఢమైన, ఆరోగ్యమైన పళ్ళూను

భోజనం చేసిన తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి



B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

ఇంతకు మించి ఏమి కావాలి!

తటాల్న మెలకువ వొచ్చింది మహదేవయ్యకి!

లేచికూర్చున్నాడు

కిటికీలోంచి చూసాడు

చీకటి నిశ్శబ్దం ఇంకా తెల్లవారలేదని తెలియజేస్తున్నాయి

బాత్రూమ్‌కి వెళ్ళొచ్చాడు

గడియారం వైపు చూసాడు

అదీ తెల్లవారలేదని చెప్తోంది తనకి తెలిసిన టిక్కు టిక్కు బాషలో

ఇంకాస్సేపు పడుకోవాలన్నమాట!

ఆ ఆలోచన అతనికెలాగో అనిపించింది పడుకునేందుకేమాత్రం తీరికలేని తరుణ ప్రాయంలో తెర తెరలుగా నిద్ర కమ్మేస్తుంది

కానీ ఈ ముసలితనంలో ఏం చేసినా నిద్రాదేవి దరికి రానేరాదు

మహదేవయ్య నడుం వాల్చాడు

ఇటు దొర్లినా అటు పొర్లినా ముడుచుకు పడుకున్నా ముసుగు దన్నినా నిద్రమాత్రం రాలేదు

విసుగేసి లేచి కూర్చున్నాడు

పక్క మంచం మీదున్న బార్య మంచి నిద్రలో ఉంది

ఆమె ముఖమ్మీద పడిందాయన దృష్టి

ఎంత నైర్మల్యం ఆ ముఖంలో

ఎంత చక్కటి చిరునవ్వు ఆ పెదవుల్లో!!

ఎంత పుణ్యం చేసుకున్నాడో ఆమెని పొందాడు

కానీ ఆమేం పాపం చేసుకుందో తను లభించాడు

తను ఆమెకేమిచ్చాడు ఇప్పటిదాకా??

ఓ నగో ఓ చక్కటి పట్టు చీరో కొని ఇవ్వలేదు కానీ ఆమె ఒంటి మీదివే ఏదో ఓ కారణమ్మీద ఒలుచుకుపోయాడు

తలగడ మీద అసహనంగా కదిలింది తల

ఉమ్మడి కుటుంబంలో పెద్ద కోడలిగా ప్రవేశించిన మహాలక్ష్మి అప్పట్నుంచి ఇప్పటిదాకా కేవలం చాకిరీకే అంకితమైపోయింది

ఆడపడుచుల పెళ్ళిళ్ళు కాన్పులూ మరుదుల చదువులూ అందరి రాకపోకలూ ఈ లోగా తమకు పిల్లలు పుట్టుకు రావడమూ వాళ్ళని పెంచడమూ వాళ్ళ పెళ్ళిళ్ళూ వాళ్ళ కాన్పులూ ఇవే ఆమె తన జీవితంలో చూసినవి!!

ఒకే ఒక్క రోజైనా మూరెడు మల్లెపూలు కొనలేదు అదవా ఏమైనా తానామెకోసం తెచ్చినా అది ఆమెదాకా అందేదే కాదు

అందుకే చాలా రోజుల్నుండి ఆయన అనుకుంటున్నాడు మహాలక్ష్మికో మంచి చీర కొనాలని తన షష్ఠి పూర్తి రోజున ఆమె అది కట్టుకోవాలని తను కళ్ళారా చూసుకోవాలని ఆయన కోరిక

ఆ కారణమ్మీదే ప్రతి పైసా కూడబెడుతూ వచ్చాడు

షష్ఠి పూర్తి ఎల్లుండే!! రేపే తన పిల్లలంతా వచ్చేది కనక కావాల్సినంత హడావిడిగా ఉంటుంది

కనక ఇవాళే తను కొనేయాలి

మెల్లిగా మంచం దిగాడు మహదేవయ్య

లోపలెక్కడో మంచం కింద పడున్న పాత ట్రంకు తెరిచాడు అందులోంచి డబ్బు దాచుకున్న మట్టి కుండ తీశాడు ఆ గది తలుపు గడియ పెట్టుకుని డబ్బంతా లెక్కపెట్టుకున్నాడు

మంచం కింద వంగి ట్రంకు బయటకి లాగడం లాంటివి వయసుమళ్ళిన ఆయనకి ప్రయాసతో కూడుకున్నవే!! కానీ కోరిక వాటిని పట్టించుకోడం లేదు

ఆయనకి మరీ అంత తృప్తిగా అనిపించలేదు ఇంకా ఎక్కువ డబ్బు పోగై ఉంటుందని ఆశించాడు పోన్లే కూడిన దాంట్లోనే కొంటేసరి అనుకున్నాడు

పని మనిషి కాబోలు తలుపు దబదబా బాదేయడంతో డబ్బు జాగ్రత్త చేసి తలుపు తీసేందుకు ముందుకు కదిలాడు

*　　*　　*

ఆ రోజు షష్ఠిపూర్తి

ఇల్లంతా సందడిగా ఉంది

చేతనైనంతలో అన్నీ ఘనంగా చేసారు పిల్లలు

తల్లీ తండ్రికి బట్టలు తెచ్చారు

తనివితీరా కట్టబెట్టి కళ్యాణం జరిపారు

మహదేవయ్య చీర ఇంకా ఇవ్వలేదు

కొత్త పెళ్ళి కూతురు వడ్డనకి రాకూడదని పిల్లలంతా అన్నా వినిపించుకోకుండా తనే అన్నీ వండి పిల్లలకి తినిపించింది భర్తకీ తినిపించింది అంతా మరీ మరీ మెచ్చుకుంటూ అన్నీ తిన్నారు అదంతా చూస్తూ ఉంటేనే కడుపు నిండిపోయినట్టు అనిపించిందేమో సరిగ్గా తిననేలేదామె!

చీర ఎప్పుడెప్పుడిద్దామా అని ఉందాయనకి! కానీ ఏదో మొహమాటం!!! ఎందుకో తడబాటు!!

రాత్రైంది బోజనాలయ్యాయి

పిల్లలంతా మాట్లాడుకుంటూ మాట్లాడుకుంటూనే మగతలోకి వెళ్ళిపోయారు

అప్పుడు భర్త ఉన్న గదిలోకి వచ్చింది మహాలక్ష్మి

తలంటుకున్న తల్లో పూలదండ గాలికి ఎగురుతున్న వెండి తీగలు పాల బాగమ్మించి రీవిగా చూస్తున్న ఎర్రటి కుంకం బొట్టు తాంబూలం వేసుకున్న ఎర్రటి పెదవులు ప్రొద్దుట్నుంచీ కట్టుకున్న కొత్త చీర మార్చి తెల్లటి మామూలు నూలు చీర కట్టుకున్నా ఆ చీరకి చిన్నపాటి చిరుగులున్నా బంగారుగాజు ఒక్కటీ లేక గాజు గాజులో ఉన్నా ఎంతో అందంగా కనిపిస్తోంది మహాలక్ష్మి ఆయన కళ్ళకి!!

ఆమె కళ్ళల్లో సిగ్గు ఆమె పెదవుల్లో ముసి ముసి నవ్వులూ చూస్తున్న ఆయనకి తమ మొదటి రాత్రే గుర్తొచ్చింది

ఆ మాటే చెప్పాడు వచ్చి కూర్చున్న ఆమెతో!!

నాకూ అదే గుర్తొస్తోంది అంది నేల చూపులు చూస్తూ!

ఆమె చేతిలో కొత్త చీర పెట్టాడాయన

అందుకుంది మెరిసే కళ్ళతో మురిసిపోతున్న మనస్సుతో!

రేపు కట్టుకోవాలి చెప్పాడు మహాదేవయ్య

నవ్వింది

ఇద్దరూ పెళ్ళినాటి కబుర్లు చెప్పుకున్నారు

నీకు గుర్తుందా మన మొదటి రాత్రి రోజున నేను నీకు చీర ఇచ్చానని!!

తలూపింది మహాలక్ష్మి

ఆ రోజు మీరు మాట్లాడిన ప్రతీ మాటా, మీరు చేసిన ప్రతి చిన్న చిలిపి చేష్ట చక్కగా గుర్తున్నాయి అంది మహాదేవయ్య బుజమ్మీద తలవాల్చి!!

ఇద్దరూ గతంలోకి వెళ్ళిపోయారు

★　★　★　★　★　★　★

అప్పుడే నిద్రలేచి బయటకొస్తున్న మహాదేవయ్యకి

మీ మామగారికి దణ్ణం పెట్టరామ్మా! అన్న మాటలు వినిపించాయి

సాలోచనగా చూస్తూ ఆగాడు

కోడలు వచ్చింది

నమస్కరించి నడిచిపోయింది

అతనలాగే నిలబడిపోయాడు

ఎర్రటి గుంటూరు చీర సన్నటి జరీ అంచుది కట్టుకుంది కోడలు

ఆ చీర ఆ చీర ??

అతనింకా తేరుకోకుండానే మహాలక్ష్మి వచ్చిందక్కడికి!

కోడలు నీళ్ళు పోసుకుందన్న సంగతి నాకిప్పుడే తెల్సిందండీ!! వెంటనే ఏమైనా ఇవ్వాలనిపించింది మన వంశాంకురం వెలుస్తున్న వేళలో కోడలికేమీ ఇవ్వకపోతే ఎలా?? అందుకని

మహాదేవయ్య మహాలక్ష్మివైపే చూస్తూ



నిలబడిపోయాడు

ముప్పై రెండేళ్ల క్రితం తను తన భార్యకి మొదటి రాత్రి కొనిచ్చిన చీరతాలూకు సంగతి గుర్తొచ్చింది

ఆ మర్నాడు ఇలాగే గది బయటికొచ్చేసరికి పెద్ద చెల్లి కొత్త చీరలో వచ్చి దణ్ణంపెట్టింది

అప్పుడూ మహాలక్ష్మి ఇలాంటి మాటే చెప్పింది కాస్త తేడాలో!!

'నళిని పుట్టిన్రోజటండీ ఇవాళ! ఏదైనా ఇవ్వాలనున్నా చేతిలో డబ్బులేదే అని అత్తయ్య బాధపడుతుంటే ఈ చీర ఇచ్చాను అంటూ చెప్పుకుపోయింది

అప్పుడు చూసినట్టే ఇప్పుడూ చూసాడాయన ఇంత మంచిదానివైన నీకు నేనేమి ఇచ్చాను అంటున్నట్టుగా'

ఈ అనురాగపు చూపు నాపై మమతగల మనసుకు మించి నాకింకేం కావాలండీ?? అంటున్నట్టుగా చూసి నవ్వింది మహాలక్ష్మి □

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

ఎ శ్రీనివాస్ మచిలీపట్నం

ప్ర నత్తి ఉన్నది

జ బైద్యనాద్ బ్రెయిన్ టాబిలెట్సు 1 మాత్ర బైద్యనాద్ సరస్వతారిష్టతో ఉదయం సాయంత్రం రోజు రెండు సార్లు వాడాలి బయపడకుండా జాగ్రత్తగా మాట్లాడటానికి ప్రయత్నం చేయండి బైద్యనాద్ మదు రోజుకు రెండు మూడు సార్లు నాలికకు రాసి చప్పరించి మింగవలెను

వి యస్ నారాయణ లాల్‌బజారు, సికిందరాబాద్ డి రమేష్ విశాఖపట్నము

ప్ర శుక్ల నష్టము

జ బైద్యనాద్ విటా – ఎక్స్ టాబిలెట్సు 2 బైద్యనాద్ చ్యవనప్రాశస్పెషల్‌తో రోజు రెండు సార్లు పాలతో సేవించండ బోజనం తరువాత బైద్యనాద్ అశ్వగందారిష్ట రోజుకు రెండుసార్లు వాడాలి

యం కృష్ణమూర్తి, గోదావరిఖని

ప్ర మూత్రంలోను రక్తంలోను సుగర్ ఉంది

జ బైద్యనాద్ మదుమేహారియోగ్ 1 మాత్ర బైద్యనాద్ బసంతకుసుమాకర రసం 1 మాత్ర ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి పాలతో సేవించండి మలబద్ధకము ఉంటే రాత్రి పడుకోపోయే ముందు రెండు చెంచాలు బైద్యనాద్ త్రిఫలా చూర్ణం గోరువెచ్చని నీటితో సేవించండి

ప్రకాశరావు, ఛిలాయి; జి హనుమంత రెడ్డి, రాయనపాడు; ఒంటరి లక్ష్మి, నర్సంపేట

ప్ర : అజీర్ణం బయటకుపోతే వాసన, చెడు వాయువు ఆకలి లేకపోవటం, ఎసిడిటి

జ అతిగా అజీర్ణం చేసే పదార్థములు తినకూడదు రాత్రి పరుండబోవునపుడు బైద్యనాద్ అలిపత్తికర చూర్ణం 1 చెంచా లేక 2 చెంచాలు గోరు వెచ్చని నీటితో సేవించాలి ఉదయం సాయంత్రం బైద్యనాథ్ లఘు సూతశేఖర రస 2 3 మాత్రలు చొప్పున మంచినీటితో వాడాలి బోజనం తరువాత, బైద్యనాద్ లవణ బాస్కర చూర్ణంగానీ హింగ్వష్టక్ చూర్ణంగాని తీయని మజ్జిగతో వాడండి

పి రంగారావు, గుడివాడ, కె వరలక్ష్మి, సోమవరప్పాడు

ప్ర మొహముపైనల్లని మచ్చలు మొటిమలు

జ బైద్యనాథ్ రక్త శోదకబటి 1 మాత్ర చొప్పున ఉదయం సాయంత్రం బైద్యనాద్ సురక్తా స్ట్రాంగ్‌తో 2 చెంచాలు మందు రెండు చెంచాలు నీరు కలిపి లోనికి వాడాలి పై పూతకు బైద్యనాద్ తువరకతేలు (చాల్‌మెలగరా) ఉపయోగించండి కారము పులుపు ఉప్పు తగ్గించాలి

ఆర్ వీణారెడ్డి, ఆదోని

ప్ర : జిగట విరేచనములు (అమీబియాసిస్)

జ అమీబియాసిస్ ఎక్కువగా ఉంటే ముందుగా బైద్యనాథ్ అమిబికా టాబిలెటులు ఉదయం సాయంత్రం 2 మాత్రల చొప్పున వాడుతూ భోజనం తరువాత బైద్యనాథ్ కుటజారిష్ట 2 చెంచాలు మందు రెండు చెంచాలు నీళ్ళు కలిపి రోజుకు రెండుసార్లు లోనికి వాడండి కొంచెంతగ్గితే అమీబికా 1 మాత్ర చొప్పున వాడండి కారము పులుపు, ఉప్పు బాగాతగ్గించాలి వేడి చేసే పదార్థములు వాడరాదు మజ్జిగ ఎక్కువగా ఉపయోగించండి

మంద వెంకటేశ్వర్లు, మహబూబాబాద్

ప్ర గ్యాస్ ట్రబులు గుండె నొప్పి దుర్వాయువు శుక్లనష్టం

జ తేలికగా జీర్ణమయ్యే బలము కలిగించే పదార్థములు వాడాలి బైద్యనాద్ లఘు సూతశేఖర రసమాత్రలు 2 చొప్పున ఉదయం సాయంత్రం బైద్యనాద్ సురక్తా స్ట్రాంగ్‌తో వాడండి బోజనం తరువాత రోజు రెండుసార్లు బైద్యనాథ్ ద్రాక్షారిష్ట వాడండి రాత్రి పరుండపోవునపుడు బైద్యనాథ్ విటా ఎక్స్ మాత్రలు 2 బైద్యనాద్ చ్యవనప్రాశ 1 చెమ్చా పాలతో సేవించండి కారము పులుపు ఉప్పు తగ్గించాలి మలబద్ధకము లేకుండా ఉండటానికి బైద్యనాద్ అలిపత్తికర చూర్ణం 1 చెమ్చా వేడి నీటితో ఉదయం పరకడుపున గానీ రాత్రి పరుండబోవునపుడు గానీ వారానికి రెండుసార్లు ఉపయోగించండి

వి మూర్తి, సికిందరాబాద్

ప్ర నాకు తలపై శరీరముపై వెంట్రుకలు రాలిపోవుచున్నవి

జ బైద్యనాథ్ మహాబృంగరాజ తేల్ తలనూనెగాను శరీరముపైన వాడండి

బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ రోజుకు రెండుసార్లు పాలతో లోనికి సేవించండి

పి యస్ రంగరాజు, అహమ్మదాబాద్

ప్ర బి పి ఉన్నది ధాతుశక్తి తక్కువ

జ బైద్యనాథ్ సర్పగంధా టాబిలెటు 1 మాత్ర బైద్యనాథ్ సర్పగంధ ఘనబటి 1 మాత్ర రోజుకి రెండుసార్లు చల్లటినీటితో వాడండి బైద్యనాథ్ విటా ఎక్స్ బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్‌తో రోజు రెండుసార్లు పాలతో సేవించండి వారంలో రెండు మూడుసార్లు నువ్వులనూనెగానీ బైద్యనాథ్ మహాచందనాది తైలంగానీ శరీరమంతా మర్దనచేసి (అయిల్‌బాత్) గోరు వెచ్చని నీటితో స్నానం చేయండి సాధ్యమయినంత వరకు విశ్రాంతి తీసుకోవాలి

వై యస్ ఆర్, హైదరాబాద్

ప్ర : చెంపలు బక్క పలుచగా ఉంటాయి ఉబ్బుగా కనిపించాలి

జ : బుగ్గలేనా, లేక శరీరమంతా బక్కపలుచనా? బహుశా బలహీనత కావచ్చు బైద్యనాథ్ చ్యవనప్రాశ ఉదయం సాయంత్రం పాలతో సేవించండి జీర్ణశక్తి బాగా ఉంటే బలమయిన ఆహారం పాలు పెరుగు స్వీట్సు తినండి బాదంనూనె ఆలివ్ అయిల్‌లాంటివి శరీర మర్దనకు ఉపయోగించండి

యమ్ సుబ్బరాయుడు, కడప

ప్ర కన్నులలో నీరు కారును. కడుపులో నొప్పి

జ వేడి చేసే వస్తువులు త్వరగా జీర్ణము కానివి తినరాదు అమీబియాసిస్ ఉంటే బైద్యనాథ్ అమిబికా టాబిలెటులు వాడండి బైద్యనాథ్ శూలాంతక్ టాబిలెట్లు భోజనం తరువాత రోజుకు రెండుసార్లు 2 మాత్రలు చొప్పున వాడండి తలనూనెగా బైద్యనాథ్ మహా బృంగరాజ్ తేల్ ఉపయోగించండి □

కూపన్


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా



పవర్‌కట్
శ్రీనివాస్
రాత్రిపూట కరెంటు పోయినప్పుడు దోమలు కుట్టకుండా ఈ ఏర్పాటు చేస్తున్నార్సరే!
డామిట్! శెలవు పెట్టి క్రికెట్ చూస్తుంటే ఇప్పుడే [redacted] ఈ పవర్‌కట్?!
నేనేం డబ్బాలు కొట్టుకుంటం లేదురా! కరెంటు లేనప్పుడు కొవ్వొత్తి వెలిగించి ఫానేసుకుని మరీ చదివాను పరీక్షలకి!!
చూడు మిస్టర్ దిగంబర్! పవర్‌కట్టున్నన్నాళ్లూ ఆఫీసుకు నిన్నిలా పర్మిట్ చేయటానికి
నాకు పవరు లేవయ్యా!

సీరియల్

ప్రతిస్పందన

'అన్నపూర్ణ'



(గత సంచిక తరువాయి)

జరిగిన కథ –8 సాకేత మీద వశీకరణ మంత్రాన్ని ప్రయోగించడానికి ప్రయత్నించి కాలులో మేకు దిగబడిన రవికిరణ్ ఆ గాయాన్ని నిర్లక్ష్యం చేస్తాడు చివరికి పాదం తీసెయ్య వలసి వస్తుంది అనిరుద్ధ్ మీద సాకేతకు దురభిప్రాయాలు తొలగిపోతాయి చంద్రిక పట్ల అనిరుద్ధ్‌కు ప్రేమ కలుగుతుంది సౌందర్యకు పి జి లో సీటు వస్తుంది రవికిరణ్‌కు భవంత ప్రసాద్ రాసిన ఉత్తరం సౌందర్యకు అంది వివరాలు తెలుస్తాయి సాకేత ఉద్యోగానికి ఇంటర్వ్యూకు వెళ్తుంది చంద్రిక అనిరుద్ధ్‌ల పెళ్ళి ప్రయత్నాలు మొదలవుతాయి

తండ్రి సలహా మేరకు మంచిరోజు చూసుకొని వుద్యోగంలో చేరింది సాకేత

ఇంట్లో తల్లిదండ్రులు చెల్లెలు తమ్ముళ్ళు అందరూ ఇనుమడించిన అభిమానంతో చూస్తున్నారు ఆమెను

తను పనిచేసే కంపెనీ నిర్వాహకులు తలలు పండిన భార్యాభర్తలు కాకుండా ఎవరైనా యువకుడైనట్లయితే బావుండేది ఈ అసంతృప్తి మనసులో వున్నా ఆఫీసులో తన విధి నిర్వహణకు లోపం రాకుండానే చూసుకొంటోంది సాకేత

రోజులు గడుస్తుండగానే అనిరుద్ధ్ తల్లి సత్తెమ్మ వాళ్ళ వూరునుంచి వచ్చింది

కొడుకు మనసు ఎరిగివున్న ఆవిడ కట్న కానుకల ప్రసక్తి ఎత్తుకోలేదు చంద్రిక వినయ విధేయతలు అణకువ సత్తెమ్మకూ నచ్చాయి కాకపోతే పెద్ద పిల్లను వదిలి చిన్న పిల్లకు పెళ్ళి చేయటం సహేతుకంగా వుంటుందా? అన్న తన సందేహాన్ని సహజంగానే వ్యక్తం చేసింది ఆమె

సాకేతకు ఇప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదట వుద్యోగంమీద వుంది దాని మనసు సత్తెమ్మ సందేహానికి సరిపుచ్చే సమాధానం చెప్పటానికి ప్రయత్నించాడు నిరంజనరావు

ఎవళ్ళ తలరాత ఎవళ్ళు మార్చగలరు వదినా? పెద్ద దాని ధోరణే వేరు డిగ్రీ చదివుందికదా? ఇక నా జీవితం నా యిష్టం అంటోంది అది ధోరణినిబట్టి చూస్తే ఈ జీవితంలో దానికిపెళ్ళి కాదు ఏదైనా వదినా చంద్రిక అనిరుద్ధ్ ఒకళ్ళంటే ఒకళ్ళు యిష్టపడుతున్నారు కాలమాన పరిస్థితులూ మారిపోతున్నయ్ అన్నలను వదిలి తమ్ముళ్ళు అక్కలను వదిలి చెల్లెళ్ళు పెళ్ళిళ్ళు చేసుకున్న సంఘటనలు చాలా చూశాను నేను భార్యా భర్తలు కావాలనుకున్నవాళ్ళకు ఎంత తొందరగా పెళ్ళి చేస్తే అంత మంచిది పెద్దలకు అంటూ రేణుకమ్మ తెలివిగా పరిస్థితులను విపులీకరించింది

సరే మీ భార్యా భర్తలకు లేని అభ్యంతరం నాకు మాత్రం దేనికి? అలాగే కానీయండి తమ్ముడూ మంచి రోజు చూసి పురోహితుణ్ణి పిలు ముహూర్తాలు పెట్టిద్దాం అంది సత్తెమ్మ

రేపు దశమి ఎల్లుండి ఏకాదశి రెండూ మంచి రోజులే అక్కా ఏకాదశికంటే కూడా దశమే శ్రేష్ఠం రేపు సాయంత్రం రమ్మని చెబుతాను సోమయాజులుగార్కి అన్నాడు నిరంజనరావు ఒప్పుకొంది సత్తెమ్మ

మర్నాడు సోమయాజులుగారు వచ్చారు సరిగ్గా నెల రోజులకు మంచి ముహూర్తం వుందని చెప్పారు ఆయన దాన్నే ఖాయం చేయమన్నారు సత్తెమ్మ నిరంజనరావులు

పెళ్ళి అతి నిరాడంబరంగా దేవాలయంలో జరగటానికి నిశ్చయమైంది అది అనిరుద్ధ్ నిర్ణయం ఒక్కగా నొక్క కొడుకు పెళ్ళికి అందరు బంధువులను పిలిచి ఘనంగా జరిపించాలని మనసులో పీకుతున్నా అనిరుద్ధ్ మాట తీసివేయలేక తల వగ్గింది సత్తెమ్మ

పెద్ద కూతురు వుద్యోగంలో చేరటం చిన్న కూతురు పెళ్ళికి ముహూర్తాలు పెట్టుకోవటం అన్నింటికీమించి ఎదటివాళ్ళ పరిస్థితులను అర్థం చేసుకోగల సంస్కారం వున్న వ్యక్తి అల్లుడయ్యే సదవకాశం తనకు లభించటం ఆలోచిస్తున్నకొద్దీ అలా అలా దూది పింజలా తేలిపోతోంది నిరంజనరావు మనసు

* * * * * * * * * *

పోస్ట్‌మాన్ ఆ బజారుకు రోజూ వుదయం పది గంటలకు రావటం రివాజు అది తెలిసిన రవి కిరణ్ వుదయం తొమ్మిదిన్నర అయ్యేసరికి గేటు దగ్గరికి వచ్చి నిలబడుతున్నాడు రోజూ

అతడు శేషాద్రిగారు రాజస్థాన్ నుంచి వచ్చి వారం రోజులైంది

శేషాద్రిగారు పెట్టిన శలవు గడువు మరికొన్ని రోజులు వుండటంతో వ్యవసాయానికి సంబంధించిన పనులమీద పల్లెకు వెళ్ళాడు ఈసారి భార్యను వెంట తీసుకు వెళ్ళలేదు దయనీయస్థితిలో వున్న కొడుక్కు పరిచర్యలూ అవీ చేయటం కోసం ఆమెను ఇంట్లోనేవుంచి తాను ఒక్కడే వెళ్ళాడు అయినా పల్లెలో తన అన్ని అవసరాలు చూడటానికి తమ్ముడు వెంకటాద్రి వుండనే వున్నాడు

మరో నాలుగు రోజుల వరకు శేషాద్రిగారు పల్లెలో నే వుంటాడు

వూరునుంచీ వచ్చింది మొదలు రవి కిరణ్ పోస్ట్‌మాన్ వచ్చే వేళకు వెళ్ళి గేటు దగ్గిర నిలబడి నిరీక్షించటం సౌందర్య గమనిస్తూనే వుంది

అతడు ఏ వుత్తరం కోసం ఎవరి సమాధానం కోసం ఎదురు చూసేది కూడా ఆమెకు తెలుసు

ఇంత జరిగాక కూడా అన్నయ్య ఆలోచనల్లో మార్పు రాలేదు సాశతమిద ప్రతీకారం అందును గురించి వశీకరణ విద్య ప్రయోగించటానికె ఇంకా తాపత్రయపడుతున్నాడు తను ప్రయోగించి విఫలమైన బ్రబ్రక్ విద్యకు సంబందించి రచయిత బవంత ప్రసాద్‌నుంచి అందవలసిన సూచనల గురించి ఎదురు చూస్తున్నాడు

అనవసరమైనవాటిని నమ్మి ఇప్పటికే ఒక కాలు పోగొట్టుకున్నాడు రాజస్థాన్ వెళ్ళి కృత్రిమ అవయవం అమర్చుకొని అవిటితనం బయట పడకుండా మామూలుగానే నడవగలుగుతున్నా కాని పోని ప్రయోగాలకు ప్రయత్నించి మరేం కోల్పోతాడో నన్నదే సౌందర్య బయం

ఎది ఏమైనా అన్నయ్య కళ్ళు తెరిపించాలి వాస్తవం విప్పి చెప్పాలి ఎన్నో విదాలుగా తర్క వితర్కాలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చింది సౌందర్య

ఆ సాయంత్రం అన్నయ్యా నీతో కొంచెం మాట్లాడాలి అని రవి కిరణ్‌ను డాబా మీదికి తీసుకు వెళ్ళింది

డాబా మెట్లు ఎక్కటానికి కొంత ఇబ్బంది అనిపించింది రవి కిరణ్‌కు

ఎంతలో ఎంత మార్పు? పేలవమైన దరహాసం చేశాడు

నువ్వు రోజూ పోస్ట్‌మాన్ వచ్చేటయానికి గేటు దగ్గిరికి వెళ్ళి నిలబడుతున్నావేమిటి? కొద్దిసేపటి తర్వాత అడిగింది



ప్రతిస్పందన

ఉలిక్కిపడ్డాడు రవి కిరణ్

అలాంటిదేం లేదు చెల్లాయ్ ఇంట్లో కూర్చుంటుంటే ఒకటే బోర్ కొట్టేస్తోంది బొంకాలని చూశాడు

నువ్వు వుత్తరం కోసం ఎదురు చూస్తున్నావా?

చూస్తే చూడొచ్చు ఏ ఫ్రెండైనా నాకు వుత్తరం వ్రాయకూడదని వుందా?

ఫ్రెండ్స్ వుత్తరాలకు నువ్వు శ్రమ తీసుకొని గేటు దగ్గిర పడిగాపులు కాస్తున్నావంటే నన్ను నమ్మమంటావా?

అది నీ యిష్టం

ఎందుకు అన్నయ్యా ఇంకా ఆత్మవంచన చేసుకుంటావ్? నీవు ఎదురు చూసేది రచయిత బలవంత ప్రసాద్‌గారి జాబు కోసం కదూ?

చెల్లాయ్!

నీ వుత్తరానికి ఆయన ఎప్పుడో జవాబు రాశారు ఇదుగో చూడు అంటూ తన చేతిలోని వుత్తరాన్ని రవి కిరణ్‌కు అందించింది సౌందర్య

ఆ వుత్తరాన్ని పూర్తిగా చదివిన అతడు మ్రాన్పడిపోయాడు

* * * * * * * * * * * *

రోజులు గడిచిపోతున్నాయ్

అనిరుద్ కొత్తగా వ్రాసిన నవల ఓ వార పత్రికలో సీరియల్‌గా రావటం ప్రారంభమైంది

అనుకున్న ముహూర్తానికే చంద్రికతో అతడి పెళ్ళి జరిగిపోయింది

శేషాద్రిగారు వుద్యోగంలో జాయిన్ అయ్యారు

రవికిరణ్‌లో మార్పుకు సూచనగా అనిరుద్ వాళ్ళ యింటికి వచ్చాడు ఓరోజు సౌందర్య ద్వారా సమాజసత్యం అతడేనని రవికిరణ్‌కు లోగడే తెలుసు


ప్రస్తుతం వార పత్రికలో సీరియల్‌గా వస్తున్న అనిరుద్ నవలను తాను చదువుతున్నట్లు తెలిపి అభినందించాడు అంతేకాదు సహజత్వానికి దగ్గిరగావుండే రచనలు చేసే రచయితల పుస్తకాలు ఏవైనావుంటే ఇవ్వమని కొన్ని పుస్తకాలు చదవటానికని అనిరుద్ దగ్గిరనుంచీ తీసుకు వెళ్లాడు రవికిరణ్

అతడిలో వచ్చిన సమూలమైన మార్పును హర్షించాడు అనిరుద్

అదేమాట సౌందర్యకూ చెప్పాడు

ఇక తన అన్నయ్య జీవితము మనుషులపట్ల సరైన అవగాహనకు వస్తాడన్న నమ్మకం పూర్తిగా కలిగింది ఆమెకు

* * * * * * * * * * * *



నిరంజనరావు ఆరోజు నిద్ర లేస్తూ ఎవరి ముఖం చూశాడో ఏమో గాని అశనిపాతంలాంటి వార్త వినవలసి వచ్చింది

ప్రభుత్వ వుత్తర్వుల ప్రకారం వుద్యోగస్థుల పదవీ విరమణ వయసు యాభై ఎనిమిది సంవత్సరాలనుంచి యాభై అయిదు సంవత్సరాలకు తగ్గింది

కరెక్ట్‌గా యాభై అయిదు సంవత్సరాలూ నిండిపోయాయి నిరంజనరావుకు మరో మూడు సంవత్సరాలు సర్వీసు వుందికదా మగపిల్లలకూ ఈలోగా ఓదారి చూపితే వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతుకుతారులే అన్న ధైర్యానికి పోయాడు అల్లాంటిది వున్న పళాన వుద్యోగం వూడిపోతోంది

గవర్నమెంట్‌నుంచీ రావలసిన ప్రావిడెంట్‌ఫండ్ ఇతర బకాయిలు రావటానికి ఎక్కువ సమయమే పడుతుంది

ప్రతినెలా వచ్చే ఫస్ట్ తారీఖు తనకు జీతం అందకపోవచ్చు

సాకేతకు వచ్చేది కొద్ది జీతం దాన్లోనే ఇంటి అద్దె సంసారం గడుపుకురావటం జరిగే పని కాదు

ఇలా జరిగిందేమిటి? తన కర్తవ్య మేమిటి?

ఆలోచనలు దిగుళ్ళమధ్య అన్నం తిన బుద్ధి కావటంలేదు నిరంజనరావుకు

తనూ ఏదో బ్రతుకు తెరువు చూసుకోవాలి లేకపోతే వచ్చేనెలనుంచీ తన వాళ్ళకు ఒక్కపూట కూడా తిండి దొరకదు రోజులో

తండ్రి రిటైరవుతున్నాడని తెలిశాక సాకేత మనసులో ఒక విధమైన గుబులు మొదలైంది

దిగులుపడి ప్రయోజనంలేదు మామయ్యా కర్తవ్యాన్ని గురించి ఆలోచించు హితవు చెప్పాడు అనిరుద్

అవును నాన్నా ఇల్లు గడవటం ఎట్లాగ అని బెంబేలుపడి తిండి మానేసి ఆరోగ్యం పాడు చేసుకోవద్దు మీకు ఇబ్బందిగా వుంటే మేము లేమూ? అంది చంద్రిక

అనిరుద్ చంద్రిక ఎంతో అన్యోన్యంగా వుంటున్నారు వాళ్ళ దాంపత్యం చూస్తుంటే కన్నుల పండువ అనిపిస్తుంటుంది నిరంజనరావుకు

విషయం తెలిసి సౌందర్య ఆమెతో పాటు రవి కిరణ్ కూడా వచ్చారు

వాళ్ళూ అనునయ వాక్యాలు చెప్పి నిరంజనరావుకు ధైర్యం కలిగించటానికి ప్రయత్నించారు

ఇప్పటి సర్వీసు లెక్కలనుబట్టి శేషాద్రిగారు రిటైరవటానికి మరో ఎనిమిది మాసాలు టైమ్ వుంది

తర్వాత వారం రోజులకు మరో ముఖ్య సంఘటన జరిగింది

ఆరోజు వుదయం యధాప్రకారం ఆఫీసుకు వెళ్ళటానికి వుద్యుక్తులవు తున్నారు శేషాద్రిగారు

ఇంకా డ్రైవర్ కారును తీసుకొని రాలేదు

కారు రాక కోసం ఎదురుచూస్తూ వరండాలో నిలబడి అటూ యిటూ పచార్లు చేస్తున్నాడు

అదే సమయంలో రయ్‌న రెండు జీపులువచ్చి యింటి ముందు ఆగాయి వాటిల్లోంచి ఓ అరడజను మంది దిగి చకచక లోపలికి వచ్చారు

వాళ్ళ వైపు సందేహంగా చూసిన శేషాద్రిగారికి తమ గుర్తింపు కార్డులు తీసి చూపారు ఆ వ్యక్తులు

వాళ్ళు ఎవరో కాదు అవినీతి నిరోధకశాఖ అధికారులు!

నిరభ్యంతరంగా యిల్లు సోదా చేసుకోవచ్చుని వాళ్ళకు చెప్పాడు శేషాద్రిగారు ఎందుకంటే ఆయనకు ధైర్యమే వాళ్ళెంత సోదా చేసుకున్నా ఏమీ దొరకదు భార్య పేర వున్న భూమికి సంబంధించిన పత్రాలు నియంత్రణకు లోబడి బంగారం ప్రభుత్వానికి లెక్కల్లో చూపుతున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పరిమితంగా నగదు ఇవే వాళ్ళకు పట్టుబడతాయి

అందువల్ల తను వుద్వేగపడవలసిన పని లేదు తనకు జరిగే నష్టమేమీ లేదు

అంతే జరిగింది చివరకు

మీరు ఒకేసారి ఇరవై ఎకరాలు భూమి ఎలా కొన గలిగారు? ఒక అధికారి ప్రశ్నించాడు

నేను కొనలేదు నా భార్య కొనుక్కుంది అన్నాడు శేషాద్రి వెంటనే యమునాదేవి అందుకొంది-

మా పుట్టింటివాళ్ళు స్థితిపరులు మీరు వాకబు చేసుకోవచ్చు

వాళ్ళు నాకు అరణంగా మా వూళ్ళో యిచ్చిన భూమిని అమ్మి నా భర్తగారి వూళ్ళో కొనుక్కున్నాను ఈ విషయంలో మావారి ప్రమేయం లేదు అంటూ

లక్షలు ఖర్చు పెట్టి అధునాతన భవంతులు ఎలా కట్టగలిగారు? మరో అధికారి ప్రశ్న

ఈ యిళ్ళు కూడా నావే ప్రతి యేడాదీ నా పొలంమీద అయివేజు వస్తోంది వ్యవసాయంమీద వచ్చే ఆదాయానికి పన్ను కట్టవలసిన పని లేదు నా డబ్బుతో నే నేను యిళ్ళు కట్టించుకున్నాను

యమునాదేవి తెలివి తేటలు ప్రదర్శించింది అంతేకాదు

ఎవరో గిట్టనివాళ్ళు తప్పుడు ఫిర్యాదులు అందించి వుంటారు మీకు కానీ నేను చెబుతున్నదంతా నిజం రేపు ఇదే విషయం కోర్టులోనైనా రుజువు చేయగలను అంటూ బెదిరించింది కూడా

అన్ని పత్రాలు తనిఖీ చేసిన అవినీతి నిరోధకశాఖ అధికారులకు శేషాద్రిగారిమీద అభియోగాలు మోపటానికి సరైన ఆధారాలు దొరకలేదు

మొదట్నుంచీ అలా జాగ్రత్తపడుతూ వచ్చారు మరి ఆయన

మాకు మీమీద కొంతకాలంగా ఫిర్యాదులు అందుతున్నాయి అక్రమంగా మీరు యిళ్ళు కట్టించారనీ విస్తారంగా భూములు కొన్నారని ఇవి మీపై నేరారోపణలు మా డ్యూటీ మేం నిర్వర్తించవలసి వచ్చింది మీమీద చర్య తీసుకోదగ్గ ఆధారాలు ఇక్కడ మాకేం దొరకలేదు మిమ్మల్ని అనవసరంగా ఇబ్బంది పెట్టవలసి వచ్చింది అన్నాడు ముఖ్య అధికారి

అనుమానం జనించినప్పుడు దాన్ని నివృత్తి చేసుకోవటమే మంచిది మీరు మా యింటికి వచ్చారని నేనేం కించపడటంలేదు ఆ అధికారులను మర్యాదచేసి కూర్చోబెట్టారు శేషాద్రిగారు

యమునాదేవి కాఫీ సిద్ధం చేసి తెచ్చి యిచ్చింది అందరికీ

కాఫీలు త్రాగి అవినీతి నిరోధకశాఖ అధికారులు వెళ్ళిపోయారు

తనమీద అలా ఫిర్యాదులు యిచ్చింది పల్లెలోని తమ మాజీ కౌలుదారు రాజయ్యే అని అర్థమైపోయింది శేషాద్రిగారికి ఎంత పని చేశాడు వెధవ? అని తిట్టుకోవటం మినహా చేయగలిగిందేం కనిపించలేదు ఆయనకు కారణం ప్రస్తుత గ్రామసీమలు రాజకీయాలతో కలుషితమైపోయి వున్నాయి రాజయ్యమీద చర్య తీసుకుంటే వర్గ విభేదాలు తలఎత్తుతాయి స్వగ్రామంలో తన మనుగడకే విఘాతం ఏర్పడవచ్చు మరి

ఆ సమయంలో సౌందర్య యింట్లో లేదు కాలేజీకి వెళ్ళింది రవి కిరణ్ బయటికి వెళ్ళాడు

గొప్ప తుపాను చెలరేగబోయి అంతలో నే సద్దుమణిగింది

గండం గడిచి గట్టెక్కినట్టు అనిపించినా శేషాద్రిగారిలో ఏమిటో అశాంతి పరితాపం చోటు చేసుకున్నాయ్

ఆఫీసుకు వెళ్ళాలనిపించలేదు కొంచెం ఆలస్యంగా కారు తీసుకు వచ్చిన డ్రైవరుకు నేను ఈరోజు ఆఫీసుకు రావటం లేదు అని చెప్పి కారును వెనక్కు పంపివేశారు

ఆ రాజయ్య మనమీద ఇలా పట్టించాడేమిటండీ? వాడే లేనిపోనివి అన్నీ కల్పించి అవినీతి నిరోధక శాఖాధికారులకు ఫిర్యాదులు యిచ్చి వుంటాడు అంది యమునాదేవి

"అయినా మనకేం జరుగలేదుకదా? అయిపోయిందాన్ని గురించి ఆలోచించటం అనవసరం అయినా యమునా తెలివితేటలు ప్రదర్శించి మనం ప్రభుత్వాన్ని మోసం చేసినా భగవంతుడి దృష్టినుంచి తప్పించుకోలేం మన పాపాల ఫలితమేనే మన బాబీ పరిస్థితి అలా కావటం కన్నీటి పర్యంతం అయ్యాడు శేషాద్రి

నిజమేనేమో అనిపించింది యమునాదేవికి కొడుకు పరిస్థితి తలుచుకున్న ఆవిడకీ కళ్ళ నీళ్ళు ఆగలేదు

* * * * * * * * * * * *

శేషాద్రిగారి ఇంటిమీద అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడి చేసిన సంగతి - ఆయన కుటుంబ సభ్యులు పొరబాటున కూడా ఎవరితోనూ ప్రస్తావించలేదు అయినా ఆ వీధి వీధి అంతా పాకిపోయిందా విషయం

జరిగినదాన్ని గురించి కథలు కథలుగా చెప్పుకొంటూ ఎవరికి తోచిన రీతిగా వాళ్ళు వ్యాఖ్యానాలు చేస్తున్నారు


ఆ నోటా ఈ నోటా నిరంజనరావు దాకా వచ్చిందా సంగతి

ఎంత పని జరిగింది! నిజానికి ఎంత మంచి వ్యక్తి శేషాద్రిగారు?

తాను పెద్ద అధికారినన్న హోదాకు పోకుండా వెళ్ళి పిలిచిందే తడవు తన కూతురు చంద్రిక పెళ్ళికి కుటుంబ సభ్యులందరితో సహా వచ్చారు అనిరుద్ధ్ ఆఫీస్ స్టాఫంతా కలిపి ప్రజంట్ చేసింది కేవలం ఒక్క ప్రెషర్‌కుక్కర్ ఆదే శేషాద్రిగారు తాను ఒక్కడే లేటెస్ట్ మోడల్ టేబిల్ ఫ్యాన్ కొని తీసుకు వచ్చి చదివించారు సిటీ జీవనానికి అత్యంత ప్రధానమైనది ఫ్యానట కారణం ఇది ఆధునిక యుగమట దోమల మయమట ఆయన మాటలను జోక్‌గా తీసుకొని కొందరు నవ్వుకున్నారు మరికొందరు ఇది పరమ సత్యం అని ఒప్పుకున్నారు

ఏది వంచితంగా కొడుకు అవిటివాడిగా మారి మానసికంగా వ్యధ చెందుతున్నా తన ఆహ్వానాన్ని మన్నించి తమ యింట్లో శుభకార్యానికి వచ్చారు శేషాద్రిగారు

అలాంటి మంచి వ్యక్తికి మరో అన్యాయం జరిగిపోయింది అవినీతిశాఖ



అధికారులకు డబ్బు బంగారంతో పాటు యితర పత్రాలు కూడా దొరికాయట!

శేషాద్రిగార్ని సస్పెన్షన్‌లో పెట్టమని ప్రభుత్వానికి సిపార్సు కూడా చేశారట అవినీతిశాఖ అధికారులు అందరూ ఒకటే చెప్పుకుంటున్నారు ఎంతవరకు నిజమో? అయినా తను ఒకసారి వెళ్ళి పరామర్శించివస్తే బావుంటుంది అనుకొని శేషాద్రిగారి యింటికి వెళ్లాడు నిరంజనరావు


శేషాద్రిగారిని గురించి అంత సానుభూతి వ్యక్తం చేస్తున్న నిరంజనరావుకు తన పరిస్థితేమిటో తనకు తెలియని సందిగ్ధత ఏర్పడింది రిటైర్మెంట్ ఆర్డర్స్ ఆఘమేఘాలమీద వచ్చాయి రెండు రోజులుగా ఆఫీసుకు వెళ్ళటం లేదు అవసరంలేదు కనుక


హాయిగా ఒంటరిగా కూర్చుని దీర్ఘాలోచనలో మునిగివున్న శేషాద్రిగారు సార్ అన్న నిరంజనరావు పిలుపుతో ఈ లోకంలోకి వచ్చారు

నిరంజనరావుగారా! రండి వచ్చి కూర్చోండి తమ యింట్లో ఏమీ జరగనట్టు తన మనసులో ఎలాంటి దిగులు విచారం లేనట్టు భ్రమ కలిపించేట్టు వుత్సాహాన్ని నటించాడు శేషాద్రిగారు తర్వాత

రిటైర్మెంట్ ఎఫెక్ట్ మీకు కూడా తగిలిందటగా? మా బేబీ చెప్పింది అన్నారు

అవునండీ ఆర్డర్స్ కూడా వచ్చేశాయి మొత్తానికి యింటికి పంపేశారు





ప్రతిస్పందన

చెబుతున్నప్పుడు నిరంజనరావు కంఠం రుద్ధమైంది

రిటైర్మెంట్‌కు నాకు కొన్ని నెలలు వ్యవధి వుంది అయినా ఐచ్ఛికంగా రిటైర్ అయిపోదామనుకుంటున్నాను అలా వ్రాసి యిచ్చేశాను నిన్న చెప్పాడు శేషాద్రిగారు

అలాగా! మీ గురించి నేను మరొక విషయం కూడా విన్నాను అదెంతవరకు నిజమో మరి?

మా బేబీ ఏమైనా చెప్పిందా?

అబ్బే లేదండీ సౌందర్య మా యింటి వైపు రెండు రోజులుగా రాను కూడా లేదు

వాళ్ళూ వీళ్ళూ అనుకుంటుంటే విన్నారా?

అవునండీ మీ యింటిమీద అవినీతిశాఖాధికారులు దాడి చేశారనీ బంగారం, డబ్బులాంటివి దొరికాయనీ

నన్ను సస్పెండు చేశారనీ కూడా విని వుంటారు లోకులు పలు కాకులు అన్న మాటకు నాకు యిప్పుడే అర్థం తెలిసిందండీ అవినీతి నిరోధక శాఖవాళ్ళు మా యింటిమీద రైడింగ్ చేసినమాట యదార్థమే కానీ మా యింట్లో వాళ్ళకు అక్రమ సంపాదన ఏమీ పట్టుబడలేదు అలాంటప్పుడు నన్ను సస్పెండ్ చేసే అవకాశం ఎక్కడుంది? , మా బాబీ పరిస్థితి అలా మారాక నాకే మనసు బావుండటం లేదు అయినా సుఖంగా బ్రతకటానికి కావలసిన అస్తిపాస్తులు వున్నాయి ఇక వుద్యోగం అనవసరమనిపించింది అందుకే ఐచ్ఛిక రిటైర్మెంట్‌కు అప్లయి చేశాను అంటూ వున్న విషయం చెప్పారు ఆయన

ఒకటి జరిగితే మరొకటి చెప్పుకోవటం పాడు లోకం అండీ ఇది అన్నాడు నిరంజనరావు

నా విషయం వదిలెయ్యండి మీ పరిస్థితి తలుచుకుంటేనే నాకు బాధ అనిపిస్తోంది ఇక మీ భవిష్యత్తు కార్యక్రమం ఏమిటి?

అదే యింకా తోచటం లేదండీ ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు వున్నా - అవి చేతికి రావటానికి కొంత టైమ్ పడుతుంది డబ్బు చేతికి వచ్చాక ఏదైనా చిన్న సైజు బిజినెస్ పెట్టటమో లేక ప్రయివేటుగా ఎక్కడైనా జాబ్ చూసుకోవటమో చేయాలి

పరిస్థితులు అనుకూలిస్తే మీరు ఏ వ్యాపారం ప్రారంభించాలనుకుంటున్నారు?

నాకో మంచి ఐడియాయే కలిగిందండీ మన వీది చుట్టు ప్రక్కల ఎక్కడా టైపు ఇనిస్టిట్యూట్ లేదు అసలు నేను వుద్యోగంలో చేరింది టైపిస్ట్‌గానే అనుభవం వుంది కాబట్టి టైపింగ్ సెంటర్ ప్రారంభిస్తే బావుంటుందని అనుకుంటున్నాను ఓ అర డజను టైపు మిషన్లు కొంటే సరిపోతుంది

గుడ్! మంచి ఆలోచనే కలిగింది దాన్ని ఆచరణలో పెట్టటానికి పూనుకోండి మీ కుటుంబ పరిస్థితులు బాగా తెలిసినవాణ్ణి సాకేత్ తెచ్చే కొద్ది మొత్తంలో మీ సంసారం గడవటం కష్టం ఇంట్లో పరిస్థితులు అస్తవ్యస్తంగా వుంటే మగపిల్లల చదువులూ సాఫీగా సాగవు ఇంతకాలం నేను సంపాదించుకోవటానికీ నా వాళ్ళను సుఖంగా బ్రతికించటానికే పాటుబడ్డాను జీవితంలో నేను చేసిన మంచి పనులంటూ లేవు మంచి బుద్ధి లేకపోబట్టే భగవంతుడు నన్ను కొన్ని విధాలుగా శిక్షించాడు మా బాబీ అవిటివాడయ్యాడు అవినీతిపరుడుగా అందరి దృష్టిలోనూ పడ్డాను మీరు మన వీధి చివర కొంచెం మెయిన్‌రోడ్డు మీదికే వుండేట్టు పోర్షన్ ఏదైనా దొరుకుతుందేమో వాకబ్ చేయండి. గుడ్‌విల్ ఎంత అడిగినా యిద్దాం టైపు మిషన్లు కొత్తవే కొనేయండి డబ్బు మొత్తం నేను యిస్తాను

మీరు నన్ను ఋణగ్రస్తుణ్ణి చేస్తున్నారు సర్

మొహమాటానికి పోకండి నిరంజనరావుగారూ ఆత్మాభిమానం కడుపు నింపదు ఏదో భగవంతుడు నాకు బుద్ధి పుట్టించాడు పోనీ నా దగ్గర వుచితంగా డబ్బు తీసుకోవటం మీకు న్యూనత అనిపిస్తే అప్పుగా భావించుకోండి మీ వీలునుబట్టి ఆ అప్పు తీరుస్తూ వుండండి

అలాగేసర్! మీరు నాకు చేస్తున్నది మహోపకారంగా భావించుకుంటున్నాను

మీరు ఈరోజు నుంచే ప్రయత్నంలో పడండి మీకు అవసరమైన డబ్బు నిస్సంకోచంగా అడిగి తీసుకు వెళ్ళండి

తప్పకుండా సర్ వస్తాను అని లేచాడు నిరంజనరావు

తను వచ్చినపని ఒకటైతే జరిగింది మరొకటి. ఎంత నిష్కపటి; ఎంత వుదార హృదయుడు శేషాద్రిగారు! భగవంతుడే ఆయనకు అలా బుద్ధి పుట్టించాడు బ్రతుకును గురించి భయపడవలసిన పని లేదు మరి

శేషాద్రి మనసంతా ఒకటే పశ్చాత్తాపంతో దహించుకుపోతోంది అందుకే బాగా తెలిసినవాడు సకుటుంబీకుడు అయిన నిరంజన్రావుకు తోడ్పాటు అందించాలనిపించింది కొన్ని మంచి పనులు చేస్తేనైనా తన పాపం పరిహారం అవుతుందేమో అన్నది ఆయన తపన

విషయం తెలిసి సౌందర్య తన హర్షాన్ని వ్యక్తం చేసింది

(ఇంకా ఉంది)

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

"తల్లిదండ్రులూ మీరు హంతకులు కాకండి"

డాక్టరు దగ్గరకు వెళ్ళి చెకప్ చేయించుకుని ఇంటికి చేరుకునే సరికి నా ప్రాణస్నేహితురాలు లత నా కోసం ఎదురుచూస్తోంది పలకరింపులు కొద్ది పాటి సంబాషణ అయిన తరువాత నెమ్మదిగా అన్నాను నేను యస్ డి టి చేయించుకున్నాను లతా! డాక్టరుగారు ఆడపిల్ల అని చెప్పారు అందుకే నేను అబార్షన్ చేయించుకుందా మనుకుంటున్నాను

షాక్ తిన్నట్లుగా చూసింది లత నావేపు ఎందుకిలాంటి నిర్ణయం తీసుకున్నావు స్వప్నా? ఆశ్చర్యంగా అడిగింది

నేను చెప్పసాగాను ఆడపిల్ల అంటే అంతా ఖర్చే తప్ప రాబడి ఎం మిగలదు లతా! అదీగాక ఆడపిల్లను పెంచడంలో చాల సమస్యలున్నాయి ముఖ్యంగా అబ్బాయయితే వేలకి వేలు కట్నాలు ఇవ్వక్కరలేదు ఉద్యోగం చేసి వృద్ధాప్యంలో మనని ఆదుకుంటాడు కూడాను

నువ్వింత మూర్ఖంగా ఆలోచిస్తావనుకోలేదు స్వప్నా తన పేగు తెంచుకు పుట్టిన బిడ్డ మగైనా ఆడైనా తల్లికి మమకారం ఒకే విదంగా వుంటుంది ఈ రోజుల్లో ఆడపిల్లలు కూడ మగపిల్లలతో సమానంగా చదివి ఉద్యోగం చేసి సంఘంలో మగవారితో సమానంగా తమకో స్థానం సంపాదించుకుంటున్నారు ఆడపిల్లలను పెంచడంలో సమస్యలుంటే ఒక చాలెంజ్‌గా ఎదుర్కోవాలి ఇలా పిరికి తనంతో నిన్ను నువ్వు మోసం చేసుకోకు ఈరోజుల్లో ఎంతమంది అబ్బాయిలు తల్లిదండ్రుల పట్ల తమ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తున్నారు



ఒకే వూళ్లో వుంటూ వేరే కాపురం పెట్టి తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వాళ్ళని ఎంత మందిని చూడటం లేదు? ఇంకా ఆడపిల్లలకే తల్లిదండ్రులంటే ప్రేమ అటాచ్‌మెంట్ ఎక్కువగా వుంటాయి మరోసారి ఆలోచించి నీ నిర్ణయాన్ని మార్చుకో ఆవేశంగా అంది లత అక్కడితో మా సంబాషణ ముగిసినా నా ఆలోచనలు మాత్రం నన్నొదలలేదు

ఎవేవో ఆలోచనలతో కలత నిద్ర పోయిన నాకు ఎవరో అమ్మా అని పిలచినట్లుయింది ఎవరా అని లేవబోతుండగా అప్పుడు ... వినిపించింది ఆ గొంతు అమ్మా! నేనమ్మా నీ రక్తం పంచుకుని నీలో పెరుగుతున్న పాపాయిని నువ్వు నీ నిర్ణయాన్ని అమలు జరిపే ముందు నీకు కొన్ని నిజాలు గుర్తు చేయాలని వుందమ్మా విసుక్కోకుండా వింటావు కదూ అమ్మా! ఈ లోకంలో ఎన్నో రకాల వ్యక్తులు అసలు పిల్లలే కలగక విలపించే దురదృష్ట వంతులు కొందరైతే అవివేకంతో ఆడపిల్లలు వద్దని అబార్షన్‌లు చేయించుకునే వాళ్ళు ఇంకొందరు ఆడపిల్లలు పుట్టినా అబ్బాయి 'కావాలనే వ్యామోహంతో మళ్ళీ మళ్ళీ ప్రయత్నించేవాళ్ళు మరికొందరు

ప్రతి ఒక్కరికీ ఆడపిల్లలంటే ఎందుకంత అనాసక్తత బయం? ప్రతివారూ ఇలాగే ఆలోచించి కేవలం అబ్బాయిలను మాత్రమే కంటే కొన్ని సంవత్సరాలకి స్త్రీ జాతి ఉనికి మిగులుతుందా? ఆడపిల్లలను కంటే చాల సమస్య లెదురవుతాయని ముఖ్యంగా వాళ్ళకి చదువులు చెప్పించి కట్నాలు కూడ ఇచ్చి పెళ్ళిళ్ళు చేయాలని ఇలా లేనిపోని బయాలతో శిశుహత్యలకు పాల్పడుతున్నారు కొందరు తల్లిదండ్రులు

అమ్మా! నాకు చదువు చెప్పించి నా కాళ్ళమీద నేను నిలబడేలా చేయి చాలు నన్ను మెచ్చిన ఏ సంస్కార వంతులో నన్ను పెళ్ళి చేసుకోకపోరు నేను పెద్దయ్యే సరికి ఈ సమాజ స్థితిగతులు మారి కులమతాల కట్నాల ప్రసక్తి లేకుండా ఆదర్శ వివాహాలు జరిగే రోజులు వస్తాయేమో!

అమ్మా నీ తల్లిదండ్రులు కూడ నీలాగే ఆలోచించి వుంటే నువ్వీనాడు ఉన్నత చదువులు చదివి కోరిన భర్తను పొంది దేనికీ లోటు లేకుండా గడపగలిగి వుండేదానివా? అమ్మమ్మ తాతయ్యలు నువ్వు ఒక్కతే ఆడపిల్లవని ఆలోచించకుండా 'కనిపెట్టుకోవడం వల్లనే కదా నీకీనాడు సుఖజీవనం లబించింది? నీకు నా పెళ్ళి ఒక్కటే సమస్య అయితే నేను కట్నం తీసుకోని వ్యక్తినే పెళ్ళి చేసుకుంటాను నన్ను బ్రతకనివ్వు అమ్మా నువ్వు అబార్షన్ చేయించుకోవద్దమ్మా నా చిన్నారి పసికందు ఆక్రోశిస్తోంది '

నాకు చెంపమీద ఎవరో చెళ్ళున కొట్టినట్లనిపించింది ఇంతకాలం ఎంత మూర్ఖంగా ఆలోచించాను నేను ఇది ఒక పసికందు ఆక్రందన కాదు వేలాది గొంతులు హంతకులుగా మారవద్దని తమ తల్లిదండ్రులను అర్థిస్తున్నాయి ఏ శక్తి వీరి ప్రార్థనను ఆలకించి వారిని రక్షిస్తుంది ఏ శక్తి గర్భస్థ శిశువులు పొరాడే పాపాయిలుగా మారెందుకు దోహదం చేస్తుంది?

నేను మాత్రం సందేహాలన్నీ తీరి దృఢమైన మనస్సుతో అనుకున్నాను నేను నిన్ను చంపుకో లేను కన్నా! నీకు జన్మనిచ్చి నీ కోరిక నెరవేరుస్తాను నిన్ను ఆదర్శ వంతంగా తీర్చి దిద్దుతాను

—కె ఎల్ శైలజ ఏలూరు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు ______________________

____

పూర్తి చిరునామా ______________________

పిన్ కోడ్ ______________________

వ్యక్తిగతం



సుప్రసిద్ధ హిందీ సాహితీవేత్త జ్ఞానపీఠ బహుమతి గ్రహీత శ్రీ సచ్చిదానంద హీరానంద వాత్స్యాయన్ అజ్ఞేయ ఏప్రిల్ 4 న ఢిల్లీలో తమ 76వ ఏట మరణించారు ఆయనభార్య శ్రీమతి కపిలా వాత్స్యాయన్ ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ కార్యదర్శిగా ఉన్నారు చిన్నతనంలోనే ఆయన హిందీ సంస్కృతం ఇంగ్లీషు పర్షియన్ నేర్చుకున్నారు పంజాబ్‌నుంచి మెట్రిక్ ప్రయివేటుగా చదివి ఉత్తీర్ణులైనారు మదరాసులో కూడా ఆయన విద్యాభ్యాసం చేసారు చివరికి లాహోర్‌లో సైన్సులో పట్టా తీసుకున్నారు ఎం ఏ లో ఇంగ్లీషుకి మారిపోయి మొదటి సంవత్సరంలో అత్యంత ప్రతిభని ప్రదర్శించారు తర్వాత విప్లవ వాద కార్యకలాపాలవల్ల ఆయన చదువు ముందుకి సాగలేదు విప్లవవాదిగా వాత్స్యాయన్ జీవితం 1930 జూలైలో ప్రారంభం అయింది ఇర్విన్ బాంబు కేసులోని కుట్రదారులలో ఒకరైన శ్రీ బిమల్‌జైన్ ఆయనని తమ బాంబుల కర్మాగారంలో విజ్ఞాన శాస్త్ర నిపుణుడిగా ఉండమని కోరారు ఆ వెను వెంటనే ఆయన అమృత్‌సర్‌లో ముల్లా వేషంలో ఉండగా పట్టుబడ్డారు ఢిల్లీ కుట్ర కేసు కింద మూడేళ్ళపాటు విచారణ జరిగిన తర్వాత వాత్స్యాయన్‌కి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడింది అంతకుముందే నాలుగేళ్ళు జైల్లో ఉన్నందువల్ల హైకోర్టు తర్వాత ఆయనని విడుదల చేసింది కానీ తర్వాత మళ్ళీ అరెస్టుచేసి ఆయనని లాహోర్ కోటలో ఉంచారు తిరిగి విడుదల చేసి గృహ నిర్బంధంలో ఉంచారు జైలుశిక్ష ఆయన జీవిత గమనాన్నే మార్చి వేసింది జైల్లో ఆయన కథలు కవిత్వం రాసారు వాటిని బిమల్‌జైన్ రహస్యంగా తీసుకువెళ్ళి ప్రఖ్యాత రచయిత జైనేంద్ర కుమార్‌కి పంపితే ఆయన వాటిని మున్షీ ప్రేమ్‌చంద్‌కి అందచేసారు ప్రేమ్‌చంద్ వాటిని మెచ్చుకుని తమ పత్రికలో ప్రచురిద్దామని రచయిత పేరు అడిగితే జైనేంద్రకుమార్ తెలియదని చెప్పారు ప్రేమ్‌చంద్ వాటిని అజ్ఞేయ (అజ్ఞాత) అన్న పేర ప్రచురించారు అదే ఆయన పేరు చివర ఆఖరిదాకా ఉండిపోయింది భగ్నదూత్ లో విప్లవోద్యమం పట్ల ఆయన సానుభూతి వ్యక్తమైంది 'షేకార్ ఏక్ జీవనీ లో జైలు అనుభవాలని ప్రతిబింబింపచేసారు ఎం ఎన్ రాయ్ ప్రభావానికిలోనై ఆయన 1938లో వ్యవసాయ కార్మికోద్యమంలో పాల్గొన్నారు 1944 లో నాగరీ ప్రచారిణీ సభ అయిదేళ్ళకోసారి ఇచ్చే అవార్డు పతకం ఆయనకి లభించాయి 1979 లో ఆయన భారతీయ జ్ఞానపీఠం అవార్డుని అందుకున్నారు కొందరు రచయితలు ఆయన పేరుని నోబెల్ సాహిత్య బహుమతికి సూచించారు రెండవ ప్రపంచ యుద్ధంలో ఆయన బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో చేరి కెప్టెన్‌గా పని చేశారు యుద్ధం తర్వాత సైన్యాన్ని వదలిపెట్టి రచనా వ్యాసంగంలోకి దిగిపోయారు పత్రికా రచయితగా కూడా వాత్స్యాయన్ మంచి పేరు పొందారు టైమ్స్ ఆఫ్ ఇండియాలో దిన్ మాన్ పత్రిక సంపాదకునిగా చేరి కొత్త ఒరవడిని ప్రవేశపెట్టారు ఎంతో మంది యువ రచయితలకి శిక్షణ ఇచ్చారు □

వారఫలం

1–5–1987 శుక్రవారం మొదలు 7–5–1987 గురువారం వరకు

★ **మేషం** గ్రహించండి ఉత్తముల స్నేహం లభ్యం కావటం వ్యాపారాన ఉన్నత ప్రమాణాలు కనిపించటం నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకమైన మార్పులుండటం గమనింపదగిన అంశాలు స్త్రీలకు హాయి ప్రశాంతి వృత్తి యందు వికాసం సంభవం

★ **వృషభం** విద్యా వినయ సంపన్నులకు సదవకాశాలు చెప్పదగిన ఆదాయం అనుకూల వార్తాశ్రవణం సుఖ శాంతులుంటాయి పోగొట్టు కొన్న వస్తువులు సమకూర్చుకొనుటకు అవకాశం ఏర్పడుతుంది స్త్రీలకు వివాహ ప్రస్తావనలు కొందరకు ఉద్యోగావకాశాలు కొందరకు ఏర్పడగల వారం

★ **మిధునం** అనుకూల వాతావరణం అన్ని రంగాలలో ఉండగలవు ప్రతిభా వ్యుత్పత్తులు వికసిస్తాయి నటగాయకులకు చక్కని అవకాశాలేర్పడనున్నాయి ధనాదాయానికి లోటు లేదు వ్యాపారం హాయిగా సాగిపోవుటకు ఆస్కారమున్నది స్త్రీలకు ఉద్యోగంలో ఉంటే మంచి సమయమే ఇంక్రిమెంటు రావచ్చు

★ **కర్కాటకం** ఇంట శుభం జరగటం కొందరకు పుణ్య కార్యాచరణం కొందరకు తీర్థాటనం కొందరకు సుఖశాంతులు కొందరకు కళారంగాన కొందరకు అవకాశాలుండగలవు నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది గ్రహించాలి స్త్రీలకు ఆదాయమున్నది అన్నింటా సదవకాశాలుంటాయి

★ **సింహం** చేసిన సావాసం ఏదో కారణంగా భగ్నమవుతుంది చిక్కిన అవకాశాలు చిక్కినట్లే చిక్కి మాయమవుతాయి రాజకీయంగా మేలు గాదు ఏవో చిక్కులుంటాయి వృత్తి యందు అనుకూలం గాదని గ్రహించాలి స్త్రీలకు వృత్తి యందు వికాసం సమయానికి డబ్బు అందటం గ్రహింపదగిన అంశాలు

★ **కన్య** ఎవరేమనుకొన్న ఎంత మీ ప్రగతి నిరోధించినా మీకు ఎలాంటి యిబ్బంది లేదు శని ప్రభావం అనుకూలంగా మీ పట్లనున్నది రాజకీయంగా యిటీవల మేలే పొందారుగా! ఇక సక్రమంగా మీ బాధ్యతలు నెరవేర్చి మేలుపొందగ్గి స్త్రీలకు సాహిత మార్గాన మేలే కొందరకు సినీ రంగాన ప్రోత్సాహమున్నది అధిక వ్యయానికి దోహదం జాగ్రత్త అవసరం

★ **తుల** దరిద్రాలుల్లో మేలు జరుగుతుందనే ఆశలేదు తెలిసి తెలిసి ఏదో తప్పు చేసామని బాధిస్తారు ఉత్తముల సహవాసం పోగొట్టు కొంటారు ఎంతో జాగ్రత్తగా సంచరింపదగిన వారం స్త్రీలకు కృషి ఫలించటం వృత్తి రీత్యా మేలుండుట గమనిస్తారు

★ **వృశ్చికం** ఏవో వస్తువులు కొంటారు అవి పనికిరానివని సందేహిస్తారు అనవసరంగా డబ్బు పోగొట్టుకొన్నామనుకొంటారు వృత్తి యందు స్వల్పంగా ప్రగతి కనిపిస్తుంది గాని ప్రయోజనం? అధిక వ్యయం చుట్టు ప్రక్కల యిబ్బందులు స్త్రీలు ఇంకా బాగా పుంజుకోలేదని మానసికంగా బాగలేదని గ్రహిస్తారు

★ **ధనుస్సు** నూతనోత్సాహం వెల్లివిరుస్తుంది బంధువుల వలన ఆశించిన వ్యవహారాలు అనుకూలమే వృత్తి యందు వికాసమున్నది కొందరు శని ప్రభావాన యిల్లు మారవలసి రావటం జరుగుతుంది స్త్రీలకు ఆరోగ్య రీత్యా జాగ్రత్త పడాలి అధికంగా వ్యయం చేయవలసి వస్తుంది

★ **మకరం** గ్రహానుకూలత గల వారం అయినా చుట్టుపక్కల గొడవలు కాని వర్గంతో సతమతం కాక తప్పదు కృషి లోపం లేకుండే మీరు ఆర్జింపదలచినది అందుతుంది మీ అభీష్టం నెరవేరుతుంది విలువ గల వస్తు సేకరణకు అనుకూలం కొందరు వాహనం సంపాదించుకో గలరు స్త్రీలకు నూతన వస్తు సేకరణ విందు వినోదాలు

★ **కుంభం** ఇటీవల ఎన్నడు లేని రాని లాభము పొందనున్నారు ఈ రాశివారు పోటీలందు గెలచుట నిశ్చయం ఆనందదాయకమైన వారం విద్యా విషయంగా వ్యాపార విషయంగా కళారంగ విషయంగా అనుకూలం స్త్రీలకు అధికోత్సాహం సంపదాభివృద్ధి విందు వినోదాలతో కాలక్షేపం

★ **మీనం** అన్నివిధాలా మేలైన వారం విద్యార్థులకు అనుకూలం చక్కని గ్రహ సంపదగల రాశి వ్యాపార కళారంగాలందు లోపం లేదు ఇంట శుభం జరుగవచ్చు స్త్రీలకు అన్ని రంగాలలో అనుకూలమే అయినా ఉద్యోగం చేసేకొనే వారు బహు జాగ్రత్తగా సంచరింపదగిన వారం

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

కళ్యాణ ఘడియ

పూరి వెంకటరావు



శ్రీమగా డ్రస్సు హుషారుగా ఈల వేసుకుంటు బయటకు వెళుతున్న కొడుకును ఎలిచాడు గోవిందయ్య

చిరాగ్గా ముఖం చిట్లించి ఎందుకు ఎలిచావన్నట్లుగా చూసాడు చంద్రం

ఇంత ప్రొద్దునే ఎక్కడికిరా బయలుదేరావు చదువుతున్న పేపర్ని మడిచి బల్ల మీద పెడ్తూ అడిగాడు గోవిందయ్య

లైబ్రరీకి నాన్నా పొడిగా జవాబిచ్చాడు చంద్రం

అలా కరంటాఫీసుకు కూడా వెళ్ళి పీజు కట్టేసిరా ఇవాళ దాటితే ఫైను లేచి పంచె సరిచేసుకుంటూ బీరువా తెరిచాడు గోవిందయ్య

అయిష్టంగానే తండ్రి ఇచ్చిన డబ్బుని జేబులో కుక్కుకుని మళ్ళీ ఎక్కడ ఎలుస్తాడో నని వడివడిగా బయట పడ్డాడు చంద్రం

సందుమలుపు తిరిగాక ఒక మారు అటు ఇటు చూసాడు వెంటనే బేక్ పాకెట్ లోంచి సిగరెట్ పేకట్టు తీసి ఒక సిగరెట్టు వెలిగించు కున్నాడు గుప్పు గుప్పు మని పొగ వదులుతూ విలాసంగా ముందుకు నడిచాడు

ఉన్నట్టుండి ఓ ఇంటి ముందు అతడి కాళ్ళకు బ్రేకులు పడ్డాయి కాలుతున్న సిగరెట్ పీకను నేల మీద పడేసి బూటుకాలతో కసిగా మట్టాడు దగ్గర్లో వున్న కిళ్ళీ బడ్డీలో సోడా త్రాగి బల్ల మీద చతికిల బడ్డాడు అతడి చూపంతా ఆ ఇంటి మీదే వుంది

ఒక ముసలాయన ఆ ఇంట్లోంచి బయటి కొచ్చి రెండు రిక్షాల్ని ఎలిచాడు

మం మాకు శలవ్ రమణయ్యగారూ రిక్షా లెక్కారు ఆ ఇంటికి వచ్చిన వ్యక్తులు

మంచిది మీ ఉత్తరం కోసం ఎదురు చూస్తూ వుంటాం చేతులు జోడించాడు రమణయ్య

రిక్షాలు కదిలాయి

రమణయ్యగారమ్మాయి సరోజ గుమ్మం దగ్గర నిలబడి వాళ్ళు వెళుతున్న వైపు కన్నార్పకుండా చూస్తోంది

ఆ రోజు పది దాటినా సరోజ కాలేజీకి ఎందుకు బయలుదేరలేదో అర్ధమై పోయింది చంద్రానికి

మరుక్షణం సైకిలొకటి అద్దెకు తీసుకుని ఆ రిక్షాల్ని అనుసరించాడు

అవి తిన్నగా ఆర్ టి సి కాంప్లెక్సు చేరుకున్నాయి తెల్లటి గ్లాస్కో పంచె కళ్ళీ లాల్చీలో బారీగా వున్న వ్యక్తి వెడల్పైన వెండి జరీ నీలం కంచి పట్టు చీర కట్టుకుని సైజులో అతడి కేమాత్రం తీసి పోని అతని సతీమణి రిక్షా దిగారు నేవీబ్లూ ప్యాంటు తెల్లని పాలిస్టర్ శ్లాక్ దరించిన సుమారు పాతికేళ్ళున్న కుర్రా డొకడు మరో రిక్షాలోంచి దిగాడు ముఖం చూస్తే అతడు వాళ్ళబ్బాయని సులభంగా చెప్పేయవచ్చు

చంద్రం హడావిడిగా సైకిల్ స్టాండులో పెట్టి లోపల కెళ్ళే సరికి వాళ్ళు బల్ల మీద కూర్చుని బస్సుకోసం నిరీక్షిస్తూ వుండడం కంట బడింది అప్పుడే వాళ్ళబ్బాయి లేచి ఎన్క్వయరీ ఆఫీసు వైపు వెళ్ళాడు

వాళ్ళతో మాట్లాడటానికి ఇదే మంచి సమయమనుకున్నాడు చంద్రం

నమస్కారమండీ చేతులు జోడించాడు చంద్రం

తేరిపార చూసాడు గ్లాస్కో పంచాయన

మీరు రమణయ్యగా రమ్మాయి సరోజను చూడటాని కొచ్చారు కదూ

ఔను నువ్వు చంద్రం వంక సందేహంగా చూసాడా వ్యక్తి

రమణయ్యగారు స్వయాన మా మేనమామ

విన్నావా జానకీ ఈ అబ్బాయి రమణయ్య గారి మేనల్లుడట పరధ్యానంగా వచ్చే పోయే బస్సుల్ని చూస్తున్న భార్యతో అన్నాడాయన

అలాగా కూర్చో బాబూ కొద్దిగా జరుగుతూ అన్నది జానకమ్మ

మరి రమణయ్య తనకీ వూళ్లో బంధువులెవరూ లేరన్నాడే

అలా అనకపోతే మరింకేమంటాడు? ఇంతకూ మీకు అమ్మాయి నచ్చిందా? అదుర్దా అణచుకో లేక అడిగాడు చంద్రం

అమ్మాయికేం నాయనా లక్షణంగా వుంది అన్నది జానకమ్మ

పైగా బి యస్ స చదువుతోంది భార్య మాటలకు వంత పాడాడతడు

కట్నం అదీ

అతని పరిస్థితి చూస్తూ వుంటే పెద్దగా కట్న కానుకలిచ్చుకో లేని వాడిలానే కనిపిస్తున్నాడు ఐనా ఇన్నాళ్ళకు అబ్బాయికి నచ్చిన ఎల్ల తారసపడింది అందుకే ఈ సంబంధం ఖాయం చేసుకోవాలనుకుంటున్నాం

నెత్తి మీద పిడుగు పడ్డట్టైంది చంద్రానికి

మీవాడు ఏం చేస్తున్నాడు?

హైస్కూల్లో సెకండరీ గ్రేడ్ అసిస్టెంటుగా పని చేస్తున్నాడు

చక్కటి వుద్యోగం చదువు అన్నీ వున్న మీ అబ్బాయికి ఇంతకంటె మంచి సంబంధం దొరకలేదా? యగతాళి ధ్వనిస్తోంది చంద్రం మాటలలో

అతడి మాటలకు వారి మొహం మాడిపోయింది

మీకు తెలియక గోతిలో పడిపోతున్నారు కొంపతీస తాంబూలాలు కూడా పుచ్చేసు కున్నారా ఏమిటి? మిగిలిన తన సందేహాన్ని నివృత్తి చేసుకోడానికి ప్రశ్నించాడు చంద్రం

ఇంకా లేదు ఐనా నువ్వనేదేమిటో మాకేమీ అర్థం కావడం లేదు ముఖం అదోలా పెట్టి అన్నాడు గ్లాస్కో పంచాయన

ఇందులో అర్థం కాకపోవడానికేముంది సరోజ క్యారక్టరు మంచిది కాదు ఈ వూళ్ళో అమెకు ఎందరితోనో సంబంధముంది మీరు కేవలం

కళ్యాణ ఘడియ

అమ్మాయి అందం మాత్రమే చూస్తున్నారు అమె చరిత్ర మీకు తెలీదు ఆమెలో ఏ లోటూ లేకపోతే నేనే అమెను పరిణయ మాడే వాడిని

ఔను మేనరికం ఎవరు కాదుకుంటారు మాకీ విషయాలేమీ తెలియక

ఎలా తెలుస్తుంది చెప్పండి కనీసం మీరీ వూళ్ళో ఎవరినైనా భోగట్టా చేసారా? లేదు అందుకే ఆ సంబంధం మీద అంత మొగు చూపుతున్నారు దారిన పోతున్న ఏ దానయ్య నడిగినా ఆమె సంగతి చెప్తాడు కూతురి బండారం ఎక్కడ బయట పడిపోతుందో నన్న బెంగతో దూరపు సంబందాలు చూస్తున్నాడు రమణయ్య

చంద్రం మాటలకు నోరు వెళ్ళబెట్టింది జానకమ్మ

ఇంతకు నువ్వేం చేస్తున్నావు బాబూ ఉండబట్టలేక అడిగాడామె భర్త

ఇన్‌కమ్ టాక్స్ ఇన్స్పెక్టరుగా పని చేస్తున్నాను నమ్మేటట్టు ఎంతో నమ్రతగా సమాదాన మిచ్చాడు చంద్రం

సమయానికొచ్చి అపద్బాంధవుడిలా మమ్మల్ని అదుకున్నావు లేకుంటే మేము పప్పులో కాలేస వుండే వాళ్ళం నీ సహాయానికి మా కృతజ్ఞతలు అన్నది జానకమ్మ

అంతమాటెందుకు లెండి మీరు రొంపిలో పడబోతున్నారని తెలిస వుండబట్ట లేక వాగేసాను ఒక రకంగా నాదీ తప్పేననుకోండి వంద అబద్ధాలాడైనా ఒక అదపల్ల పెళ్లి చెయ్యమన్నారు కాని నేను ఒక నిజం చెప్పి ఒక అమ్మాయి సంబంధం చెడగొడుతున్నా నేమో నని బాధగా వుంది

అలా అనుకోకు బాబు నిజం చెప్ప మాకెంతో మేలు చేసావు అన్నారాదంపతులు

వస్తానండి నా బస్సుకి టైమయింది

వారివద్ద శలవు పుచ్చుకుని సైకిల్ స్టాండ్ వైపు నడిచాడు చంద్రం

నన్ను కాదని ఎక్కడకు వెళతావు సరోజా? మోజ పడి పెళ్లి చేసుకుంటానంటే తిరస్కరించావు అవమాన పరిచావు నీ అంత అందగత్తె ఈ లోకంలోనే వుండదని విర్రవీగావు నీకు ఈ సంబందమే కాదు ఏ సంబంధం కూడా అవకుండా చేయక పోతే నా పేరు చంద్రం కాదు అంటూ మనసులో ప్రతిన పూనాడు


★ ★ ★ ★ ★

సరోజ చంద్రం ఇంటర్ వరకు క్లాస్ మేట్సు ఐతే ఇంటర్ మిడియేట్‌లో నాలుగు దండయాత్రలు చేస అక్కడే వుండిపోయాడు చంద్రం సరోజ మాత్రం బాగా చదువుకుంటూ బి యస్ స ఫైనల్‌కి చేరుకుంది గుండ్రటి ముఖం తీరైన కనుముక్కు ఎర్రటి శరీర ఛాయలో నగ నట్రా ఏమీ పెట్టుకోక పోయినా మిలమిలా మెరిస పోతూ ఎంతో అకర్షణీయంగా ఉండే రూపం అమెది

కాలేజీలో క్లాసులెగొట్టి మ్యాట్నీలకు చెక్కేయడం అడపల్లల్ని టీజ్ చెయ్యడం చంద్రం హాబీలు అందుకే అతడంటే సరోజ కసహ్యం అమె అందానికి అకర్షితు డైన చంద్రం మాత్రం అమెకు చేరువవాలని అమెను పెళ్లి చేసుకోవాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు ఒక అడది అతడిని నిరాదరణ చేయడంతో అతడి అహం దెబ్బతింది ప్రతీకారం వాంచించిందతడి మనసు అప్పటి నుండి అమెపై కక్ష పెంచుకున్నాడు సమయం చూస అమెను దెబ్బ తీయాలని తలచాడు సరోజకు వచ్చిన ఒక మంచి సంబందాన్ని చెడగొట్టి నందుకు ఇప్పుడతని మనస్సెంతో తేలిక పడింది


★ ★ ★ ★ ★

ఒక రోజు సాయంత్రం చంద్రం మిత్ర బృందంతో ఊరంతా తిరిగి ఇంటి ముఖం పట్టాడు అలవాటు ప్రకారం సరోజ ఇంటి వైపు చూశాడు అరోజు అమె ఇంటి ముందు ఎన్నో కార్లున్నాయి లోపల బేండు మేళం ప్రతిధ్వనిస్తోంది ఎప్పుడూ నిశ్శబ్దంగా కళా విహీనంగా కనిపించే అ ఇల్లు ఆ రాత్రి రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరింపబడి బంధు మిత్రులతో కళకళలాడు తోంది



ధర్మపథం

భక్తిపారవశ్యం



విశిష్టాద్వైత మతంలో జ్ఞాన కర్మ యోగాల కంటె భక్తి మార్గానికే ప్రాధాన్యం అందులోనూ భగవత్సేవయే నవ విధభక్తులలోనూ ముఖ్యంగా పరిగణింపబడింది పరమ భక్తాగ్రేసరులైన తన్నిద్దరాళ్వారులు సేవ్య సేవక భావాన్నాశ్రయించే భగవత్సాయుజ్యాన్ని పొందగలిగారు ఆ భక్తి పారవశ్యానికి కులశేఖరాళ్వారుల వృత్తాంతం తగిన ఉదాహరణ

కేరళ దేశాధిపతియైన కులశేఖరులు జనక మహారాజును పోలిన వారు జనక మహారాజు యోగ మార్గాన్ని అవలంబిస్తే కులశేఖరులు భక్తినే ఆశ్రయించి ఆ భావం వల్ల తరచుగా పరవశత్వం పొందుతూ ఉండేవారు భక్తులను దైవ సమానులుగా భావించి నిత్యమూ తమ వద్దకు వచ్చిన విష్ణుభక్తులను సత్కరించడం విధిగా పెట్టుకొన్నారు భగవత్సేవయే ఆయన లక్ష్యం రాజ్య భోగాల పయి ఆసక్తి లేనేలేదు రాజ్య కార్య నిర్వహణకు ప్రజా పాలనకు కొద్ది కాలాన్నే ప్రత్యేకించే వారు

భక్తి ఎక్కువైన కొద్దీ శ్రీరంగానికి వెళ్ళి శ్రీరంగనాథుని సేవ చేస్తూ అక్కడనే ఉండిపోవాలని ఆయనకు కోరిక కలిగింది ఆయన రాజ్యాన్ని విడిచి వెళ్ళిపోతే అరాచకం ఏర్పడుతుందని మంత్రులు చాలా భయపడి ఉపాయం ఆలోచించి ఆయన ప్రయాణాన్ని ఆపి వేస్తూ ఉండేవారు వారు ప్రతి దినమూ ఒక విష్ణుభక్తుణ్ణి ఆయన దర్శనానికి రప్పించే వారు ఆ భక్తుని కిచ్చే ఆతిథ్యంతోనూ అతనితో జరిపే ఇష్టాగోష్ఠితోనూ ఆ రోజు గడిచిపోయేది ఇలా ప్రతిదినమూ జరుగుతూ ఉండడం వల్ల ఆయని శ్రీరంగ ప్రయాణం వాయిదా పడుతూనే ఉండేది

ఆ రాజశేఖరుడు నిత్యమూ రామాయణ కాలక్షేపాన్ని వింటూ భక్తి పారవశ్యం చెందేవాడు ఒకనాడు ఖర దూషణవధ కథా ఘట్టాన్ని వింటున్నప్పుడు

చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమ కర్మణామ్
ఏకశ్చ రామో ధర్మాత్మా కథయుద్ధం భవిష్యతి

అనే శ్లోకం విన్నప్పుడు క్రూరకర్ములైన పద్నాలుగు వేల మంది రాక్షసులతో రాముడు ఒంటరిగా ఎలా యుద్ధం చెయ్యగలడు? – అన్న సందేహం ఆయనకు కలిగింది భక్తిపారవశ్యం వల్ల శరీరం మరచిన ఆ ప్రభువు – శ్రీరామునికి సహాయంగా వెళ్ళుటకు సేనలను సిద్ధం చెయ్యవలసినదని మంత్రులకాజ్ఞ యిచ్చాడు ఆ సమయంలో ఏమి చెప్పినా ఆయన తల కెక్కదు సరే అని మంత్రులు వెళ్ళి ఒక భటుని చెవిలో ఏమో చెప్పి ప్రభువు సన్నిధికి పంపారు వాడు ప్రభువు వద్దకు వచ్చి చేతులు జోడించుకొని ప్రభూ! శ్రీరాముల వారు ఆ రాక్షసుల నందరినీ సంహరించి ఇప్పుడే పర్ణశాలకు పోయి సీతా మహాదేవితో కూడా క్షేమంగా ఉన్నారు ప్రభువులు చిత్తగించాలి అని మనవి చేశాడు

ఆ మాటలు విని కేరళ దేశాధిపతి పరమానందభరితుడై అయితే ఇక సేనలను సిద్ధం చేయించనక్కర లేదని మంత్రులకు నా ఆజ్ఞగా చెప్పు అని ఆ భటుణ్ణి పంపి వేశాడు

–బులుసు వేంకటరమణయ్య

కొంప తీసి సరోజకి పెళ్ళి పోతోందేమో! భయంకర మైన ఆ ఊహకు అతని గుండెల్లో ఉన్నట్టుండి అగ్ని పర్వతాలు బ్రద్దలయ్యాయి తడబడుతున్న అడుగులతో లోనికి ప్రవేశించాడు చంద్రం గుమ్మంలో రిసెప్షన్ కమిటీ రిసీవు చేసుకుని మంచి గంధం అందించి అత్తరు జల్లి ఆహ్వానించింది

రంగురంగుల బల్బులు మామిడి తోరణాలతో పెళ్ళి పందిర అత్యంత శోభాయ మానంగా ప్రకాశిస్తోంది సరోజ చెంత కూర్చున్న వరుడెవడా అని జాగ్రత్తగా పరిశీలించాడు పెళ్ళి కొడుకు జానకమ్మ గారి కొడుకు మాత్రం కాదు ఐతే అంత తొందరలో తనకు తెలీకుండా ఇంత పెద్ద సంబంధం సరోజకెలా కుదిరి పోయిందో తెలియక ఎచ్చెక్కిన వాడై జుట్టు పీక్కున్నాడు చంద్రం అక్కడ వాడి అవస్తను గమనించే వారెవరూ లేరు మంగళ వాయిద్యాల మధ్య మాంగల్య ధారణ జరిగి పోయింది

రమణయ్య చాలా అదృష్టవంతుడు కట్నమిచ్చుకునే స్తోమత లేకపోయినా చక్కని సంబంధం చేసాడు అన్నారెవరో పెళ్ళిపందిట్లో

నిజమే ఆ మధ్య ఏదో సంబంధం వచ్చింది పెళ్ళికొడుకు స్కూల్లో టీచరంట అది స్థిరమై పోతుందనే చెప్పాడు అంతలోనే వాళ్ళకేమొచ్చిందో సంబంధం ఇష్టం లేదని చేసుకోమని చెప్పేసారట అదీ ఒకందుకు మంచిదే అయింది దానిని తలదన్నిన సంబంధం స్థిరపడింది పెళ్ళికొడుకెవరో తెలుసా ? అన్నాడు మరొకడు


తెలీదన్నట్టు ముఖం పెట్టాడు మొదటి ఆసామి

ఐ ఏ యస్ ఆఫీసరంట

అలాగా అందుకే పెళ్ళికి ఇంతమంది ఉన్నతాధికారులు హాజరయ్యారు

ఆ మాటలు చెవిలో పడ్డ చంద్రానికి మతిపోయింది సరోజకి ఇంత మంచి సంబంధం అవడానికి పరోక్షంగా తనే కారణమవడంతో ఎచ్చెక్కినట్లింది

ఆషాక్ నుండి తెరుకునే లోపల వధూవరులను ఆశీర్వదించ మన్నట్టుగా తన చేతిలో అక్షతలుంచారెవరో □



దూరదర్శనం

లత

ఇంద్ర దనుస్సు

స్నేహం – కథ మాటలు యర్రంశెట్టి శాయి– ఇద్దరు స్నేహితులు– ఒకడు గుమాస్తా అందుకని బాగ్యవంతుడి బార్య ఎంత ఇన్సల్టు చేయాలో అంతా చేస్తుంది– కాని బాగ్యవంతుడికి కిడ్నీ మార్చాల్సివస్తే గుమాస్తా స్నేహితుడే అదుకుంటాడు– కథ పాత కథే గాని బాగానే ఉంది

మొగుడూ పెళ్ళాలు

ఈ సినిమాలో రెండు కట్సూ– అరగంట కరెంటు పోవటం జరిగింది ఈ సినిమా కిందటి తడవ కూడా ఘోరంగా పాడయింది– అదట్లా ఉంచి – కుటుంబాలు టి వి చూసేవేళ– ఆడవాళ్ళు వంట చేసుకునే వేళ ఆదరా బాదరా ఆపీసు కెళ్ళిన మొగవాళ్ళు సాయంత్రం తిరిగ్గా పేపరు చూసే వేళ ఎల్లలు పరీక్షలకి చదువుకునే వేళ ఇక నుంచి రోజూ కరెంటు తీస్తారట ఇది బరించలేని ఘోరం ఈ ఒక్క పాయింటూ చాలు పాలక పార్టీ ప్రతి ఎన్నికలోనూ ఓడిపోవటానికి ప్రజలు నీళ్ళులేక అల్లాడు తున్నారు ఇప్పుడు గాలి (పాను) లేక అల్లాడుతారు– సారీ శాటిలైట్ పోయింది– అంటున్నారు

గుడియెట్టం

మళయాళీ సినిమా అసమర్ధుడైన మగవాడు క్రమేణా నిజమైన సమర్ధుడైన మగవాడుగా మారటం ఇందులో కథ ఆదూరు గోపాలక్రిష్నన్ డైరెక్టర్ కేరళ ఆచారాలూ– రోడ్డు పక్క న కొబ్బరి చెట్లూ మధ్య మధ్య సెలయేళ్ళూ దేవాలయంలో పూర్ణకుంబాలూ అసలు పూర్ణకుంబాలే సినిమా అంతా డైరెక్షన్ గొప్పగా ఉంది

సాయంత్రం సీతా ఔర్ గీతా– మంచి సినిమా వస్తుండగా రెండు అరగంటల పాటు కరెంటు పోయింది– సినిమా బాగుంది

ఉగాది పాటలు

ఉగాది అరుదెంచింది ఉగాదికి స్వాగతం పాటతో ఇవ్వడం మంచిదే కాని కొండలలో వనాలలో కోయిల కూతలు వినిపించాయని ఆ అమ్మాయి పాడుతోంది ఎక్కడిదో గూడులేని ఒంటరి కోకిల చెడిపోయిన ఈ కాలానికి చివరి గుర్తులా మా ఇంటిదురుగా ఉన్న ఒక బాదం చెట్టు మీద కూర్చుని ఆకలి కాకులు మరింత తొందరగా కూస్తోంది బాదం చివుళ్ళు కూడా ఈ కాలం కోకిళ్ళు తింటున్నాయి కాకులు

కట్నంలేని కల్యాణం

నాటిక ఏదో ఓ మాదిరిగా ఉంది కట్నం ఇస్తానని మామగారూ– వద్దని అల్లుడూ చివరికి అల్లుడు కట్నం తీసుకోడు ఇదీ కథ

సుదారాణి ఆంధ్ర నాట్యం– బాగానే ఉంది నాట్యం అంటే ఎలర్జీ వస్తోంది జనానికి ఎలర్జీ అలా ఉంచితే నాట్యం బాగానే ఉంది

బుచ్చిబాబు

– నాటిక ఈ బుచ్చిబాబుకి టైటిల్సులో ముందుగా భూత ప్రేత పిశాచాల ఎఫెక్ట్సు ఇచ్చి ఆ తరువాత టైటిల్సు ప్రారంబిస్తున్నారు– పాటలో గులాబి కన్నుల ప్రయోగం ఒకటి చేయకూడదని కాదు గాని బుగ్గల్నీ పెదవులకీ మరి ఏ రంగు వేస్తాడు రచయిత? హైదరాబాద్ నించి వస్తున్న నాటకాల్లో ఇది గుడ్డిలో మెల్ల క్లోజప్పు ఒక కంటికి ఇవ్వటం కొన్ని మూలుగుల బాగ్రౌండ్– చివరలో జంద్యాల రెండు జోకులేసి కొంచెం వ్యాఖ్యానించడం ఫరవాలేదు ఢిల్లీ వారు కళాత్మకమైన మూవీస్ హైద్రాబాద్‌కి ఇస్తున్నట్టు లేదు ఒకవేళ అలాటి అబిప్రాయం ఉంటే లేట్ నైట్‌లో ఇస్తే నిద్ర ఆపుకోలేక సినిమా మీద ఆశతో మేలుకుని అన్నం అరగక ప్రజలు బాద పడాలి అన్నట్టు నిన్న అనగా పండగనాడు కరెంటు పోలేదు అన్నగారి శుబ దర్శన మహాబాగ్యం వారి ఆరు కోట్ల తెలుగు వారికీ లబించింది– రోజూ రెండు అరగంటలు తీసేసి తెలుగువారి 2 గంటల ప్రోగ్రాంలోనూ ఒకగంట అందకుండా చేస్తున్నారు శ్రీ వారికి టి వి అంటే మంట అయినా తెలుగు సోదరులకి ఇంత అన్యాయం చేయడం సమంజసం కాదు టి వి కి ప్రజలు అలవాటు పడుతున్నారు సినిమాలు చూడకుండా అనే అద్భుతమైన మెరుపు ఊహ వారికి కలిగి ఇలా టి వి ని చూడకుండా చేస్తున్నారు ఎన్నాళ్ళు ఇలా?

సెలవు కావాలి

నాటకం – ఇందులో నటీనటుల ఉచ్చారణ బాగుంది ఆపీసులో సెలవు దొరకదు పెళ్ళి చేసుకుంటామంటే సెలవు ఇస్తాడు ఆఫీసరు ఆ ఆఫీసరు చాలా చక్కగా సహజంగా నటించాడు ఈ రోజు కరెంటు ఒక అరగంట ముందుగా పోయి ఈ నాటిక జరుగుతుండగా వచ్చింది ఇది కొత్త మార్పు– మళ్ళీ కరెంటు గోవిందా!


శుబహ్

అవన్ అనే తమిళ నవల ఆదరంగా వస్తున్న సీరియల్– డ్రగ్ ఎడిక్ట్సు అయిన విద్యార్థులిద్దరూ– మరో అమాయిక విద్యార్థి అప్పుకి మరో విద్యార్థినికీ అలవాటు చేసి విజయం సాదించినట్టు షేక్‌హాండిచ్చు కుంటారు పోలీసు ఆపీసరుకి క్లూ అందనివ్వడు హాస్పటల్లో ఉన్న విద్యార్థి అంత సుఖకూ ఈ వారం అయింది

ఇదివరకు జాతీయపక్షిగా నెమలిని డిక్లేరు చేశారు అన్నగారు పాలపిట్టను రాష్ట్రీయ పక్షిగా ఎప్పుడు డిక్లేరు చేశారో మరి? ఈనాడు వన్య ప్రాణుల రక్షణ అన్న కార్యక్రమంలో అన్నారు పాలపిట్ట ప్రస్తుతం మన తెలుగు పక్షి అన్నట్టు పాలపిట్ట అంత బాగుండదు రామచిలుక పలుకుతుంది దాన్ని చేస్తే పోలా? అన్నా నేను చిలకమ్మను అంటుంది చక్కగా

వార్తలు

కల్పకం విద్యుచ్ఛక్తిని తమిళనాడు మనకి ఇవ్వలేదని మనం అనుకోటం ఎంత తెలివి తక్కువ వాళ్ళకి పరిశ్రమలు ఉన్నాయి మనల్ని తెలుగు గంగ అడగకుండా ఇదో ఎత్తుగడలా ఉంది □



హైదరాబాద్ నోట్‌బుక్

ఉగాదినాడు కళాకారులకు సన్మానం

తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహణలో రవీంద్రబారతిలో జరిగిన ప్రబవ ఉగాది వేడుకలు ప్రేక్షకులను బాగా ఆనందపరిచాయి ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉగాది శుబాకాంక్షలు తెలుపుతూ తాను కేవలం గుడిలో అర్చకుని వంటి వాడినని మానవసేవే మాదవ సేవ అనే విశ్వాసంతో సేవ చేస్తున్నవాడినని ఈ సేవలో ప్రజలందరి సహకారం కోరుతున్నానని అన్నారు రాష్ట్ర పరిపాలన గొప్ప కళ అని న్యాయమైన ఎగుడు దిగుడు లేని సంఘాన్ని నిర్మించే ఉద్దేశంతో ముందుకు సాగిపోతున్నానని అన్నారు తాను మొదట బారతీయుడనని తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని రక్షిస్తూ బారతదేశ వైబవాన్ని గానం చేస్తానని అన్నారు ఉత్సవానికి సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు ప్రారంబంలో తెలుగువిశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ తూమాటి దోణప్ప ముఖ్యమంత్రికి ప్రేక్షకులకు స్వాగతం చెబుతూ తెలుగు విశ్వవిద్యాలయం విద్యారంగ కార్యక్రమాలు ఈ విద్యా సంవత్సరం నుంచి పెద్ద ఎత్తున ప్రారంబమవుతాయని అన్నారు వేదాశీర్వాదాలతో ప్రారంబమయిన ఈ ఉత్సవంలో సుప్రసిద్ధ పౌరాణికులు శ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు రాష్ట్రం కష్టాలను గట్టెక్కి వైబవాభ్యుదయ సంవత్సరంలో ప్రవేశిస్తున్నదని రాష్ట్రం స్వర్ణోత్సవ దశకంలో ప్రవేశిస్తున్నదని తగినంత వాన కురుస్తుందని అబివృద్ధి పథకాలు కొనసాగుతాయని క్షీరోత్పత్తులు లాబదాయకంగా ఉంటాయని అన్నారు రాష్ట్ర బడ్జెట్‌లోని లోటు ప్రబుత్వ పథకాలకు అడ్డు రాదని దరలు పెరగడం కూడ తగ్గదని ఆయన అన్నారు ఎదప ముఖ్యమంత్రి శ్రీ రామారావు వివిద రంగాలలో ప్రముఖులయిన వారిని సన్మానించారు వీరిలో ప్రత్యేక సన్మానితులు, సన్మానితులు, ఉత్తమసాహిత్య ప్రక్రియలకిచ్చే బహుమతి ప్రణాళిక కింద బహుమతి విజేతలు, ఎండోమెంట్ల పక్షాన బహుమతులు పొందినవారు ఉన్నారు. ప్రత్యేక సన్మానితులు వీరు.

శ్రీయుతులు పీసపాటి నరసింహమూర్తి. ఈయన తెలుగు నాటక, సుమవనవాటిలో సురభిళించే నవరస సంపుటి, నేటి రంగస్థల కళాకారులలో మేటి. ఈయన బొబ్బిలి తాలూకా వంతరాం అగ్రహారంలో జన్మించారు. శ్రీకృష్ణ పాత్ర పోషణలో అనన్యసామాన్యంగా రాణించారు. నటచక్రవర్తి వంటి బిరుదులు పొందారు.

షేక్‌నాజర్. బుర్ర కథ అంటే ఆంధ్ర ప్రజలు నాజర్‌నే స్మరిస్తారు. నాజర్ అంటే బుర్రకథ స్ఫురిస్తుంది. కళాదేవత మనకిచ్చిన అపురూపమయిన నజరానా షేక్ నాజర్ బుర్రకథ గానా ఈయన గుంటూరులో జన్మించారు 40 సంవత్సరాల క్రిందే ఖ్వాజా అహమద్ అబ్బాస్ ఈయన బుర్ర కథ విని చూచి ఆశ్చర్యపడి వేనోళ్ల పొగిడారు బారతప్రబుత్వం పద్మశ్రీ బిరుదంతో గౌరవించింది

బాపు తెలుగు తమిళ కన్నడ కేరళులు బాపుగాఎరిగిన సత్తిరాజు లక్ష్మీనారాయణ గీతలతో గిలిగింతలు పెట్టించే వ్యంగ్య చిత్రకారులు నర్సాపూర్‌లో జన్మించారు న్యాయశాస్త్ర పట్టబద్రులు చిత్ర కళ నుంచి చలనచిత్రరంగంలో ప్రవేశించి ఖండఖండాంతరాలలో తెలుగువారి వెలుగు కేతనాన్ని ఎగురవేశారు ద్వారం బావనారాయణ సంగీత సరస్వతి గళసీమన తళుకులీను తారామణిహారం శాస్త్రీయ సంగీత సాదానికి ద్వారం ఈయన కీర్తిశేషులు శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారి కుమారులు సంగీత సాదన బోదన పరిశోదనలు ముప్పేటగా రూపుగొన్నవారు సంగీత కళాప్రపూర్ణ మున్నగు బిరుదులు పొందారు నటరాజ రామకృష్ణ తెలుగు నృత్య నాట్య కళా మందిరానికి మణిదీపం ఈయన ఈయన ఇండోనీషియాలోని బాలి ద్వీపంలో జన్మించారు ప్రపంచంలోని వివిద నృత్యాలలో నిష్ణాతులు 32 నృత్య గ్రంథాలు రచించారు బారత కళాప్రపూర్ణ కళాప్రవీణ వంటి బిరుదాలు డాక్టరేట్లు పొందారు నేరెళ్ల వేణుమాదవ్ బహు ధ్వనులను ఏకగళంలో పలికించే యావత్ప్రపంచాన్నే అయ్యారే అనిపించే అపూర్వ కళావిరాట్ ధ్వన్యనుకరణ సమ్రాట్ వరంగల్లులో జన్మించారు పట్టబద్రులయ్యారు ప్రపంచ పరివ్యాప్తంగా ప్రదర్శనలిచ్చారు రాష్ట్ర విదాన పరిషత్తు సభ్యులయ్యారు కళాప్రపూర్ణ కళాప్రవీణ వంటి డాక్టరేట్లతో సన్మానితులయ్యారు ఈ ఆరుగురూ ప్రత్యేక సన్మానితులు వీరిని ముఖ్యమంత్రి ఐదువేల రూపాయల నిదితో విలువైన కాశ్మీర్ శాలువతో చందన పుష్ప ఫలతాంబూలాలతో సత్కరించారు సామాన్య సన్మానితులు వీరు వీరిని ముఖ్యమంత్రి వేయిన్ని నూటపదార్లతో శాలువ పల పుష్ప తాంబూలాలతో సత్కరించారు

కుమారి ఉమామహేశ్వరి ఈమె కపిలేశ్వరపురంలోని సర్వారాయ హరికథా పాఠశాలలో శిక్షణ పొందారు దేవ బాషలో హరికథ చెప్పడం ఈమె విశిష్టత దేశవిదేశాలలో ప్రదర్శనలిచ్చారు అబిజ్ఞాన శాకుంతలం కుమారసంబవం కథా గానాలు చేయడంలో ఈమె ప్రవీణులు

శ్రీమతి చిందుల ఎల్లమ్మ అతి ప్రాచీనకళా రూపమయిన యక్షగానం క్షయం కాకుండా దానికి శ్రీరామ రక్షగా నిలిచిన ఉత్తమ కళానేత్రి ఈమె బాసరలో జన్మించారు దేశవిదేశ ప్రముఖుల మన్ననలు పొందారు

కళాకృష్ణ నవ జనార్దనంలో దినదిన ప్రవర్ధమానమయి పదహారు కళలతో విలసిల్లే ఒక కళా తృష్ణ కళాకృష్ణ అబినవ సత్యబామా బిరుదాంకితులు (కళాకృష్ణను గురించి ఇదివరకే హైదరాబాద్ నోట్‌బుక్ వివరాలు తెలిపింది) ఈయన శ్రీ నటరాజ రామకృష్ణ శిష్యులు స్త్రీ వేషదారణలో నవజనార్దన నృత్యంలో నిపుణులు ఒక దశాబ్దిలో ఎనిమిది వందలకు పైగా ప్రదర్శనలిచ్చారు మదుర లాస్య కళా నిది వంటి బిరుదులు పొందారు

షేక్‌ఖాజా సాహెబ్ ప్రకాశం జిల్లాలో జన్మించారు హరికథా గాన కళాకోవిదులు

గుర్రం చెన్నారెడ్డి ప్రకాశం జిల్లా కంబం తాలూకా

ప్రబవ ఉగాదినాడు కవిపండిత కళాకారుల సన్మాన సబలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు



హైదరాబాద్ నోట్‌బుక్

రంగాపురంలో జన్మించారు శతాధిక నాటక పాత్ర పరిపోషణ ధురంధరులు ఏకపాత్రాభినయ సంశోభితులు నాటక రచన నటన దర్శకత్వమనే త్రిరంగాలలోను త్రివిక్రములు బొంతలకోటి జగన్నాథం బామాకలాపం గొల్ల కలాపం అనే పేర్లతో వ్యవహృతమయ్యే తూర్పు భాగవత కళలో నేర్పరులు బొబ్బిలి మండలంలో జన్మించారు సంగీత సత్యభామ వంటి బిరుదులు పొందారు ఎలకా నరసింహమూర్తి ప్రఖ్యాత చిత్రకారులు బి వి పట్టాభిరామ్ సుప్రసిద్ధ ఇంద్రజాలికులు జాదూరత్న కళాప్రవీణ డాక్టరేట్లు పొందారు చేబ్రోలు బాల వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రి వృత్తితో న్యాయవాదులు ప్రవృత్తితో జ్యోతిశ్శాస్త్రజ్ఞులు దైవజ్ఞ సార్వభౌమాది బిరుదులు పొందారు శ్రీమతి భద్రకాళి పేరు భద్రకాళేగాని రూపంలో బాలా త్రిపురసుందరి బుర్ర కథలో ప్రవీణ విభూతి భవానీలింగం పగటి వేషాలలో శేముషీధురంధరులు షేక్ మస్తాన్ సాహెబ్ తెలుగు నాటకరంగంలో హాస్య పాత్రల పోషణలో ప్రశంస లందుకొన్నవారు శ్రీమతి జంపాముత్యం విజయనగరంలో జన్మించిన ఈమె ఆంధ్ర నాట్య సంప్రదాయ నృత్య నిపుణురాలు వివిధ రాజాస్థానాలలో సన్మానాలు పొందారు ఈమని రామయ్య డోలు వాద్య నిపుణులు డోలు సార్వభౌమాది బిరుద విరాజమానులు శిష్ట్లా రామకృష్ణరావు నఖచిత్ర కళాబ్రహ్మాది బిరుదరాజితులు మడుగుల రాములు ఆదిలాబాదు జిల్లాలో జన్మించారు డప్పు వాద్యకోవిదులు గడుపూటి లక్ష్మయ్య చౌదరి హరికథా కళా సంపదను సుసంపన్నం చేసినవారు అనంతపురం జిల్లా కణేకల్లు మండలంలో జన్మించారు లక్ష్మీకాంత్ మోహన్ వివిధ జానపద కళా నిష్ణాతులు ఆంగ్లంలోను హరికథ బుర్రకథలు చెబుతారు కర్నాటి లక్ష్మీ నరసయ్య ఉత్తమనటులు ఉదాత్తప్రయోక్తలు ప్రజానటుడు వంటి బిరుదులు పొందారు శ్రీమతి మద్దూరి విజయలక్ష్మి ప్రముఖ రంగస్థల నటి చిరుమామిళ్ల వేంకటేశ్వరరావు హావభావ భ్రుకుటీ ప్రకటన ధురీణులు సహస్రాధిక ప్రదర్శనలిచ్చారు డింగరికోవెల్ కందాళై శ్రీనివాసాచార్యులు వృత్తి ప్రాచ్య లిఖిత భాండాగారంలో సంస్కృతభాషా పండితులైనా ప్రవృత్తి చిత్రకళ డి వై సంపత్కుమార్ జానపద కళా నిపుణులు జాలరి నృత్యంలో ప్రముఖులు శిష్ట్లా సత్యనారాయణ రాజశేఖరం సంగీత విద్వాంసులు సంగీత భూషణ వాగ్గేయకార రత్నాది బిరుదాంకితులు బి వి సత్యమూర్తి ప్రముఖ వ్యంగ్య చిత్రకారులు కె వి సుబ్బారావు వృత్తి చార్టర్డ్ అకౌంటెన్సీ అయినా ప్రవృత్తి సంగీతం అభంగతరంగ మృదంగ కళారంగ మార్తాండులు రేకందార్ సుబ్బారావు తోలు బొమ్మలాటలో సిద్ధహస్తులు గూనపల్లి సూర్యనారాయణ హరికథా గానకళా నిత్య పారాయణులు హరికథా గాన చక్రవర్తి హరికథా కేసరి మున్నగు బిరుదులు గలవారు దీవి హనుమంతాచార్యులు ఆగమ శాస్త్రజ్ఞులు శతాధిక శిఖర ప్రతిష్ఠలు జరిపినవారు 2500 రూపాయల బహుమతి విజేతలు వీరు ఉత్తమ పద్య కావ్యం డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు శ్రీనివాస ప్రబంధం ఉత్తమ వచన కావ్యం తీరా నేను కాస్త ఎగిరిపోయాక కీర్తిశేషులు శ్రీ కుందుర్తి ఆంజనేయులు ఉత్తమ నవల వంశధార శ్రీ బలివాడ కాంతారావు ఉత్తమ కథానికల సంపుటి శివాన్విత శ్రీ వాకాటి పాండురంగారావు ఉత్తమ సాహిత్య విమర్శ ఆధునికాంధ్ర కవితా సమీక్ష ఆచార్య కాకర్ల వెంకట రామ నరసింహం ఉత్తమ నాటికల సంపుటి రేడియో నాటికలు శ్రీ కె చిరంజీవి ఉత్తమ గ్రంథం చరిత్రకెక్కని చరితార్థులు ఆచార్య బిరుదురాజు రామరాజు భూమిపుత్రి శ్రీమతి మాలతీచందూర్ ఉత్తమ సంస్కృత విద్వాంసులు డాక్టర్ వేలూరి సుబ్బారావు ఉత్తమ రచయిత్రి డాక్టర్ నాయని కృష్ణకుమారి ఎండోమెంట్ల పక్షాన వేయినూటపదార్ల బహుమతి పొందినవారు సర్జనాత్మక సాహిత్యానికి బెజవాడ పట్టాభి రామరెడ్డి స్మారక బహుమతి స్వర్గీయ కొసరాజు రాఘవయ్యచౌదరి పరిశోధనకు తిక్కవరపు రామిరెడ్డి స్మారక బహుమతి– శ్రీ తిరుమల రామచంద్ర హాస్య రచన బులుసు బుచ్చి సర్వారాయుడు స్మారక బహుమతి శ్రీ ఆదివిష్ణు జీవిత చరిత్ర రచన ఇల్లిందల సీతారామరావు స్మారక బహుమతి శ్రీ ఐ వి చలపతిరావు ఉత్తమ రచయిత్రికి ఉద్దేశించిన నాళం కృష్ణారావు స్మారక బహుమతి 516 రూపాయలు కుమారి వాసిరెడ్డి సీతాదేవి తర్వాత డాక్టర్ సి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కవిసమ్మేళనంలో 21 మంది కవులు పాల్గొన్నారు వారిని ముఖ్యమంత్రి నూటపదహార్ల శాలువాతో సత్కరించారు అంతకుముందు అష్టదాన విద్యమున్నగు ఎనిమిది గ్రంథాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు తమను ఐదువేల రూపాయలతో సన్మానిస్తామని ఉత్తరం వ్రాశారని కాని వేయినూటపదార్లే ఇచ్చారని ఒకరు ఎర్యాదు చేశారు నేను తెలుగు విశ్వవిద్యాలయం ఉగాది ఉత్సవ బహుమతి నిర్వహణాధికారులను కనుక్కున్నాను అలాటి పొరపాట్లు జరగలేదని ప్రత్యేక సన్మానితులకు మాత్రమే ఐదువేలు ఇచ్చామని ఒకరు తాము గొప్ప కళాకారులు గనుక ప్రత్యేక సన్మానితులలో చేర్చాలని కోరారని అధికారులు తెలిపారు బహుమతి ప్రదానంలో అలాటి అవకతవకలు జరిగాయనడం కేవలం అభాండమని తేలింది నరత్న మని ష్యతి మృగ్యతే హితత్ అంటాడు కాళిదాసు రత్నాలను మనం వెదకి తీయాలి అవి మనను వెదుక్కు రావు రాష్ట్ర ప్రభుత్వం శ్రీమతి చిందుల యెల్లమ్మ శ్రీ విభూతిభవానీ లింగం మడుగుల రాములు వంటి జానపద కళాకారులను వెదికి తెచ్చి సన్మానించినందుకు అభినందిస్తున్నాను

ప్రభవ ఉగాదిరోజు కాకినాడ సూర్యకళా మందిరంలో తూర్పు గోదావరిజిల్లా సాంస్కృతిక మండలి జిల్లా సమాచారశాఖ సంయుక్త ప్రచురణ సమైక్య భారతం కవితా సంకలనాన్ని ఆవిష్కరించి కలెక్టర్ ఎం వి ఎ ఎ శాస్త్రి కి తొలి ప్రతిని అందిస్తున్న పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎం రతన్ స్థానిక మునిసిపల్ ఛైర్మన్ శ్రీ జ్యోతుల సీతా రామమూర్తి కూడా చిత్రంలో ఉన్నారు అష్టావధానం చేసిన అవధాన సరస్వతి శ్రీ పేరాల భరతశర్మను సన్మానిస్తున్న కలెక్టర్ శ్రీ ఎం వి ఎ ఎ శాస్త్రి




ఉపశ్రుతి -

కవి సమ్మేళనం జరుగుతూంది రవీంద్రభారతిలో ప్రభవ ఉగాదినాడు కవులు కొందరు పట్టుకొన్న మైక్‌ను వదలడంలేదు మైరావణులు ఎక్కువయ్యారండీ అన్నారు మిత్రులు వాకాటి పాండురంగారావు వాళ్లెవళ్లు? అన్నాను వాళ్లేనండీ మై(క్)రావణులు మైరావణులు అన్నారు వాకాటి

తిరుమల రామచంద్ర


చౌకరకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య
బోలెడు తేడా ఉంది...అందుకే కొనాలి నాణ్యమైన సర్ఫ్.
"వాడి చూస్తే మీకే తెలుస్తుంది—సర్ఫ్ యొక్క పవర్ ప్యాక్డ్ ఫార్ములా మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుందని".
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి. దీనివల్ల ఎంత ఎక్కువ లాభమో గ్రహించారా మీరు. కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది. పైగా వాటిని సంరక్షిస్తుంది కూడా. అందేత అవి కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి. అంటే ఇంక ఆదాయే ఆదా. అందుకే డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అన్నాను నేను".
సరేగాని, లలితగారూ, ఆ మాత్రమే చాలంటారా మీరు?
"అవ్వే, ఇంకా ఎంతో వుంది! ఒక కిలో చౌక రకం పౌడర్ ఎంత వుంటుందో అంత ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో చౌక రకం పౌడర్ ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట. అంటే సర్ఫ్ నుంచి మీరు మరింత లాభం పొందుతున్నట్టేగా మరి?"
1 కిలో చౌక రకం పౌడర్
½ కిలో సర్ఫ్
అంటే, కొనేందుకు సర్ఫ్‌ని మించినది లేదన్నమాట!
"అందులో సందేహం ఏముంది? సర్ఫ్ మరెంతో తెల్లగా ఉతుకుతుంది. మరే మామూలు పౌడర్లకన్నా రెట్టింపు బట్టల్ని. చౌక రకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య బోలెడు తేడా ఉంది. అందుకే సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది".
Surf

షార్జాకప్ '87: ఒక సమీక్ష



కపిల్‌దేవ్

ప్రపంచ క్రికెట్ రంగములో 'స్వర్గం'గా పేరుకోదగిన 'షార్జా' క్రికెట్ వేడుకలలో అన్ని 'టెస్టు' పోటీలు ఆడే దేశజట్లు పాల్గొన్నాయి. 1984లో 'ఏషియాకప్'తో ప్రారంభము కాబడిన యీ పోటీలు విశేష ఆకర్షణ పొందాయి. వెస్టిండీస్ 1985లో 'రోథమ్స్ కప్', 1986లో 'ఛాంపియన్స్ ట్రాఫీ' పోటీలలో పాల్గొని రెండు సార్లు అఖండ విజయం



రిచర్డ్సన్


పొందినది షార్జాలో ఓటమి ఎరగని జట్టు వెస్టిండీస్ ప్రతిసారి పోటీలో ఒక క్రొత్త క్రికెట్ ధృవతార వెలుగులోనికి యిక్కడ కనిపిస్తున్నాడు ప్రతి పోటీలోను నాలుగు దేశములకు మాత్రము ఆడు అవకాశము యివ్వబడును రౌండు రాబిన్ పద్ధతిలో పోటీలు జరుగును ఒక రోజు యీ పోటీలలో షార్జాలో మొట్ట మొదటి సారిగా యీ సారి ఇంగ్లాండు విచిత్ర పరిస్థితులలో విజయం

డేవిడ్ బూన్



పొందినది. ఇది వరకు జరిగిన పోటీలలో ఇంగ్లాండు ఒకసారి మ్యాచ్ కూడా గెలువు పొందక పోవుట యీసారి కప్ కైవసం చేసుకొనుట అదృష్టం కల్పించిన అవకాశము.

షార్జా పోటీలలో ఇంగ్లాండు, పాకిస్తాన్, ఇండియా, ఆస్ట్రేలియా దేశ జట్లు పాల్గొన్నవి. ఒక్కొక్క జట్టు మూడు పోటీలు ఆడినది. ఆస్ట్రేలియా మూడు పోటీలలో ఓటమి పొంది ఆఖరి స్థానము పొందినది. మిగిలిన మూడు దేశ జట్లలో రెండు విజయాలు చొప్పున గెల్చి ఆసక్తి కలిగించినవి. ఇంగ్లాండు ఆస్ట్రేలియా, పాకిస్తాన్



ముదసర్ నాజర్

లపై గెల్చినది. పాకిస్తాన్ ఆస్ట్రేలియా, ఇండియాపై, ఇండియా ఇంగ్లాండు, ఆస్ట్రేలియా పై గెల్పులు సాధించి నాలుగు పాయింట్లు చొప్పున పొందాయి. ఈ మూడు జట్ల పోటీ ఫలితాలు పరిశీలిస్తే ఏది సమర్థ వంతమైన జట్టు అనేది నిర్ణయించుట కష్టము. ఆఖరికి నిర్వాహకులు 'రన్ రేట్' ననుసరించి ఫలితాలు ప్రకటించారు. ఇంగ్లాండు 4–47, పాకిస్తాన్ 4–20, ఇండియా 4–03, ఆస్ట్రేలియా 3–81 రన్ పాయింట్లతో వరుసగా స్థానములు పొందాయి. ఇంగ్లాండు ద్వితీయ శ్రేణి జట్టు పంపగా పాకిస్తాన్ పై అయిదు వికెట్లు, ఆస్ట్రేలియాపై 11 పరుగుల గెల్పు పొంది రన్ రేట్‌తో ప్రథమస్థానముతో 'షార్జా కప్', 30,000 అమెరికన్ డాలర్లు పొందినవి. ద్వితీయ స్థానము పొందిన పాకిస్తాన్‌నకు 25,000, తృతీయ స్థానము



గవాస్కర్


లభించిన ఇండియాకు 20,000, ఆఖరిస్థానము పొందిన ఆస్ట్రేలియాకు 15,000 అమెరికన్ డాలర్లు బహూకరించ బడినవి. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ డేవిడ్ బూన్ మూడు 'హాఫ్ సెంచరీలు' చేసి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' గా నిర్ణయించ బడ్డాడు. ఈ పోటీల వలన బాగా లాభము పొందిన వారు కపిల్‌దేవ్, ముదసర్ నాజర్. క్రికెటర్ బెనిఫిట్ ఫండ్ సీరీస్ ద్వారా ఒక్కొక్కరు 50 వేల అమెరికన్ డాలర్లు పొందారు. ముస్తాక్ అలీ (ఇండియా), ముస్తాక్ మహమ్మద్ (పాకిస్తాన్)లకు చెరి 15 వేల అమెరికన్ డాలర్లు దక్కాయి

షార్జాలో వివిధ పోటీల విజేతలు

సంవత్సరం	టోర్నమెంట్	విజేతలు	ద్వితీయ స్థానము
1984	ఆసియా కప్	ఇండియా	శ్రీలంక
1985	రోదమ్స్ ట్రాఫీ	ఇండియా	ఆస్ట్రేలియా
1985	రోదమ్స్ కప్	వెస్టిండీస్	పాకిస్తాన్
1986	ఆస్ట్రలేషియా కప్	పాకిస్తాన్	ఇండియా
1986	చాంపియన్స్ ట్రాఫీ	వెస్టిండీస్	పాకిస్తాన్
1987	షారా కప్	ఇంగ్లాండు	పాకిస్తాన

ఆడిన పోటీల ఫలితాలు

	పాల్గొన్నవి	విజయం	ఓడినవి
వెస్టిండీస్	5	5	–
పాకిస్తాన్	15	9	6
ఇండియా	15	9	6
ఆస్ట్రేలియా	6	1	5
శ్రీలంక	6	1	5
న్యూజిలాండ్	2	–	2
ఇంగ్లాండు	5	2	3



జావేద్ మియనద్

అతి తక్కువ స్కోరు

1986 శ్రీలంక వెస్టిండీస్‌పై 28 3 ఓవర్లలో 55 పరుగులు

1986 న్యూజిలాండ్ పాకిస్తాన్‌పై 35 5 ఓవర్లలో 64 పరుగులు

అతి ఎక్కువ స్కోరు తేడాతో విజయం

1986 వెస్టిండీస్ శ్రీలంకను 193 పరుగులు తేడాతో గెల్చినది

1984 ఇండియా శ్రీలంకను 10 వికెట్లు ఆదిక్యతతో విజయం పొందినది

అతి తక్కువ స్కోరు తేడాతో గెల్పు

1986 వెస్టిండీస్ ఇండియాపై 33 పరుగులు

1986 లో పాకిస్తాన్ ఇండియా పై ఒక వికెట్టు ఆదిక్యతతో గెల్చినది

క్యాచ్‌లు

1984లో పాకిస్తాన్‌తో పోటీలో గవాస్కర్ నాలుగు క్యాచ్‌లు.

—ముకరమ్

సెంచరీలు సాదించిన యోదులు

1986 ఇండియా – పాకిస్తాన్ పోటీలో జవెద్ మియండ్ 116 పరుగులు

1986 వెస్టిండీస్ – శ్రీలంక పోటీలో రిచర్డ్సన్ (వెస్టిండీస్) 109 పరుగులు

అత్యధిక స్కోరు

1986లో పాకిస్తాన్ – ఇండియాపై 50 ఓవర్లలో 248–9

1986లో వెస్టిండీస్ – శ్రీలంకపై 45 ఓవర్లలో 245–5

300లకు పైగా పరుగులు అన్ని పోటీలలో సాధించిన వారు

ఆటగాడు	పాల్గొన్న పోటీలు	ఇన్నింగులు	నాట్ అవుట్	పరుగులు చేసినవి
రిచర్డ్సన్	5	5	2	303
సునీల్ గవాస్కర్	15	14	2	578
మియండ్	14	12	4	499
రమీజ్ రాజా	13	12	2	416
ముదసర్ నాజర్	14	14	2	378

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada - 520 003 Acting Editor M Madhava Rao, Chief Editor S Radhakrishna Phones Business 61247 61248, 75569 Editorial 75667